ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
6-1-2024 శనివారం సంపుటి : 29 సంచిక : 337, పేజీలు : 16 వెల : 6.50

రాజ్యసభకు ఆప్‌నేత స్వాతి మలివాల్
5లో
రాజస్థాన్ సిఎంకు ఎనిమిది మంత్రిత్వశాఖలు




# అర్హులందరికి సంక్షేమం



శుక్రవారం లబ్ధిదారులకు విడుదల చేసిన మొత్తాలకు భారీ చెక్కు నకలును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

## 68,900 మంది లబ్దిదారుల ఖాతాల్లో రూ.97.76కోట్లు జమ

## ప్రతిపేద కుటుంబం చిరునవ్వులతో ఉండాలన్నదే లక్ష్యం: సిఎం జగన్

**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అర్హత ఉన్న ఏ ఒక్క లబ్దిదారుడు తనకు సంక్షేమం అందలేదన్న మాట రాకూడదని ఏపీ సీఎం జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.ప్రతి పేద కుటుంబం చిరునవ్వులతో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రతి పేద కుటుంబానికి కచ్చితంగా ప్రతి కుటుంబానికి సొంతిల్లు,జీవించడానికి ఎటువంటి ఇబ్బంది లేని పరిస్థితి కల్పించాలన్నదే తమ దృక్పథం అన్నారు.అదికారమంటే ఆజమాయిషీ కాదు, ప్రజలు పట్ల మమకారం చూపడం అన్నారు.గతంలో ఉన్నవి కాక కొత్తగా పెన్షన్, బియ్యం కార్డులు,ఆరోగ్యకార్డులు అందజేస్తున్నామన్నారు. ఆ దిశలోనూ సంక్షేమ పథకాల అమలును ప్రభుత్వం చిత్తశుద్దితో ప్రభుత్వం నిర్వహిస్తోందని అన్నారు.అయినప్పటికి పథకాల అమలుపై విమర్శలు వస్తే సీరియస్‌గా తీసుకోవాలని ఆయన అధికారులకు ఆదేశాలను జారీ చేసారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల విషయంలో ఆరోపణలను పాజిటీవ్‌గా తీసుకుంటేనే మరింత సమర్ధవంతంగా వాటిని అమలు చేయగలమన్నారు.మనపై వచ్చే ఆరోపణల ఏమాత్రం నిజమున్నా సరి చేసుకునే దిశలో మనం అడుగులు వేయాలన్నారు.వివిధ కారణాలతో సంక్షేమ పథకాలు అందని వారికి సీఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయం నుంచి శుక్రవారం కంప్యూటర్ బటన్ నొక్కి లబ్దిదారులకు డబ్బు జమ చేసారు.జూలై 2023 నుంచి డిసెంబరు 2023 వరకు అమలైన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి కారణాంతరాల వలన లబ్ది అందని 68,900 మంది ప్రయోజనదారులకు రూ.97.76కోట్లను సీఎం జగన్ నేరుగా లబ్దిదారుల ఖాతా డిబిటి విధానంలో జమచేసారు.ఆ లబ్దిదారులకు విడుదల చేసిన మొత్తాలకు భారీ చెక్కు నకలును ఆవిష్కరించారు. జగనన్న చేదోడు ద్వారా ఇప్పుడు 15వేలమందికి,ఈబీసీ నేస్తం ద్వారా 4,180మందికి వైఎస్సార్ వాహనమిత్రద్వారా 3.030 మందికి మంచిచేస్తున్నాం, మత్స్యకార భరోసా ద్వారా 2వేల మందికి, జగనన్న విద్యాదీవేన, వసతి దీవెన, అమ్మఒడికింద 40,616 మంది లబ్దినేడు లభిస్తోంది.వైఎస్సాఆర్ కాపు నేస్తం ద్వారా 1,884, కల్యాణమస్తు,షాదీతోపా ద్వారా1.912 నేతన్న నేస్తం ద్వారా352 మందికి ప్రయోజనం కలుగుతుంది.వీటితో సహా పలు పథకాలు ద్వారా లబ్దిని జమకూర్చారు.ఈ కార్యక్రమానికి ముందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లా కలెక్టర్లు, ఇన్‌చార్జీ మంత్రులు,లబ్దిదారులతో సీఎం జగన్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి లబ్దిదారుడికి నేరుగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నాని చెప్పారు.అర్హత ఉన్న ఏ ఒక్కరు సంక్షేమ పథకం అందక నష్టపోకూడదన్నారు.ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు.వారి కృషి వల్లే గొప్ప వ్యవస్థ తీసుకురాగలిగామని చెప్పారు.కలెక్టర్లు బాగా పనిచేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. ఏ మంచి పని చేసినా వక్రీకరిస్తున్నామన్నారు. ప్రతిదీ పాజిటీవ్ తీసుకుందామన్నారు. ఆరోపణల్లో నిజం ఉంటే మనల్ని మనం సరిచేసుకుందామన్నారు. అందులో వాస్తవం లేక పోతే ప్రెస్‌మీట్ పెట్టి గట్టిగాతిట్టండన్నారు. అలా చేస్తే వాళ్ళతప్పు మనం ఎత్తి చూపినట్లు అవుతుందన్నారు.మన ≫2



శుక్రవారం జెఎన్‌టియు స్నాతకోత్సవంలో ప్రసంగిస్తున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

# ఇస్రో సౌజన్యంతో వర్సిటీల్లో కొత్త కోర్సులు

## జెఎన్‌టియు స్నాతకోత్సవంలో ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** కూకట్‌పల్లి జెఎన్‌టియు యూనివర్సిటీలో 12వ స్నాతకోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్, సెక్రటరీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పెస్ డా.శ్రీధర్ పనికర్ సోమనాథ్ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ప్రపంచం ఇప్పుడు భారతదేశం పైపు చూస్తుందని డిగ్రీ పొందడంలో మీకు తల్లి దండ్రులకు ఆచార్యవర్గం వారు మీరు ఎంత కృషి చేశారో మీరు ఎప్పుడు మరువకూడదని అన్నారు. మానవీయ కోణంలో మీరు ఆలోచన చేయాలని జీవితంలో అనేక ఫెల్యూర్ వస్తాయి ఫెల్యూర్ నుండి మనం విజయాల కోసం కృషిచేయాలి తప్పా అయ్యో ప్రయత్నంలో వెనుకపడ్డాం కదా అని మన ప్రయత్నం ఎప్పుడు ఆపకూడదన్నారు. ఇస్రో సంస్థ కూడా 2023లో దాదాపు విజయం వస్తుంది అన్న సమయంలో నాలుగు ఫెల్యూర్ వచ్చాయని అయినా కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ≫2


శుక్రవారం తెలుగుమహాసభలో అతిథులను సత్కరిస్తున్న నిర్వాహకులు

# వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాలి

## తెలుగు మహాసభల్లో జస్టిస్ కృష్ణమోహన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 5,ప్రభాతవార్త:** తెలుగుజాతికి పూర్వికులు చేసిన సేవలను గుర్తుంచుకుని వారి వారసులను సత్కరించడం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ అన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న త్రిదిన అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం రాజరాజ నరేంద్ర వేదికపై సాయంత్రం నిర్వహించిన పూర్ణకుంభ అవార్డుల ప్రధానోత్సవంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతికి ఎందరో మహనీయులు అంకిత భావంతో, సేవా భావంతో పనిచేసి, ఆనందంగా జీవించారని అదేవిధంగా మనందరం పనిచేసి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలని ఉద్బోధించారు. ప్రాధమిక విద్యాభోధన మాతృభాషలోనే కొనసాగాలని మహోన్నత చరిత్రగల ≫2



# ఎంపి టిక్కెట్ రాదు

## పార్టీ అధ్యక్షుడి నిర్ణయాన్ని శిరసావహిస్తా: కేశినేని నాని

**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పార్లమెంటు తెలుగుదేశం టిక్కెట్టు ప్రస్తుతం ఆ పార్టీ ఎంపీ కేశినేని శ్రీనివాస (నాని)కి దక్కనట్టేనని తెలిపోయింది. స్వయంగా ఈ విషయాన్ని నాని ఆయా సామాజిక మాధ్యమాల్లో తన ఖాతాల ద్వారా వెల్లడించారు.రానున్న ఎని ్నకల్లో విజయవాడ ఎంపీ టిక్కెట్టును వేరే వ్యక్తికి ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయం తీసుకుందని,పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని ఆయన స్పష్టం చేసారు.పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నిర్ణయాన్ని తాను శిరసావహిస్తానని,ఈ విషయంలో గతంలో తాను తీసుకున్న నిర్ణయాలే నిదర్శనమని తెలిపారు. ఫెస్‌బుక్‌లో పెట్టిన పోస్టింగ్‌లో 'అందరకి నమస్కారం ≫2

# జగన్ హయాంలోనే అన్ని వర్గాల అభివృద్ధి

## సామాజిక సాధికార యాత్రలో మంత్రులు విశ్వరూప్, చెల్లుబోయిన వేణు


శుక్రవారం సామాజిక సాధికార బస్సు యాత్రలో మాట్లాడుతున్న మంత్రి చెల్లుబోయిన వేణు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 5 ప్రభాతవార్త:** వైఎస్సార్‌సిపి చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర 40వ రోజుకు చేరుకుంది. ఈ బస్సు యాత్రలో భాగంగా శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రాజోలు నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా సాగింది. మల్కిపురంలో జరిగిన బస్సు యాత్రలో భాగంగా మల్కిపురంలోని కేఎస్ఎన్ రాజు నివాసంలో వైఎస్సార్‌సిపి నేతల మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం రెండు గంటలకు శివకోడు లాకుల నుండి బస్సు యాత్ర ప్రారంభమైంది. అనంతరం మూడు గంటలకు మల్కిపురం ప్రధాన సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాల్ కృష్ణ, పినిపే విశ్వరూప్, ఎంపిలు అనురాధ, మోపిదేవి తదితరులు హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.

**అంబేద్కర్ స్ఫూర్తితో సీఎం జగన్ : మంత్రి పినిపే విశ్వరూప్:** సభలో మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభివృద్ధి సీఎం జగన్ హయాంలోనే జరిగిందన్నారు. ఇచ్చిన ప్రతీ హామీని సీఎం నెరవేర్చారన్నారు. సామాజిక సాధికారతను సీఎం జగన్ చేతల్లో అమలు చేసి చూపించారన్నారు.రాష్ట్రంలో సామాజిక విప్లవం నడుస్తోందని మంత్రి అన్నారు. 2024లో జగన్ రెండో సారి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో నడుస్తున్న ఏకైక నాయకుడు సీఎం జగన్ అన్నారు. అభివృద్ధి చదువు ద్వారానే సాధ్యమవుతుందన్న అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టిన నాయకుడన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల మైనార్టీల ఆత్మ గౌరవాన్ని గుర్తించిన వ్యక్తి జగన్ అని మంత్రి కొనియాడారు.

**చంద్రబాబు బీసీలను బానిసలుగా చూసేవాడు : మంత్రి చెల్లుబోయిన:** మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ మాట్లాడారు. రాజోలు నియోజకవర్గం నాకు పుట్టిల్లు అని తెలిపారు. ఇక్కడ నేతలు కృష్ణంరాజు, జక్కంపూడిల సహకారంతో ఎదిగానన్నారు. వైఎస్సార్, సీఎం జగన్ నాకు రాజకీయంగా గుర్తింపు నిచ్చారన్నారు. చంద్రబాబు బీసీలను బానిసలుగా చూసేవాడన్నారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీల ఆత్మగౌరవం గుర్తించిన వ్యక్తి సీఎం జగన్ మాత్రమే నన్నారు.అబద్ధం 14ఏళ్ల పాటు పాలించిందన్నారు. జగన్ అనే నిజంవెలుగులోకి వచ్చి ప్రజలసమస్యలుతీర్చిందనిమంత్రి వేణు పేర్కొన్నారు.

**వారు తలెత్తుకుని జీవించగలుగుతున్నారు : ఎంపి మోపిదేవి:** రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణ మాట్లాడారు. పేదల సమస్యల గురించి మాట్లాడే నాయకులను మాత్రమే గతంలో చూశామన్నారు. సమైస్యలను పరిష్కరించి, చేతల్లో అభివృద్ధిని చూపిన నాయకుడు సీఎం జగన్ మాత్రమేనన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాలను అక్షరాల అమలు చేసిన నాయకుడు సీఎం జగన్ అన్నారు. చిన్నవర్గాలకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందిన అనేక మందికి సీఎం జగన్ మార్కెట్ ఛైర్మన్లుగా, ≫2

# సలహాలు సూచనలకు బాక్సులు ఏర్పాటుచేయండి



## లడ్డూప్రసాదం నాణ్యత పెంచండి

## గది అడ్వాన్స్ బుకింగ్ సమయం దాటితే ఇచ్చేలా చూడండి

## 'డయల్ యువర్ ఇఒ'లో భక్తులు

**తిరుమల,జనవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం ఎన్నో వ్యయప్రయాసలకోర్చి తిరుమలకు వస్తున్న సామాన్యభక్తులకు దర్శనం,వసతి,కంపార్టుమెంట్లలో సదుపాయాలు గురించి ఫిర్యాదు చేయడానికి వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేయాలని హోసూర్‌కు చెందిన ప్రేమ్‌కుమార్ సూచించారు. భక్తులకు కలిగే అసౌకర్యంపై పరిష్కారానికి సూచనలు,సలహాలతో బాటు ఫిర్యాదు చేసేందుకు వీలవుతుందన్నారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లో గంటల తరబడి వేచిఉండే భక్తులను కలిసి సమస్యలు తెలుసుకునేందుకు వీలుగా సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటుచేయాలని సూచించారు. దీనిపై స్పందించిన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తిరుమలకు వచ్చిన భక్తులకు సంతృప్తికరంగా దర్శనం కల్పిస్తున్నామని, కొన్ని ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయడం సాధ్యంకాదని, కంపార్టుమెంట్లలో సూచనలు సలహాలకు బాక్సులు ఏర్పాటుచేస్తామన్నారు. ముగ్గురు అధికారులను క్యూలైన్ల వద్దకు పంపి భక్తుల సమస్యలు తెలుసుకుంటామన్నారు. బెంగళూరు నుండి ప్రసాద్ మాట్లాడుతూ డిసెంబర్ 20వతేదీ తిరుమలకు వచ్చేందుకు అడ్వాన్స్ బుకింగ్‌లో గది బుక్‌చేసుకున్నామని, 7.30గంటలకు ఆలస్యంగా వస్తే గది కోటా అయిపోయిందన్నారు. కరెంట్ బుకింగ్‌లోనూ గది ఇవ్వలేదని ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై సమాధానంగా ఇకపై భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తామని ఇఒ తెలిపారు. ఆదోని నుండి గిరన్న మాట్లాడుతూ వైకుంఠద్వార దర్శనంకోసం జారీచేసిన సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్ల దర్శన విధానం బావుందని, ≫2

# ఆర్5 జోన్ కేసు విచారణ ఏప్రిల్‌కు వాయిదా: సుప్రీం

**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఆర్5 జోన్ వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్‌కు వాయిదా వేసింది. వెంటనే జోక్యం చేసుకుని విచారణ జరపాలని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనానికి రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి విజ్ఞప్తి చేసినప్పటికీ కేసును సవివరంగా వింటామని ధర్మాసనం తెలిపింది.విచారణ ఏప్రిల్‌కు ధర్మాసనం వాయిదా వేసింది. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సెంటు భూమి ఇచ్చి నివాస గృహాలు నిర్మించేందుకు చేసిన ప్రయత్నా ≫2

# భారతి సిమెంటుపై తీర్పును హైకోర్టు పునఃపరిశీలించాలి: సుప్రీం

**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీ సిమెంటు విషయంలో హైదరాబాద్ హైకోర్టు గతంలో విధించిన తీర్పును పునః పరిశీలించాలని భారత అత్యున్నత న్యాయం(సుప్రీంకోర్టు)సూచించింది. ఈవ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై విచారణ ముగించినట్లు వెల్లడించింది. భారతీసిమెంట్స్ ఎఫ్‌డీలపై గతంలో ≫2

# మన భవిష్యత్తు మన చేతుల్లోనే!

## కనిగిరి బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు



**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ఈ రాక్షస ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని ప్రకాశం జిల్లా పౌరుషాల గడ్డ అని మన బాధ్యత మన చేతుల్లో ఉందని, సైకో పోవాలి సైకిల్ రావాలి అనే నినాదంతో మీటింగ్‌కు వచ్చిన లక్షా 50 వేల మంది ప్రజానీకంతో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హితవు పలికారు. శుక్రవారం ప్రకాశం జిల్లా కనిగిరి పట్టణంలోని సీఎస్ పురం రోడ్డు సమీపంలో రా కదిలిరా సమావేశంను మాజీ శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఎన్నికల శంఖారావం కనిగిరి నుండే మొదలు పెట్టాలి అనే నినాదంతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. రా కదిరా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అశేష జనవాహినితో మాట్లాడుతూ మొదటి ముఖ్యమంత్రి దివంగత టంగుటూరి ప్రకాశం పంతులు బ్రిటీష్ వారితో పోరాడి కాల్చుమనిగుండె చూపించిన గడ్డ ప్రకాశం జిల్లా అని అన్నారు. 2002లో ఒంగోలుగిత్తకు వీరగా నామకరం చేసిన గడ్డ ప్రకాశం జిల్లా అన్నారు. గతంలో ఎడ్ల బండితో రవాణా జరిగేదన్నారు. ఎద్దులతోనే దుక్కి దున్ని వ్యవసాయం చేశారని, ఎడ్ల బండితోటి ప్రజలు భక్తి పూర్వకంగా పొంగళ్ళు పెట్టడం జరిగిందన్నారు. సైకోగా ఉన్న జగన్‌రెడ్డి ప్రభుత్వానికి భయపడతారో, ఒంగోలు గిత్తలాగా పౌరుషంగా ముందుకు నడుస్తారో మీరే నిర్ణయించాలని అక్కడికి వచ్చిన ప్రజానీకాన్ని కోరుతున్నారు. కనిగిరి ప్రజలు చాలా పేదరికంతో జీవనం సాగించారని, కష్టపడి ఇక్కడి నుంచి ఇతర దేశాలకు వెళ్లి కోట్లు గడించడం జరిగిందన్నారు. వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధిలోకి తాను తీసుకుని రావడం జరుగుతుందన్నారు. అప్పట్లో జనార్ధన్‌రెడ్డి సిఎంగా ఉన్నప్పుడు అంతా ప్రభుత్వ దనాన్ని నష్టపరిచారని, అప్పటి గెలాక్సీని తాను కాపాడానని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎంత వరకు న్యాయం జరిగిందో మీరే తెలియజేయాలన్నారు. ప్రజల యొక్క జీవన ప్రమాణం మెరుగుపడాలంటే తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పడితే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు నాంది పలకవచ్చన్నారు. అప్పట్లో దివంగత నేత నందమూరి తారకరామారావు పేద ప్రజలను ఉద్దేశించి కిలో రెండు రూపాయలు ప్రకారం బియ్యం ఇవ్వడం జరిగిందన్నారు. పేద మహిళలకు పక్కా ఇళ్లు, సంక్షేమ పథకాల తోటి భారతదేశాన్ని అభివృద్ధిలోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రస్తుత సైకో జగన్‌రెడ్డి పాలనలో బటన్ నొక్కే పద్దతి ద్వారా పది రూపాయలు ఇచ్చి ప్రజల ద్వారా వంద రూపాయలు దోచుకోవడం పరిపాటి అయిందన్నారు. హైదరాబాద్ భాగ్యనగరం ఇంత అభివృద్ధి ≫2

06-1Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:58 AM Page 1





లబ్దిదారులఖాతాలకు శుక్రవారం కంప్యూటర్ బటన్ నొక్కి డబ్బు జమ చేస్తున్న సింఎం జగన్

# అర్హులందరికి సంక్షేమం

తప్పు ఉంటె సరిదిద్దుకుందామన్నారు. అందులో తప్పుకుడా లేదన్నారు. అలా చేయకపోతే ప్రజల్లోకి రాంగ్ మేసేజ్ పోతుందన్నారు. మనం ప్రజా సేవకులం, పాలన అంటే సేవ అనే విషయాన్ని ప్రతి కలక్టరు గుర్తు పెట్టుకోవాలన్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు పొందని వారికి అవకాశం ఇచ్చామన్నారు. పలు సంక్షేమ పథకాల లబ్ధిదారులకు నిధులు జమ చేస్తున్నామన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామ న్నారు. ఈ మాదిరిగా సంక్షేమ పథకాలు ఇవ్వడం దేశ చరిత్రలోనే లేదని సీఎం జగన్ అన్నారు. సంక్షేమ పథకాలను క్యాలెండరును అనుసరించి అమలు చేస్తున్నా మన్నారు. ఈ క్రమంలో అర్హత ఉండి, సంక్షేమ పథకాలు అందని వారు తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామన్నారు. అలా దరఖాస్తు చేసుకున్న వారికి తగిన అర్హతను పరిశీలించి ఏటా రెండు సార్లు లబ్ధిని చేకూర్చుతున్నామని తెలిపారు. ప్రతి ఏటా జూలై, డిసెంబరుల్లో ఆయా పథకాలకు సంబందించి నిధులను వారి ఖాతాల్లో జమచేస్తా మన్నారు. కొత్తగా వైఎస్సార్ పెన్షన్ కానుక కింద కొత్తగా 2,99,085 మంది లబ్దిదారులను ఎంపిక చేసా మన్నారు. పథకాలు మంజూరు చేస్తోన్న తీరు పేదల పట్ల ప్రభుత్వ తపన, తాపత్రయానికి నిదర్శనమన్నారు. వివిధ కారణాల వల్ల పథకాలు అందుకోలేకపోయిన వారికి అవకాశం కల్పించామని పలు పర్యాయాలు ఈ కార్యక్రమంలో సీఎం జగన్ స్పష్టం చేసారు. ముందుగానే నిర్దేశించిన నెలల్లో ఆర్నెలుకు ఒక పర్యాయం లబ్ధిని కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వానికి, తమ ప్రభుత్వానికి పాలనలో తేడాను ప్రజలు గమనించాల న్నారు. ఇవన్ని తాము నవరత్నాల పాలన ఇస్తామన్న మాటకు కట్టుబడి చేస్తున్నామన్నారు.. టీడీపీ హాయంలో ఎన్నికలకు రెండు నెలల ముందు పెన్షన్‌దారులకు రూ.1000 పెంచారన్నారు. వారు ఎన్నిక లకు ఆరు నెలల ముందు వరకు టీడీపీ హాయంలో 39లక్షల మందికి రూ.400కోట్లు ఇచ్చేవారన్నారు. దేశ చరిత్రలోనే అత్యధికంగా 66,34 లక్షల మందికి తమ ప్రభుత్వం పెన్షన్లు ఇస్తోందన్నారు. వీరితో పాటుగా కొత్తగా అర్హులైన 1,17,161 మందికి పెన్షన్ కార్డులను పంపిణీ చేస్తున్నా రని తెలిపారు. ఎప్పుడులేని విధంగా మనం వాలంటీర్- సచివాలయ వ్యవస్థను గ్రామ స్థాయి నుంచి తీసుకుని వచ్చా మన్నారు. నేటి నుంచి 8వ తేది వరకు పెన్షన్ల పెంపు కార్యక్రమ అమలు అవుతుందన్నారు. మన ప్రభుత్వం రాకముందు ఎన్నికలకు రెండు నెలల ముందు వరకు రూ.1000మాత్రమే పెన్షన్ ఇచ్చే వారన్నారు. మనం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.2250లు చేసామన్నారు. రూ.3వేలకు పెంచు కుంటూ వచ్చామన్నారు. నెలకు రూ.400కోట్లు మాత్రమే గత ప్రభుత్వంలో సగటున పెన్షన్లకోసం ఖర్చు చేసేవారన్నారు. ఇప్పుడు మనం రూ.1950కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. ఇక ప్రతి సంవత్సరం జూన్, డిసెంబరుల్లో అంటే ఏడాదికి రెండు ధపాలు సంక్షేమ పథకాలు అందుకోలేని లబ్దిదారులు ఎవ్వరైనా ఉంటే వారికి మంచి జరుగుతుందన్నారు. డిసెంబరు నుంచి మే వరకు అమలైన సంక్షేమ పథకాల్లో అర్హత ఉండి లబ్దిపొందనివారికి జూన్‌లో, జూన్ నుంచి నవంబరు వరకు అర్హత ఉండి లబ్దిపొందని వారి డిసెంబరు ప్రయోజనాన్ని అందిస్తామన్నారు. గతంలో 39లక్షల మందికి పెన్షన్ ఇస్తే ఇప్పుడు 64లక్షలు వరకు పెరిగిందంటే, 60శాతం మంది ఎక్కువగా పెన్షన్ అందిస్తున్నామన్నారు గతం ప్రభుత్వం హాయంలో పెన్షనులకు రూ.400 కోట్లు ఖర్చు చేస్తే మన ప్రభుత్వం ఇప్పుడు రూ.1700 కోట్లుపైగా నెలకు ఖర్చు చేస్తుందన్నారు. గడిచిన 50 నెలల్లోనే వివిధ సంక్షేమ పథకాల ద్వారా లంచాలకు, వివక్షకు తావులేకుండా నేరు డీబీటీ రూపంలో నేరుగా రూ.2.33లక్షల కోట్లను పేదఖాతాల్లో జమచేసామన్నారు. మంత్రులు బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్, సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి తదితర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మన భవిష్యత్తు మన చేతుల్లోనే!

దళంలో ఉండలేదని 25 సంవత్సరాలకు ముందు తాను ఐటిని ప్రమోట్ చేయడం జరిగిందన్నారు. ఆ యొక్క సంకల్పంతోనే భాగ్య నగరం ప్రజలు సుఖసంతోషాలతో ఉండి బెంగుళూరు, అమెరికా ప్రాంతాలకు వెళ్లి ఉద్యోగాల ద్వారా ఉపాధి పొందుతున్నారని అన్నారు. అదే తెలుగు జాతి గొప్పదనం అన్నారు. ఈ సైకో ప్రభుత్వంలో ఉద్యోగాలు లేవు, సంపద లేదు. పెట్టుబడులు, జాబ్ క్యాలెండర్, డీఎస్సీ అనేది లేదన్నారు. పనికిమాలిన ముఖ్యమంత్రికి సర్వేల సర్వేలతో ఓడిపోతాననే పిరికితనం మొదలైందన్నారు. ఎమ్మెల్యేలను ట్రాన్స్ ఫర్ చేయడం, మంత్రులను ట్రాన్స్ ఫర్ చేయడం జరుగుతుందన్నారు. మధుసూదన్‌యాదవ్ పరిస్థితి మనిసూదన్‌యాదవ్ అన్నారు. అంతా దోపిడి మయం అన్నారు. తన ఇంటిలోని చెత్తను వేరే ఇంటిలో పడేయడం జరుగుతుందన్నారు. యర్రగొండపాలెంలో మంత్రికి ట్రాన్స్ ఫర్ వచ్చిందని, కొండపి వెస్తారో యర్రగొండపాలెం చెత్తను కొండపికి మార్చడం జరిగిందన్నారు. మార్కాపురం నియోజకవర్గం అని, ఆయన తమ్ముడు చోటా నియోజకవర్గం గిద్దలూరుకు పోటీ చేయమంటే పారిపోయారని అన్నారు. దర్శిలో ఉన్న ఆయనకు అసలు సీటే లేదు. ఒంగోలు ఆయన పరిస్థితి ఆగస్ట్ గల్లంతైందన్నారు. చెత్తరాజకీయాల్లో సైకో నాయకుడు తప్పు చేస్తే ఎమ్మెల్యేలు బలిపశువులు అయ్యారని అన్నారు. తన జీవితంలో ఎప్పుడు బాధపడలేదని, తన భార్యను అసెంబ్లీలో తిట్టారని, అప్పటి నుండి శపథం చేసి ముఖ్యమంత్రిగా అసెంబ్లీలోకి రావడం జరుగుతుందని చంద్రబాబు అన్నారు. రైతు బిడ్డగా పుట్టి తాను ఐటిని ప్రమోట్ చేయడం జరిగిందన్నారు. బాధలు ఎప్పుడు ఉంటాయని, ఐదు కోట్ల మంది ప్రజలను ఆంధ్రరాష్ట్రంలో ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. మహాశక్తి శ్రీకారం చుట్టామని, వచ్చే తెలుగుదేశం ప్రభుత్వంలో నెలకు రూ.1500లు ఆడ బిడ్డలకు ఇస్తామన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా రూ.15వేలు ఇస్తామన్నారు. ముగ్గురు పిల్లలకు రూ.45వేలు ఇస్తానని వారు ప్రపంచంలోనే ఆదర్శవంతులు అవుతారన్నారు. తాను ముందు చూపుతో పనిచేస్తా నన్నారు. మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తానని, టీడీపీ రాగానే ధరలు రెక్కలు వచ్చిపోతాయన్నారు. ఆడ పడుచులకు ఉచిత బస్సు ద్వారా సంరక్షణ పథకం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. టీడీపీ జెండా పట్టుకున్న పురుషులకు ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.3వేలు ఇస్తామన్నారు. రూ.20లక్షలు ఉద్యోగాలు ఇస్తానని, కనిగిరి వాళ్లకు ఇంటిలోనే పనిచేసి నెల జీతం ఇచ్చేలా ఏర్పాటు చేస్తామన్నారు. గుండ్లకమ్మ, కొరిశపాడు ప్రాజెక్టులను పూర్తి చేస్తానని, గుంటూరు నుండి వర్షాధారం గోదావరి నీళ్లు అందిస్తామన్నారు. ఒంగోలును జిల్లాగా ఉంచాలని, మార్కాపురం జిల్లాగా అభివృద్ధి చేస్తామన్నారు. 2024 నుండి తెలుగుజాతి స్వర్ణయుగం కావాలన్నారు. వికాసం దరిద్రపు ఆన్నాయంగా పంపారని, గుండెపోటుతో, రక్తపోటుతో మరణించారని ఆబద్ధపు మాటలు సైకో చెప్పాడని అన్నారు. కోడికత్తి డ్రామాతో కొన్ని కోట్లు ప్రజలను మోసం చేసిందని, సొంత చెల్లెలు కోర్టుకు ఎక్కితే ఆమెపై కేసులు పెట్టారని అన్నారు. షర్మిల వేరే పార్టీలో చేరితే జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. తన ప్రభుత్వం ద్వారా సూపర్‌సిక్స్‌తో పేదరికాన్ని నిర్మూలిస్తామన్నారు. ఐడియాల ద్వారా నేను అభిప్రాయం తీసుకుం టానని, ప్రతివారు నాకుడైరెక్ట్గా ఫోన్‌చేయవచ్చని, అందరికి సామాజిక న్యాయం జరగాలని తెలిపారు.

## జగన్ హయాంలోనే అన్ని వర్గాల అభివృద్ధి

దేవాలయాలు చైర్మన్లుగా పదవులిచ్చి సమాజంలో గౌరవం కల్పించారన్నారు. టిడిపి బీసీ నేతలు సృష్టించే ఫ్యాక్టరీ అయితే, సిబిఎన్ ఎందుకు బీసి నేతను రాజ్యసభను పంపలేకపోయింది అని ప్రశ్నించారు. కానీ జగన్ మాత్రం బీసీలకు ప్రాతినిధ్య కల్పించారన్నారు. ఈవర్గాలకు నిజమైన సాధికారత చేకూరిందన్నారు. ఎవరి దగ్గర చేయి చాచ కుండా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు వాళ్ల కాళ్లపై వాళ్ల జీవించగలిగే పరిస్థితిని జగన్ కల్పించా రన్నారు. దేశంలోని అత్యున్నతమైన రాజ్యసభ పదవులు నలుగురు బీసీలకు జగన్ కట్టబెట్టారన్నారు. 14ఏళ్ల పాటు సిఎంగా ఉన్న చంద్రబాబు బీసీలకు చిన్నపాటి రాజకీయ హోదా కూడా ఇవ్వలేక పోయాడని ఎద్దేవా చేశారు. 2024లో కూడా సీఎం జగన్ రావాలని మోపిదేవి పేర్కొన్నారు.

## వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాలి

తెలుగు వారందరికీ మనం ప్రతినిధులమన్న సంగతి మర్చిపోకుండా ఈ వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు కూడా అందించాల్సిన బాధ్యత మనపై ఉందని మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. గజల్ శ్రీనివాస్, డాక్టర్ చైతన్యరాజు అంతర్జాతీయ తెలుగు మహాసభలు నిర్వహించడం ద్వారా నూతనోత్తేజం కల్గించారని ప్రశంసించారు. ఏది ఏమైనా ప్రాధమిక విద్యాభోదన తెలుగులోనే సాగి తీరాలని ఆయన స్పష్టం చేశారు. అలాగని తాము ఇంగ్లీషుకి వ్యతిరేకం కాదన్నారు. సినీ రచయిత తనికెళ్ళ భరణి మాట్లాడుతూ ఇంతమంది గొప్ప తెలుగువారి వారసులను ఒకే వేదిక మీదకు రప్పించి పురస్కారాలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. డాక్టర్ గజల్ శ్రీనివాస్ తలపెట్టిన ఈ సభల నిర్వహణకు సహకరించడం చైతన్య రాజుచిరకాలంగుర్తుంటారని భరణి పేర్కొన్నారు. ఘనంగా పూర్ణకుంభ పురస్కారాలు ప్రధానం అనంతరం తెలుగుజాతికి సేవలందించిన వివిధ రంగాల ప్రముఖుల వారసులు అలాగే వివిధ రంగాల్లో సేవలందిస్తున్న ప్రముఖులకు పూర్ణకుంభ పురస్కారాలతో జస్టిస్ కృష్ణమోహన్, పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఆచార్య కొలకలూరి ఇనాక్, ఎపి ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ గౌతమ్ రెడ్డి చేతులమీదుగా డాక్టర్ చైతన్యరాజు, డాక్టర్ గజల్ శ్రీనివాస్ అందజేశారు. తరిగొండ వెంగమాంబ, కవి మొల్ల, తిక్కన సోమయాజి, డొక్కా సీతమ్మ, పరవస్తు చిన్నయ సూరి, గుర్రం జాషువా, మధునాపంతుల్ల సత్యనారాయణ శాస్త్రి, పెద్దింటి దీక్షిత్ దాసు, ఘంటసాల వెంకటేశ్వర రావు, మండలి వెంకట కృష్ణారావు, సాలూరి రాజేశ్వరరావు, పిబి శ్రీనివాస్, జంధ్యాల, జమునా రాయలు, బాపు, తదితరుల వారసులు పురస్కారాలు స్వీకరించారు. అలాగే విశ్వనాథ గోపాలకృష్ణ, దాట్ల బుచ్చి వెంకటపతిరాజు, జిత్ మోహన్‌మిత్రా, ఎర్రా ప్రగడ రామకృష్ణ, కూచిబొట్ల ఆనంద్, రసరాజు, బాదం బాలకృష్ణ, వంశీ రామరాజు, చెరుకువాడ రంగసాయి, తనికెళ్ళ భరణి, గౌతమీ గ్రంధాలయం, నన్నయ భట్టారక పీఠం, చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ ప్రతినిధులు పురస్కారాలు అందుకున్నారు. రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, కె శశివర్మ, మంతెన కేశవరాజు, సత్యనారాయణ రాజు మాష్టారు, తెలుగు మహాసభల సమన్వయకర్త సునంద రమేష్, సలహా మండలి సభ్యులు టీవీఎస్ సాయిబాబా3, ఆంధ్ర సారస్వత పరిషత్ ముఖ్య సలహాదారులు కె.రామ్‌ప్రసాద్, శతవధాని కడిమెళ్ళ వరప్రసాద్, ధవేజీ, కోట్ల కనకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

| SINGAM KUIL ORANGE FRIDAY DrawDate on:05/01/24 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:220 | DAY - KUIL SERIES Dr No:220 |
| 1st Prize Rs.100000/- 245255 | 1st Prize Rs.100000/- 437572 |
| 2nd Prize Rs.7000/- 50075 | 2nd Prize Rs.7000/- 90384 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03995 05408 05476 11645 53965 | 10235 15663 17257 19920 22526 |
| 58550 65257 77661 90431 92626 | 26445 31668 38312 65576 69563 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0977 1505 3068 3373 4973 6608 6918 | 0312 1772 3051 3452 4101 5619 8061 |
| 9288 9914 9974 | 8210 8226 9206 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1381 1721 2649 3237 3694 3971 4040 | 0367 0885 1529 3602 3608 5716 7514 |
| 5858 6203 6708 | 8564 9419 9420 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0037 2005 3095 4772 6612 7754 8841 | 0059 1875 3316 4603 5993 7870 8788 |
| 0292 2063 3281 4907 6719 7801 8888 | 0125 1900 3328 4686 6000 7900 8790 |
| 0517 2085 3287 4962 6734 7931 8936 | 0268 1959 3337 4704 6153 7926 8880 |
| 0670 2099 3314 4965 6775 7954 9381 | 0511 2019 3489 4799 6210 8004 9021 |
| 0735 2313 3325 5207 6817 8024 9443 | 0565 2223 3616 4822 6212 8085 9443 |
| 1050 2371 3353 5284 6842 8031 9573 | 0569 2234 3619 4949 6229 8088 9461 |
| 1125 2426 3586 5492 6871 8167 9632 | 0655 2312 3621 5101 6294 8122 9579 |
| 1283 2622 3814 5646 6901 8270 9669 | 0850 2568 3638 5282 6421 8224 9671 |
| 1299 2659 3843 5707 6967 8354 9827 | 1090 2581 3758 5414 6577 8403 9775 |
| 1384 2703 4034 5772 7012 8393 9881 | 1213 2771 4037 5447 6685 8405 9993 |
| 1426 2763 4164 5842 7034 8413 | 1318 2809 4088 5501 6993 8478 |
| 1591 2774 4181 6198 7149 8425 | 1384 3005 4369 5607 7247 8561 |
| 1633 2831 4299 6422 7215 8693 | 1456 3132 4433 5708 7438 8592 |
| 1908 2941 4545 6521 7557 8712 | 1639 3150 4511 5850 7686 8701 |
| 1931 3065 4558 6601 7672 8807 | 1658 3155 4585 5963 7862 8724 |

| ROSA DEAR GOLD FRIDAY DrawDate on:05/01/24 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:220 | DAY - DEAR SERIES Dr No:220 |
| 1st Prize Rs.100000/- 295195 | 1st Prize Rs.100000/- 146384 |
| 2nd Prize Rs.7000/- 16006 | 2nd Prize Rs.7000/- 74176 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01165 09566 27325 35374 42717 | 00049 02032 17231 41835 50876 |
| 64128 69624 72922 89825 90981 | 51964 52178 63016 69585 79672 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0088 3814 5036 5688 6278 6961 7491 | 0110 1862 3460 3741 4314 4913 7648 |
| 8123 8340 8768 | 8151 9604 9983 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1499 3596 3755 5009 5794 6156 6948 | 0655 2625 2917 2973 3800 3951 4091 |
| 8762 9083 9234 | 4604 5110 8691 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0059 2131 4323 5753 6447 7503 9123 | 0009 1903 3058 4787 6150 7580 8860 |
| 0120 2143 4349 5796 6604 7731 9303 | 0014 1920 3086 4847 6151 7597 8864 |
| 0177 2280 4428 5829 6632 7954 9313 | 0195 1958 3176 4952 6201 7634 8937 |
| 0216 2391 4573 5832 6686 8116 9521 | 0314 2072 3191 4999 6334 7707 9082 |
| 0499 2467 4712 5895 6708 8162 9611 | 0316 2080 3305 5178 6598 7786 9338 |
| 0530 2669 4800 5952 6716 8189 9745 | 0468 2310 3619 5205 6614 7975 9417 |
| 0618 2829 4891 6073 6743 8267 9858 | 0770 2387 3879 5242 6674 7993 9653 |
| 0704 2950 4916 6113 6753 8332 9871 | 0842 2449 4099 5257 6679 8153 9671 |
| 1231 3088 5207 6122 6792 8453 9933 | 0863 2464 4231 5276 6859 8289 9721 |
| 1257 3188 5230 6166 6798 8553 9972 | 0896 2519 4243 5661 6946 8293 9740 |
| 1296 3218 5399 6178 6828 8650 | 1070 2585 4256 5679 6991 8325 |
| 1556 3228 5411 6233 6906 8822 | 1352 2673 4345 5885 6999 8390 |
| 1687 3371 5413 6269 7035 8824 | 1354 2753 4443 5921 7163 8505 |
| 1804 3586 5652 6311 7113 8871 | 1451 2892 4540 6020 7331 8666 |
| 2022 4005 5665 6317 7288 9006 | 1631 3052 4609 6126 7382 8846 |

| THANGAM VAIRAM CHARM FRIDAY DrawDate on:05/01/24 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:220 | DAY - VAIRAM SERIES Dr No:79 |
| 1st Prize Rs.100000/- 315115 | 1st Prize Rs.50000/- 831506 |
| 2nd Prize Rs.7000/- 17859 | 2nd Prize Rs.7000/- 53101 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04981 07629 09454 23981 34080 | 12256 13194 26923 31569 36267 |
| 59523 61356 67666 71745 87248 | 48570 52845 73278 98964 99124 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0007 0356 0473 1679 5981 6386 7140 | 0799 1170 2071 2904 4643 4750 5844 |
| 8157 8650 9618 | 6492 9282 9397 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2017 2831 4545 4838 5459 6936 7608 | 0529 1585 1649 1991 2646 2978 5863 |
| 8068 8734 9126 | 6182 6602 9514 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0118 1132 2738 4544 6220 7679 8843 | 0136 1867 3875 5280 6340 7885 9057 |
| 0157 1214 2810 4620 6428 7686 8901 | 0227 2083 3895 5407 6396 8039 9186 |
| 0470 1254 2824 4737 6469 8047 8954 | 0329 2109 4208 5442 6403 8132 9205 |
| 0486 1321 2911 4808 6545 8108 8979 | 0376 2367 4220 5511 6469 8169 9263 |
| 0487 1377 3032 4844 6625 8131 9000 | 0406 2493 4243 5579 6757 8193 9429 |
| 0645 1595 3065 4868 6683 8304 9041 | 0560 2505 4294 5617 6777 8449 9521 |
| 0651 1653 3212 5179 6769 8341 9043 | 0587 2686 4345 5701 6916 8491 9552 |
| 0735 1730 3450 5189 6787 8392 9093 | 0676 2734 4367 5708 7033 8554 9684 |
| 0737 1799 3542 5264 6810 8401 9678 | 0874 2965 4785 5724 7070 8641 9801 |
| 0782 1802 3700 5698 6885 8427 9906 | 1073 3319 4832 5810 7099 8727 9890 |
| 0795 1913 3813 5785 6997 8431 | 1179 3406 5055 5823 7214 8849 |
| 0810 1916 3859 5929 7027 8523 | 1323 3455 5156 5942 7317 8865 |
| 0853 2318 4150 6007 7209 8547 | 1587 3503 5182 5977 7366 8909 |
| 1088 2364 4247 6011 7218 8551 | 1600 3615 5191 6031 7520 9020 |
| 1128 2626 4495 6159 7295 8662 | 1853 3711 5217 6175 7822 9022 |

| NALLANERAM MANI CHARM FRIDAY DrawDate on:05/01/24 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:220 | DAY - MANI SERIES Dr No:79 |
| 1st Prize Rs.50000/- 924789 | 1st Prize Rs.50000/- 564684 |
| 2nd Prize Rs.7000/- 07294 | 2nd Prize Rs.7000/- 99701 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10386 22388 42586 53655 69166 | 25250 35135 45056 46471 54578 |
| 74727 84538 88389 92758 93182 | 58529 62700 77648 81613 81976 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0380 0716 1285 2034 2957 3253 3631 | 1441 2581 2774 3413 4213 4928 5907 |
| 3674 5304 9108 | 7109 7442 9075 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0000 0400 1312 2440 3598 5499 6427 | 0799 1085 3692 4867 5559 6424 7684 |
| 6455 7156 9938 | 8263 9791 9889 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0047 1188 2679 4072 5753 7124 8377 | 0143 0960 2575 3706 5123 6928 8277 |
| 0132 1214 2710 4107 5771 7153 8463 | 0262 1010 2598 3735 5338 6961 8609 |
| 0375 1258 2796 4292 5792 7273 8510 | 0316 1322 2943 3770 5344 7212 8674 |
| 0620 1402 3204 4524 5852 7355 8614 | 0318 1384 2947 3772 5351 7306 8681 |
| 0638 1420 3220 4615 5883 7441 8658 | 0323 1630 2970 3805 5586 7368 9057 |
| 0639 1680 3243 4792 5946 7601 8823 | 0393 1705 3016 3841 5872 7453 9063 |
| 0705 1692 3403 4841 6005 7632 9074 | 0450 1809 3091 4071 6031 7459 9513 |
| 0739 1696 3452 4943 6104 7664 9084 | 0509 1990 3134 4257 6094 7618 9536 |
| 0753 1757 3594 4953 6233 7696 9315 | 0518 2029 3238 4298 6151 7675 9773 |
| 0817 1939 3604 5022 6393 7734 9688 | 0554 2067 3240 4317 6244 7679 9951 |
| 0837 1968 3617 5042 6642 7869 | 0719 2165 3308 4341 6303 7859 |
| 0861 2045 3793 5182 6824 8031 | 0768 2359 3412 4430 6364 7978 |
| 0928 2234 3860 5449 6936 8062 | 0788 2402 3452 4503 6645 8038 |
| 0962 2363 3985 5596 7098 8310 | 0795 2520 3488 4807 6836 8087 |
| 1148 2575 4046 5610 7117 8320 | 0911 2548 3505 5119 6885 8275 |

| KUMARAN VISHNU STORM FRIDAY DrawDate on:05/01/24 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:220 | DAY - VISHNU SERIES Dr No:220 |
| 1st Prize Rs.50000/- 762853 | 1st Prize Rs.50000/- 958465 |
| 2nd Prize Rs.7000/- 56496 | 2nd Prize Rs.7000/- 35100 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00450 05146 07782 09551 13435 | 00531 05018 10253 46557 59918 |
| 13943 37794 50722 64779 68256 | 64441 80145 88013 89210 92988 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0483 0973 3722 4458 4603 5475 6920 | 0697 1463 2064 5623 5815 5875 6320 |
| 7603 8412 9007 | 6585 8170 8687 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1019 1306 2281 2465 3362 4925 6205 | 2446 3003 3838 4592 5545 5831 8253 |
| 7170 9150 9304 | 8505 9679 9975 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0115 1567 2938 4169 5789 7273 8474 | 0167 2481 3441 5275 6662 8194 9449 |
| 0203 1624 3001 4181 5874 7418 8482 | 0359 2508 3447 5809 6680 8290 9458 |
| 0214 1627 3125 4353 5883 7499 8811 | 0400 2525 3582 5891 6735 8418 9574 |
| 0472 1715 3290 4361 5977 7541 8871 | 0423 2528 3586 5906 6744 8547 9590 |
| 0640 1760 3293 4496 6039 7660 9048 | 0550 2600 3641 5990 6875 8575 9658 |
| 0686 1776 3314 4503 6217 7803 9339 | 0564 2675 3672 6037 7145 8601 9729 |
| 0806 1836 3511 4730 6225 7891 9353 | 0742 2809 4173 6189 7358 8666 9757 |
| 0812 1853 3559 4739 6377 7899 9522 | 0908 2833 4197 6220 7367 9006 9810 |
| 0919 1922 3564 4858 6439 7982 9907 | 1013 2921 4251 6314 7380 9063 9896 |
| 1083 2023 3608 4867 6563 8005 9959 | 1032 3053 4375 6339 7692 9081 9953 |
| 1109 2365 3673 5302 6665 8036 | 1126 3067 4429 6377 7697 9148 |
| 1114 2371 3713 5354 6713 8096 | 1271 3078 4535 6409 7734 9356 |
| 1127 2494 3746 5496 6723 8128 | 1432 3085 4607 6540 7738 9420 |
| 1201 2592 3959 5624 6768 8440 | 2425 3278 4804 6644 8014 9421 |
| 1248 2869 4120 5765 6946 8458 | 2463 3405 5220 6651 8024 9440 |

| SWARNALAXMI LION DIAMOND FRIDAY DrawDate on:05/01/24 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:220 | DAY - LION SERIES Dr No:79 |
| 1st Prize Rs.50000/- 321532 | 1st Prize Rs.50000/- 153119 |
| 2nd Prize Rs.7000/- 98502 | 2nd Prize Rs.7000/- 75954 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19563 19963 21825 32903 43553 | 18801 29303 31419 42376 53741 |
| 54678 65305 76500 87215 87779 | 64961 75141 75789 86580 97920 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3090 4909 5247 5254 6288 6608 7818 | 0449 4133 5230 5389 5614 6139 6598 |
| 7927 8297 9503 | 7002 8849 9838 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0921 0934 0942 3297 3932 5950 7587 | 0211 0987 2994 4537 4774 5302 5877 |
| 7681 7880 9469 | 7193 8840 9005 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0348 1349 3260 4762 5827 7647 8573 | 0289 2369 3328 4474 5787 7393 9073 |
| 0361 1519 3268 4900 5935 7655 8592 | 0547 2398 3346 4478 5916 7460 9113 |
| 0463 1667 3281 4924 6054 7946 8689 | 0599 2466 3476 4694 6005 7630 9215 |
| 0495 1744 3401 4951 6190 7949 8935 | 0680 2689 3776 4860 6132 7778 9313 |
| 0551 1877 3664 4995 6244 8023 9001 | 0708 2735 3995 4925 6133 7930 9478 |
| 0723 2000 4027 5054 6252 8119 9101 | 0962 2815 3996 4981 6143 8035 9688 |
| 0796 2084 4174 5066 6682 8156 9521 | 1069 2827 4000 5036 6260 8085 9722 |
| 0824 2316 4359 5154 6841 8303 9836 | 1209 2972 4003 5111 6349 8174 9747 |
| 0864 2322 4446 5192 6903 8332 9856 | 1394 3026 4055 5145 6450 8210 9809 |
| 0967 2541 4493 5231 6942 8369 9891 | 1669 3038 4056 5245 6644 8276 9978 |
| 1098 2661 4517 5314 7345 8464 | 1821 3047 4075 5365 6733 8478 |
| 1107 2774 4555 5410 7372 8474 | 2173 3065 4135 5383 6959 8777 |
| 1138 2916 4569 5437 7437 8477 | 2201 3117 4276 5454 7056 8875 |
| 1264 3009 4713 5485 7568 8498 | 2273 3262 4360 5533 7069 8884 |
| 1281 3206 4730 5799 7609 8546 | 2361 3308 4411 5665 7252 8952 |



శుక్రవారం కనిగిరిలో జరిగిన చంద్రబాబు సభకు హాజరైన ప్రజానీకం

## సలహాలు సూచనలకు బాక్సులు ఏర్పాటుచేయండి

సప్తగిరి వసతి గృహాలలో గీజర్లు పనిచేయడం లేదని, క్యూలైన్లలో ఎక్కువసమయం వేచిఉండాల్సి వచ్చిందన్నారు. ఇందుకు ఇఒ స్పందిస్తూ సప్తగిరి వసతి గృహాలను ఆధునీకరిస్తామని, భక్తులు ఎక్కువ సమయం వేచి ఉండకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. తిరుమలేశుని లడ్డూప్రసాదాల్లో చక్కెర ఎక్కువగా ఉందని, నాణ్యతలేదని, రుచి తగ్గిందని పిఠాపురం నుండి వెంకట్, బెంగళూరునుండి మురళి ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై సమాధానంగా లడ్డూనాణ్యత గురించి పోటు సిబ్బందికి సూచనలు ఇస్తున్నామన్నారు. నాణ్యమైన నెయ్యిని వినియోగిస్తున్నామని, రోజుకు నాలుగు లక్షల లడ్డూలు తయారుచేస్తున్నామన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ" కార్యక్రమం 9గంటల నుండి 10గంటల వరకు జరిగింది. టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఎస్టేట్ అధికారి మల్లికార్జున, డిప్యూటీ ఇఒలు భాస్కర్, శెల్వం, రాజేంద్ర, లోకనాథం, ఉద్యానవనవిభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, సిఎస్ఒ నందకిశోర్, ఐటి జిఎం సందీప్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఏపిఆర్ఒ నీలిమతో కలసి భక్తులు అడిగిన ప్రశ్నలకు, ఫిర్యాదులపై ఇఒ ధర్మారెడ్డి సమాధానమిచ్చారు. బెంగుళూరునుండి రంగనాధన్, మెదక్ నుండి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రవేశ దర్శనం 300 రూపాయలు టిక్కెట్ బుక్‌చేసుకుని భక్తులు రాలేకపోతే వాయిదావేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. ఇందుకు ఇఒ స్పందిస్తూ వాయిదా వేసుకునే అవకాశం లేదని, ఆ సమయానికి రాలేకపోతే టిక్కెట్లు రద్దవుతాయన్నారు. భక్తులు తిరుపతిలో ఎస్ఎస్‌డి టోకెన్లు, సర్వదర్శనం ద్వారా వెంకన్నను దర్శించుకోవచ్చన్నారు. గుంటూరు నుండి పురుషోత్తం మాట్లాడుతూ తిరుమలకొండపై టీ దుకాణాల్లో మట్టిగ్లాసులు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు సమాధానంగా తిరుమలలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించామని, ప్లాస్టిక్ కప్పుల స్థానంలో పేపర్‌కప్పులను వినియోగిస్తున్నామన్నారు. టీస్టాళ్ళ యజమానులతో చర్చించి మట్టి కప్పులు వినియోగించేలా అవగాహన కల్పిస్తామని ఇఒ తెలిపారు. హైదరాబాద్‌నుండి జగన్ మాట్లాడుతూ అంజనాద్రి కాటేజీలో గీజర్ పనిచేయడం లేదని, అన్నదానంలో పరిశుభ్రత సరిగా లేదని, వికలాంగులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటుచేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రశ్నపై స్పందించిన ఇఒ ధర్మారెడ్డి గీజర్ల సమస్యను పరిష్కరిస్తామని, తిరుమలలో పరిశుభ్రతను పెంచేలా సిబ్బందికి సూచనలు ఇస్తామన్నారు. వైకుంఠద్వార దర్శనం రోజుల్లో వికలాంగులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటుచేయలేదని తెలిపారు.

## ఎంపీ టిక్కెట్ రాదు: కేశినేని

గురువారం సాయంత్రం చంద్రబాబు ఆదేశాల మేరకు మాజీ మంత్రి ఆలపాటి రాజా, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్‌మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ తనను కలిసారని వివరించారు. ఈ నెల తిరువూరులో జరిగే సభకు వేరే వారిని ఇన్‌చార్జ్‌గా నియమించినందున ఆ విషయంలో నన్ను కలుగజేసేకోవద్దని చంద్రబాబు చెప్పినట్టు వారు తెలియజేసారు. రానున్న ఎన్నికల్లో విజయవాడ లోక్‌సభ అభ్యర్థిగా నా స్థానంలో వేరేవారికి అవకాశం ఇవ్వాలనుకుంటున్నారని తెలిపారన్నారు. పార్టీ వ్యవహారాల్లో ఎక్కువగా జోక్యం చేసుకోవద్దని చంద్రబాబు ఆదేశించినట్లు తెలిపారు. అధినేత ఆజ్ఞలను తుచా తప్పకుండా అనుసరిస్తానని, తాను వారికి హామీ ఇచ్చానని" అని నాని వివరించారు.

## ఏప్రిల్‌కు వాయిదా: సుప్రీం

లు అడ్డుకున్నారని సింఘ్వి వాదించారు. రాజధానికి సంబంధించిన ప్రధాన పిటిషన్ ఇదే ధర్మాసనం ముందు పెండింగ్‌లో ఉందని రైతుల తరపు సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్ కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందిస్తూ. ఏం జరుగుతుందో తమకు అన్ని తెలుసని జస్టిస్ సంజీవ్‌ఖన్నా అన్నారు. సింఘ్వి విజ్ఞప్తిని ధర్మాసనం పరిగణనలోకి తీసుకోలేదు. కేసు విచారణ ఏప్రిల్‌లోనాన్ మిస్లేనియస్ డేరోజు తుది విచారణ జరుపుతామని ధర్మాసనం స్పష్టం చేసింది.

## భారతి సిమెంటుపై తీర్పును హైకోర్టు పునఃపరిశీలించాలి

తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పులోని అంశాలను మరో సారి క్షుణంగా పరిశీలించాలి నిర్ణయం తీసుకోవాలని కోరింది. భారతీ సిమెంట్స్‌కు చెందిన రూ.150కోట్లు ఎఫ్‌డీ మొత్తాన్ని విడుదల చేయాలని ఈడీని ఆదేశిస్తూ గతంలో తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. భారతీ సిమెంట్స్ ఎఫ్‌డీల స్థానంలో బ్యాంకు గ్యారంటీలు తీసుకుని ఎఫ్‌డీలను విడుదల చేయాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పును ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా నేతృత్వంలోని ధర్మాసనం ఈడీ చేస్తున్న వాదనలను పరిగణనలోకి తీసుకుంటామన్నది, గతంలో ఇచ్చిన హైకోర్టు తీర్పును పునఃపరిశీలించాలని హైకోర్టుకు సుప్రీం కోర్టు సూచించింది. కేవలం సూచన చేస్తున్నామని వెల్లడించింది. ఈ కేసులో భారతీ సిమెంట్లు తరుపున ముకుల్ రోహత్గీ కోర్టుదృష్టికి పలు అంశాలు తీసుకుని వచ్చారు. అవన్ని హైదరాబాద్ హైకోర్టులోనే తెల్చుకోవాలని, తదనుగుణంగా హైకోర్టును ఆదేశించినట్లు సుప్రీం కోర్టు వెల్లడించింది.

## ఇస్రో సౌజన్యంతో వర్సిటీల్లో కొత్త కోర్సులు

దేశప్రజలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతం వారు మాపైన ఎంతో నమ్మకం ఉంచారు. మేము కూడా ఎక్కడ పొరపాటు జరిగిందో మళ్ళీ మళ్ళీ ఆలోచన చేసి పలు తప్పులను సరిచేసుకొని చంద్రయాన్‌ను మీ అందరి సపోర్ట్‌తో విజయం సాధించిన సందర్భంగా ప్రజలు ఎప్పుడు మరువరని చెప్పారు. నేను మీకు ఇచ్చే ఒకే సలహా ఎప్పుడూ కూడా ఇక చాలు అన్న అలోచన మీరు మనసులోకి రానివ్వకండి ఇంకా ఇంకా ఎంతో నేర్చుకోవలసి ఉన్నది అన్న ఆలోచనతో ముందుకు పోవాలి తప్పా ఎప్పుడు కూడా ఓ డిగ్రీ వచ్చింది కదా అని ఎలాంటి ప్రయత్నం చేయకుండా ప్రయోగాలు చేయకుండా ఉండకూడదని హితవు పలికారు. మనం చదువుకున్న చదువు సమాజానికి, ముందు తరాలకు ఉపయోగపడేలా మనం ప్రయోగాలు చేయాలని అలాగే నిరంతరం ఆలోచన చేస్తూ ఉండాలని కొత్త కొత్త ఆలోచనలు రావాలన్నారు. యూనివర్సిటీలో కూడా కొత్త కొత్త కోర్సులు ముఖ్యంగా ఇస్రోతో చర్చలు చేసి మా సహాయంతో కొత్త విద్యా విధానంలో మార్పు కోసం యూనివర్సిటీలు మందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో ఆలోచన శక్తి పెరిగిందని కొత్త ఆవిష్కరణల కోసం వారు ముందుకు వస్తున్నారన్నారు. మన విజయం మన ఆలోచనతోనే ఉంటుంది విద్యార్థులు విద్యార్థి దశలో ఇతర వ్యాపకాలకు వారి మనసు మరోదారి పట్టకుండా చూసుకొని జీవితంలో మంచి విజయాల కోసం కృషి చేయాలన్నారు. తనకు గౌరవ డాక్టరేట్ ప్రధానము చేసిన సందర్భంగా యూనివర్సిటీలో ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. యూనివర్సిటీ పరీక్ష విభాగం డాక్టర్ కె.వెంకటేశ్వరరావు వేదిక మీద బంగారు పథకాలు పొందిన 54 మంది విద్యార్థులను వేదిక మీదకు పిలవగా డా. శ్రీధర పనికర్ సోమనాథన్ వారికి మెడలో గోల్డ్ మెడల్ వేసి ఘనంగా సత్కరించారు. యూనివర్సిటీ డైరెక్టర్ అకాడమిక్ ప్లానింగ్ విభాగం డాక్టర్ కె.లక్ష్మణరావు వేదిక మీద పీహెచ్‌డి పొందిన 142 విద్యార్థులకు డా.శ్రీధర పనికర సోమనాథన్ వైస్ ఛాన్సలర్ వారికి డిగ్రీ పట్టాలు ఇచ్చి సత్కరించారు. యూనివర్సిటీ 12 స్నాతకోత్సవంలో బీటెక్‌వారు 69573 మంది విద్యార్థులు కాగా, అన్ని డిపార్ట్‌మెంట్‌లో పీజీ విద్యార్థులు 2586మంది, అలాగే ఎంబీఏ వారు 6113 మంది విద్యార్థులు డిగ్రీలు అందుకున్నారు. యంఫార్మ్‌సి వారు 188మంది, బీఫార్మ్‌సి వారు 5509 మంది, వారివారి డిగ్రీలు యూనివర్సిటీ ప్రధానం చేసింది. ఫార్మ్‌డి వారు 804మంది పట్టాలు అందుకోగా ఎమ్‌టెక్, పీటపీజి వారు56మంది వారి వారిడిగ్రీలు అందుకున్నారు. వైస్ ఛాన్సలర్ యూనివర్సిటీ కొత్త కోర్సులకు అధిక ప్రాధ్యనత ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఛాన్సలర్, రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర్యరాజన్ తాను రాలేకపోయినందుకు మన్నించండి అని చెప్తూ ఆడియో సందేశంలో యూనివర్సిటీ పనితీరుకు అభినం దనలు తెలియజేస్తూ ఆయా డిపార్ట్‌మెంట్‌లో డాక్టరేట్ పట్టాలు పొందిన వారిని బంగారు పథకాలు సాధించిన వారికి అభినందనలు తెలియజేశారు.

## వారం - వర్జ్యం

తేది : 06-01-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
దశమి రా.12.42, స్వాతి రా.9.23
వ.రా.3.09-4.48
దు.ఉ.6.47-8.19, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం - ఉ.5.00-5.35
రాహుకాలం - ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన వ్యవహారాలు సన్నిహితుల సహాయంతో పూర్తిచేస్తారు. వాహన యోగ సూచన

**వృషభం :** వాహనాల కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. శుభవార్తలు వింటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ముఖ్యమైన ఆహ్వానాలు అందుతాయి.

**కర్కాటకం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**సింహం :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో మెలకువ చాలా అవసరం. నూతన వస్తు కొనుగోలు.

**కన్య :** ఏ పని చేపట్టిన విజయవంతంగా పూర్తిచేస్తారు. రుణాలు చాలా వరకు తీరుస్తారు.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు. స్వల్ప ధనలాభం

**వృశ్చికం :** వైద్య, విద్య రంగాలలోని వారికి సన్మానాలు, సత్కారాలు ఉంటాయి. దైవదర్శనం చేసుకుంటారు.

**ధనుస్సు :** సంఘంలో ప్రత్యేక గుర్తింపు పొందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**మకరం :** జీవితభాగస్వామి నుండి సహాయసహకారాలు పొందుతారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త.

**కుంభం :** పారిశ్రామిక, వైద్య రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు ఉంటాయి. ధనలాభం

**మీనం :** కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అయోధ్యకు లక్ష శ్రీవారి లడ్డూలు

## - ఫిబ్రవరి 3నుండి తిరుమలలో ధార్మికసదస్సు - ఇఒ ధర్మారెడ్డి

తిరుమల,జనవరి 5ప్రభాతవార్తప్రతినిధి: పసిద్ధ హిందూపుణ్యక్షేత్రం అయోధ్యలో ఈనెల 22వతేదీ శ్రీరామచంద్రుని విగ్రహప్రతిష్ట, రామమందిరం ప్రారంభోత్సవం పురస్కరించుకుని భక్తులకు 25గ్రాముల బరువుతో లక్ష తిరుమలేశుని లడ్డూలు శ్రీవారి ప్రసాదంగా అందించే ఏర్పాట్లు చేశామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి వెల్లడించారు. ఇందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అవసరమైన అన్ని సిద్ధం చేసుకుంటుందని చెప్పారు. సనాతన హైందవ ధర్మప్రచారంలో భాగంగా ఫిబ్రవరి 3వతేదీ శనివారం నుండి 5వతేదీ సోమవారం వరకు మూడురోజులు ప్రసిద్ధ దివ్యక్షేత్రం తిరుమలలో దేశంలోని ప్రముఖ పీఠాధిపతులు, మఠాధిపతులుతో బాటు ధార్మికసంస్థలతో సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకుగాను దేశంలో ఉన్న ప్రముఖ పీఠాధిపతులు, మఠాధిపతులను ఆహ్వానిస్తున్నామని చెప్పారు.

శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు భక్తుల నుద్దేశించి ఇఒ ఏవి ధర్మారెడ్డి టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఎస్టేట్ అధికారి మల్లికార్జున, డిప్యూటీ ఇఒలు శెల్వం, భాస్కర్, రాజేంద్ర, ఐటి జిఎం సందీప్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి,



ఏపిఆర్ఒ నీలిమతో కలసి పలు అంశాలపై వివరించారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం రోజు భక్తులకు ప్రసాదవితరణగా పంపిణీ చేసేందుకు 25గ్రాముల లడ్డూలను తిరుమల నుండి పంపనున్నామని తెలిపారు. తిరుపతిలోని అలిపిరిలో ఉన్న సప్తగోప్రదక్షిణమందిరంలో జరుగుతున్న శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమంలో పాల్గొనే భక్తులు తిరుమలలో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం క్యూలైన్‌లో వెళ్ళి 300 రూపాయలు టిక్కెట్ కొనుగోలుచేసి వేంకటేశ్వరస్వామిని దర్శించుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. ధనుర్మాస కార్యక్రమాలు ముగింపులో భాగంగా జనవరి 15వతేదీ తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో ఫెరేడ్ మైదానంలో సాయంత్రం 6.30గంటల నుండి 8.30గంటలవరకు "శ్రీగోదాకల్యాణం"వైభవంగా జరిపిస్తామన్నారు. దేశవిదేశాల్లోని భక్తులు నకిలీ వెబ్‌సైట్ల కారణంగా మోసపోకుండా ఉండేందుకు టిటిడి అధికారిక వెబ్‌సైట్‌ను టిటిడి పేరున ఉన్నట్లు రూపొందించి భక్తులకు అందుబాటులో తీసుకువచ్చామన్నారు. భక్తులు ఆర్జితసేవలు, దర్శనం, విరాళాలు, వసతి బుక్‌చేసుకోవాలనుకునే వాళ్ళు "టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్"లో మాత్రమే బుక్‌చేసుకోవాలని ఇఒ కోరారు. జనవరి 16వతేదీ మంగళవారం కనుమపండుగ సందర్భంగా తిరుమలలో పార్వేట ఉత్సవం, 25వతేదీ శ్రీరామకృష్ణతీర్థ ముక్కోటి వైభవంగా జరుగుతాయన్నారు.

ధార్మికసదస్సుకు 60నుండి 70మంది మఠాధిపతులు, పీఠాధిపతులు విచ్చేస్తారన్నారు. అన్నప్రసాదంలోవినియోగించే బియ్యాన్ని నేరుగా మిల్లర్లద్వారా కొనుగోలుచేస్తామని ఇఒ తెలిపారు. 2023 డిసెంబర్‌నెలలో ఏడుకొండలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య 19.16లక్షలమందికాగా, మొక్కుబడుల రూపంలో హుండీలో కానుకల ద్వారా ఆదాయం 116.73కోట్లు రూపాయలు లభించింది. 1.46కోట్ల లడ్డూలు విక్రయాలు జరిగాయి. 6.87లక్షలమంది భక్తులు తలనీలాలు సమర్పించారు.



## స్మాల్ శాటిలైట్ల అభివృద్ధికి ఇస్రోతో ఎంఆర్ఐసి మధ్య ఒప్పందం

### కేంద్ర కేబినెట్‌లో ఆమోదం

శ్రీహరికోట (తడ), జనవరి 5 ప్రభాతవార్త ఉపగ్రహాల అభివృద్ధి, వాటి ప్రయోగాలకు ఇతర దేశాలతో ఇస్రో ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. ఇందులో భాగంగా జాయింట్ స్మాల్ శాటిలైట్స్ డెవప్ మెంట్ సహకారానికి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మారిషస్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ కౌన్సిల్ మధ్య ఒక అవగాహన ఏర్ప డింది. కేంద్ర కేబినెట్ దీనికి ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ ప్రధానమంత్రి నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఇస్రో ఎంఆర్ఐసిల మధ్య ఉమ్మడి ఉపగ్రహం అభివృద్ధితో పాటు మారిషస్‌లోని గ్రౌండ్ స్టేషన్ వినియోగంపై సహకారం కోసం ఒక ఫ్రేమ్ వర్క్‌ను ఏర్పాటు చేయడంలో ఈ ఒప్పందం కుదిరింది. దీని ఖర్చు రూ.20 కోట్లుగా చెప్తున్నారు. ఉమ్మడి ఉపగ్రహం సాకారం కోసం అంచనా వ్యయం మొత్తాన్ని భారత ప్రభుత్వమే భరిస్తుందన్నారు.

# తిరుమల సమాచారం

## ధార్మికసదస్సు ఏర్పాట్లు చక్కగా ఉండాలి

### - పీఠాధిపతులు, మఠాధిపతులకు సకలసౌకర్యాలు
### - అధికారులకు టిటిడి ఇఒ ధర్మారెడ్డి ఆదేశం



తిరుమల,జనవరి 5ప్రభాతవార్తప్రతినిధి: హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో మూడురోజులపాటు ఫిబ్రవరిలో తిరుమల ఆస్థానమండపంలో నిర్వహించే ధార్మిక సదస్సు ఏర్పాట్లు చక్కగా ఉండాలని టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సదస్సుకు దేశం నలుమూలల నుండి విచ్చేయనున్న పీఠాధిపతులు, మఠాధిపతులకు అసౌకర్యం కలగకుండా, చిన్నపాటి లోటులేకుండా సౌకర్యాలు కల్పించాలని నిర్ధేశించారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు, చర్యలపై శుక్రవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్యభవనంలో జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, సిఇ నాగేశ్వరరావు, హెచ్‌డిపిపి కార్యదర్శి సోమయాజులు,ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్, అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ విభీషణశర్మ, ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ కుప్పాశివసుబ్రమణ్యఅవధానితో కలసి టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి సమావేశం నిర్వహించారు. తిరుమల ఆస్థానమండపాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దాలని, సదస్సు నిర్వహణకు అన్ని ఏర్పాట్లుచేయాలన్నారు. విచ్చేసే ప్రముఖులకు, పీఠాధిపతులు, మఠాధిపతులకు రవాణా సౌకర్యం, వసతి ,దర్శనం తదితర వాటిని అధికారులు దగ్గరుండి చూడాలన్నారు. ఇందుకు అన్ని విభాగాల అధిపతులు సమన్వయంతో పనిచేయాలని, ప్రణాళికలు రూపొందించుకుని ఇప్పటి నుండే ఏర్పాట్లు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రశాంతంగా, విజయవంతంగా సదస్సు నిర్వహణకు అందరూ పనిచేయాలని ఇఒ సూచించారు.

## షర్మిల పాదయాత్రతోనే జగన్‌మోహనరెడ్డి గెలిచారు

### మాజీ మంత్రి ఆర్‌వి సుజయ్‌కృష్ణరంగారావు

బొబ్బిలి: జనవరి5ప్రభాతవార్త: వైఎస్‌షర్మిల విస్తృతమైన ప్రచారంతోనే జగన్‌మోహనరెడ్డి సిఎం అయ్యారని లేని పక్షంలో జైలు గోడల్లో ఉండవలసి వచ్చేదని మాజీ మంత్రి ఆర్‌వి సుజయ్‌కృష్ణ రాంగారావు అన్నారు. శుక్రవారం కోటలో విలేకర్ల కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ జగన్‌మోణరెడ్డి స్థాపించింది కాని వైఎస్ఆర్ షర్మిల పాదయాత్ర చేసి పార్టీకి బలమైన శక్తినిచ్చింది అన్నారు. ఆమే ఆనాడు పార్టీ జండా మోసి పార్టీకి మంచి బలాన్నిచ్చి పార్టీవిజయానికి దోహదపడ్డాదని అన్నారు.షర్మిలకాంగ్రెస్ పార్టీలో చేరడమనేది ఆమె వ్యక్తిగత విషయం అన్నారు. పార్టీలో చేరిందని ఆమె వ్యక్తిగత విషయ మన్నారు జగన్‌మోనరెడ్డి చేసి అవినీతి అక్రమాలు చెప్పాలంతే అనేకం ఉన్నాయని వారి చిన్నా హత్య తదితర ఆంశాలు షర్మిలే చెప్పవలసి ఉందని అన్నారు. పార్టీ అద్యక్షుడుగా నడిపే పరిస్థితిలో లేదన్నారు. ఆమెకు ప్రజలు గుర్తింపు పొందింది. ప్రజలు కాంగ్రేస్ షర్మిలను గుర్తిస్తారా లేక వైఎస్ఆర్‌న్ గుర్తిస్తిరా అని ప్రశ్నించారు.

# రాష్ట్రంలో అందుబాటులో మరో డబ్లింగ్ విద్యుదీకరణ రైలు మార్గం



గుంతకల్లు రైల్వే, జనవరి 05 ప్రభాతవార్త దక్షిణ మధ్య రైల్వేజోన్ పరిధిలో తాజాగా మరో డబ్లింగ్ విద్యుదీకరణ, రైలు మార్గం అందుబాటులోకి వచ్చింది. దక్షిణ మధ్య రైల్వేలో కీలకమైన గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో నంద్యాల-గుంటూరు సెక్షన్‌లోని గిద్దలూరు-జగ్గంబోట్ల కృష్ణాపురం మధ్య విద్యుదీకరణతోపాటు డబ్లింగ్ రైలు మార్గాలను దక్షిణ మధ్య రైల్వే తాజాగా ప్రారంభించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గుంటూరు-గుంతకల్లు డబ్లిఇంగ్, విద్యుదీకరణ ప్రాజెక్టు వేగం పుంజుకుని మంచి పురోగతిని సాధించింది. ఈ ప్రాజెక్టులోని వివిధ విభాగాలలో ఇప్పటికే 281 కిలోమీటర్ డబుల్‌లైన్ పూర్తయింది. ఇందులోప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే 74 కిలోమీటర్లమేరా ప్రాజెక్టు పనులను పూర్తి చేశారు. అదే ఒరవడిని కొనసాగిస్తూ జోన్ గిద్దలూరు-జగ్గంబోట్ల కృష్ణాపురం స్టేషన్ల మధ్య 26.4 కిలోమీటర్ల విద్యుదీకరణ, డబుల్ లైన్ పనులు పూర్తి చేసి వినియోగంలోకి తెచ్చింది. ప్రస్తుతం ఈసెక్షన్‌ను డబ్లింగ్ చేయడంతో, గుంటూరు-గిద్దలూరు స్టేషన్‌ల మధ్య 200 కిలోమీటర్ల వరకు విద్యుదీకరణతోపాటు నిరంతరంగా డబుల్‌లైన్ సౌకర్యం ఉంటుంది. గుంటూరు-గుంతకల్లుప్రధాన రైలు మార్గంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు నగరాన్ని రాయలసీమ ప్రాంతంతో దక్షిణాది రాష్ట్రాలలోని ఆపైన ప్రాంతాన్ని అనుసంధానించే కీలకమైన రైలు మార్గం. ఈ లైన్ గుంటూరు, ప్రకాశం, పల్నాడు. నంద్యాల, జిల్లాల్లోని మారుమూల ప్రాంతాలను కలుపుతుంది. నిరంతరాయ రవాణాను అందించడానికి ఈ మార్గంలో రద్దీని తగ్గించడానికి, గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టు 2016-17 సంవత్సరంలో సుమారు రూ.3887 కోట్ల అంచనా వ్యయంతో 401 కిలోమీటర్ల దూరం కోసం మంజూరు చేయబడింది. ఇప్పటి వరకు నల్లప్పాడు-జగ్గంబొట్ల కృష్ణాపురం మధ్య 174 కిలోమీటర్ల మేర బేతంచెర్ల-గుంతకల్లు మధ్య 107 కిలోమీటర్ల మేరక డబ్లింగ్, విద్యుదీకరణతో మొత్తం 281 కి.మీ. ప్రాజెక్ట్ పూర్తి అయింది. ప్రస్తు గిద్దలూరు-జగ్గంబొట్ల కృష్ణాపురం మధ్య మరో 26 కిలోమీటర్ల మేర పనులు పూర్తి కావడంతో గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలోని వివిధ విభాగాలలో మొత్తం 307 కిలోమీటర్ల మేర రెండవ లైన్‌తోపాటు విద్యుదీకరణ పూర్తి చేసింది. ముఖ్యంగా గుంటూరు-గిద్దలూరు మధ్య 200 కిలోమీటర్లు బేతంచెర్ల-గుంతకల్లు మధ్య 107 కిలోమీటర్లలో రైళ్ల నిరంతరాయంగా నడపబడుతాయి. ఈ విభాగాలను డబ్లింగ్ చేయడం వల్ల కీలకమైన ఈ విభాగంలో రద్దీ తగ్గుతుంది. ప్రాజెక్టులో మిగిలిన సెక్షన్ బేతంచెర్ల-గిద్దలూరు మధ్య పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మొత్తం ప్రాజెక్టు డబ్లింగ్, విద్యుదీకరణ పూర్తి చేయడం మూలంగా సెక్షన్‌లో రద్దీ తగ్గడమే క ఆకుండా రైళ్ల సగటు వేగాన్ని పెంచడంలో సహాయపడుతుంది.

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ కీలకమైన ఈ విభాగంలో డబ్లింగ్, విద్యుదీకరణ పనులను నిర్ణీత వ్యవధిలో పూర్తి చేసినందుకు రైల్వే నిర్మాణ సంస్థ, గుంటూరు డివిజన్ అధికారులు, సిబ్బందిని అభినందించారు. మొత్తం ప్రాజెక్టు పూర్తయితే దేశంలోని తూర్పు ప్రాంతాలు, దక్షిణాది రాష్ట్రాల మధ్య రైలు కార్యకలాపాలు సులభతరం అవుతాయని, మరిన్ని రైలు సేవలను ప్రవేశ పెట్టడానికి అవకాశం ఉంటుందని ఆయన తెలియజేశారు.

## శ్రీవారి సేవలో సినీనటి జాన్వీకపూర్



తిరుమల,జనవరి 5ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఇద్దరు సినీనటులు తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో సినీనటి మహేశ్వరి, బాలీఉడ్ నటి జాన్వీకపూర్ ఇద్దరూ ఆలయంలోనికి చేరుకున్నారు. మహద్వారం వద్ద వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఉదయం వేళ తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. అచ్చతెలుగు ఆడపడచులా సంప్రదాయ దుస్తులు ధరించి వచ్చిన జాన్వీకపూర్‌ను చూడటానికి, సెల్ఫీలకు అభిమానులు, భక్తులు ఉత్సాహం చూపారు.

## తీగలవేణిలో దారుణం కొడుకు చేతిలో తండ్రి హత్య

గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త కన్న కొడుకే కాలయముడయ్యాడు. తండ్రి అన్న కనీస విచక్షణ, ప్రేమ లేకుండా దారుణంగా హతమార్చాడు. ఈ సంఘటన మండలంలోని తీగలవేణి గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. తీగలవేణి గ్రామంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో పూజారిగా వ్యవహరిస్తున్న కందాళం లింగాచారి (70)పై ఆయన చిన్న కుమారుడు కందళం రమేష్ ఆస్తి తగాదాల నేపథ్యంలో గురువారం రాత్రి దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన లింగాచారి అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రితో గొడవ పడిన రమేష్ అతనిపై బండరాయి తో దాడి చేసి తీవ్రంగా గాయ పరచినట్లు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు. లింగాచారి పెద్ద కుమారుడు బ్రహ్మాచారి ఫిర్యాదు మేరకు రమేష్‌పై శుక్రవారం కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.



**Star Union Dai-ichi Life Insurance**

**Star Union Dai-ichi Life Insurance Company Limited**
**Registered Office:** 11th Floor, Vishwaroop IT Park, Plot No. 34, 35 & 38, Sector 30A of IIP, Vashi, Navi Mumbai - 400703

**PUBLIC NOTICE**

Through this notice, the concerned and general public, pan India are hereby informed that **Mr. Yaswanth Vijay Nag Koru**, with last known address at **Flat C-1, 3rd Floor, Sagar Apartments, MG Road, Vijayawada, Andhra Pradesh, 520015 India,** who was an employee of Star Union Dai-ichi Life Insurance Company Limited (SUD LIFE), was involved in malpractices and defrauded the organization.
A police complaint was filed and he has since been apprehended by the police.
General public is hereby cautioned that he has no authority of whatsoever nature to transact any business or to receive any money on behalf of the company. General public is also alerted, not to enter into any transaction with Mr. Yaswanth Vijay Nag Koru on behalf of SUD LIFE. Any person dealing with him shall do so at his/her own risk. Sud LIFE, shall not be responsible for the unauthorised and unlawful action of Mr. Yaswanth Vijay Nag Koru in any manner.
By order
**Star Union Dai-ichi Life Insurance Company Limited**


## నేటి సాయంత్రం లాగ్రాంజ్-1 పాయింట్‌కి ఆదిత్య ఎల్1




ఆదిత్య ఎల్1లో శాస్త్రవేత్తలు పంపించిన ఉపకరణాలు

శ్రీహరికోట (తడ), జనవరి 5 ప్రభాతవార్త శ్రీహరికోట నుంచి సెప్టెంబర్ 2న ప్రయోగించిన ఆదిత్య ఎల్1 ఉపగ్రహం లాగ్రాంజ్-1 పాయింట్‌కి శనివారం సాయంత్రం చేరే అవకాశం ఉంది. భూమి, సూర్యుడి మధ్య కొన్ని లక్షల కిలోమీటర్ల దూరం ఆదిత్య ఎల్1 ప్రయాణం కొనసాగింది. ఇందులో ఏడు అత్యంత ఆధునిక శక్తివంతమైన ఉపకరణాలను అమర్చారు. ఆదిత్య ఎల్1 ప్రయోగం సూపర్ సక్సెస్ సాధించింది. అయితే అది సూర్యుడిపై పరిశోధనలు చేయడానికి భూమి, సూర్యుని మధ్య ఉన్న నిర్ణీత కక్ష్యలో ప్రవేశించాల్సి ఉంది. ముందుగా శాస్త్రవేత్తలు నిర్దేశించినట్లు జనవరి 6న సాయంత్రం 4.30 గంటల మధ్య ఇది క్షేమంగా లాగ్రాంజ్-1 పాయింట్‌ను చేరుకుంటే దాదాపుగా ఈ ప్రయోగం నూటికి నూరుశాతం విజయవంతమైనట్లు లెక్కిస్తారు. సూర్యుని రహస్యాలు ఆ పాయింట్ నుంచే ఆదిత్య ఎల్1 శోధిస్తుంది. ముఖ్యంగా సౌర తుపానుల వంటివి ఏ విధంగా వస్తాయో తెలుసుకొని అన్ని జాగ్రత్తలు తీసుకునే అవకాశం కూడా ఉంది. ఇప్పటికి ఎన్నో మార్లు రైజింగ్ ఆపరేషన్ల ద్వారా ఉపగ్రహంలోని ద్రవ ఇంధనాన్ని మండిస్తూ ఆదిత్య ఎల్1ను ఇస్రో శాస్త్రవేత్తలు నడిపించారు. ఇక శనివారం సాయంత్రం అనుకున్నది జరిగితే మన దేశంతో పాటు ప్రపంచంలోని ఇతర దేశాలకు కూడా ఈ విలువైన సూర్య పరిశోధనలు అందుబాటులోకి వస్తాయని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.

## బాధిత కుటుంబానికి భువనేశ్వరి పరామర్శ

విశాఖపట్నం, జనవరి 5, ప్రభాతవార్త విశాఖ సౌత్ నియోజకవర్గం, విశాఖ 33వ వార్డులో జాగరపు చిన్న కుటుంబాన్ని నారా భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక చిన్న (47) గుండెపోటుతో మరణించారు. బాధిత కుటుంబ యోగ క్షేమాలను భువనేశ్వరి అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి రూ.3 లక్షల చెక్కు అందజేసి ఆర్థిక సాయం అందించారు. కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

# విఆర్‌ఏల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె చేస్తాం

## గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి.అంజి

మంగళగిరి, జనవరి 5,ప్రభాతవార్త : విఆర్ఏ ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించకపోతే ఈనెల 20వ తేది తర్వాత సమ్మె చేస్తామని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి.అంజి అన్నారు.శుక్రవారం గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో మంగళగిరి సిసిఎల్ఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర వ్రహించారు.రాష్ట్రవ్యాప్తంగా గ్రామ రెవెన్యూ సహాయకులు పెద్దసంఖ్యలో ఈ ధర్నా కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి పోలీసులు శతవిధాల ప్రయత్నించి చివరకు ధర్నాచేసి వినతిపత్రం అందజేయడానికి అంగీకరించారు.ఈ ధర్నాను ఉద్దేశించి అంజి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు విజయవాడ అలంకార్ థియేటర్ వద్ద జరిగిన దీక్షలు పాదయా త్ర సందర్భంగా వచ్చి అధికారం వచ్చిన వెంటనే విఆర్‌ఏల సమస్యలన్నింటిని వారంలోపు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.నేటికి సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేశారని విమర్శించారు. 2023 సెప్టెంబర్ నెలలో ధర్నా చేసినప్పుడు డిఏ రూ.500ల వేతనంతో కలిపి ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని విమర్శించారు.నామినీలకు ప్రమోషన్ ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదన్నారు. నామినీలకు ప్రమోషన్ ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదన్నారు.గతంలో 10వ తరగతి ఉండగా,ప్రస్తుతం ఇంటర్మీడియట్,డిగ్రీ క్వాలిఫికేషన్ ఉండాలని పెట్టడం జరిగిందన్నారు. తెలంగాణా ప్రభుత్వం లాగా పేస్కేలు అమలుచేస్తామని అమలు చేయలేదని విమర్శించారు. విఆర్ఏలకు వాచ్‌మెన్, విఆర్ఓ, అటెండర్ పోస్టులు 70శాతం పెంచి ఎన్నికలలోపు ఖాళీగా ఉన్న వీఆర్వో, అటెండర్ పోస్టులను సీనియార్టి పద్ధతిలో భర్తీ చేయాలని డిమాండ్‌చేశారు.గ్రామాల్లో రీసర్వే కూడా తమ చేయిస్తున్నారని అన్నారు.బిఎల్ఓ డ్యూటీలు కూడా చేస్తున్నామన్నారు.ఈ సమస్యలన్నిటిని తక్షణం ప్రభుత్వం స్పందించి పరిష్కారం చేయకపోతే ఈనెల 20వ తేది తర్వాత సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు.సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విఆర్ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. అనంతరం భూ పరిపాలన అధికారి ఏఎండి ఇంతియాజ్‌కు సిసిఎల్ఏ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన స్పందించి మాట్లాడుతూ మీ సమస్యల పరిష్కా రానికి తమ వంతు కృషిచేస్తానని తెలిపారు.ఈ మేరకు ప్రభుత్వ దృష్టికి వెళతానని తెలిపారు. ఇప్పటికే కొన్ని సమస్యలు పరిష్కారా నికి చర్యలు చేపట్టి నట్లుగా తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు బంది,త్రినాద్, రవి, రమేష్, నాగేంద్రం, ఆంజనే యులు, సుబ్బయ్య, ప్రసాద్, వెంకటరమణ, రహిమాన్,నాగేష్ పాల్గొన్నారు.

# వైభవంగా అంతర్జాతీయ తెలుగు మహాసభలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 5, (ప్రభాతవార్త): ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన 2వ అంతర్జాతీయ తెలుగు మహా సభలు రాజమహేంద్రవరంలోని గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైన వేడుకలు అంబరాన్నంటాయి. శ్రీశ్రీ రాజ రాజ నరేంద్రుల పట్టాభిషేకం సహస్రబ్ధి నీరాజనంగా, నన్నయ భారతాంధ్రీకరణకు వెయ్యేళ్ళ సందర్భంగా ఈనెల 7వ తేదీ వరకూ ఈ మహా సభలు జరుగనున్నాయి. రాజ రాజ నరేంద్ర, నన్నయ భట్టారక, నారాయణ భట్టు వేదికలపై ఏకబిగిన కార్యక్రమాలతో సందడి చేసిన ఈ ఉత్సవాలను రాజరాజ నరేంద్ర వేదికపై విశాఖ శారదా పీఠం అధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర మహాస్వామి లాంఛనంగా ప్రారంభించారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్



స్వాగతం పలికిన ప్రారంభ సభకు చైతన్య విద్యా సంస్థల అధినేత, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ కెవివి చైతన్యరాజు అధ్యక్షత వహించారు. ఛత్తీస్‌ఘడ్ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, ఆర్ఎస్ఎస్ జాతీయ కార్యకారి వారణాసి రామ్ మాధవ్, మాజీ ఎంపి కనుమూరి బాపిరాజు, మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, మహామహోపాధ్యాయ విశ్వనాథ గోపాలకృష్ణ, పద్మభూషణ్ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, కవి అందెశ్రీ, జెఎన్టీయు విసి ప్రసాదరావు, ఎపి ఫైబర్‌నెట్ కార్పొరేషన్ ఛైర్మన్ గౌతమ్ రెడ్డి, పారిశ్రామిక వేత్త వర్మ, అష్టావధాని బులుసు అపర్ణ తదితరులు మాట్లాడారు. సభకు ముందు ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, భువన విజయం ఆకట్టుకున్నాయి. రవివర్మ, శశివర్మ, మంతెన కేశవరాజు, బైర్రాజు ప్రసాదరాజు, సత్యనారాయణ రాజు మాష్టారు, పీఎస్ రాజు, వర్మ, వేటుకూరి సూర్యనారాయణ రాజు, నీరుకొండ వీరన్న చౌదరి, నడింపల్లి సీతారామరాజు, తెలుగు మహాసభల సమన్వయకర్త సునంద రమేష్, సలహా మండలి సభ్యులు టీవీఎస్ సాయిబాబా, సుమేధ రాజు, ఫ్యూచర్ కిడ్స్ రవి, అపుస్మ అధ్యక్షుడు సుంకవల్లి మురళి, ఆకుల ప్రకాష్, బర్ల సత్యనారాయణ, ఆంధ్ర సారస్వత పరిషత్ ముఖ్య సలహాదారులు కె.రామ్‌ప్రసాద్, శతావధాని కడిమెళ్ళ వరప్రసాద్, ధవేజీ, కోట్ల కనకేశ్వరరావు, పాల్గొన్నారు.


**ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్** INDOSTAR
నమోదిత కార్యాలయం - కార్యాలయం: యూనిట్ నం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E కార్పొరేట్ ఎవెన్యూ, అంధేరి-ఘట్‌కోపర్ లింక్ రోడ్, ఛాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన**

నేను ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ("IHFPL"), అధీకృత అధికారి అయినందున దిగువ సంతకందారుడు ఇందుమూలముగా క్రింద పేర్కొన్న రుణగ్రహీత(లు) ఎవరైతే వారి చట్ట పరమైన మరియు కాంట్రాక్చుయల్ లయబిలిటీ (లు) నెరవేర్చడంలో కావాలని విఫలమైనారో అనగా రుణమొత్తాన్ని తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయి ఇండోస్టార్ హోం ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ చే అడ్వాన్స్‌డ్/గ్రాంటెడ్ గృహరుణం క్రింద ప్రిన్సిపల్ మరియు వడ్డీగా మరియు ఇతర ఛార్జీలు చెల్లించడంలో వైఫల్యం కారణంగా సదరు రుణాలు RBI నిబంధనలకు వర్తించే అనుగుణంగా IHFPL యొక్క బుక్స్‌లో నిరర్థక ఆస్తులుగా (NPAS) పరిగణింపబడినవి. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి చట్ట ప్రకారం డిమాండ్ నోటీసులు జారీ చేయడమైనది. మరియు చట్ట నిబంధనల ప్రకారం ("SARFAESI యాక్ట్) వారి చివరిగా తెలిసిన చిరునామాలకు ఇండియా పోస్ట్ ద్వారా వారి ఇంటి బయట తలుపుపై/ఇతర స్పష్టమైనచోట్ల SARFAESI చట్టం వర్తించే ఏర్పాట్లకు అనుగుణంగా జిగురుతో అంటించడమైనది. అందువలన సదరు రుణగ్రహీత(లు)కు ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా IHFPL కు అనుకూలంగా వారు సృష్టించిన సెక్యూరిటీలను IHFPL నుండి వారు గృహరుణ సదుపాయాలను వినియోగించుకొన్నందున మొత్తం బకాయి సొమ్ము అంతా తిరిగి చెల్లించవలసినదిగా ఈ డిమాండ్ నోటీస్ ప్రచురించడం ద్వారా వారికి తెలియచేయడమైనది. ఈ దిగువన వాటి వివరాలు పేర్కొనబడినవి.

| రుణ ఖాతా నం. | రుణగ్రహీత(లు) వివరాలు | ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ |
|---|---|---|---|
| LNGJW0HL-11210020242, | రుణగ్రహీత :- సత్తిబాబు గొర్లి సహరుణగ్రహీత :- నాగ లక్ష్మి గొర్లి | ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం జిల్లా యల్లమంచిలి సబ్ రిజిస్ట్రార్ యల్లమంచిలి మండలం, ఏరియవరం గ్రామ మరియు పంచాయత్, నం.31 యొక్క సర్వే నం.140చే కవర్ అయిన కొత్త అసెట్ నం.1137006959, పాత అసెట్ నం.6652, ఇం.నం.3-105 బిల్డింగ్ యొక్క ప్లింత్ 460 చ.గ లేదా 42.735 చ.మీటర్లు RCC బిల్డింగ్‌తో కలిపి 55.55 చ.గజాలు లేదా 46.45 చ.మీటర్లు యొక్క విస్తీర్ణం గల కొలతల స్థలం యొక్క ఆస్తి మొత్తం అదంతా. దాని హద్దులు క్రింది విధంగా: **తూర్పు** : పూడి బాబూరావు యొక్క ఇల్లు. **పడమర** : మున్సిపల్ రోడ్. **ఉత్తరం** : గొర్లి కుటుంబరావు యొక్క ఇల్లు. **దక్షిణం** : తాటి కాయల అప్పారావు యొక్క ఇల్లు. | రూ.5,89,395/- (రూపాయలు అయిదు లక్షల ఎనభై తొమ్మిది వేల, మూడువందల తొంభై అయిదు మాత్రమే) తేదీ: 12-డిసెంబర్-2023 |

సర్ఫాసి చట్టం యొక్క ఏర్పాట్లకు అనుగుణంగా ఈ డిమాండ్ నోటీస్(లు) యొక్క ప్రత్యామ్నాయ సర్వీస్/ప్రచురణలు చేయబడుతున్నవి. పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), నోటీసులలో పేర్కొన్న రుణ మొత్తాన్ని వడ్డీ మరియు దానికి వర్తించే ఇతర ఛార్జీలతో సహా డిమాండ్ నోటీస్ ప్రచురింపబడిన తేదీ నుండి 60 రోజులలో తిరిగి చెల్లించవలసినదిగా సూచిస్తున్నారు. విఫలమైతే సర్ఫాసి చట్టం యొక్క సెక్షన్ 13(4) ఏర్పాటు క్రింద బకాయి మొత్తాన్ని రికవరీకి ఆస్తి అమ్మకం/వేలం నిర్దేశించబడిన సెక్యూర్డ్ ఆస్తులు/తనఖా ఆస్తులను స్వాధీనం చేసుకొని తదుపరి చర్యలకు రుణ ఒప్పందం యొక్క నిబంధనల క్రింద అందుబాటులోని పరిష్కరణలు మరియు హక్కులకు ఎటువంటి భంగం లేకుండా) ఉపక్రమించవలసి వుంటుందని ఇందుమూలంగా ప్రకటిస్తున్నారు. పైన పేర్కొనబడిన పార్టీలు మరియు వారి తరపు ఏ వ్యక్తులయినా వారికి కూడా పైన పేర్కొన్న, IHFPL కు తనఖాపెట్టబడిన ఆస్తులు ఏ విధంగాను ఆసక్తి లేదా థర్డ్ పార్టీ రైట్స్ సృష్టించడం, లేదా ఆక్రమణ, ఎలీవేట్, డిస్పోజ్, బదిలీ, అమ్మకం ఎటువంటి చర్య చేపట్టవద్దని హెచ్చరించడమైనది. ఎటువంటి లావాదేవీలలైనా అటుపై తదుపరి వడ్డీతో పేర్కొన్న విధంగా మొత్తం కొరకు IHFPL యొక్క ఫస్ట్‌చార్జీకి లోబడి వుంటుంది. రుణగ్రహీతకు 13 చట్టం సెక్షన్ యొక్క ఉప-సెక్షన్ (8) యొక్క ఏర్పాటు ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందగల కాలవ్యవధి గురించి దృష్టికి తీసుకురావడమైన 11 సర్ఫాసి చట్టం ఏర్పాటు లేదా అందులోని నిబంధనలకు విరుద్ధంగా ఏవ్యక్తి చట్ట వ్యతిరేకంగా వ్యవహరించినా చట్టం ప్రకారం పెనాల్టీ మరియు జైలు శిక్షతో సహా విధించే అవకాశం వుందని తెలియజేయడమైనది.

ప్రదేశం : విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్
తేదీ : 06.01.2024

సం/- అధీకృత అధికారి
ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంతవరకూ విజయం సాధించలేడు.

-ఎమర్సన్

# అవినీతే అసలు సమస్య!

అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అవినీతి పెరిగే కొద్దీ అభివృద్ధికి తూట్లు పడక తప్పదు. అభివృద్ధి ముందుకునడిచేకొద్దీ అవినీతి వెనక్కి గుంజుతూ ఉంటుంది. కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అక్కడే అవినీతి ఏదో ఒకరూపంలో ఉంటుంది. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి నిధులు వెచ్చించకపోతే అసలు అవినీతి తలెత్తే ప్రసక్తే ఉండదు. అలాగని సంక్షేమ ప్రభుత్వాలు ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలు అభివృద్ధికి సోపానాలని రహదారులు, పరిశ్రమలు, ప్రాజెక్టులు తదితర విషయాల్లో చొరవ తీసుకొని నిధులు కేటాయించి కార్యక్రమాలు చేపట్టకపోతే అసలు ప్రజాస్వామ్యానికేఅర్థం ఉండదు. అయితే ఇందులో ప్రజాధనం ఏమాత్రం పక్కదారి పట్టకుండా దుర్వినియోగం కాకుండా చూడాల్సిన గురుతర బాధ్యత ఇటుపాలకులపైన, అటు అధికారగణం పైన ఉన్నది. అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయ అవినీతిని నియంత్రించలేకపోతున్నారు. కంచె చేను మేసినట్లు ప్రజాధనానికి కాపలా ఉండాల్సిన కొందరు పాలకులే అవినీతి బకాసురుల అవతారం ఎత్తుతున్నారు. చిన్నస్థాయి నుండి కొందరు రాజకీయ నాయకులు అవినీతి విషయంలో బరితెగించిపోతున్నారు. దేశవ్యాప్తంగా కూడా ఎంతో మంది ప్రజాప్రతినిధులపై అవినీతి ఆరోపణలు కోకొల్లలుగా వినిపిస్తున్నాయి. కొన్నింటిలో విచారణ కూడా చేయిస్తున్నారు. ఇక రాజకీయ పార్టీల నేతలు మీరు అవినీతి పరులంటే కాదు మీరే అవినీతిపరులంటూ వేదిక లెక్కి పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రులుగా పనిచేసినవారు, కేంద్ర మంత్రులుగా పనిచేసినవారు సైతం ఈ అవినీతి ఆరోపణల్లో ఇరుక్కుపోతున్నారు. అవినీతి జిడ్డు అంటకుండా ఉన్న కేరళ ముఖ్యమంత్రి పినయరాయ్ విజయన్ బంగారం స్మగ్లింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అక్కడే కాదు ఉత్తరాదిలో ఎంతో మంది ముఖ్యమంత్రులు అవినీతి కుంభకోణాల్లో మునిగితేలుతున్నారు. కేసులు, దర్యాప్తుల పేరుతో దశాబ్దాల కాలం గడుపుతున్నారు. న్యాయస్థానాల్లో చాలిచాలని సిబ్బంది, న్యాయమూర్తుల కొరత ఇలాంటి కారణాలు ఎన్నో ఈ కేసులు ఏళ్ల తరబడి కొనసాగడానికి కారణాలవుతున్నాయి. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు సంబంధించిన ఆదాయానికి మించిన ఆస్తులు అక్రమ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె నెచ్చెలి శశికళ నాలుగుయేళ్లపాటు జైలుశిక్ష అనుభవించి మొన్న ఆ మధ్యనే బయటకు వచ్చారు. ఆమెకు అప్పట్లోనే ఘనమైన స్వాగతం లభించింది. తమిళనాడులోనే కాదు ముఖ్యమంత్రులుగా పనిచేసినవారు అవినీతి కేసులు ఎదుర్కొంటున్నవారు ఎందరో ఉన్నారు. గడ్డి కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొని ముఖ్యమంత్రి పదవితోపాటు రాజకీయ ప్రాబల్యం, ప్రజాభిమానం కోల్పోయిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్ ఇప్పటికీ ఆ కేసుల నుంచి పూర్తిగా బయట పడలేకపోతున్నారు. బహుశా ఆయన శేషజీవితం అలాగే ముగిసిపోతుందేమో. హర్యానాలో 2000 ప్రాంతంలో ఉపాధ్యాయ నియామకాల్లో అవినీతి జరిగిందన్న ఆరోపణలపై అప్పటి ముఖ్యమంత్రి ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ పార్టీ అధినేత ఓంప్రకాశ్ చౌతాలా విచారణ ఎదుర్కోవలసి వచ్చింది. న్యాయస్థానం ఆదేశం మేరకు సిబిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. 2013లో ఆయనను, ఆయన కుమారుడితో మరికొందరిని దోషులుగా నిర్ధారించింది. అలాగేకాంగ్రెస్ పార్టీకి చెందిన అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి వీరభద్ర సింగ్ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలతో సిబిఐ విచారణ ఎదుర్కొన్నారు. ఇక జార్ఖండ్ రాష్ట్రంలో ఇనుప ఖనిజం, బొగ్గుగనుల కేటాయింపుల్లో చోటుచేసుకున్న అవకతవకల్లో అప్పటి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మధుకోడాపై ఆరోపణలు వచ్చాయి. జార్ఖండ్ కోర్టు ఆదేశం మేరకు సిబిఐ విచారణ చేపట్టింది, జైలుపాలయ్యారు. ఇక తాజాగా లిక్కర్ స్కామ్‌లో అనేకమంది ప్రముఖులతో పాటు ఢిల్లీ ఉపముఖ్యమంత్రి, అనేక మంది ప్రముఖుల పేర్లు వినిపిస్తున్నాయి. దర్యాప్తులు కూడా ఎదుర్కొంటున్నారు. మరికొందరు నేతలు ఈ అవినీతి ఆరోపణ ఊబిలో చిక్కుకొని ఉజ్వలమైన తమ రాజకీయ భవిష్యత్‌కు మంగళం పాడుకున్నారు. అవినీతిని సహించేది లేదని, అది ఏ రూపంలో ఉన్నా కూకటివేళ్లతో పెకిలించివేస్తామని ఇటు రాష్ట్రాల పాలకులు అటు కేంద్ర పాలకులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు, ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. కానీ అవినీతి ఏమాత్రం తగ్గడంలేదు. అవినీతి పరుల్లో భయంభక్తి లేకుండాపోతున్నది. చట్టాల్లో ఉన్న లోపాలను ఉపయోగించుకొని కొందరు అవినీతిపరులు కేసుల నుంచి బయటపడగలుగుతున్నారు. వర్ధమాన దేశాల్లో ప్రజలకు ప్రధాన సూత్రం అవినీతేనని ప్రపంచ బ్యాంకు ఎన్నోసార్లు హెచ్చరించింది. అమెరికా, జర్మనీ లాంటి దేశాల్లో లంచాలు వంటి కేసులపై గట్టి చర్యలు తీసుకుంటున్నారు. హంగేరి, దక్షిణకొరియాల్లోలంచగొండితనం నిరోధక చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తున్నారు. చైనాలో అవినీతిపరులైన నేతలకు, అధికారులకు భారీ జరిమానాలు, కొన్ని సందర్భాల్లో మరణశిక్షలు కూడా విధిస్తున్నారు. కానీ మనదేశానికి సంబంధించి చట్టాలుఎన్ని ఉన్నా అమలులో జరుగుతున్న అవకతవకలతో అవినీతి పరుల్లో భయభక్తులు సన్నగిల్లుతున్నాయి. ఉన్నతస్థాయిలో ప్రధానంగా రాజకీయ అవినీతిని నియంత్రించలేనంత కాలం పరిస్థితి ఇలాగే కొనసాగుతుంది. ఎంత అభివృద్ధి చేసినా, ఎన్ని పథకాలు ప్రకటించినా అవినీతిని అదుపు చేయకపోతే వ్యర్థమనే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలి.

ఒక గొప్ప జాతిగా మారాలనుకున్న దేశ ప్రజలకు సామూహిక క్రమశిక్షణ అన్నది అత్యావశ్యకమైన నిబంధన.



మహాత్మాగాంధీ

పేదరికం కారణంగా ఇంతవరకూ ఏ దేశం సమిసిపోలేదు. అవినీతి కారణంగానే దేశాలు నేలమట్టమయ్యాయి.



నానీ పాల్కీవాలా

## ప్రజావాక్కు



### చారిత్రక కట్టడాలను కాపాడుకుందాం

రాష్ట్రవ్యాప్తంగా వివిధజిల్లాల్లో మన పూర్వీకులు నిర్మించిన అపురూప చారిత్రక కట్టడాలు శిధిలావస్థకు చేరువలో ఉన్నాయి. అనేక కోటలు, బురుజులు కాలగమనంలో కూలిపోతున్నాయి. కరీంనగర్‌లోనిఎలగంధులఖిల్లా, ఖిలా వరంగల్‌లో రాతిస్తంభాలు, రామప్ప వేయి స్థంభాల గుడి ఇలా ఎన్నో అపురూప శిల్పకళా సంపద భవిష్యత్‌లో కనుమరుగు అవుతుందని భావన కలుగుతుంది. బహుజనులరాజ్యాధికారంకోసం ఉద్యమించిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న నిర్మించిన చారిత్రక కట్టడాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. జయశంకర్ భూపాలపల్లి ఘనపురంమండల కేంద్రంలోని కోటగుళ్లూ, జనగామ జిల్లా రఘునాథ్‌పల్లి మండంలోని ఖిలాషాపూర్ గ్రామంలో గల నాలుగు వందల ఇరవై సంవత్సరాల చరిత్ర ఉన్న కట్టడం కూలిపోవడం బాధాకరం.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రజాపాలన దరఖాస్తులు

తెలంగాణ రాష్ట్రకొత్త ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో డిసెంబర్ 28 నుండి జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకున్న తెలంగాణ ఉద్యమకారుల దరఖాస్తులలో22వకాలంలో ప్రత్యేకంగాపొందుపరచడం చాలా అభినందనీయం. దరఖాస్తులను ప్రత్యేకంగా విచారణ చేసి ప్రభుత్వ సంక్షేమపథకాలలో తప్పకుండా ప్రాధాన్యత కల్పించాలి. 250 గజాల ఇంటి స్థలం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్. బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు, తెలంగాణ ఉద్యమకారుల కాలనీలను మండల జిల్లా రాష్ట్ర స్థాయిలలో ఏర్పాటు చేయాలి. ఉచిత ప్రయాణం, ఉచిత వైద్య సదుపాయాలు కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### పర్యాటక స్థలాలను అభివృద్ధిపరచాలి

ఉమ్మడి మహబూబ్‌నగర్ (పాలమూరు) జిల్లాలో అనేక పర్యాటక స్థలాలు, దేవస్థానాలు ఉన్నాయి. పిల్లలమర్రి, అలంపురం బీచుపల్లి ఆంజనేయస్వామి దేవస్థానం గద్వాల కోట ఇలా ప్రాచీన దేవస్థానాలు కోటలు ఉన్నాయి. వీటికి పర్యాటకంగా అభివృద్ధి చేయాలి. కొత్త ముఖ్యమంత్రి ఈ విషయాన్ని గమనించాలి.

-ఎస్.రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### ట్రాఫిక్ నియమాలు పాటించండి

ప్రజల ప్రాణాలు తీసే హక్కు ఎవరికీ లేదు. ప్రతి వ్యక్తి రోడ్డు మీదప్రయాణించేటప్పుడు గమనిస్తూనే ఉంటారు. ప్రమాదాలు ముఖ్యంగా నాలుగు రకాలుగా జరుగుతున్నాయి. అవి ఒకటి యువకులు 2వీలర్‌లో ప్రయాణం చేసే వారికి లైసెన్సులు ఉండవు. అయినప్పటికీ అతివేగంగా ప్రయాణం చేయడంతో ప్రమాదాలు చేస్తూఉంటారు. మరొకటి కొంతమంది ఆటోవాళ్ల అతివేగంగా ప్రయాణం చేయడంవల్ల ప్రమాదాలకు గురి చేస్తూ ఉంటారు. మరో కొంత మంది అల్లరిమూకలు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం వల్ల అత్యధిక ప్రమాదాలు జరుగుతున్నాయి. ట్రక్కువాళ్ల అతివేగంగా ప్రయాణం చేస్తూ ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. వీరిని ఎవరు అరికట్టాలి. ఎవరు అరికడతారు. ప్రజలు ప్రతిరోజు సతమతమవుతున్న అతిపెద్ద సమస్యలు.

-కొండమూరి సుబ్బరాయుడు, సాయిపేట, కడప

### కేప్‌టౌన్ టెస్ట్ విజయం

దక్షిణాఫ్రికాతో కేప్‌టౌన్‌లో జరిగిన రెండవ క్రికెట్ టెస్ట్‌మ్యాచ్‌లో రోహిత్ సారథ్యంలో టీం ఇండియా విజయం సాధించింది. ఫాస్ట్ బౌలింగ్‌కు అనుకూలమైన పిచ్‌పై భారత ఫాస్ట్ బౌలర్లు మహమ్మద్‌సిరాజ్, బుమ్రా అత్యుత్తమ ప్రదర్శనచేశారు. సిరాజ్ దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 15 పరుగులకే ఆరు వికెట్లు సాధించగా రెండవ ఇన్నింగ్స్‌లో బుమ్రా ఆరుగురు బ్యాట్స్‌మెన్‌లను పెవిలియన్‌కు పంపారు. భారత టాప్ ఆర్డర్ బ్యాటర్లు కూడా దక్షిణాఫ్రికా బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. ఇది భారత జట్టు సాధించిన అత్యుత్తమ టెస్ట్‌మ్యాచ్ విజయాల్లో ఒకటిగా భారత్ కెప్టెన్ పేర్కొన్నారు. విదేశాల్లో ఫాస్ట్‌పిచ్‌లపై లభించిన ఈ విజయంజట్టులోని యువ క్రీడాకారులకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### అన్నీ ఉచితంగా ఇవ్వొద్దు

ప్రతి వస్తువు ఉచితంగాఇస్తే ఎవ్వరూ కష్టపడరు. అందరూ కష్టపడాల్సిందే. ఉచితంగా భోజనం, విద్య, వైద్యం, పేదరికంతో ఉన్నవాళ్లకిఇవ్వాలి. అంతేగాని అందరికీకాదు. ఉద్యోగులకు, పెన్షనర్‌లకు ఉచితపథకాలు రద్దుచేయాలి. సాధారణంగా ఆరోగ్యం, విద్యవంటి వాటిదగ్గర ఎవరూ పసినారితనం చేయరు. డబ్బులు ఖర్చు చేస్తారు. అలాంటి వాళ్ల ప్రభుత్వ పథకాలు వదులుకోవాలి. అలా చేస్తేపేదవాళ్లని ఆదుకున్నవారవుతారు.

-వి.వివేక్, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# విషసంస్కృతి విషమిస్తే విలయమే!

**సమాజంలో విపరీత ధోరణులు చూపుతున్న ఈ విషసంస్కృతిని రూపుమాపేందుకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం నడుం కట్టాలి. మమ్మీడాడీ చదువులు ఉంటే ఉండనీయండి. కానీ వాటితోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలు తెలిపే పాఠ్యాంశాలను ప్రాథమిక స్థాయి నుంచి పిల్లలు తెలుసుకునేలా విద్యావిధానం రూపొందించాలి. అలాగే ఈ క్లబ్బులు, పబ్బుల్లో, సైబర్ కేఫ్‌ల్లో నీలిచిత్రాలు, అంగాంగ ప్రదర్శనలపై ఉక్కుపాదం మోపాలి. శుభాకాంక్షలన్నీ శుభప్రదంగా ఉండాలి. ఈ విషయంలో ప్రభుత్వంతోపాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మేధావులు కల్పించుకోవాలి. మన సంస్కృతి, సంప్రదాయాలను రక్షించేందుకు సంసిద్ధులు కావాలి. ప్రజల భాగస్వామ్యమే మన సంస్కృతిపరిరక్షణకు ఏకైక మార్గం.**

దామెర్ల సాయిబాబ

చదువుకోకముందు పెసలు అనేవారు, చదివిన తర్వాత పిసలు అన్నారట వెనుకటికి ఎవరో. చదువు సంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనల్లో మార్పులు రావాలి. ఏది మంచో, ఏది చెడో గ్రహించే విచక్షణ ఈ చదువులతోపాటు పెంపొందాలి. సంస్కారం, సభ్యత అలవర్చుకోవాలి. అందుకు విద్యాబోధనే కాదు ఆ పరిసరాలు కూడా దోహదపడాలి. అందుకే గతంలో రాజులు తమ కుమారులనువిద్యాభ్యాసం కోసం ఆశ్రమాలకు పంపేవారు. ఇతర విద్యార్థులతోపాటు కలిసిమెలిసి చదువుకునేవారు. సాధ్యమైనంతవరకు తాము రాచబిడ్డలమని, రాచరికపు ప్రభావం వారి మీద పడకుండా జాగ్రత్తపడేవారు. ప్రస్తుతం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందాం. విద్యావిధానంలో సమగ్రమైన మార్పులు వచ్చాయి. అత్యంత ప్రతిభావంతులైన యువకులు అహర్నిశలు శక్తి వంచన లేకుండా కృషిచేసి దేశవిదేశాల్లో గుర్తింపు తెస్తున్నారు. కానీ పాశ్చాత్య మోజులో పడి మన సంస్కృతి, సంప్రదాయాలకు మంగళం పాడుతున్నారు. పరిస్థితి గమనిస్తే రానురాను భారతీయ సంస్కృతి అదృశ్యమైపోతుందేమోననే కలవరం కలగక తప్పదు. నూతన సంవత్సరం ఆరంభం పేరుతో వెర్రిగంతులు వేయడం, కొన్ని క్లబ్బుల్లో నృత్యాల పేరుతో చేసే వెకిలిచేష్టలు వెర్రితలలు వేస్తున్న విష సంస్కృతికి పరాకాష్ఠ. యువతీయువకులు కేరింతలు కొడుతూ నూతన సంవత్సరాన్ని స్వాగతం పేరుతో నానా హంగామా చేశారు. 'హ్యాపి న్యూయిర్' అంటూ నినాదాలు చేశారు. అసలు వారు ఎవరికి చెప్తున్నారో వారికే తెలియదు. ఈసారి పోలీసులు తీసుకున్న జాగ్రత్తలు, పటిష్టమైన చర్యల కారణంగా ప్రమాదాలు తగ్గాయనే చెప్పొచ్చు. అయినా కొన్ని పబ్బులు, క్లబ్బుల్లో ఈ ఆనందకేళిలో అదుపు తప్పి ఎంత మంది గాయపడ్డారో తెలియదు. అర్ధరాత్రితో ముగించాలని పోలీసులు ఆరాటపడినా, ఆదేశాలు ఇచ్చినా కొన్ని హోటళ్లలో తెలవార్లూ పాశ్చాత్య సంగీతపుహోరు, అశ్లీల నృత్యాల జోరులో మునిగిపోయాయి. ఇది హైదరాబాద్‌కే పరిమితం కాలేదు. తెలుగు రాష్ట్రాల్లో అనేక పట్టణాల్లో, నగరాల్లో చివరకు కొన్ని గ్రామాల్లో కూడా ఈ విష సంస్కృతి వికృత రూపం దాల్చింది. కొన్ని టీవీల్లో జుగుప్సాకరమైన నృత్యాల ప్రచారం జరిగింది. తల్లిముందు కూతురు, తండ్రి ముందు కొడుకు ఇలా కుటుంబ సభ్యులంతా కలిసి కూర్చొని టీవీ చూడలేని విధంగా కొన్ని కార్యక్రమాలు సాగాయి. ఇటువంటి కార్యక్రమాలు యువతీయువకులకు ఒకింత ఆనందం కలిగించినప్పటికీ అవి ఆ క్షణానికే పరిమితం అవుతాయి. పాశ్చాత్య సంస్కృతి ప్రభావం క్రమేణ నగరాలను దాటి కుగ్రామాలకు సైతం పాకిపోతున్నది. గ్రామీణ జనజీవన స్రవంతిలో విలీనమై భాసిల్లుతున్న మన సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే కూచిపూడి, భరతనాట్యం, జానపద కళలు పాశ్చాత్య నాగరికత వెల్లువ ఆధునిక ముసుగులో కనుమరుగైపోతున్నాయి. అనేక మతాలు, కులాల అంతరాల దొంతర్లపై నిర్మితమైన మన కళాసంస్కృతిని కాపాడుకోలేమోననిపిస్తున్నది. గతంలో జాతరలు, తిరునాళ్లు జరిగిన ఆయా ప్రాంతాలకు ఆచార వ్యవహారాలకు అద్దంపట్టే జానపద కళలు, పురాణాలకు చెందిన హరికథలు, బుర్రకథలు, ఒగ్గుకథలు, నాటకాలు, పగటివేషాలతో ఎంతో ఆహ్లాదకరంగా ప్రదర్శించేవారు. పండుగ దినాల్లో కూడా ఇలాంటి కళలతోపాటు కోలాటం, భజనలు చేస్తుండేవారు. ప్రతి కళారూపం మనసంస్కృతికి అద్దంపట్టడమేకాక ధర్మాధర్మ వివేచన, ఆలోచనల్లో ఉజ్జీవనం పెంపొందించేందుకు ఉపయుక్తంగా ఉండేవి. మనం వేసే ప్రతి అడుగులోనూ మన సంస్కృతి, నాగరికతలు విశిష్టత పరిమళాలు గుబాళిస్తుండేవి. మన ప్రతి మాటలో సభ్యత, సంస్కారం తొణికిసలాడుతుండేవి. దసరా, సంక్రాంతి ఏ పండుగ తీసుకున్నా వాటికి ఒక విశిష్టత ఉండేది. ఇప్పుడు ఆ పండుగల జాబితాలో 'జనవరి ఫస్ట్'కూడా చేరిపో


ఒక్క మాట

యింది. కానీ కళారూపాల స్థానాల్లో డిస్కో, రికార్డు డాన్సులు ప్రత్యక్షమయ్యాయి. గ్రామాల్లో సైతం వేలాదిప్రజల ముందు అంగాంగ ప్రదర్శనలు చేస్తున్నారు. మద్యం, మత్తు, సెక్స్‌సీమలుగా గ్రామసీమలు మారిపోతున్నాయి. ఏ సందర్భంలోనైనా పండుగ, పబ్బాలకేకాదు చావులాంటి విషాద సందర్భాల్లోకూడా మద్యంవాడకం విపరీతంగాపెరిగిపోతున్నది. ఒక్క తెలంగాణలోనే మొన్న జనవరి ఒకటి సందర్భంగా వెనకా ముందు మూడు రోజుల్లో ఆరువందల నలభైరెండు కోట్ల రూపాయలమద్యం అమ్ముడుపోయింది. ఐదులక్షల డెబ్బై ఐదువేల కేసులకుపైగా మద్యం, ఆరు లక్షల ఇరవైఆరువేల కేసుల బీరుసేవించారు. దీనికితోడు డ్రగ్స్ కూడా పెద్దఎత్తునే వినియోగం అయింది. సరఫరా చేస్తూ బిటెక్ విద్యార్థి ఒకరు పట్టుబడ్డాడు. ఢిల్లీ నుంచి హైదరా బాద్‌కు తీసుకువస్తున్న డ్రగ్స్‌తోసహా మరొక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ నిజామాబాద్ పోలీసులకు చిక్కాడు. ఇక రాజేంద్రనగర్ పరిధిలో ఒక ఐటి కంపెనీలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగిని డ్రగ్స్‌తోసహా పోలీసులు పట్టుకున్నారు. ఈ ఆనందకేళి కార్యక్రమంలో పాల్గొని తెల్లవారుజామున ఇంటికివెళుతూ దుర్గం చెరువు వద్ద డివైడర్‌ను ఢీకొని ఇంజినీరింగ్ కళాశాలలో సెకండియర్ చదువుతున్న ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే చనిపోగా మరొకరు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చేరి మృత్యువుతో పోరాడుతున్నాడు. ఇక గుడుంబా, అక్రమసారా గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇక వినాయక చవితి సందర్భంగా కొందరు మత్తులో తూగుతూ చిందులు వేస్తున్న దృశ్యంచూస్తే ఎవరికైనా ఆవేదన కలగకతప్పదు. ఏపండుగ అయినా మద్యం, మత్తు వినియోగం విపరీతంగా పెరిగిపోతున్నది. మన సంస్కృతిని కాపాడేందుకు ప్రభుత్వపరంగా కూడా పెద్దగా చర్యలు తీసుకున్నట్లు కన్పించదు. ఏదో సందర్భం వచ్చినప్పుడు వేదికలెక్కినప్పుడు తప్పదన్నట్లుగా హామీలు ఇస్తున్నారుతప్ప అంతగా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ విషయం ఒకటి, రెండుసార్లు రాష్ట్ర శాసనసభలో చర్చకూడా జరిగింది. ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుతున్న విష సంస్కృతి, అందువల్ల ఏర్పడుతున్న దుష్ప్రభావంపై 1999 మార్చి నాలుగోతేదీన శాసనసభలో ప్రస్తావనకు వచ్చింది. దీనిపై పలువురు శాసనసభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. అప్పటి హోంమంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి చర్చలోపాల్గొంటూ పెరుగుతున్న ఈ విష సంస్కృతి పట్ల ఆందోళన వ్యక్తంచేశారు. జంటనగరాల్లో నిబంధనలను ఉల్లంఘించే పబ్‌లకు, డిస్కోటెక్‌లకు లైసెన్సులను రద్దు చేయగలమని ప్రకటించారు. అంతెందుకు మొన్న ఆ మధ్య తెలంగాణ హైకోర్టు దృష్టికి అర్ధరాత్రి తర్వాత కూడా వికృతచేష్టలు, అరుపులు, వెర్రికేకలు వింత శబ్దాలతో క్లబ్బుల్లో జరిగే విన్యాసాలను కొందరు పౌరులు తీసుకొచ్చారు. జనవాసాల్లో అలా ఎలా అనుమతులు ఇచ్చారంటూ న్యాయస్థానం సంబంధిత అధికారులను ప్రశ్నించింది. దీంతో ఆ ప్రాంతంలో తాత్కాలికంగా తగ్గినా మళ్లీ యధాతథంగానే జరుగుతున్నాయి. ఈ విష సంస్కృతి గతంలో మగవారికే పరిమితమై ఉండేది. కానీ అది క్రమేణా యువతులు కూడా అందులో భాగస్వాములు కావడం ఆందోళన కలిగించే అంశం. మధ్యతరగతికి చెందిన యువతీయువకులుఏదోవిధంగా ఆ క్లబ్బుల్లో ప్రవేశానికి ఆరాటపడుతున్నారు. ఇదొక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. కొందరు యువతీయువకులు కేవలం తమ విలాస జీవితాలకోసం డ్రగ్స్ సరఫరాతోపాటు దొంగతనాలకు పాల్పడుతున్నారు. అంతెందుకు మొన్న జనవరి ఒకటిన డ్రగ్స్ సరఫరా చేస్తూ పట్టుబడ్డ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ తాను చేసిన అప్పులు తీర్చేందుకు ఈ డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నట్లు పోలీసుల ఎదుట అంగీకరించారు. మరోకపక్క లైంగిక నేరాలు కూడా పెరిగిపోతున్నాయి. మిగిలిన నేరాలు తగ్గుతున్నప్పటికీ ఈ నేరాలు పెరగడానికి విష సంస్కృతి కూడా కారణమని పోలీసు అధికారులు అంగీకరిస్తున్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను తెలిపేపురాణ కాలక్షేపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు అతికొద్ది ప్రాంతాలకే పరిమితమవుతున్నాయి. ముఖ్యంగా గ్రామాల పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. మఠాధిపతులు చేసే ఆసక్తికరమైన ఆధ్యాత్మిక ప్రసంగాలు, ఇతిహాస పురాణగాథలు, నిరుపేద, మధ్య తరగతి గ్రామీణులకు అందాల్సిన అవసరం ఉంది. సమాజంలో విపరీత ధోరణులు చూపుతున్న ఈ విషసంస్కృతిని రూపుమాపేందుకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం నడుం కట్టాలి. మమ్మీడాడీ చదువులు ఉంటే ఉండనీయండి. కానీ వాటితోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలు తెలిపే పాఠ్యాంశాలను ప్రాథమిక స్థాయినుంచి పిల్లలు తెలుసుకునేలా విద్యావిధానం రూపొందించాలి. అలాగే ఈ క్లబ్బులు, పబ్బుల్లో, సైబర్ కేఫ్‌ల్లో నీలిచిత్రాలు, అంగాంగా ప్రదర్శనలపై ఉక్కుపాదం మోపాలి. శుభాకాంక్షలన్నీ శుభప్రదంగా ఉండాలి. ఈ విషయంలో ప్రభుత్వంతోపాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మేధావులు కల్పించుకోవాలి. మన సంస్కృతి, సంప్రదాయాలను రక్షించేందుకు సంసిద్ధులు కావాలి. ప్రజల భాగస్వామ్యమే మన సంస్కృతి పరిరక్షణకు ఏకైక మార్గం. •

# అనాథల ఆక్రందనలు-ప్రపంచానికి శాపాలు!

ఐ.ప్రసాదరావు

రోమన్ కాలంలోనే యుద్ధాల సందర్భంగా అనాథలైన వారిని, వితంతువులను చేరదీసివారి అభివృద్ధికి సహాయ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ప్రతీ సంవత్సరం జనవరి 6వ తేదీన జరుపుకునే "ప్రపంచ యుద్ధ అనాథల దినోత్సవం (వరల్డ్ వార్ ఆర్ఫన్స్ డే)కు మాత్రం కారణం ఫ్రాన్స్‌కు చెందిన 'ఓ.యస్.ఎన్ ఫాంట్స్ ఎన్‌డిట్రెస్' సంస్థ ప్రతిపాదించింది. ప్రపంచ వ్యాప్తంగా యుద్ధాలు, వ్యాధులు, పేదరికం, కరవు ప్రకృతి విపత్తుల వలన 18సంవత్సరాలలోపు పిల్లలు తల్లిదండ్రులను కోల్పోయిన లేక ఎవరైనా కోల్పోయినట్లయితే వారిని అనాథలుగా పరిగణిస్తారు అని యూనిసెఫ్ తెలిపింది. ప్రస్తుతం ప్రపంచంలో 14 కోట్లమంది అనాథలు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. యుద్ధాల సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న అనాథలపై దృష్టి రెండవ ప్రపంచ యుద్ధానంతరం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. దీనికి కారణం రెండవ ప్రపంచయుద్ధం తరువాత ఒక్క పోలెండ్‌లోనే 3లక్షల మంది, యుగోస్లేవియాలో 2 లక్షలమంది అనాథలుగా మారారు. వీరి భవిష్యత్తు కోసం తీసుకోవలసిన చర్యలపై దృష్టి సారించారు. ప్రస్తుతం మన కళ్లముందే జరుగుతున్న "ఇజ్రాయెల్-పాలస్తీనా యద్ధంలో" సుమారు 30,000మంది మరణించారు. వారిలో 9077 మంది అభం-శుభం తెలియని పసికందులు మరణించుట చూసి యావత్ ప్రపంచాన్ని కన్నీటితో ముంచెత్తింది. అంతర్జాతీయ స్థాయిలో ఇటువంటి యుద్ధాలు ఆపడానికి అన్ని దేశాలు ముందుకు రావాలి. అనాథలుగా మారుతున్నవారి సంక్షేమం కోసం అంతర్జాతీయసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు తగిన చర్యలుచేపట్టాలి. లేకపోతే ఇటువంటి అనాథలే భవిష్యత్తులో సంఘ విద్రోహశక్తులుగా మారతారు అని గ్రహించాలి. అందుకే 'బ్రూక్ రాండోల్స్' 'కుటుంబంలేని పిల్లలు ప్రపంచంలో అత్యంత హానికలిగించే వ్యక్తులు" అని తెలిపారు. ఆధిపత్యం కోసం, మతవ్యాప్తికోసం, జాతి, లింగ, భాషా, ప్రాంత వంటి వివక్షతలతో మనుషులు మధ్య, దేశాలమధ్య ఘర్షణలు, యుద్ధాలు జరుగుతూ అనేకమంది అనాథలుగా మారుతూ




ఉండుట జరుగుతుంది. ఇక మనదేశంలో అనాథలుగా ఎక్కువ మంది మారాడానికి ప్రధాన కారణం తల్లిదండ్రులు పిల్లలను పోషించలేకపోవడం, పేదరికం, ఉపాధి లేకపోవడం. అవిద్య, కుల, మత, ప్రాంతీయ, లింగ అసమానతలు ప్రస్తుతం మన దేశంలో సుమారు 30 లక్షలమంది అనాథలుగా ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో ఎక్కువమంది చైల్డ్ అబ్యూసైకి, అక్రమ రవాణాకు గురవుతున్నారు. భిక్షాటన, స్కైవింజర్ వంటి వృత్తులు చేపడుతున్నారు. అవిద్య, అనారోగ్యం, పోషకాహార లోపం, ఇంటి వసతి లేకపోవడం, కుటుంబ కారణాలు వంటి సమస్యలతో బాధపడుతున్నారు. అంతర్జాతీయ న్యాయసూత్రాలకు అనుగుణంగా ప్రతి దేశం పయనించాలి. లేకపోతే 'పెరిగే అనాథల సంఖ్య' పెను ఉపద్రవాలకు కారణం అవుతుందని గ్రహించాలి. 2015 నాటికే ప్రపంచ వ్యాప్తంగా 14కోట్లమంది ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో అసియాలో 6.1 కోట్లు, ఆఫ్రికాలో 5.2 కోట్లు, లాటిన్ అమెరికా, అరేబియన్ దేశాల్లో ఒక కోటి, తూర్పుఐరోపా, సెంట్రల్‌ఆసియాలో 73లక్షల మందిఅనాథలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇలా వివిధరకాలుగా అనాథలుగా మారుతున్న వారి సంక్షేమం, ఆరోగ్యం, చదువు, ప్రయోజకులుగా మార్చే ఉద్దేశ్యంతోనే ప్రపంచవ్యాప్తంగా యుద్ధ అనాథల దినోత్సవం జరుపుకుంటున్నాం. ముఖ్యంగా అభివృద్ధిచెందినదేశాలు తమ ఆధిపత్యం ధోరణి విడనాడాలి. అంతర్జాతీయ సంస్థలు పారదర్శకంగా పనిచేయాలి. అసమానతలు, వివక్షతల నిర్మూలనకు కృషి చేయాలి. ధనిక, పేద ప్రజల మధ్య అంతరం తగ్గించాలి. జాతి, లింగ, వివక్షతను తొలగించాలి. ఆర్థిక, సామాజిక అంతరాలు తగ్గించాలి. విద్య అందరికీ సమానంగా అందించాలి. సామ్యవాద లౌకిక, ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రపంచ దేశాలు పయనించాలి. దోపిడీ వ్యవస్థలకు, అవినీతి, లంచగొండితనం, అఘాయిత్యాలు, మానభంగాలు వంటి వాటిపై పోరుబాట పట్టాలి. ముఖ్యంగా అనాథలను వివక్షతతో చూడరాదు. మానసికంగా శారీరకంగా హింసించరాదు. లైంగిక వేధింపులు చేయరాదు. చదువు, సంస్కారం నేర్పాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. వలసలను అరికట్టాలి. 'అనాథలే నిజమైన దేశభక్తులు' అని ప్రపంచానికి చాటి చెప్పాలి. అనాథల ఆక్రందనలు ప్రపంచానికి శాపాలు అని గ్రహించాలి. అనాథలను అన్నిరకాలుగా అభివృద్ధిపరచి, మంచి పౌరులుగా తీర్చిదిద్దుటయే ఆ యుద్ధ అనాథల దినోత్సవ పరమార్థం. •

# కొత్త ప్రభుత్వ పాలనలో కొత్తతరం పాలన చూస్తామా?

డా. సదానందం గుళ్లపెల్లి

భారతదేశంలో ఒక సుదీర్ఘమైన పోరాటాలు చేసేప్రజలు ఎవరైనా ఉన్నారు అంటే అది తెలంగాణ ప్రజలు మాత్రమే అని గొప్పగా చెప్పుకోవచ్చు. ఎందుకంటే ఈ గడ్డ ప్రజలు 75ఏళ్లపాటు నిర్విరామంగా అలసట లేకుండాపోరాటాలు చేస్తూనే ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఉద్యమ ఆశయాలు బిఆర్‌ఎస్‌లో ఉన్న ఉద్యమకారులు మాత్రమే నెరవేర్చుతారు అని ప్రజలు 2014లో టిఆర్‌ఎస్ పార్టీకిఅధికారం అప్పచెప్పారు. మొదటి ప్రభుత్వంలో ఉద్యమకారులకు పదవులువచ్చాయి. మొదట్లో కొంతవరకుకాళేశ్వరం, మిషన్ కాకతీయ, భగీరథ పథకాలు మొదలెట్టారు. కానీ ఉద్యోగ నిరుద్యోగ సమస్యలు నీరుగార్చడంతో ప్రభుత్వ వ్యతిరేకత చాలాపెరిగింది. కానీ 2018 ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పార్టీ చంద్రబాబు పార్టీతో పొత్తుపెట్టుకోవడంతో తెలంగాణ సెంటిమెంటును పండించి అనూహ్యంగా టిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చింది. కానీ రెండవసారి ప్రభుత్వంలో ఉద్యమకారుల ఊసేలేకుండాపోయింది. తద్వారా సగటుప్రజలకు పాలకులు దూరమయ్యారు. నియామకాలు, ఉద్యోగులు, నిరుద్యోగుల విషయంలో ప్రభుత్వ అసమర్థత కొట్టొచ్చినట్టు అగుపడింది. పాలనమీద వ్యతిరేకత పెరిగింది. ప్రభుత్వ నిర్బంధాలను అధిగమించి తెలంగాణ సమాజం పోరాటాలు చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. టిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుమూడేళ్లకే మేడిగడ్డవద్ద కుంగిపోయింది. కార్పొరేట్ వైద్యం మొత్తాన్ని కబళించేస్తాం అన్నారు. కానీ కనీసం ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్స్‌లేని పరిస్థితిని చూశాం. కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్య అన్నారు. కానీ గల్లీకి ఒక బెల్టుషాపుల పేరుతో మద్యం మాత్రం ఏరులైపారింది. ఉద్యోగాలు లేక, ఉద్యోగాల పేపర్లు లీక్ అయి, యూనివర్సిటీలలో భర్తీలేక నిరుద్యోగుల అవస్థలు అనంతం. ఉద్యమంలో చెప్పినట్లు దళిత ముఖ్యమంత్రి లేరు. అలాగే బిసి, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రాజ్యాధికారం ఇవ్వాల్సిన చోట దళితబంధు, బర్లు, గొర్లు, చేపలు, భవనాలు అంటూ ఏమరుస్తూ ఉద్యమ పార్టీ కాస్త కుటుంబ పార్టీగా మారిపోయి తీవ్రమైన వ్యతిరేకతతో అధికారం కోల్పోయి ఈ ఎన్నికల్లో 39స్థానాలు మాత్రమే గెలవగలిగింది. రాష్ట్రం ఏర్పడిన దశాబ్దకాలంపాటు అధికారంలో ఉన్న టిఆర్‌ఎస్ పాలన మీద ప్రజల పక్షం నుండి కొట్లాడిన ప్రధాన పార్టీలుగా కాంగ్రెస్, బిజెపిలు ప్రజల్లోకి వెళ్లాయి. అయితేమొదట్లో రెండుదఫాలుగా కాంగ్రెస్ నుండి ఎమ్మెల్యేలు గెలవడం తరువాత టిఆర్‌ఎస్ పార్టీలోకి పోవడంతో కాంగ్రెస్ పార్టీబలహీనపడింది. రేవంత్‌రెడ్డి పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికవడం, బట్టి విక్రమార్క సిఎల్పీ నేతగా పాదయాత్రలు చేయడం పార్టీకి కలిసివచ్చిన అంశాలు. అలాగే 2019 పార్లమెంటు ఎన్నికలలో బిజెపిపార్టీ నాలుగు సీట్లు గెలవడం, బండి సంజయ్ అధ్యక్షుడు అయినా తరువాత జిహెచ్‌ఎంసి ఎన్నికలు, దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో విజయం సాధించడం, అలాగే సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రలతో గ్రామీణ ప్రాంతాలకు పార్టీని విస్తరించడంతో తెలంగాణలో టిఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయ పార్టీగా బిజెపి అని ప్రజల్లోకి బాగాపోయింది. కానీ అది కుదరలేదు. తరువాత సమయంలో కర్ణాటకలో కాంగ్రెస్ గెలవడంతో అదే జోరు తెలంగాణలో కూడా ఉంటదని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భావించారు. ఈ రెండు విషయాలు ప్రజల్లోకి పోయిన సందర్భంలో బిజెపి పార్టీలోని నాయకుల మధ్య విభేదాలను పరిష్కరించే ప్రయత్నంలో భాగంగా బండి సంజయ్ అధ్యక్ష పదవినుండి తప్పించి కేంద్ర నాయకత్వం వ్యూహాత్మక తప్పిదం చేసింది. కిషన్‌రెడ్డి బిజెపిపార్టీ అధ్యక్షుడు అయ్యాక పరిస్థితిని అంచనా వేయడంలో వైఫల్యం అయ్యారు. చివరికి కేంద్ర నాయకత్వం కళ్లుతెరిచి పార్టీ శ్రేణులు పూర్తిగా నిరుత్సాహంలోకి వెళ్లకుండా ఉండేందుకు ఎన్నికల సమయంలో వ్యూహాత్మకంగా ఎన్నికల్లో గెలిస్తే బిసిని ముఖ్యమంత్రిని చేస్తామని, ఎస్సీ వర్గీకరణకుమద్దతు ఇస్తూ మాదిగ విశ్వరూప మహాసభకు ప్రధానిరావడం లాంటివి జరిగినా కూడా అప్పటికే జరగాల్సిన నష్టంజరిగిపోయి చివరికి ఎన్నికల్లో 8స్థానాల్లో మాత్రమేగెలిచింది. కర్ణాటకలో కాంగ్రెస్ గెలవడంతో దానిప్రభావం తెలంగాణలో ఉంటుంది కాబట్టిఇక్కడ కాంగ్రెస్ గెలవకుండా బిఆర్‌ఎస్, బిజెపి పార్టీలు ఒక్కటయ్యాయి. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దశాబ్ద కాలం తరువాత ఇప్పుడు తెలంగాణ ఇచ్చినపార్టీ అధికారంలోకి వచ్చింది. కానీ ఈ కొత్త ప్రభుత్వం ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. అందులో ఒకటి బిఆర్‌ఎస్ పార్టీకి పదేళ్ల ప్రతిపక్షం లేకుండా పాలనకొనసాగింది. కానీ ఇప్పుడు అలా కాదు. బలమైన ప్రతిపక్షం స్థానంలో బిఆర్‌ఎస్ నుండి కెసిఆర్, కెటిఆర్‌లను ఎదుర్కోవల్సి ఉంటుంది. బిఆర్‌ఎస్ పార్టీ చేసిన తప్పులను సరిచేస్తూ, ఉద్యమ ఆకాంక్షలైన నీళ్లు, నిధులు, నిరుద్యోగ, ఉద్యోగ సమస్యలు, విద్య, వైద్యరంగాల పటిష్టత, రైతాంగ సమస్యలు పరిష్కరిస్తూ అన్నిరంగాలను అభివృద్ధి చేస్తూ, గ్రామాల్లో మద్యం మాత్రం ఏరులైపారకుండా బెల్టుషాపుల తొలగింపు చేయాలి. కొత్త రాష్ట్రంలో కొత్తరకం, కొత్తతరం పాలనతో సబ్బండ వర్గాల ప్రజలకు రాజ్యాధికారం ఇవ్వడంలో కాంగ్రెస్‌పార్టీ కృషి చేయాలి. •

06-1Pg5:Layout 1 1/1/02 5:49 AM Page 1








## పవార్ మనవడి సంస్థలో ఇడి సోదాలు

**ముంబయి,జనవరి 5:** మనీ లాండరింగ్ ఆరోపణల నేపథ్యంలో ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్ మనవడికి చెందిన సంస్థలో శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టరేట్ సోదాలు నిర్వహించింది. పవార్ మనవడు రోహిత్ పవార్‌కు చెందిన బారామతి ఆగ్రో,అనుబంధ సంస్థల్లో తినిఖీలు జరిగాయి. మహారాష్ట్ర స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంకు కుంభకోణంలో మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా భారామతి, పుణె, ఔరంగాబాద్, అమరా వతితో సహా దాదాపు ఆరు ప్రాంతాల్లో ఈ సోదాలు కొనసాగాయి. రోహిత్ పవార్.. శరద్ పవార్ సోదరుడి మనవడు. మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు పలు ఇడీ సమన్లు ఇచ్చిన నేపథ్యంలో శరద్ పవార్ ఆయనకు మద్దతు పలికారు. విపక్షాలను అణచివేసేందుకు దర్యాప్తు సంస్థలను భాజీపా దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. అప్ అధినేతను ప్రజలు ఓటేసి ఎన్నుకున్నారన్నారు. ఇప్పటికే ఆప్‌నేతలు జైల్లో ఉన్నారని, కేజ్రీవాల్‌ను కూడా అరెస్టు చేసేందుకు చర్యలు ప్రారంభించారని దుయ్యబట్టారు. బీజేపీ హిట్లరా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కాలిఫోర్నియాలో హిందూ ఆలయంపై దాడి

**వాషింగ్టన్, జనవరి 5:**కాలిఫోర్నియా హేవార్డ్‌లోని హిందూ ఆలయంపై దాడి జరిగింది. స్థానిక షేరావలి (దుర్గాదేవి) ఆలయంపై కొందరు దుండగులు, ఖలిస్థానీకి మద్దతుగా, భారత్‌కు వ్యతిరేకంగా రాతలురాశాలు. ఈ విషయాన్ని ది హిందూ అమెరికన్ ఫెడరేషన్ (హెచ్ఎఎఫ్) ఎక్స్'లో పేర్కొంది. బే ఏరియాలోని మరో హిందూ ఆలయంపై ఖలిస్థానీ మద్దతు రాతలు




రాశాలు. హేవార్డ్‌లోని ది విజయస్ షేరావలి ఆలయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రెండు వారాల క్రితం స్వామి నారాయణ్ ఆలయపంఐ దాడి, వారం క్రితం శివ్‌దుర్గ ఆలయంలో దొంగతనం తర్వాత ఇప్పుడీ ఘటన చోటు చేసుకొంది. ఆలయ పెద్దలతో, స్థానిక పోలీసులతో హెచ్ఎఎఫ్ టచ్‌లో ఉంది' అని పేర్కొంది. ఖలిస్థానీల నుంచి ముప్పు పెరుగుతుండడంతో సెక్యూరిటీ కెమెరాలు, అలారమ్ బెల్స్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని హెచ్ఎఎఫ్ పేర్కొంది. అమెరికాలోని ఆలయ పెద్దలు హిందూ అమెరికన్ టెంపుల్ సేఫ్టీ గైడ్‌ను చూడాలని సూచించింది. అక్టోబర్‌లో కాలిఫోర్నియాలోని శాక్రమెంటో నగరం పార్క్‌వే ప్రాంతంలో ఉన్న ఓం రాధా కృష్ణా మందిరంలో హుండీ చోరీకి గురైంది. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు, ఆరుగురు దుండగులు చోరీకి పాల్పడినట్లు గుర్తించారు.



## మావోరి తెగ భాషలో ప్రసంగించి అదరగొట్టిన మహిళా ఎంపి

**వెల్లింగ్టన్, జనవరి 5:** న్యూజిలాండ్‌లో మావోరి తెగకు చెందిన 21 ఏళ్ల మహిళా ఎంపి హనా రాహితి మైపి క్లార్క్ తొలిసారి ఇటీవల పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. 170 యేళ్ల న్యూజిలాండ్ పార్లమెంట్ చరిత్రలో అతిపిన్న వయసులో ఎంపికైన నేతగా ఆమె రికార్డు క్రియేట్ చేశారు. గత యేడాది అక్టోబరులో జరిగిన ఎన్నికల్లో ఆమె పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. హౌరకి వైకాటో స్థానం నుంచి ఆమె గెలుపొందారు. న్యూజిలాండ్ స్థానిక తెగ మావోరిల గురించి మైపిక్లార్క్ చాన్నాళ్ల నుంచి పోరాటం చేస్తున్నారు. అయితే పార్లమెంట్‌లో తొలి ప్రసంగం చేసిన మైపిక్లార్క్ మావోరి భాషలో మాట్లాడారు. భావోద్వేగానికి లోనైన ఆమె చాలలా ఆవేశపూరితంగా మావోరి స్వరాన్ని వినిపించారు. మీ కోసం చస్తా.. కానీ మీ కోసం కూడా జీవిస్తాను అని ఆమె తన ప్రసంగంలో పేర్కొన్నారు. మావోరిలో తమ భాషలో మాట్లాడుతుంటే ఎలాంటి సంకేతాలు ఇస్తారో.. అలా ఆమె పార్లమెంట్‌లో మాట్లాడుతూ అందర్నీ ఆకర్షించారు. అక్లాండ్, హామిల్టన్ మధ్య ఉన్న చిన్న పట్టణం హంట్లే ఆమె సొంత ఊరు. అక్కడ మావోరి కమ్యూనిటీ గార్డెన్ నడిపిస్తోంది. మొక్కల పెంపకంపై చిన్నారులను ఆమె ఎడ్యుకేట్ చేస్తోంది. చంద్రమానం క్యాలెండర్ ప్రకారం మావోరిలు గార్డెనింగ్ చేస్తుంటారు. మావోరి తెగ ప్రజల స్వరాన్ని పట్టించుకోవాలని ఆమె తన ప్రసంగంలో పేర్కొన్నారు.


# జైల్లోని తమిళనాడు మంత్రికి సుప్రీంలో ఊరట

**న్యూఢిల్లీ,జనవరి 5:** మనీలాండరింగ్ కేసుతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేసిన తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీకి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. బాలాజీని మంత్రి పదవి నుంచి తప్పించాలంటూ ఓ సామాజిక కార్యకర్త దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం శుక్రవారం కొట్టివేసింది. తమిళనాడు ముఖ్యమంత్రి అనుమతి లేకుండా రాష్ట్ర కేబినెట్ నుంచి తొలగించడం కుదరదని కోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. పోర్ట్‌ఫోలియో లేని బాలాజీని మంత్రిగా కొనసాగాలా వద్దా అనేది ముఖ్యమంత్రే నిర్ణయిస్తారని చెబుతూ ఇంతకు ముందు మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం సమర్థించింది. ఒక మంత్రిని తొలగించే అధికారం గవర్నర్‌కు ఉందా?లేదా? అనే విషయాన్ని హైకోర్టు పరిగణలోకి తీసుకుంటుంది. అంతే గానీ సంబంధిత వ్యక్తిగా కొనసాగాలా వద్దా అనే దానిపై నిర్ణయం తీసుకునే బాధ్యతను ముఖ్యమంత్రికి వదిలివే



స్తుంది అని జస్టిస్ అభయ్ శ్రీనివాస్ ఓకాతో కూడిన ఏకసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. మద్రాస్ హైకోర్టు అభిప్రాయంతో ఏకీభవిస్తున్నామని అత్యున్నత ధర్మాసనం పేర్కొంది. ఈ విషయంలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపింది. గతంలో మద్రాస్ హైకోర్టు తీర్పును సామాజిక కార్యకర్త ఎంఎల్ రవి సుప్రీం కోర్టులో సవాల్ చేశారు. మనీలాండరింగ్ కేసులో బాలాజీని దర్యాప్తు సంస్థ ఇడి అరెస్టు చేసినప్పటికీ.. ఆయన తమిళనాడు ప్రభుత్వంలో పోర్ట్‌ఫోలియోలేని మంత్రిగా కొనసాగడంపై అభ్యంతరం వ్యక్తం చేశారాయన. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. ప్రజా ప్రాతినిధ్య ప్రకారం కూడా క్రిమినల్ ప్రాసిక్యూషన్ పెండింగ్‌లో ఉన్న వ్యక్తిని మంత్రి పదవిని నిర్వహించకుండా నిరోధించలేదని, కేవలం అతడు దోషిగా తేలితే మాత్రమే ఆ పదవికి అనర్హుడిగా గుర్తిస్తారని కోర్టు ప్రస్తావించింది. ఎంఎల్‌రవి పిటిషన్‌ను తోసిపుచ్చింది. కాగా మనీ లాండరింగ్ కేసులో సింథిల్ బాలాజీని ఇడి అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన జ్యూడీషల్ కస్టడీలో ఉన్నారు. అయితే ఆయన అనారోగ్యం బారిన పడటంతో మంత్రి సెంథిల్ బాలజీని బెయిల్‌పై బయటకు తీసుకొచ్చేందుకు న్యాయవాదులు తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. హైకోర్టు, సుప్రీం కోర్టులోనూ సెంథిల్‌కు బెయిల్ దక్కలేదు.

# అంతరిక్షంలో పిఒఇఎం-3 పనితీరును పరీక్షించిన ఇస్రో



అంతరిక్షంలో కృత్రిమ కక్ష్య కోసం ప్రయోగించిన పిఓఇఎం3

**శ్రీహరికోట (తడ), జనవరి 5 ప్రభాతవార్త:** ఈ నెల 1న శ్రీహరికోట నుంచి పిఎస్‌ఎల్‌వి సి-58 రాకెట్ ద్వారా ప్రయోగించిన ఉపగ్రహాల శ్రేణి అక్కడ కృత్రిమ కక్ష్య ఏర్పాటు చేసుకున్న వైనాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు పరీక్షించారు. ఈ మేరకు శుక్రవారం ఇస్రో ఒక ప్రకటన చేసింది. ఎక్స్‌పో శాట్ ఉపగ్రహంతో పాటు మరో తొమ్మిది మినీ పేలోడ్లను ఆ రాకెట్ ద్వారా ప్రయోగించారు. రాకెట్ శీర్ష భాగంలోని నాలుగో దశలో ఉన్న ద్రవ ఇంధనాన్ని మండిస్తూ ఈ దశను కిందికి దించారు. ఇక్కడ కక్ష్య వేదిక, ఇతర సాంకేతిక అంశాలను ద్రవ ఇంధనం ఎంత మిగిలి ఉందన్న దానిని కూడా శాస్త్రవేత్తలు పరీక్షించారు. ఫ్యూయల్ సెల్ ప్లైట్ సామర్థ్యంతో మిషన్లను శక్తివంతం చేయడం, నీటిని మాత్రమే విడుదల చేయడం ఈ ఇంధన ఘట్టాలు అంతరిక్ష ఆవాసాలలో భవిష్యత్‌లో విద్యుత్ ఉత్పత్తికి గల అవకాశాలను కూడా పరిశీలించారు. పిఓఇఎం3 ప్లాట్‌ఫారంపై అయాన్ సెల్స్ యొక్క పరికరాన్ని ఇస్రో విజయవంతంగా ప్రదర్శించింది.

బ్యాటరీ మార్స్ పొదుపుతో సెల్‌లు భవిష్యత్‌లో స్పేస్ మరియు గ్రౌండ్ అప్లికేషన్లను తేలికగా మరింత సమర్ధవంతంగా చేయడానికి అనుసంధానం చేశారు. మొత్తంమీద అంతరిక్షంలో కూడా ఇస్రో సామర్థ్యం ఈ విధంగా కృత్రిమ స్టేషన్ల వంటివి ఏర్పాటు చేసుకుని అక్కడి నుంచి పరిశోధనలు చేయడానికి అవకాశాలకు మరింత దగ్గరైంది.

# ఖతర్‌లో భారతీయులకు జైలుశిక్ష: అప్పీలుకు 60 రోజుల గడువు

**ఖతర్, జనవరి 5:** ఖతర్‌లో గూఢచర్యం ఆరోపణలపై అరెస్టైన 8మంది భారత నేవీ మాజీ ఉద్యోగులకు మరింత ఊరట లభించింది. వీరికి విధించిన మరణశిక్షను ఇప్పటికే న్యాయస్థానం జైలు శిక్షగా మార్చింది. తాజాగా దీనిపై కూడా అప్పీలు చేసుకోవడానికి 60 రోజుల వ్యవధిని ఇచ్చినట్లు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ వెల్లడించారు. 'ఎనిమిది మంది భారతీయుల పిటిషన్‌పై డిసెంబరు 28న అక్కడి కోర్ట్ ఆఫ్ అప్పీల్ తీర్పునిచ్చింది. వారి మరణశిక్ష రద్దు చేసి జైలు శిక్షగా మార్చింది. మా న్యాయ బృందానికి తీర్పు కాపీ అందింది. మరణశిక్షను రద్దు చేసిన విషయాన్ని మాత్రం నేను కచ్చితంగా చెప్పగలను. మిగిలిన అంశాలు రహస్యం. ఈ సందర్భంగా కోర్టు భారత న్యాయ సహాయ బృందాలకు 60 రోజుల గడువు ఇచ్చింది. ఈ లోగా జైలు శిక్షపై కూడా అప్పీలు చేసుకోవచ్చని పేర్కొంది. ఈ అప్పీలు ఖతర్ అత్యున్నత న్యాయస్థానం ఎదుట విచారణకు వస్తుంది' అని వివరించారు. ఇక మరణశిక్ష రద్దు చేసిన నాటి నుంచి ఈ 60



రోజుల గడువు మొదలైందని పేర్కొన్నారు. 8 మంది భారత నౌకాదళ మాజీ సిబ్బందిని 2022లో ఖతర్ అధికారులు అదుపులోకి తీసుకొన్నారు. వారిలో కెప్టెన్లు సౌరభ్ వశిష్ఠ్, నవతేజ్ గిల్, కమాండర్లు బీరేంద్ర కుమార్ వర్మ, పూర్ణేందు తివారీ, సుగుణాకర్ పాకాల, సంజీవ్ గుప్తా, అమిత్ నాగ్‌పాల్, సెయిలర్ రాగేశ్ ఉన్నారు. వీరిలో సుగుణాకర్ విశాఖ వాసి. వీరిపై గూఢచర్యం ఆరోపణలున్నాయని కొన్ని కథనాలు పేర్కొన్నాయి. దాదాపు రెండు నెలల తర్వాత అతికష్టం మీద భారత దౌత్య సిబ్బందితో కలిసే అవకాశం వీరికి కల్పించారు. 2023 మార్చి దాకా వారిపై నేరాభియోగాలనూ వెల్లడించలేదు. అక్కడి ప్రాథమిక కోర్టు రెండు, మూడుసార్లు మాత్రమే విచారణ జరిపింది. వారిపై ఉన్న అభియోగాలతో ఏకీభవిస్తూ మరణశిక్షను ఖరారు చేసింది. ఈ కేసు వివరాలపై ఇటు మన విదేశాంగ శాఖ, అటు ఖతర్ ప్రభుత్వం మౌనం వహించాయి. మరోవైపు భారత్ దౌత్య, న్యాయ మార్గాల్లో తీవ్రంగా ప్రయత్నించి కొంత సఫలీకృతమైంది. గల్ఫ్ దేశమైన ఖతర్‌లో లక్షల సంఖ్యలో భారతీయులు వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్నారు. భారత్ పెద్ద ఎత్తున ఎల్ఎన్‌జిని అక్కడి నుంచే దిగుమతి చేసుకుంటోంది. దోహాకు గణనీయంగా ఎగుమతులు చేసే దేశాల్లో భారత్ ఒకటి. ఉగ్రవాదానికి ఊతమిస్తోందనే ఆరోపణలపై గతంలో సౌదీ, యుఎఇ, బహ్రెయిన్, ఈజిప్ట్ దేశాలు ఖతర్‌కు దారితీసే జల, వాయు, భూమార్గాలను దిగ్బంధించాయి. ఆ కష్ట సమయంలో కూడా మనదేశం నిర్మాణ సామగ్రి, ఆహార సరఫరాలో దోహాకు లోటు చేయలేదు. ఇరుదేశాల మధ్య రక్షణ సహకార రంగ ఒప్పందాలున్నాయి.

# అగ్రరాజ్య హెచ్చరికలు బేఖాతరు.. ఎర్రసముద్రంలో ఆగని హౌతీ దాడులు



**వాషింగ్టన్, జనవరి 5:** అగ్రరాజ్యం అమెరికా సహా 12 దేశాలు చేసిన హెచ్చరికలను హౌతీ రెబల్స్ బేఖాతరు చేశారు. ఎర్రసముద్రంలో ఉద్రిక్తతలను మరింత పెంచే దుందుడుకు చర్యలకు పాల్పడ్డారు. పేలుడు పదార్థాలతో కూడిన ఓ డ్రోన్ బోట్‌ను పేల్చివేశారు. ఈ ఘటనలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించలేదు. ఎర్రసముద్రంలో సరకు రవాణా నౌకలపై దాడి చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హౌతీ రెబల్స్‌కు అమెరికా సహా 12 దేశాలు బుధవారమే హెచ్చరికలు జారీచేశాయి. ఈ అక్రమ దాడులకు వెంటనే ముగింపు పలకాలని సూచించాయి. ఒక ప్రకటన విడుదల చేశాయి. ఈ ప్రకటనపై బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, జపాన్ తదితర దేశాలు సంతకాలు చేశాయి. ఇది జరిగిన ఒక రోజు వ్యవధిలోనే హౌతీలు మరో దాడికి పాల్పడడం విశేషం. సముద్రంలో దాదాపు 80 కిలోమీటర్ల లోపలికి చొచ్చుకెళ్లి, నౌకల రవాణాతో రద్దీగా ఉండే ప్రాంతంలో గురువారం డ్రోన్ బోట్ పేలిపోయిందని పశ్చిమాసియాలో అమెరికా నావికాదళాలకు నేతృత్వం వహిస్తున్న వైస్ అడ్మిరల్ బ్రాడ్ కూపర్ తెలిపారు. ఆ సమయంలో కొన్ని మైళ్ల దూరంలో వాణిజ్య, అమెరికా నేవీకి చెందిన నౌకలు ఉన్నట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు హౌతీలు ఎర్రసముద్రంలో 25 దాడులకు పాల్పడ్డట్లు కూపర్ వెల్లడించారు. దీంతో నౌకలకు రక్షణగా గత నెల అమెరికా సహా మరికొన్ని దేశాలు కలిసి ఆపరేషన్ 'ప్రాస్పెరిటీ గార్డియన్' చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం దీంట్లో 22 దేశాలు భాగస్వామ్యమైనట్లు తెలిపారు. రెండు క్రూజ్ క్షిపణులు, ఆరు యాంటీ-షిప్ బాలిస్టిక్ క్షిపణులు', 11 డ్రోన్లను కూల్చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతానికైతే యెమెన్‌లోని హౌతీ స్థావరాలపై దాడి చేసే ఉద్దేశం లేదని చెప్పారు. ఆపరేషన్ ప్రాస్పెరిటీ కేవలం రక్షణాత్మక చర్యల కోసమే ఏర్పాటైందని వివరించారు. మరోవైపు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో అమెరికా ప్రతినిధి మాట్లాడుతూ ఎర్రసముద్రంలో హౌతీల దాడులు తీవ్ర దశకు చేరుకున్నట్లు తాము భావిస్తున్నామని తెలిపారు. యెమెన్‌లో అత్యధిక భూభాగంపై పట్టున్న హౌతీలు 2023 నవంబరు 19 నుంచి ఎర్ర సముద్రంలో దాడులకు పాల్పడుతున్న విషయం విదితమే. గాజాలో ఇజ్రాయెల్ సైనిక చర్యను నిరసిస్తూ వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీంతో పలు నౌకలు తమ మార్గాలను మార్చుకున్నాయి. ఫలితంగా రవాణా ఖర్చులు భారమవుతున్నాయి.


# సిజెఐ ముందు రెండు విస్కీ బాటిళ్లు..



**న్యూఢిల్లీ, జనవరి 5:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ ముందు రెండు విస్కీ బాటిల్స్ ఉంచారు. ఇది చూసిన ఆయన గట్టిగా నవ్వారు. ఈ బాటిల్స్ మీరు తెచ్చారా? అని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహ్తగిని ప్రశ్నించారు. రెండు మద్యం కంపెనీల మధ్య ట్రేడ్‌మార్క్ ఉల్లంఘన వివాదానికి సంబంధించిన కేసు విచారణ సందర్భంగా ఈ సంఘటన జరిగింది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన జెకె ఎంటర్‌ప్రైజెస్ కంపెనీ 'లండన్ ప్రైడ్' పేరుతో మద్యం తయారు చేస్తోంది. అయితే తమ కంపెనీ 'బ్లెండర్స్ ప్రైడ్' ట్రేడ్‌మార్క్ 'ఇంపీరియల్ బ్లూ' బాటిల్ రూపాన్ని జెకె ఎంటర్‌ప్రైజెస్‌పై తాత్కాలికంగా నిషేధం విధించాలని మధ్యప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించగా ఆ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. కాగా, మధ్యప్రదేశ్ హైకోర్టు ఆదేశాలపై పెర్నోడ్ కంపెనీ సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. సిజెఐ చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం దీనిపై శుక్రవారం విచారణ జరిపింది. రెండు ఉత్పత్తులను కోర్టులోకి తీసుకురావడానికి అనుమతించాలని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహ్తగీ, ధర్మాసన్నా అభ్యర్థించారు. అనంతరం రెండు మద్యం బాటిళ్లను తన టేబుల్‌పై ఉంచి వాదనలు వినిపించారు. మరోవైపు సుప్రీం కోర్టులో రెండు విస్కీబాటిల్స్ చూసిన సిజెఐ చంద్రచూడ్ బిగ్గరగా నవ్వారు. 'ఈ సీసాలు మీతోపాటు తీసుకు వచ్చారా?' అని సీనియర్ న్యాయ వాది ముకుల్‌ను అడిగారు. అవునని బదులిచ్చిన ఆయన రెండు ఉత్పత్తుల మధ్య సారూప్యతను చూపించడానికి వాటిని తెచ్చినట్లు చెప్పారు. ఈ కేసులో ట్రేడ్ మార్క్ ఉల్లంఘన ఎలా జరిగిందో అన్నది ఆయన వివరించారు. దీంతో గతంలో ఇలాంటి తరహా కేసువిచారణ గురించి సిజెఐ చంద్రచూడ్ ప్రస్తావించారు.

కాగా, వాదనల తర్వాత మధ్యప్రదేశ్ హైకోర్టు ఆదేశాలపై సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం స్టే విధించింది. ఈ మేరకు నోటీసులు జారీ చేసింది. కేసు తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. అనంతరం ఈ బాటిల్స్ తీసుకెళతారా? అని సీనియర్ న్యాయవాది ముకుల్ సరదాగా అడిగారు. దీనికి ఆయన నవ్వుతూ 'ఎస్ ప్లీజ్' అని అన్నారు.

## రోజుకో మలుపు తిరుగుతున్న డికె శివకుమార్ సిబిఐ కేసు



**బెంగళూరు, జనవరి 5:** కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్ అక్రమాస్తుల కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. కేసువిచారణ కోసం గత బిజెపి ప్రభుత్వం హయాంలో సిబిఐకి ఇచ్చిన సమ్మతిని సిఎం సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ ఇప్పటికే ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. ఇలా ఉపసంహరించుకోవడం చెల్లదని సిబిఐ తాజాగా హై హైకోర్టును ఆశ్రయించింది. దీంతో ఈ కేసు వ్యవహారం మరింత రసకందాయకంలో పడింది. సిబిఐ వేసిన పిటిషన్లపై హైకోర్టు విచారించనుంది. ఈ విచారణలో కోర్టు తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ నెల కొంది. దీనిపై స్పందించిన డిప్యూటీ సిఎం డికె సిబిఐకి హైకోర్టులో తమ ప్రభుత్వం సరైన సమాధానం ఇస్తుందని తెలిపారు. కాగా డికె శివకుమార్ అక్రమాస్తుల కేసులో సిద్ధరామయ్య ప్రభుత్వం సమ్మతి ఉపసంహరించుకోవడంఅనైతికం అని ప్రతిపక్ష బిజెపి, జెడిఎస్‌లు దుమ్మెత్తి పోస్తున్నాయి. అడ్వకేట్ జనరల్ అభిప్రాయం రాకముందే డికె శివకుమార్ కేసువిచారణ కోసం గత బిజెపి ప్రభు త్వం సమ్మతిఇచ్చిందని, ఇదిచెల్లనందునే తాము సమ్మతి ఉపసంహరించుకున్నామనిసిద్ధరామయ్య సమర్ధించుకుంటున్నారు.



# రాజస్థాన్ సిఎంకు ఎనిమిది మంత్రిత్వశాఖలు
## డిప్యూటీలకు సైతం కేబినెట్‌లో సింహభాగమే

**జైపూర్, జనవరి 5:** రాజస్థాన్ కేబినెట్ విస్తరణ జరిగింది. ముఖ్యమంత్రి భజన్‌లాల్‌శర్మ ఏకంగా తనవద్ద ఎనిమిది మంత్రిత్వశాఖలను ఎవ్వరికీ కేటాయించకుండా తనవద్దనే ఉంచుకున్నారు. బిజెపి ప్రభుత్వం ఏర్పాటయిన 15రోజుల తర్వాత కేబినెట్ విస్తరణ జరిగింది. హోంమంత్రిత్వశాఖతో సహా ఎనిమిదిశాఖలు ఇంకా ఎవ్వరికీ కేటాయించలేదు. ఎక్కువమంది నాయకులు మొదటిసారి మంత్రిపదవులు అలంకరించారు. పోర్టుఫోలియోలు కూడా ప్రకటించారు. డిప్యూటి ముఖ్యమంత్రి దియా కుమారికి ఆర్థికశాఖ, పర్యాటక, ప్రజాపనుల శాఖను కేటాయించారు. జైపూర్ పూర్వపు రాజవంశానికి చెందిన ఆమె మంత్రివర్గంలో కీలకశాఖలు చేజిక్కించుకున్నారు. మరో డిప్యూటి ప్రేమ్‌చంద్ భైర్వాకు ఆరుశాఖలు కేటాయించారు. విద్యాశాఖ, రవాణాశాఖ, ఆయుర్వేదం కూడా వీటిలో ఉన్నాయి. కేంద్ర మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే అయిన రాజ్యవర్ధన్ రాథోర్‌కు పరిశ్రమలు ఇచ్చారు. గజేంద్రసింగ్ ఇంసార్‌కు ఆరోగ్యశాఖను ఇచ్చారు. కోటనుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన మదన్ దిలావర్‌కు విద్యాశాఖను కేటాయించారు. దిలావర్ ఎక్కువగా ఆర్ఎస్ఎస్‌తో అత్యంత సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు.

## దక్షిణ కొరియా ద్వీపం దిశగా కిమ్ దళాల భారీ కాల్పులు!

**ప్యాంగ్యాంగ్, జనవరి 5:** ఉత్తర కొరియా భారీ కవ్వింపు చర్యకు పాల్పడింది. ఈ సారి ఏకంగా దక్షిణ కొరియా ద్వీపమైన యొన్పియోంగ్‌పై వందల సంఖ్య శతఘ్ని గుండ్లను పేల్చింది. ఈ విషయాన్ని దక్షిణకొరియా సైనిక వర్గాలు ధ్రువీకరించాయి. ఆ ద్వీపంలోని ప్రజలు తక్షణమే ఖాళీ చేయాలని హెచ్చరికలు జారీచేశాయి. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల మధ్యలో ఉత్తర కొరియా దాదాపు 20 శతఘ్ని గుండ్లను ఈ ద్వీపం దిశగా పేల్చింది. కాకపోతే, అవి దక్షిణ కొరియా భూభాగానికి చేరలేదు. మధ్యలోనే సముద్రంలోని బఫర్ జోన్‌లో పడిపోయాయి. దీనిపై దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్స్ మాట్లాడుతూ, ఇప్పటి వరకు తమ దేశ పౌరులు, సైనిక సిబ్బందికి ఎటువంటి హానీ జరగలేదన్నారు. ఉత్తరకొరియా చర్యలు ఈ ప్రాంతంలో శాంతి సుస్థిరతకు ముప్పుగా మారాయన్నారు. 2010లో ఉత్తరకొరియా ఈ ద్వీపంపై జరిపిన కాల్పుల్లో నలుగురు చనిపోయారు. అంతేకాకుండా గత రెండేళ్లుగా వరుసగా క్షిపణి పరీక్షలు చేస్తూ సియోల్‌ను కవ్విస్తోంది. వీటిల్లో కొన్నింటి శకలాలు దక్షిణకొరియా సముద్ర జలాల్లో పడ్డాయి. అమెరికా, దక్షిణ కొరియా దేశాలు కవ్విస్తే, వాటిని నాశనం చేయడానికి సిద్ధంగా ఉండాలని నూతన సంవత్సరం సందర్భంగా ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్న ఇటీవలే సైన్యానికి పిలుపునిచ్చారు. ఇక నుంచి దక్షిణకొరియాతో ఎటువంటి సయోధ్య, పునరేకీకరణ ప్రయత్నాలు ఉండవని తేల్చేశారు. ముఖ్యంగా అమెరికా వైపు నుంచి వచ్చే ముప్పును కాచుకొని ఉండాలని ఆయన సూచించారు. వాషింగ్టన్, సియోల్ సైనిక ఘర్షణకు ప్రయత్నిస్తే, మా వద్ద ఉన్న అణ్వాయుధాలు కూడా వాడడానికి వెనుకాడ బోమని హెచ్చరించారు.

ఇది జరిగిన కొన్ని రోజుల్లోనే కిమ్ చిన్న కుమార్తె తదుపరి వారసురాలిగా నియమితులయ్యే అవకాశముందని దక్షిణ కొరియా నిఘా సంస్థ వెల్లడించింది.



## కుప్పకూలిన అమెరికా వాయుసేన విమానం

**వాషింగ్‌టన్,జనవరి 5:** అమెరికా వాయుసేనకు చెందిన యుద్ధవిమానం కుప్పకూలింది. శిక్షణ కార్యకలాపాల సమయంలో దక్షిణ డకోటాలోని ఎల్స్‌వర్త్ వాయుసేన స్థావరం సమీపంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. బాంబర్‌పై నియంత్రణ కోల్పోవడంతో అప్పటికే నలుగురు సిబ్బంది సురక్షితంగా బయటకు వచ్చేశారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ఆ సమయంలో దట్టమన పొగమంచు ఉంది. ఈ ఘటనలపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించినట్లు సమాచారం. అమెరికా వాయుసేనకు చెందిన ఏకైక సూపర్ సానిక్ బాంబర్ 1985లో దీన్ని ప్రవేశపెట్టారు. ప్రస్తుతం 40వరకు వినియోగంలో ఉన్నట్లు సమాచారం.

ఇటీవల అనేక భద్రతా సమస్య కారణంగా ఈ యుద్ధ విమానాల కార్యకలాపాలను పలుమార్లు నిలిపివేశారు. మరోవైపు అమెరికా సైనిక విమానాలు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నాయి. గతేడాది నవంబరులో ఓస్ప్రే విమానం జపాన్ తీరంలో కూలింది. ఎనిమిది మంది మంది మృతి చెందారు. అంతకు ముందు ఆగస్టులో ఒకే వారంలో రెండు వేర్వేరు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. మొత్తం నలుగురు మరణించారు.

## 15 మంది భారతీయులున్న మరో నౌక హైజాక్

**న్యూఢిల్లీ,జనవరి 5:** హిందూ మహాసముద్రంలో మరో నౌక హైజాక్‌కు గురైంది. సోమాలియ తీరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. లైబీరియా జెండాతో ఉన్న ఈ నౌకలో దాదాపు 15 మంది భారతీయ సిబ్బంది ఉన్నట్లు అధికారులను వార్తలు వెలువడ్డాయి. ఈ ఘటన గురించి సమాచారం అందిన వెంటనే భారత నౌకాదళం స్పందించింది. ఈ హైజాకింగ్ గురించి యూకే మారిటైమ్ ఏజెన్సీకి నౌక సందేశం పంపింది. గుర్తుతెలియని సాయుధులు నౌకలోకి అక్రమంగా ప్రవేశించారని అందులో పేర్కొంది. వెంటనే స్పందించిన భారత నౌకాదళం నౌక గమనాన్ని సునిశితంగా పరిశీలిస్తోంది. సముద్ర తీర గస్తీ కోసం కేటాయించిన ఐఎస్ఎస్ చైన్నైను రంగంలోకి దించింది. దీంతోపాటు ఎయిర్‌క్రాఫ్ట్‌ను పంపింది. ప్రస్తుతం నౌకలోని సిబ్బందితో కమ్యూనికేషన్ ఏర్పడిందని అధికారులు తెలిపారు. వారు సురక్షితంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం వేళ ఎర్రసముద్రంలో నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరగుతున్న విషం తెలిసిందే. ఇటీవల కాలంలో హిందూ మహాసముద్రంలో ఈ ఘటనలు పెరుగుతున్నాయి. కొద్దిరోజుల క్రితం భారత్‌కు వస్తున్న ఓ వాణిజ్య నౌకపై గుజరాత్ తీరంలో డ్రోన్ దాడి జరిగింది. సమాచారం అందుక్న భారత నేవీ. వెంటనే 'ఐసీజీఎస్ విక్రమ్‌ను రంగంలో దించి సహాయక చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ ప్రమాదం నుంచి నౌకలోని 20 మంది భారతీయులు సహా సిబ్బంది అంతా సురక్షితంగా బయటపడ్డారని భారత నౌకదళం వెల్లడించింది.

## రాజ్యసభకు ఆప్ నేత స్వాతి మలివాల్



**న్యూఢిల్లీ,జనవరి 5:** ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ స్వాతి మలివాల్ రాజ్యసభకు వెళ్లనున్నారు. ఆమెను ఎగువ సభకు నామినేట్ చేస్తున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించింది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు ఈశాన్య రాష్ట్రం సిక్కింలో ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ స్థానాలకు జనవరి 19న ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలకు ముగ్గురు అభ్యర్థులను ఆమ్ ఆద్మీపార్టీ నామి నేట్ చేసింది. ఇందులో ఒకరు ఢిల్లీ మహిళా కమిషనర్ ఛైర్‌పర్సన్ స్వాతి మలావాల్ ఆమెను తమ అభ్యర్థిగా నామినేట్ చేస్తున్నట్లు పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ శుక్రవారం వెల్లడించింది. ఢిల్లీలోని మూడు రాజ్యసభ స్థానాలకు ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు సంజయ్ సింగ్, సుశీల్ కుమార్ గుప్తా. నారాయణ్ దాస్ గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరి ఆరేళ్ల పదవికాలం ఈ నెల 27తో ముగియనుంది. దీంతో వీటికి నోటిఫికేషన్ విడుదలైంది. ఈ క్రమంలో సంజయ్ సింగ్,నారాయణ్ దాస్ గుప్తాను వరుసగా రెండోసారి నామినేట్ చేస్తున్నట్లు ఆప్ తెలిపింది. ఇక, సుశీల్ కుమార్ గుప్తా.. ఈ ఏడాది చివర్లో జరగబోయే హరియాణా అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి సారించాలని నిర్ణయించుకోవడంతో ఆ స్థానంలో స్వాతి మలివాల్‌ను పార్టీ ఎంపిక చేసింది. ఆమెను రాజ్యసభకు నామినేట్ చేస్తున్నట్లు ప్రకటించింది. సంజయ్ సింగ్ ప్రస్తుతం మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన జైల్లో ఉన్న సంగతి తెలిసిందే. దీంతో తాను రెండోసారి రాజ్యసభకు వెళ్తేందుకు వీలుగా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనామినేషన్ పత్రాలపై సంతకం చేసేందుకు తనను అనుమతించేలా జైలు అధికారులను అదేశించాలని కోరారు. ఇందుకు కోర్టు అంగీకరించింది. ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ జనవరి 2వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసింది. 9వ తేదీలోగా నామి నేషన్ పత్రాలు దాఖలు చేయాలి. ఈ నెల19న ఎన్నికలు జరుగనున్నాయి.

06-1Pg6exHMNWJQE :Layout 1 1/1/02 6:19 AM Page 1



# బంగారు పుష్పాలతో అభిషేకాలు బంగారు చీరతో అలంకరణ



**శ్రీకాళహస్తి,జనవరి 5 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి నిత్య పూజలు, అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు నిర్వ హించటం ఆన వాయితి. ఈ నేపధ్యంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి 116 బంగారు పుష్పాలతో అభిషేకించారు. అంతేకాక శుక్రవారం అమ్మవారికి బంగారు చీరతో ముస్తాబు చేసి వజ్రకిరీటాన్ని అలంకరించారు. ఇటీవల ఆలయానికి అతిధుల తాకిడి అధికంగా ఉంటుంది. ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ఆలయ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ధనుర్మాసం మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. సాధారణంగానే శుక్రవారం అమ్మవారిని దర్శించుకొనుటకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబఅమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితిగా ఉంది. ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది.

నిత్యోత్సవం భక్తులకు సంబరం:

శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది. ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారుపుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు. దాంతోఈ సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు. అంతేకాక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రభిషేకానికి ఇచ్చినట్లు వారంలో ఒక్క రోజు నిర్వహించే పూజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది.

ఎనలేని మధురానుభూతి:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు.

# భక్తిప్రపత్తులతో కొనసాగుతున్న భవానీ దీక్ష విరమణలు

## - దుర్గమ్మకు వెండి త్రిశూలం విరాళం



**ఇంద్రకీలాద్రి, జనవరి 5, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రికి వచ్చే భక్తజనం స్మరించే జై దుర్గ నామంతో బెజవాడ నగరం మార్మోగింది. శుక్రవారం మూడవ రోజు భవానీ మాల విరమణలు భక్తిప్రపత్తులతో కొనసాగాయి. పెద్దఎత్తున భవానీలు జైదుర్గా శరణుఘోషతో తరలివచ్చారు. ఇఒ కెఎస్ రామారావు ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలన్నింటిని కలియ తిరుగుతూ భక్తులకందుతున్న సౌకర్యాలను పరిశీలిస్తూ ఎక్కడికక్కడ అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు చేశారు. , దుర్గమ్మను దర్శించుకోటానికి వచ్చే భక్తులకు క్యూలైన్లు, కొబ్బరికాయలు కొట్టేఏర్పాట్లు, ఇరుముడి పాయింట్లు, హోమగుండాలు, ప్రసాదం కౌంటర్లు, అన్నదానం ఏర్పాట్లు తదితర ఏర్పాట్లను ఆలయ చైర్మన్ కెఎస్ రామారావు స్వయంగా పరిశీలించారు. క్యూలైన్లు పరిశీలిస్తున్న ఇఒ భక్తులతో ముచ్చటిస్తూ వారికందుతున్న సౌకర్యాలపై తెలుసుకుని ఎప్పటికప్పుడు ఏఇఒలతో, సిబ్బందితో చర్చించి పలు సూచనలు చేశారు. ఇవో కేశఖండనశాల, రైల్వేస్టేషన్‌లోని ప్రసాదం కౌంటరు పరిశీలించారు. అక్కడి సిబ్బందికి పలు ఆదేశాలిచ్చారు.

- లడ్డూపోటు పరిశీలన :

భవానీ మాల విరమణలకు వస్తున్న భక్తజనానికి అందజేసే లడ్డూ ప్రసాదం తయారుచేసే పోటును శుక్రవారం చైర్మన్ కర్నాటి రాంబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా లడ్డూ తయారీ దినుసులు ఏమేర, ఏ ఏ పాళ్ళు కలుపుతున్నారో పరిశీలించారు.

- దుర్గమ్మకు వెండి త్రిశూలం వితరణ:

అమ్మలగన్న అమ్మ దుర్గమ్మకు శ్రీకాకుళం జిల్లా సోంపేటకు చెందిన ములగాడ విజయలక్ష్మి, చిట్టబ్బాయి పేరిట వారి కుటుంబ సభ్యులు 1 కెజి బరువు గాల వెండి త్రిశూలాన్ని విరాళంగ అందజేశారు. దాతలతో పాటు సినీనటి పడాల కళ్యాణి పాల్గొనగా వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసి, తదుపరి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- రెండో రోజు 80 వేలమంది భక్తులకు దర్శనం:

ఇక భవానీ దీక్షలు విరమణలు ప్రారంభమయిన బుధవారం రెండోరోజు సుమారు 80 వేలమంది భక్తులు దుర్గమ్మను దర్శించుకున్నట్లు ఇఒ కెఎస్ రామారావు మీడియాకు శుక్రవారం నాడు వెల్లడించారు. మొదటిరోజు 3.97లక్షల లడ్డూ ప్రసాదం భక్తులు కొనుగోలు చేశారన్నారు. 20060మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారన్నారు. 19 వే ల 800మంది భక్తులకు అమ్మవారి అన్నప్రసాదం, ఉచిత ప్రసాదాన్ని అందజేశామన్నారు.

# అధైర్యపడొద్దు.. మీకు అండగా టిడిపి

## - బాధిత కుటుంబాలకు నారా భువనేశ్వరి భరోసా



**గాజువాక జనవరి5,ప్రభాతవార్త** కుటుంబ పెద్దలను కోల్పోయి శోకసంద్రంలో మునిగిన కుటంబాలకు అధైర్యపడొద్దు...మీకు మేమున్నాము మంటూ తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. ' నిజం గెలవాలి' ఉత్తరాంధ్ర పర్యటన 3వ రోజు విశాఖ పట్నం గాజువాకలో నిర్వహించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక ఆకస్మిక మరణానికి గురైన కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు. నోవాటెల్ విడిది కేంద్ర నుంచి ప్రారంభమైన భువనేశ్వరి మొదటిగా విశాఖ సౌత్ నియోజకవర్గంలోని 47వ వార్డులో టిడిపీ కార్యకర్త జాగారపు చిన్న(47)కుటుంబాన్ని పరామర్శించారు. చిన్న గత ఏడాది అక్టోబరు 3న గుండెపోటుతో మరణించారు. చిన్న భార్య గౌరి, కుమార్తెలు దేవి, నందిని, కుమారుడు కిరణ్‌లను భువనేశ్వరి పరామర్శించి ఓదార్చారు. కుటుంబపెద్ద లేరని అధైర్యపడొద్దు, మీకు పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. భాధిత కుటుంబానికి రూ. 3లక్షల చెక్కు అందించి ఆర్ధికసాయం చేశారు. అనంతరం 41వ వార్డులోని మలిశెట్టి రమణ(55) కుటుంబాన్ని పరామర్శించారు. రమణ గత ఏడాది అక్టోబర్ 9న గుండెపోతుతో మృతిచెందారు. వారి కుమారుడు రాజు, కోడలు సంతోషి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని వేళలా అండగా నిలుస్తుందని ధైర్యం చెప్పారు. ఆకుటుంబానికి రూ. 3లక్షల చెక్కు అందించి ఆర్ధికసాయం చేశారు. అనంతరం విశాఖ నార్త్ నియోజకవర్గంలోని 45వ వార్డులో పంచిరెడ్డి కనకారావు(52) కుటుంబాన్ని పరామర్శించారు. కనకారావు గత ఏడాది సెప్టెంబర్ 13న గుండెపోటుతో మరణించారు. వారి భార్య పార్వతి, కుమార్తె ఉదయశ్రీ కుమారుడు శ్యామ్‌లను భువనేశ్వరి పరామర్శించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలు పార్టీ కుటుంబ సభ్యులని, వారికి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి రూ. 3లక్షల చెక్కును అందించి ఆర్ధికసాయం చేశారు. భోజనం విరామం అనంతరం గాజువాక నియోజకవర్గంలోని బాధిత కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు. మొదటిగా గాజువాక 66వ వార్డులోని కోరుకొండ వెంకటరమణ(61) కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. వెంకటరమణ భార్య మంగ, కుమారుడుశ్రీను, కుమార్తె లక్ష్మిలతో మట్లాడి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి రూ. 3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం చేసారు. అనంతరం గాజువాక 65వ వార్డులోని ఉప్పలపాటి సరోజిని కుటుంబాన్ని పరామర్శించారు. సరోజిని కుమారుడు శ్రీనివాసరాజు, కోడలు సునీత, కుమార్తె లక్ష్మిలతో మాట్లాడి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబసభ్యులకు రూ. 3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం అందించారు. అనంతరం 69వ వార్డులోని పమిడిముక్కల రాధాకృష్ణమూర్తి కుమారులు వెంకట్రావు, ప్రభాకర్, కోడళ్ళు స్వరాజ్యలక్ష్మి, శశికళలతో మాట్లాడి వారిని ఓదార్చారు. తెదేపా అన్ని విధాలుగా అండగా నిలబడుతుందని ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి రూ. 3లక్షల ఆర్థిసాయం అందించారు. బాధిత కుటుంబాల పరామర్శ అనంతరం విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకొని హైదరాబాద్ వెళ్ళిపోయారు. ముందుగా గాజువాకకు విచ్చేసిన ఆమెకు మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంటరీ తెదేపా అధ్యక్షులు పల్లా శ్రీనివాసావు ఘన స్వాగతం పలికారు. భువనేశ్వరి వెంట తెదేపా రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వంగలపూడి అనిత, ఎమ్మెల్సీ అనురాధ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు న్యాయం జరగాలంటే బిజెపి అధికారంలోకి రావాలి!

## తిరుపతి జిల్లా అధ్యక్షుడు బి.చంద్రప్ప

**శ్రీకాళహస్తి,జనవరి 5 ప్రభాతవార్త** దేశవ్యాప్తంగా బిసిలకు అన్ని రకాలుగా న్యాయం జరగాలంటే బిజెపి మళ్ళీ అధికారంలోకి రావాలని అందుకు ప్రజలు బిజెపికి అధికారం కల్పించాలని తిరుపతి జిల్లా అధ్యక్షుడు బి.చంద్రప్ప అన్నారు. శుక్రవారం ఆయన శ్రీకాళహస్తిలో మీడియాతోమాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలోని బిసిలకు ఏ ప్రభుత్వం అధికారం చేపట్టినా ఎన్నికల సమయంలో బిసిల జపం చేస్తారని అధికారం చేపట్టిన తరువాత విస్మరిస్తున్నారని ఆరోపించారు. అందుకు కేంంద్రంలోనూ, రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే బిసిలకు న్యాయం జరుగుతుందన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాలను ఆకట్టుకుంటూ పథకాలు అందిస్తుందన్నారు. ముఖ్యంగా బిసిలను ఆదుకొనుటకు పథకాలు అందిస్తూన్నారు. అంతేకాక గ్రామీణ ప్రాంతాల్లోని రైతుల సంక్షేమానికి వ్యవసాయం మనుగడకు కృషి చేస్తుందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నరేంద్రమోదీ మంత్రి వర్గంలో 27 మంది బిసిలకు అవకాశం కల్పించారన్నారు. ప్రధాని కూడా బిసి సామాజిక వర్గానికి చెందిన వారే అన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం బిసిలను నిర్లక్ష్యం చేసిందన్నారు. ఆయన మాటల్లో చేయూత ఆచరణలో మొండిచేయి అన్నట్లు మారిందన్నారు. రాష్ట్రంలో బిసిలకు జరుగుతున్న అన్యాయం, సంక్షేమం పట్ల నిర్లక్ష్యంకు నిరసనగా ఈ నెల 7న విశాఖ పట్టణంలో బిసి సామాజిక చైతన్య' సభను నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నామని చంద్రప్ప వివవరించారు. ఈ సభకు అతిథులుగా ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే.లక్ష్మణ్, కేంద్రమంత్రులు, రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి దేవి పాల్గొంటారని వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాటలకు చేతలకు పొంతన లేకుండా ఉందని చంద్రప్ప ధ్వజమెత్తారు. ఆయన పాద యాత్రలోనూ, మ్యానిఫేస్టోలో బిసిలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు. ఆయన పాలనలో బిసిలు నష్టపోతున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 37శాతం ఉన్న రిజర్వేషన్‌ను 22 శాతానికి తగ్గించటం ఎంత వరకు సమంజసమన్నారు. కులగణన పేరుతో మత మార్పిడులకు పాల్పడటం దారుణమన్నారు. అంతేకాక బిసి సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగులను ప్రాధాన్యత లేని పోస్టుల్లో నియమిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ నెల 7న విశాఖలో జరిగే సభలకు అత్యధిక సంఖ్యలో బిసిలు పాల్గొని విజయవంతం చేయాలని డాక్టర్ చంద్రప్ప పిలుపు నిచ్చారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.



# ప్రజలకు నాణ్యమైన వస్తువులను అందించాలన్నదే ప్రభుత్వ ఆశయం

## రాష్ట్ర ఫుడ్ కమిటీ కమిషన్ సభ్యులు జి. దేవి

**కోవూరు(నెల్లూరు), జనవరి 5 ప్రభాతవార్త :** రేషన్ షాప్‌లో ప్రభుత్వం ద్వారా అందిస్తున్న బియ్యాన్ని ప్రజలు గంజి వార్చుతినడం వలన అందులో అనేక పోషక పదార్థాలు నిరుపయోగంగా ఉన్నాయనిరాష్ట్ర ఫుడ్ కమిటీ కమిషన్ సభ్యులు జి. దేవి అన్నారు. శ్రీ పొట్టిశ్రీరాములునెల్లూరు జిల్లాలోని కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో రేషన్ పంపిణీ చేస్తున్న ఎండీయూ వ్యాన్ సరఫరాను శుక్రవారం సాయంత్రం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇదివరకే వీటికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న ఎండీయూ వాహన డ్రైవర్లకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలకు దీనిపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పోర్టిఫైడ్ బియ్యంలో అనేక రకాలైన బలవర్ధక మైన పోషకాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా తాము ఇటీవల కాలంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఎండీయూ వాహనాలు, వసతి గృహాలు పాఠశాల అందిస్తున్న మధ్యాహ్నా భోజనం ఏజెన్సీలపై తనిఖీలు కూడా చేపడుతున్నా మన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇటు బాలింతలకు, గర్భవతులకు, కార్డుదారులకు ఇటువంటి బలవర్ధకమైన పోర్టిఫైడ్ రైస్‌నే అందించేలా చర్యలు తీసుకోవడం జరుగు తందన్నారు. ముఖ్యంగా ఐసీడీఎస్ ద్వారా టేక్ హోమ్ రేషన్ కింద వైఎస్సార్ సంపూర్ణ పోషణ ఆహార కిట్లలో నాణ్యమైన బియ్యం, కందిపప్పు, నూనె, గుడ్లు పంపిణీ చేస్తున్నామన్నారు. వీటిపై కూడా తమ కమిషన్ ద్వారా తనిఖీలు నిర్వ హిస్తూనే ఉన్నా మన్నారు. ప్రజలకు నాణ్యమైన వస్తువులను అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఈ దిశగా తాము రాష్ట్ర వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు చేపడుతూనే ఉన్నామన్నారు. ప్రతి వాహనం ముందు ఏయే సరుకులు పంపిణీ చేస్తున్నారో వాటి ధర ఎంత అని ఫ్లెక్సీని ఏర్పాటు చేయాలని ఇది వరకే ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం ఆమె రేషన్ పొందుతున్న కార్డుదారులతో పలు విషయాలు చర్చించారు. సకాలంలో పంపిణీ చేస్తున్నారా.. కందిపప్పు ధర ఎంత.. చక్కెర ఎంతకు ఇస్తున్నారు.. ఇళ్ల వద్దకే వచ్చి ఇస్తున్నారా లేక ఒక ధ్గరే పెట్టి అందరినీ అక్కడికి రమ్మంటున్నారా అనే విషయాలను ఆమె ప్రశ్నించి అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి వెంకటేశ్వర్లు, డీఎం సివిల్ సప్లయిస్ నరసింహారావు తూనికల, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ సాయి శ్రీకర్, కోవూరు డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, గ్రామ రెవెన్యూ అధికారి ప్రసాద్‌రావు, , రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, వై. కోటి లింగాలు, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.



రేషన్ బండిలో బియ్యాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర ఫుడ్ కమిటీ కమిషన్ సభ్యులు జి. దేవి

# కంటైనర్‌ను ఢీకొని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి కారు బోల్తా

## - ఎమ్మెల్సీకి తీవ్రగాయాలు - పిఎ వెంకటేశ్వర్లు మృతి

**నెల్లూరు,జనవరి5 ప్రభాతవార్త-విద్య** కంటైనర్ ను ఢీకొని ఎమ్మెల్సీ కారు ప్రమాదానికి గురి కాగా ఈ ఘటనలో ఎమ్మెల్సీ కి తీవ్ర రక్తగాయాలు కాగా, ఆయన పిఏ మృతి చెందిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి విజయవాడ నెల్లూరు జాతీయరహదారిపై చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వ పెద్దలతో చర్చించేందుకు గురువారం విజయవాడ వెళ్లారు. ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని, ఇంటర్ బోర్డు కమిషనర్ సౌరబ్‌గౌర్‌ను , పాఠశాలలవిద్య కమిషనర్ సురేష్‌కుమార్ కలిసి వివిధ సమస్యలపై చర్చించారు. అనంతరం రాత్రి విజయవాడనుండి రోడ్డు మార్గంలో ఆయన కారులో నెల్లూరుకు బయలుదేరారు. జిల్లాలోని రాచర్లపాడు ప్రాంతానికి వచ్చేసరికి కారు ముందు వెళ్లుతున్న కంటైనర్‌కు టైరు పేలిపేలిపోవటంతో అదుపుతప్పింది. కంటైనర్ వెనుకటే వస్తున్న ఎమ్మెల్సీ కారు వేగంగా కంటైనర్‌ను ఢీకొనటంతో కారు రోడ్డుపై ఫల్టీలు కొట్టి జాతీయరహదారి డివైడర్‌పై పడిపోయింది. ఈ ప్రమాధంలో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డికి తలగి బలమైన రక్తకాయాలు కాగా ఆయన వ్యక్తిగత సహాయకులు(పిఏ) వెంకటేశ్వర్లు41 కారులోనుండి రోడ్డు పై పడిపోవటంతో అక్కడికక్కడే మృతి చెందారు. అలాగే కారు డ్రైవర్ , గన్‌మెన్ శ్రీనివాసులు లు కూడా గాయపడ్డారు. ప్రమాదం అర్ధరాత్రి జరగటంతో వాహన సచారం తక్కువ ఉంది. కాగా విజయవాడనుండి నెల్లూరు వైపుగా ప్రయాణిస్తున్న నెల్లూరు నగరానికి చెందిన ప్రముఖ చలనచిత్ర నృత్యకారుడు జానీ మాస్టర్, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గనుకుల కిషోర్‌లు ఎమ్మెల్సీ కారు ప్రమాదానికి గురికావడాన్ని గమనించి అక్కడకు చేరుకుని కారు అద్దాలు పగులగొట్టి ఎమ్మెల్సీని బయటకు తీసారు.



అప్పటికే తీవ్ర గాయాలతో రక్తస్రావం జరుగుండగా వారు ఆయనను వారి సొంత వాహనంలో ఎక్కించుకుని నగరంలోని అపోలో ఆసుపత్రికి తలరించి, వారి కుటుంబానికి సమాచారం అందించారు. ఎమ్మెల్సీకి చికిత్స అందించిన అంతసేపు జానీ మాస్టర్ అక్కడే ఉండి మానవత్వాన్ని చాటుకున్నారు. సమాచారం అందుకున్న కొడవలూరు ఎస్ఐ వీర ప్రతాప్ సంఘటనాస్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

# మోసపూరిత రాజకీయాలకు గడువు 3నెలలే

## - మాజీ మంత్రి ఆర్‌వి సుజయ్‌కృష్ణ రంగారావు

**బొబ్బిలి: జనవరి5ప్రభాతవార్త:** ఎన్నికల సందర్భంగా హామీలు గుర్తించిన జగన్‌మోహనరెడ్డి మాట మార్చి మడమ తిప్పారని మాజీ, తెలుగుదేశం పార్టీరాష్ట్ర ఉపాధ్యక్షులు మంత్రి ఆర్‌వి సుజయ్‌కృష్ణ రంగారావు అన్నారు. మోసపూరితమైన రాజకీయాలు లకు 3నెలలే గడువు ఉందని చరమగీతం పాడే సమయం ఆసన్నమైయిందని అన్నారు. సొంత కుటుంబ సభ్యులు తలోదారి పడుతున్నారని ఆయన ప్రభుత్వఉద్యోగులను సొంతకుంటుసభ్యులుగా చూడగలిగే మన్సతత్వం ఆయనది కాదని అన్నారు. ఉద్యోగులు సంక్షేమం ఆయనకు పట్టదని అన్నారు. తమ ఉద్యోగ బద్రతకోసం వారు ఉద్యమ బాటపడితే వారిపై చర్యలుతీసుకొంటామని హుకుం జారీచేసి భయందోళనకు గురుచేస్తున్నారని అన్నారు. మరో మూడు నెలలో రాష్ట్రానికి పట్టిన పీడా ప్రజలే వదించు కొంటారిని అన్నారు. రాష్ట్రంలో ఇసుక దోపిడీ పనులు దోపిడీ భూకబ్జాలుధారుణంగా విజృంభించాయని అన్నారు. ధరలు పెరగడంతో రాష్ట్రంలో అన్నికుటుంభాలు సంతోషం కోల్పాయారు అని అన్నారు. వైఎస్ఆర్‌పార్టీఅవినీతికి అడ్డుకట్టవేస్తే ప్రభుత్వ ఉద్యోగులు సమస్యలు ఇట్టేతీర్చవచ్చు అన్నారు. పాలన చేతకాని జగన్ రాష్ట్రాన్ని అప్పులలో ముంచేస్తున్నారని అన్నారు. ఒక్కచేన్సు ఇచ్చి మోసపోయాం ఇంకా అదే తప్పు మరల చేయకూడదని పిలుపు నిచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబునాయుడే సమర్ధుడు అన్నారు. ఉద్యోగ, కార్మిక కర్షకులకు పూర్వవైభవం వచ్చేయందకు చంద్రబాబు నాయుడు నాయకత్వం బలపరచాలని అన్నారు. ప్రజలు తమ ఓటుతో జగన్ సర్కారుకు బుద్దుచెప్పాలని అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పూర్తి స్థాయిల మద్దత్ తెలుపుతున్నట్లు అయన ప్రకటించారు. వారికి అన్నివిధాలుగా ఆదుకొంటామని అన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు రౌతురామమూర్తినాయుడు , పట్టణపార్టీ అద్యక్షులు రాంబర్కిశరత్ తదితర పార్టీనాయకులు పాల్గొన్నారు.

## విద్యార్జనతో గొప్పవారుకావచ్చు: రాష్ట్ర విద్యాశాఖ రాష్ట్రీయ మాధ్యమిక శిక్షాఅభియాన్ డైరెక్టర్ పి పార్వతి

**విజయవాడ, జనవరి 5, ప్రభాతువార్త' :** నిత్యం విద్యార్జన చేస్తూ నేర్చుకునే అలవాటువున్నవారు గొప్పవ్యక్తులుగా మారతారని ఏపి విద్యాశాఖ రాష్ట్రీయ మాధ్యమిక శిక్షాఅభియాన్ డైరెక్టర్ పి పార్వతి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) విజయవాడ బ్రాంచి 77వ వ్యవస్థాపక దినోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అన్నిస్థాయి విద్యలను పొందాలని పేర్కొన్నారు. సైంటిస్ట్ ప్రతినిధి ఎంఎజె వినోద్ ప్రారంభ ఉపన్యాసం చేయగా అల్ట్రాటెక్ డైరెక్టర్లు టి సుజాత, రాజశేఖర్, సాయికుమార్‌లు ప్రసంగిస్తూ ఐఎస్ఐ మార్క్ చేసిన వస్తువులను, హాల్‌మార్క్ చేసిన బంగారు ఆభరణాల ధ్రువీకరణకు బిఐఎస్ కేర్ యాప్‌ను ఉపయోగించాలని సూచిచారు. ఐఎస్ఐ మార్క్ వస్తువులు, నిర్వహణ వ్యవస్థ ధ్రువీకరణ, దాంతో అనుసంధానించి విషయాలకోసం బిఐఎస్ అనేక విధాలుగా జాతీయ ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనాలను కల్పిస్తోందన్నారు.

# కెఎ పాల్‌పై విషప్రయోగం

## -సోషల్ మీడియాలో ఆడియో కలకలం

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త) గ్లోబల్ పీస్‌మేకర్‌గా పేరొందిన ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్‌పై విషప్రయోగం జరిగిందని స్వయాన కెఎ పాల్ మాట్లాడినట్టు ఓ ఆడియో లీక్ అయ్యింది. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. తనను చంపాలని చూస్తున్నారంటుకెఎ పాల్ ఆ ఆడియోలో చెప్పడం దుమారం రేపుతోంది. డిసెంబర్ 25న ఫుడ్‌పాయిజన్‌తో తననుచంపాలనిచూసారని సంచలన ఆరోపనలుచేసారు. అయితే ఎవరూడియోలో చెబుతున్నారు. విశాఖపట్నంలోని ఓ ఆసుపత్రిలోచికిత్స పొందుతున్నానని చెప్పారు. ఫుడ్‌పాయిజనింగ్ తర్వాత ప్రస్తుతం కోలుకుంటున్నానని.. దేవుడి దయవల్ల ప్రానాలతో బతికి బయటపడ్డానంటుచెప్పుకొచ్చారు. ఈవిషయం బయటకు చెప్పొచ్చో లేదోనని ఇన్నాళ్ళుమౌనంగా ఉన్నట్టు తెలిపారు. పదిరోజుల నుంచి నరకం అనుభవిస్తున్నానన్నారు. రాజకీయ కుట్రలతో తనపై హత్యాయత్నం జరిగిందని కెఎ పాల్‌చెప్పినట్టుగా ఓ ఆడియో సామాజిక మాధ్యమాల్లోచక్కర్లు కొడుతోందన్నారు. ఇలా తనపై విషప్రయోగం జరిగిందనికెఎపాల్‌పేరుతో ఆడియో లీక్ కావడం ఇది తొలిసారికాదు. గతంలో కూడా ఇలాంటి సందార్భఅలుఅనేకం ఉన్నాయి.

# తెలుగు భాష గొప్పదనం అమోఘం

## - అంతర్జాతీయ తెలుగు మహాసభలు నిర్వహించడంఅభినందనీయం

## - చత్తీస్‌గఢ్ గవర్నర్ విశ్వ భూషణ్ హారిచందన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 5, (ప్రభాతవార్త):** తెలుగు భాష యొక్క గొప్పదనం అమోఘం సైందని దక్షిణాధి రాష్ట్రాల్లో తెలుగు భాష విశేషంగా ప్రాచుర్యం పొందిందని చత్తీస్గడ్ గవర్నర్ విశ్వభూషణ్ హారిచందన్ అన్నారు. అంతర్జాతీయ రెండవ తెలుగు మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయంగా తెలుగులో మహోన్నతమైన వ్యక్తులను ఒక వేదిక పైకి తీసుకుని వచ్చి భాష యొక్క ఔన్నత్యాన్ని చాటి చెప్పేందుకు ఆంధ్ర పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యాసంస్థల చైర్మన్ చైతన్యరాజుల యొక్క కృషి అభినందనీయమన్నారు. మాతృభాష యొక్క ప్రాశిస్థ్యాన్ని ఏ ఒక్కరరూ మరువకూడదని జీవన విధానంలో మిగిలిన భాషలను నేర్చుకోవాలి స వచ్చినా మాతృభాషను ఎప్పుడు విడనాడకూడదని సూచించారు. ఈ సందర్భంగా గవర్నర్ హరిభూషణ్‌ను గజల్ శ్రీనివాస్, చైతన్యరాజు గజమాలతో సన్మానించి సత్కరించారు.



## అధికార వైఎస్ఆర్‌సిపిలోని రెండు వర్గాల మధ్యపోరు పోలీసుల సమక్షంలోనే నిందితుడిపై అనిగండ్లపాడు గ్రామ ప్రజల దాడి

**జగ్గయ్యపేట, జనవరి 5, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య వర్గపోరు శుక్రవారం దాడికి తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. గ్రామ సర్పంచ్ జ్యోతికి చెందిన లారీని గుర్తు తెలియని నిందితులు నిప్పుపెట్టి దగ్ధంచేశారు. బోశెట్టి త్రినాధ్‌తోపాటు మరో ఇద్దరిపై జ్యోతి పోలీసులకు ఫిర్యాదుచేశారు. దీంతో పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

ఈక్రమంలో సిఐ జానకిరామ్ ఒక ప్రైవేట్ కారులో నిందితుడు త్రినాధ్‌ను అదుపులోకి తీసుకుని కారుతో శుక్రవారం ఉదయం అనిగండ్లపాడు గ్రామానికి వచ్చారు. దీంతో అప్పటికే రగిలిపోతూ ఆగ్రహంగావున్న సర్పంచ్ జ్యోతి వర్గంలోని ప్రజలు సిఐ కారు అద్దాలు పగులగొట్టి త్రినాధ్‌పై దాడిచేశారు.



# బాధిత కుటుంబానికి నారా భువనేశ్వరి పరామర్శ

విశాఖపట్నం, జనవరి 5, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని 33వ వార్డులో జాగరపు చిన్న కుటుంబాన్ని టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి భువనేశ్వరి శుక్రవారం పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక చిన్న (47) గుండెపోటుతో మరణించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు బాధిత కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసు కున్నారు. కుటుంబానికి రూ.మూడు లక్షల చెక్కును ఆర్థికసాయంగా అందించారు. పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు.



# ఇపిడిసిఎల్ హెచ్‌టి వినియోగదారులకు వర్చువల్ అకౌంట్ నంబర్లు

## - ఎస్‌బిఐ ద్వారా కేటాయింపు - ప్రారంభించిన సీఎండి పృథ్వీతేజ్

విశాఖపట్నం, జనవరి 5, ప్రభాతవార్త



విద్యుత్ బిల్లుల చెల్లింపుల కోసం హెచ్‌టి వినియోగదారుల కోసం వర్చువల్ అకౌంట్ నంబర్ల కేటాయింపు ప్రక్రియను ఏపిఈపిడిసిఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి శుక్రవారం సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎండి మాట్లాడుతూ హెచ్‌టి వినియోగదారుల బిల్లు చెల్లింపు సౌలభ్యత కోసం వర్చువల్ అకౌంట్ నంబర్లను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా కేటాయించామని పేర్కొన్నారు. ప్రతి ఒక్క హెచ్‌టి వినియోగదారునికి వ్యక్తిగత గుర్తింపు కోసం ప్రత్యేకంగా 16 అంకెల వర్చువల్ అకౌంట్ నంబర్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. వీరికి కేటాయించడం జరిగిందని తెలిపారు. వీరికి కేటాయించిన నంబర్లను వారి బ్యాంకు ఖాతాలకు అనుసంధానించుకోవడం ద్వారా బిల్లు చెల్లింపు లావాదేవీలను సులభంగా పూర్తి చేయవచ్చన్నారు. ఈ నంబరు ద్వారా విద్యుత్ బిల్లులను హెచ్‌టి వినియోగదారులు ఈపిడిసిఎల్‌కు నేరుగా చెల్లించే అవకాశాన్ని కల్పించామని, తద్వారా వారి ఖాతాకు తక్షణమే జమ చేయబడుతుందన్నారు. ఈ నంబరు ద్వారా ఎప్పుడైనా, ఎక్కడినుంచైనా వారి బిల్లులు చెల్లించవచ్చన్నాఉ. హెచ్‌టి వినియోగదారులకు కేటాయించిన వర్చువల్ అకౌంట్ నంబర్లను సంస్థ వద్ద నమోదు కాబడిన వారి ఈమెయిల్, వాట్సప్, మొబైల్ నంబర్ల ద్వారా ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేస్తామన్నారు. వినియోగదారులు వారికి కేటాయించిన నంబర్లను ఏపిఈపిడిసిఎల్ వెబ్ పోర్టల్‌లోని హెచ్‌టి వినియోగదారుల వ్యక్తిగత ఖాతా ద్వారా కూడా తెలుసుకునే అవకాశం కల్పించామన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఫైనాన్స్ డి.చంద్రం, సిజిఎంలు పి.శ్రీనివాస్,ఎం.రవీంద్ర, ఎస్‌బిఐ డిజిఎం పంకజ్‌కుమార్, ఆర్ఎం ఐ.బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమమే సీఎం లక్ష్యం

## 2024 ఎన్నికల్లో మరోమారు జగన్‌ను సీఎంను చేయాలి : ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జనవరి 5, ప్రభాతవార్త



అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి పొందని వారికి మరో అవకాశం కల్పించి వివిధ సంక్షేమ పథకాల కింద జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించిందని, శతశాతం అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా శుక్రవారం పలు అంశాలు వెల్లడించారు. 2023 ఆగస్టు 1 నుంచి డిసెంబర్ 31 మధ్య కాలంలో లబ్ధి పొందని 68,990 మందికి శుక్రవారం రూ.97.76 కోట్లు ఆర్థిక సాయం అందించారని తెలిపారు. వైఎస్సార్ ఈబిసి నేస్తం, జగనన్న అమ్మఒడి, వైఎస్సార్ నేతన్న నేస్తం, వైఎస్సార్ కాపు నేస్తం, వైఎస్సార్ వాహన మిత్ర, జగనన్న చేదోడు, వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా, వైఎస్సార్ మత్స్యకార భరోసా మొదలగు పథకాల కింద గతంలో లబ్ధి పొందని అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించారన్నారు.

**జాతీయ స్థాయిలో ఏపికి ఆరు అవార్డులు...**

వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్‌లో ఆంధ్రప్రదేశ్ జాతీయ స్థాయిలో 6 అవార్డులు సొంతం మిగతా 8లో


## ఆంజనేయ స్వామి వాహనంపై

# వెంకన్న తిరువీధి సేవ



10లో

# విశ్వసనీయతకు మారుపేరు జగనన్న : అవంతి



8లో



# సామాజిక సాధికారిక బస్సుయాత్రను విజయవంతం చేయాలి

## - ప్రజలకు పిలుపునిచ్చిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు





8లో

# గంజాయి రవాణాపై టాస్క్‌ఫోర్స్ ఉక్కుపాదం

## 120 కేజీల గంజాయి స్వాధీనం - ఐదుగురి నిందితుల అరెస్టు

విశాఖ క్రైం- ప్రభాతవార్త



విశాఖ నగరంలో గంజాయి రవాణాపై దృష్టి సారించిన పోలీసులు నిఘా కట్టుదిట్టం చేసి గంజాయి రవాణా జరుపుతున్న నిందితులపై ఉక్కుపాదం మోపారు. పోలీస్ కమిషనర్ రవి శంకర్, ఎస్పీ, ఎడిసిపి నాగేంద్రుడు ఆదేశాల మేరకు శుక్రవారం పద్మనాభం పోలీస్ స్టేషన్ పరిధిలో గల చిన్నాపురం లే ఔట్స్ వద్ద కార్‌లో గంజాయి రవాణా చేస్తున్నారని రాబడిన నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఎసిపి త్రినాథరావు ఆధ్వర్యంలో సిబ్బంది సదరు ప్రదేశం వద్ద దాడి చేశారు. ఈ మేరకు ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి 120 కేజీల గజాయి, మారుతీ కారు బైకు నాలుగు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితులను పద్మనాభం పోలీసులకు అప్పగించారు.

# మాదకద్రవ్యాలకు అడ్డుకట్ట వేయాలి : కలెక్టర్



8లో

# హైజాక్ ప్రయత్నాన్ని తిప్పికొట్టిన నావికాదళం

## - నేవీ కమాండోల ఆపరేషన్ విజయవంతం - నౌక హైజాక్‌కు గురవటంతో తక్షణ స్పందన- సిబ్బందిని రక్షించిన నేవీ



విశాఖసిటీ, జనవరి 5 ప్రభాతవార్త

ఉత్తర అరేబియా సముద్రం సోమాలియా తీరంలో ఎమ్‌వి లీలా నార్ఫోక్ హైజాక్ ప్రయత్నానికి భారత నావికాదళం తిప్పికొట్టింది. దుండగలు స్ట్రాంగ్‌రూమ్‌లో ఉన్నాట్లు తెలుసుకున్నారు హైజాగ్‌అయినట్లు తెలుసుకున్నా నేవీకమోండోలు పైలెట్‌లకు హెచ్చరికలు పంపించారు ఈ హెచ్చరికలతో అప్రమత్తమైన పైలెట్‌లు చాకచక్యంగా వ్యవహరించి వారి కదికలను కనుకున్నారు. దీంతో దుండగులు అక్కడ నుండి పారిపోయారు. నౌకలో సిబ్బందితో సహా 21 మంది ఉన్నారు. అందులో (15 మంది భారతీయులు సుర క్షితంగా ఉన్నారని నేవీ కమోండోలు తెలియజేసారు. ఇజ్రాయిల్ యుద్ధంలో ఎర్రసముద్రంలో నౌకలను లక్ష్యం చేసుకొని దాడులు జరుగుతున్నాయి. కోన్నాళ్ళు క్రితం ఓ వాణిజ్య నౌకపై గుజాతీ తీరంలో డ్రోన్ దాడి జరిగింది. తక్షణమే నౌకాదళం విక్రమ్‌ను రంగంలోకి దించి సహాయకచర్యలు చేపట్టింది. ఆ ప్రమాదంలో నౌకలోని 20 మందిని రక్షించింది.




# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీస్‌ల కొరడా

## - ఒకరికి 14 రోజులు, ఇద్దరికి 8 రోజులు, ఇంకొకరికి 2 రోజుల జైలు శిక్ష - 159 మందికి రూ.7,63100 జరిమానా



విశాఖక్రైం - ప్రభాతవార్త

విశాఖ నగరంలో డ్రంక్ అండ్ డ్రైవర్లపై పోలీసులు కొరడా ఝుళిపించారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని పట్టుకుని న్యాయస్థానంలో హాజరు పరిచారు. ఈ మేరకు పోలీసులకు చిక్కిన వారిలో ముగ్గురికి జైలు శిక్ష మరికొంత మందికి అపరాధ రుసుము విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. నగర పోలీసు కమిషనర్ ఏ.రవిశంకర్ ఆదేశాలతో నగరంలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ త్రాగి మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వారిపై క్రమం తప్పకుండా కేసులు నమోదు చేస్తున్న విషయం విధితమే. ఈ మేరకు శుక్రవారం న్యూపోర్ట్, గోపాలపట్నం, పెందుర్తి, కంచరపాలెం, మల్కాపురం, హార్బర్, ఎమ్మార్‌పేట, వన్‌టౌన్, టూ టౌన్, త్రీ టౌన్, ఆరిలోవ, ఎంవీపీ, గాజువాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలలో నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన వారిని కోర్టు వారి ఎదుట హాజరుపరిచారు. ఈ నేపథ్యంలో సంబంధిత మేజిస్ట్రేట్ ఒకరికి 14 రోజులు, ఇద్దరికి 8 రోజులు, ఒకరికి 2 రోజులుజైలు శిక్ష విధించారు. 159 మందికి మాత్రం రూ.7,63,199లు జరిమానా విధించారు. కావున త్రాగి డ్రైవ్ చేయడం వలన ప్రాణాలే పణంగా పెట్టాలని, కుటుంబ సభ్యులకు ఇది తీరని శోకాలను మిగులుస్తుందని, వాహనదారులు, వాహనాలు నడుపుతున్నప్పుడు మద్యం మత్తుకి దూరంగా ఉంటూ, అప్రమత్తంగా ఉండాలని తద్వారా వాహనదారులు, పాదచారుల భద్రత కాపాడాలని, మద్యం సేవించి వాహనం నడుపుతూ జైలు శిక్షల ద్వారా వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని నగర పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్లు పరిష్కరించాలి

## జీవీఎంసీ గాంధీ విగ్రహం నుంచి గురజాడ కళాక్షేత్రానికి జీవీఎంసీ ఉద్యోగుల భారీ ర్యాలీ పాల్గొన్న ఏపీ జెఏసీ అమరావతి స్టేట్ జనరల్ అలిశెట్టి దామోదర్



8లో

# మున్సిపల్ ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్లు పరిష్కరించాలి

విశాఖపట్నం, జనవరి 5, ప్రభాతవార్త

మున్సిపల్ ఉద్యోగుల దీర్ఘకాలిక న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించేందుకు జనవరి 7వ తేదీ ఆదివారం గురజాడ కళాక్షేత్రానికి జీవీఎంసీ మున్సిపల్ ఉద్యోగులందరూ హాజరు కావాలని ఏపీ జెఏసి అమరావతి స్టేట్ జనరల్ సెక్రటరీ పలిశెట్టి దామోదర్ రావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యలయంలోని జేమ్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జీవీఎంసీ జేమ్స్ గౌరవ అధ్యక్షులు వివి వామనరావుతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపి జెఏసి స్టేట్ జనరల్ సెక్రటరీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న మున్సిపల్ ఉద్యోగులందరినీ ఐక్యత పరిచి మున్సిపల్ ఉద్యోగుల సమస్యలకు సంబంధించి దశాబ్దాలుగా పరిషా్ౕకరం కాని సమస్యలు పరిష్కారానికి ఒక వేదిక ఏర్పాటు చేసి ఆ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించే ధ్యేయంతోనే రాష్ట్ర స్థాయిలో మొట్టమొదటి సారిగా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ ఏపిజెఏసి అమరావతికి అనుబంధంగా ఏర్పాటు చేసి మొదటి రాష్ట్ర మహాసభను జనవరి 7న ఆదివారం విశాఖనగరం సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో ఏపి జెఏసి అమరావతి రాష్ట్ర కమిటి మున్సిపల్ ఉద్యోగుల సారథ్యంలో జరుగుతున్న ఈ మహాసభకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ విభాగాలలో పని చేస్తున్న అన్ని కేటగిరీల ఉద్యోగులు హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభకు జీవీఎంసీ ఉద్యోగులు భారీగా ర్యాలీతో హాజరవుతున్నారని తెలిపారు. ఈ మున్సిపల్ ఉద్యోగుల రాష్ట్ర మహాసభకు ముఖ్య అతిధులుగా రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్ ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా ఏపిజెఏసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్ప రాజు వెంకటేశ్వరరావు హాజరవుతారని తెలిపారు. ఈ రాష్ట్ర మహాసభకు రాష్ట్రంలో ఉన్న 17 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి పనిచేస్తున్న అన్ని క్యాడర్ ఉద్యోగులు మినిస్ట్రీయల్ శానిటేషన్ టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాలలో పని చేస్తున్న ఉద్యోగులు అలాగే ఆఫీస్ సబార్డినేట్లు, మజ్దూర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సిబ్బంది, డ్రైవర్లు, వాటర్ సప్లై ఎలక్ట్రికల్ ఉద్యోగులు అందరి సమస్యలు పరిష్కారం ఏర్పాటు చేసిన ఈ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ద్వారా ఏపిజెఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. అనంతరం జేమ్స్ గౌరవ అధ్యక్షులు వామనరావు మాట్లాడుతూ జనవరి 7న ఆదివారం జరిగే మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ మహాసభకు జీవీఎంసీ అన్ని విభాగాలు ఒక తాటిపై వచ్చి జయప్రదం చేయాలని అందరికి విజ్ఞప్తి చేశారు. ఎప్పటినుంచో మన సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర స్థాయిలో మన సమస్యను పరిష్కరించేందుకు సరైన నాయకత్వం లేదని ఇప్పుడు మన గొప్పరాజు వెంకటేశ్వర్ల ద్వారా రాష్ట్ర స్థాయిలో మన సమస్యలను పరిష్కరించడానికి అన్ని మున్సిపల్ ఉద్యోగులు ఏకతాటిపై వచ్చినందుకు మన సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ మహాసభ మన విశాఖ నగరంలో జరగడం మనకు గర్వకారణమని రాష్ట్ర నలుమూలలనుంచి ప్రతీ మున్సిపాలిటి నుంచి ఇక్కడికి ఎంతో మంది ఉద్యోగులు వస్తున్నారని వాళ్లకి మద్దతుగా మన జీవీఎంసీ కార్మికులు అలాగే ఉద్యోగులు వారికి సంఘీభావంగా పెద్ద ఎత్తున హాజరు కావాలని, జనవరి 7న జరగబోతున్న మున్సిపల్ ఉద్యోగుల రాష్ట్ర మహాసభకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 17 మున్సిపల్ కార్పొరేషన్లు నుంచి వేల సంఖ్యలో ప్రత్యేక బస్సులో వస్తున్నారు. వారికి వసతితోపాటు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడమైనదని ఆయన తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కరబోయిన అప్పలరాజు మాట్లాడుతూ విశాఖ జీవీఎంసీ ఉద్యోగులందరూ మున్సిపల్ కార్పొరేషన్‌కు సమీపంలో ఉన్న గాంధీ విగ్రహం నుంచి భారీ ర్యాలీగా గురజాడ కళాక్షేత్రం వరకు జరిగే ర్యాలీలో విశాఖ నగర పాలక సంస్థలో పనిచేస్తున్న రెగ్యులర్, అవుట్ సోర్సింగ్, సచివాలయ కార్యదర్శులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి మువ్వల రవి, జెమ్స్ అధ్యక్షులు మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జీవీఎంసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీతల వెంకటేశ్వరరావు, బీర్జాగి శంకర్, జెమ్స్ నాయకులు సన్ని, హరిగోపాలకృష్ణ, సాఫ్ట్, వర్కర్స్ యూనియన్ నాయకులు గొండు సీతారాం, గుమ్మడి నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమమే సీఎం లక్ష్యం

7వ పేజీ తరువాయి....

చేసుకోవడంతో రాష్ట్రంలోని చైతన్యవంతమైన విభిన్న స్థానిక పరిశ్రమల సత్తా జాతీయ స్థాయిలో అర్థం పట్టిందని విజయసాయిరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కాఫీ, ఉప్పాడ జమ్దాని చీరలు, పొందూరు కాటన్ చీరలు, గద్వాల్ చీరలు, మండపేట పట్టుచీరలు, మంగళగిరి చేనేత వస్త్రాలు సత్తలితాలను అందించాయని అన్నారు.

**2023 ఏపికి పారిశ్రామిక విజయాల సంవత్సరం....**

రాష్ట్రానికి 2023 పారిశ్రామిక విజయాల సంవత్సరంగా విజయసాయిరెడ్డి అభివర్ణించారు. గడిచిన ఏడాదిలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు కేంద్రంగా మారిందని అన్నారు. రూ.13 లక్షల కోట్ల ప్రతిపాదనలు, గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ముందంజ, ఎంఎస్ఎంఈ వృద్ధిలో ఏపీ తన మార్కును ప్రదర్శించిందన్నారు. సులభతర వాణిజ్య ర్యాంకులో ప్రథమ స్థానం కొనసాగింపు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనకు దర్పణమని, ముఖ్యమంత్రిని ఆశీర్వదించాలని విజయసాయి రెడ్డి కోరారు.

# విశ్వసనీయతకు మారు పేరు జగనన్న : అవంతి

విశాఖపట్నం, జనవరి 5, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా సర్పంచ్ బొడ్డు దుర్గారావు ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి... నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి విచ్చేసిన అవంతికి బొడ్డు దుర్గారావు నాయకత్వంలో ఘనంగా సాదర స్వాగతం పలకడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఈ నాలుగున్నర ఏళ్లలో పంచాయితీలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలతో పాటు చేసిన అభివృద్ధిని ఫ్లెక్సీలు రూపంలో ఏర్పాటు చేసిన దానిని అవంతి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం విశాఖ జిల్లా పశుగణాభివృద్ధి చైర్మన్ గాడు వెంకటప్పడు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వాలంటీర్ల సచివాలయం వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజలకు పథకాలు అందించడం సుభిక్షమైన పాలనకు ఓ నిదర్శనమని దీని వలన ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని అన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు మంచి చేయడానికి ఒక్క అడుగు వేస్తే ఆయన కుమారుడైన జగనన్న పది అడుగులు వేసి రాజన్న కలలు కన్న స్వరాజ్యం జగనన్న తోనే సాధ్యం అనేలా గడప గడపకు అవినీతి లేకుండా పాలన అందించారని మాట్లాడారు. అనంతరం అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ నేను ఎంత మంది దేవుళ్లు దేవతలను మొక్కినా ఇష్టమైన ఆరాధ్య దైవం గంగమ్మ తల్లి అని, నేను బలమైన శుభకార్యానికి శ్రీకారం చుడితే అది గంగమ్మ తల్లిని పూజించి అన్నవరం నుంచే ప్రారంభిస్తానని, రెండు మార్లు ఇదే భీమిలిలో గెలిచానంటే ఆ గంగమ్మ తల్లితో పాటు భీమిలి వాసుల చల్లని దీవెనలతోనే అని, అన్ని విధాలా వెనుకబడిన కులాల్లో మత్స్యకారులు ఉన్నారని గ్రహించిన జగనన్న తాను అధికారం చేపట్టిన తరువాత అన్ని వర్గాలతో పాటు మత్స్యకారులకు పదవుల్లో అయితేనేమి పథకాల అమలులో అయితేనేమి ప్రతీ విషయంలో పెద్ద పీట వేశారని, మీ అభ్యున్నతికి ఆయన కట్టుబడి ఉన్నారని, మీరంతా అలాంటి నాయకుడికి మద్దతుగా నిలిచి రాబోయే ఎన్నికల్లో భీమిలిలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను గెలిపించాలని మాట్లాడారు. అనంతరం నూతనంగా పెంచిన పెన్షన్లు లబ్ధిదారులకు అవంతి చేతుల మీదుగా అందివ్వడం జరిగింది. ప్రభుత్వ అధికారులు మార్కెట్ కమిటీ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ విశాఖ జిల్లా పశుగణాభివృద్ధి చైర్మన్ గాడు వెంకటప్పడు, భీమిలి మండలం సచివాలయ కన్వీనర్ ఇన్‌ఛార్జ్ సరగడ రఘునాథ్, సూపర్ ఎంపీటీసీ తోట ఎల్లారావు, భీమిలి మండలం యూత్ ప్రెసిడెంట్ చిల్ల హరి, భీమిలి మండలం వైసీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి బొడ్డు దుర్గారావు, రేవానివలసపాలెం సర్పంచ్ సమ్మిడి శ్రీనివాసరావు, సచివాలయ కన్వీనర్లు గృహసారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక సాధికారిక బస్సుయాత్రను విజయవంతం చేయాలి

విశాఖపట్నం, జనవరి 5, ప్రభాతవార్త

ఈ నెల 6న జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్ర కైలాసపురం పోర్ట్ హాస్పిటల్ దగ్గర గల ఇనార్బిటల్ మాల్‌రోడ్డులో జరగనున్న నేపథ్యంలో విశాఖ ప్రజలంతా ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని ఇండస్ట్రీయల్ ఎస్టేట్ 3 స్టార్ వాకర్స్ పార్క్, మాధవధార, మురళినగర్, తదితర ప్రాంతాల్లో పర్యటించి ఆ ఏరియాలో వాకింగ్ చేస్తున్న ప్రజలను, సంఘాల పెద్దలను కలిసి సామాజిక సాధికారిక యాత్ర కరపత్రాలను విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మండల అధ్యక్షులు అల్లు శంకరరావు, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ కార్పొరేటర్ చల్లా రజనీ ఈశ్వరరావు, కార్పొరేట్ వావిలాపల్లి ప్రసాద్, జెసిఎస్ కన్వీనర్‌లు అమర్నాథ్ రెడ్డి, కృష్ణారావు మాస్టర్, జిల్లా నగర ప్రధాన కార్యదర్శి మాసిన లక్ష్మి, బీసీ డైరెక్టర్ నూకరాజు, ఎవిఎన్ రాజు, బాగది విజయ్, నీలి రవి, ఎం.సునీల్, ఐ.రవికుమార్, కడితి చిరంజీవి, కర్రి రామిరెడ్డి, సీపాన రాము, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు అడ్డుకట్ట వేయాలి : కలెక్టర్

జగదాంబ,జనవరి 5,ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ లెవల్‌కమిటీ ఆఫ్ నార్కో కో ఆర్డినేషన్ సెంటర్ (ఎన్‌సిఒఆర్‌డి) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కలెక్టర్ రవిపట్టణ్‌శెట్టి మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికల సందర్భంగా సంబంధిత శాఖల సమన్వయంతో డబ్బు, మద్యం, ఉచిత కానుకలు, మాదకద్రవ్యాలుకట్టడికి ఎన్‌ఫోర్స్‌మెంట్ చేయాలని తెలిపారు. ఎన్‌సిఒఆర్డఇ కమిటి ఆధ్వర్యంలో అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి మాదకద్రవ్యాల నివారణకు పోలీసు శాఖతోకలిసి కృషిచేయాలని అన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర శాఖల సమన్వయంతో పనిచేసి మాదకద్రవ్యాల సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా అడ్డుకట్ట వేయాలన్నారు. రాఉనున్న ఎన్నికలు నేపథ్యంలో మరింత సమర్థవంతంగా పనిచేసి గంజాయి రవాణాని అరికట్టే విధంగా చర్యలు వివిధ శాఖలతో సమన్వయంతో చేపడుతున్నామన్నారు. జిల్లా పోలీసులు, మహిళ సంరక్షణకార్యదర్శులు, స్కూల్స్ కాలేజీలలో విద్యార్థులు మాదకద్రవ్యాల వలన జరిగే అనర్థాలు, శారీరకంగా, మానసికంగా జరిగే దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించడం, నషముక్త్ భారత్ కార్యక్రమాలు ద్వారా ర్యాలీలు, మానవహారాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. గంజాయి రవాణాను అరికట్టడంలో భాగంగా అనకాపల్లి జిల్లాపరిధిలో ప్రధానమైన రవాణా మార్గాలు గుర్తించి నాలుగు శాశ్వత చెక్‌పోస్టులను ఏర్పాటుచేసి వాహన తనిఖీలు నిరంతరం జరుగుతుందన్నారు. వాటిని సిసిటివి కెమెరాల ద్వారా జిల్లాకేంద్రంలోని పోలీస్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానంచేస్తూ నిరంతరం నిఘా కొనసాగించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ తెలిపారు.

# 'గీత్ సంగీత్' సినీ సంగీత విభావరి పోస్టర్ ఆవిష్కరణ

జగదాంబ,జనవరి 5,ప్రభాతవార్త



గీత్ సంగీత్ సాంస్కృతిక సంగీత సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న సినీ సంగీత విభావరి శ్రీకనకమహాలక్ష్మి దేవస్థానం మాజీ చైర్మన్ వంకాయల సన్యాసిరాజు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ అధినేత, గాయకుడు మాజీ ఎడిసిపి మహమ్మద్‌ఖాన్ తెలిపారు. కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని, సంగీతాభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, మహమ్మద్‌ఖాన్, ఎస్‌కెఎంఎల్ మాజీ చైర్మన్ వంకాయల సన్యాసిరాజు పాల్గొన్నారు.

# బైజూస్ కార్యాలయంపై విద్యార్థి సంఘాల దాడి

జగదాంబ,జనవరి 5,ప్రభాతవార్త

ప్రైవేట్ ట్యూషన్ల ముసుగులో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని నగరంలోని ద్వారకానగర్ సమీపంలో గల ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ బైజూస్ కార్యాలయంపై విద్యార్థి సంఘాల నాయకులు దాడిచేసారు. కార్యాలయం అద్దాలుపగలకొట్టడంసహా కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ధ్వంసం చేసారు. అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వీడియోలో ఉన్న దృశ్యాలను బట్టి బలవంతంగా బైజూస్ కార్యాలయంలోనికి చొరబడ్డ 7 నుంచి 8 మంది వ్యక్తులుకాసేపు అక్కడ గందరగోళం సృష్టించారు. బైజూస్ సిబ్బంది వారిని అడ్డుకునే ప్రయత్నం చేసినా..వారు వెనక్కు తగ్గలేదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆరోపణలు చేసారు. ఈ క్రమంలో కర్రలతో దాడిచేస్తూ విధ్వంసం సృష్టించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళన చేస్తున్న వారిని అదుపులోనికి తీసుకున్నారు.

# నాలుగు కొత్త స్కీంలు ప్రారంభించిన టాటా అసెట్ మేనేజ్‌మెంట్

జగదాంబ,జనవరి 5,ప్రభాతవార్త

టాటా ఆసెట్ మేనేజ్‌మెంట్ నాలుగు కొత్తస్కీమ్‌లను ప్రారంభించినట్టు వెల్లడించింది. వాటిలో 2ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటిఎఫ్)లుమరియు 2 ఫండ్ ఆఫ్ ఫండ్ (ఎఫ్ఒ ఎఫ్) ఉన్నాయి. టాటాగోల్డ్ ఇటిఎఫ్ ఒపెన్ ఎండెడ్ ఎక్స్ఛేంజ్‌ట్రేడెడ్ ఫండ్, బంగారం యొక్క దేశీయ ధరను ప్రతిబింబించడం/ట్రాక్ చేయడం చేస్తుంది ఈ ఎన్ఎఫ్ఒ 2 జనవరి 2024 నుండి 9వ తేదీ వరకు తెరవబడుతుంది. టాటా గోల్డ్ ఇటిఎఫ్ ఫండ్ ఆఫ్ పండ్ టాటాగోల్డ్ ఎక్స్ఛేంజ్‌ట్రేడెడ్ ఫండ్‌లో పెట్టుబడి పెట్టే ఒపెన్-ఎండ్ ఫండ్ పథకం. ఈ ఎన్ఎఫ్ఒ ఈనెల 2వ తేదీ 2024 నుండి 16వ తేదీ వరకు తెరవబడుతుంది. టాటాసిల్వర్ ఇటిఎఫ్ ఒక ఒపెన్-ఎండ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ దేశీయంగా వెండి ధరను ప్రతిబింబిస్తుంది. బంగారం , వెండిలో పెట్టుబడి పెట్టడం అనేది పోర్ట్‌ఫోలియో యొక్క వైవిధ్యం , దీర్ఘకాలిక స్థిరత్వంకోసం వ్యూహాన్ని అందించడం. కరెన్సీ విలువ తగ్గింపు, ద్రవ్యోల్బణం, మార్కెట్ అనిశ్చితులకు తట్టుకుని నిలబడే గోల్డ్ ప్రాముఖ్యతతో పాటుగా దాని కొరత, చారిత్రకంగా సురక్షితమనే దాని స్థితి, సంపదనుసమర్థవంతగా సంరక్షించడంలో మీకు సహాయపడుతుంది.

# మంత్రి గుడివాడ కృషితో కశింకోట అభివృద్ధి

**- జిల్లా వైసిపి అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు**



జగదాంబ,జనవరి 5,ప్రభాతవార్త

ఐటి శాఖ మాత్యులు గుడివాడ అమర్నాథ్ కృషితో కశింకోటను రూ15 కోట్లతో అభివృద్ధికి నోచుకుందని శ్కురకవారం కశింకోట పంచాయతీకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా వైసిపి అధికార ప్రతినిధి మల్లబుల్లిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికిచిరునామా గుడివాడ అమర్నాథ్ అని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో నవరత్నాల పథకాలను సంపూర్ణంగా అమలు చేసారని తెలిపారు. అందులో భాగంగా ఫించన్లు రూ3వేలుకు పెంచారని తెలిపారు. శనవారం కశింకోటలో 2151 మందికి మంత్రి అమర్నాథ్ చేతుల మీదుగా పింఛన్లు పంపినీ కార్యక్రమం చేస్తున్నట్టు తెలిపారు. కశింకోట 90 శాతం అభివృద్ధి చెందిందని చెప్పారు. ఇంకా కోటి రూపాయలతో అభివృద్ధిపనులు నిర్వహిస్తామన్నారు. కశింకోటలో 8 కిలోమీటర్ల మేర డ్రైనేజి నిర్మాణం చేపట్టామని తెలిపారు. అలాగే కోటి 50 లక్షలతో కశింకోం స్మశాన వాటికను సుందరంగా తీర్చిదిద్దానని తెలిపారు. జగనన్న కాలనీ విషయానికి వస్తే కశింకోటలో జిరాయితీ భూములుకొని ఇక్కడ వారిని బయటకు ఎక్కడికి పంపించకుండా సుమారు 800 జగనన్న గృహాలనుఇచ్చామని తెలిపారు. ఎన్నికల నాటికి కశింకోట శారదానదిపై వంతెన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. 55 లక్షల రూపాయలతో కశింకోట నూకాలమ్మ గుడివద్ద కళ్యాణమండపాలు నిర్మిస్తామని తెలిపారు. 45 లక్షల రూపాయలతో హౌసింగ్‌కాలనీలో సిసిరోడ్లు నిర్మాణం చేసామని తెలిపారు. కశింకోట అభివృద్ధికి మంత్రి అమర్నాథ్ ఎంతో కృషిచేసారని ఈ సందర్భంగా కొనియాడారు. మంత్రి అమర్నాథ్‌కు ఎప్పటికి రుణపడి ఉంటామని తెలిపారు.

# విశాఖలో అలజడి ..ఒక్కసారిగా వెనక్కివెళ్లిన సముద్రం



విశాఖసిటీ, జనవరి 5 ప్రభాతవార్త

సముద్రం ఉన్నట్టుండి వెనక్కి వెళ్లడం ఇప్పుడు విశాఖవాసులను ఆందోళనకు గురిచేస్తోంది. జపాన్‌లో భారీ భూకంపం ప్రభావమో లేక రెగ్యులర్ అమావాస్య, పౌర్ణమి సమయాల్లో కలిగే వాతావరణ పరిస్థితుల ప్రభావమో తెలయదుగాని విశాఖ మూడు , నాలుగురోజులు నుంచి సముద్రం కాస్త వెనకు వెళ్ళింది దీంతో సముద్రంలో అలజరి రేగింది. ఎక్కడో జపాన్‌లో భూకంపం వస్తే అంతదూరం వెళ్తుందా అని అసలు కారణం అదేనా వేరే ఏమైనా కారణాలా అన్న అనుమానాలు తలెత్తున్నాయి. తీరం నుంచి దాదాపు 100 అడుగుల మేర సముద్రం వెనక్కి తగ్గిందని గత కొద్దిరోజులుగా ఇలాగే జరుగుతోందని స్థానిక మత్స్యకారులు చెబుతున్నారు. ఈ పరిణామం నేపథ్యంలో తీరానికి దగ్గర్లో ఉంటున్న జనం భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

**జనసేన వైపు...**

# వైకాపా కార్పొరేటర్ పివి సురేష్ చూపు..?

గాజువాక , జనవరి5,ప్రభాతవార్త



జీవీయంసీ 60వ వార్డు వైకాపా కార్పోరేటర్ పిండి వెంకట సురేష్ జనసేన వైపు చూస్తున్నట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. త్వరలో జనసేన తీర్థం పుచ్చుకోనున్నట్లు వాదన బలంగా వినబడుతుంది. కాపు సామాజిక వర్గానికి చెందిన పివి సురేష్ గత కార్పొరేషన్ ఎన్నికలలో వైకాపా అభ్యర్థిగా బరిలో నిలిచి భారీ మెజార్టీతో గెలిచారు. ముక్కుసూటి మనస్తత్వం కల్గిన ఆయనకు వార్డులోనే కాకుండా నియోజకవర్గంలోనే మంచి పట్టుంది. వైకాపాలోనే కొనసాగిన ఆయన గత సార్వత్రిక ఎన్నికలలో మాజీ ఎమ్మెల్యే మళ్ళా విజయప్రసాద్‌తో పోసగక జనసేన పార్టీ కండువ కప్పుకున్నారు. అప్పట్లో మళ్ళా అపజయానికి ప్రధాన కారకుడుఅనే ముద్ర ఉంది. తరువాత జరిగిన పరిణామాల కారణంగా కార్పొరేషన్ ఎన్నికల ముందు మళ్ళా ఆద్వర్యంలో మళ్ళీ వైకాపాలో చేరారు. ప్రస్తుతం పశ్చిమ సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న ఆడారి ఆనంద్‌కు సురేష్‌కు మద్య సంబంధాలు అనుకూలంగా లేకపోవడం, తాను చేసిన పనులకు ప్రాధాన్యత కల్పించకపోవడం, తనపై వ్యతిరేక వర్గాలను ఉసి గొల్పడం, తన వ్యతిరేక వర్గాలకు మద్దతుగా ఆడారి నిలుస్తున్నారనే ఆలోచనతో పార్టీ కార్యక్రమాలకు దూరం మయ్యారు. దీంతో కొద్దిరోజులు వైకాపా అధిస్థానం ఆయనపై వేటు వేసింది. అప్పట్లోనే ఆయన పార్టీ వీడుతారని ప్రచారం సాగింది. ఇటీవలే మళ్ళీ ఉత్తరాంధ్ర వైకాపా కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, ఆడారి ఆనంద్‌కుమార్ సమక్షంలో వైకాపా కండువా కప్పుకున్నారు. కాని పార్టీలో జరుగుతున్న పరిణామాలను జీర్ణించుకోలేక పోవడంతో పక్క పార్టీ వైపు తన అనుచరులతో జంప్ అయిపోయేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇదే కనుక జరిగితే పశ్చిమ వైకాపా ముఖచిత్రం మారే అవకాశం మెండుగా కనిపిస్తుంది. పశ్చిమలో కాపు సామాజిక వర్గం ఓటర్లు అత్యధికులు ఉన్నారు. కాపు సామాజిక వర్గానికి చెందిన సురేష్ మారితే కాపు ఓట్లు చాలా వరకు చీలిపోయే అవకాశం ఉందని, దీని వలన వైకాపా అభ్యర్థికి భారీగా నష్టం కలిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైన సురేష్‌ను వదులుకుంటే వైకాపా ఫలితం తారుమారు అయ్యే అవకాశం మెండుగా ఉందని స్థానికులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# వాల్మీకి కులస్తులకు ఎమ్మెల్యే సీటిచ్చిన వారికే మద్దతు

**-అన్ని కులాలకు న్యాయం చేయాలి - మాకు ఏ పార్టీకి సంబంధం లేదు**

**-7న పాడేరులో భారీ బహిరంగ సభ**

జగదాంబ,జనవరి 5,ప్రభాతవార్త



వాల్మీకి కులస్తులకు ఎవరు ఎమ్మెల్యే సీటిస్తే వారికే తమ పూర్తి మద్దతు ఉంటుందని, అలా కాని పక్షంలో తమ సత్తా ఏమిటో రానున్న ఎన్నికల్లో చూపిస్తామని ఆదివాసి వాల్మీకి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు ఒందురు రామమూర్తి, ప్రధాన కార్యదర్శి కిముడు రామారావు పేర్కొన్నారు. ఎంవిపికాలనీ గిరిజన భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పాడేరు ఏజెన్సీలో ఉన్న బలమైన సామాజిక వర్గాలు భగత, వాల్మీకి, కొండదొర, ఈ మూడు సామాజిక వర్గాలకుసమాన ప్రాధాన్యత ఇచ్చినట్టయితే తమ యొక్క అభ్యర్థుల విజయావకాశాలు మెండుగా ఉంటాయన్నారు. కొన్ని దశాబ్దాలుగా రాజకీయ నేపథ్యమున్న ఆదివాసి వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన వారు చింతపల్లి దేవూరి కొండలరావు, కోరాబు వెంకటరత్నం, పసుపులేటి బాలరాజు ఎమ్మెల్యేలుగా అత్యధిక మెజారిటీతో గెలిచి ప్రాతినిధ్యం వహించారని వివరించారు. అలాగే అరకు స్థానం నుండి యల్.బి.దుక్కు, కిడారి సర్వేశ్వరరావు, శెట్టి పాల్గుణ శాసనసభ్యులుగా ఎన్నికై ప్రజలందరి మన్ననలు పొందారన్నారు. రాబోయే ఎన్నికలలో అల్లూరి సీతారామరాజు జిల్లాపార్టీ అభ్యర్థుల/సమన్వయకర్తల ఎంపిక విషయంలో కొంతమంది స్వార్థప్రయోజనాలు ఆశించి తమకిచ్చిన నిరాధారమైన తప్పుడు సమాచారమును పరిగణనలోనికి తీసుకుని కొన్ని దశాబ్దాలుగా రాజకీయ నేపథ్యమున్న మా సామాజిక ఆదివాసీ వాల్మీకి వర్గానికి ప్రాధాన్యత ఇవ్వకపోవడంను యావత్ మా జాతి అసంతృప్తి వెల్లబుచ్చుతుందని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విషయాన్ని ప్రత్యేక దృష్టిపెట్టి అన్ని కులాలకు సమ ప్రాధాన్యతనివ్వాలని విజ్ఞప్తిచేసారు. ఈ సమావేశంలో ఛీఫ్ అడ్వయిజర్ కొక్కుల రామారావు, అడ్వయిజర్లు భాకా సత్యారావు, ఒలేసి రామలింగం, గిరిజన ఐక్యవేదిక మాజీఆర్గనైజింగ్ కార్యదర్శి కె.భీమలింగం, నిక్కుల పాపారావు, బకురు కరుణాకర్, బొర్రా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బ్రెయిన్‌స్ట్రోక్ బాధిత కుటుంబానికి సాయం



జగదాంబ,జనవరి 5,ప్రభాతవార్త

అగనంపూడి దిబ్బలపాలెంలో అద్దె ఇంట్లో భార్య, తల్లి, ఇద్దరు చిన్న పిల్లలతో నివసిస్తున్న ఫార్మాసిటీఉద్యోగి కర్రిరమేస్‌కి ఆకస్మికంగా బ్రైన్‌స్ట్రోక్ రావడంతో ఆర్థికంగా ఇబ్బందులుపడుతున్నారని తెల్సుకుని ప్రజావేగు పట్టారామ అప్పారావు ఇచ్చిన పిలుపునకు స్పందించి దాతలు చేసిన ఆర్థిక సహాయం రూ.15000 లను శుక్రవారం కర్రిరమేష్ కుటుంబానికి పట్టారామ అప్పారావు అందచేసారు. ఈ సందర్భంగా సహాయంచేసిన దాతలందరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతీ ఒక్కరిలో సమాయంచేసే దయా హృదయం ఉంటుంది. కాని నిజమైన భాధితుల వివరాలు తెలిపితే దాతలను ముందుకు తీసుకురావడంలో సర్వహిత చారిటబుల్‌ట్రస్టు ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో సర్వహిత చారిటబుల్‌ట్రస్టు వ్యవస్థాపకుడు గుదే సుశీలగజేంద్రరావు, ట్రస్టుప్రతినిధులుకడిమి హనుమంతరావు, శీరంశెట్టి గోవిందరావు, పొనగంటి కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

# 87వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గాజువాక , జనవరి5,ప్రభాతవార్త



జీవీయంసీ 87వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగింది. సుమారు 40 లక్షల రూపాయలతో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులోని కాళింగ వీధిలో రూ.20లక్షలతో కమ్యూనిటీ హాల్‌కు, వడ్లపూడి సమీపంలోని కాంక్రీట్ ఫిల్లింగ్ పనులకు శంకుస్థాపన చేసినట్లు ఎమ్మెల్యే నాగిరెడ్డి తెలిపారు. పనులను సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావాలని అధికారులును ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డులోని వైకాపా నాయకులు కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుల చెంతకే ఉచిత కార్పొరేట్ వైద్యసేవలు



రాజవొమ్మంగి, జనవరి 5, ప్రభాతవార్త

సామాన్యులను ఉచిత కార్పొరేట్ వైద్యాన్ని వారి చెంతకే వచ్చి అందించడమే జగన్నన ఆరోగ్య సురక్ష లక్ష్యమని మెడికల్ జాయింట్ డైరక్టర్ జనార్ధనరావు అన్నారు. శుక్రవారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ ప్రాదమిక పాఠశాల ఆవరణలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్యశిబిరాన్నియంపిపి గోము వెంకటలక్ష్మి ప్రారంబించారు. ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని యంపిపి అన్నారు. అనంతరం 150 మందికి హెచ్‌బి, సుగర్, మలేరియా, డెంగ్యూ వ్యాధి నిర్ధారణకు వైద్యపరీక్షలను నిర్వహించారు. కంటి, ఇసిజి, గర్భవతులు, బాలింతలకు కూడా డా.సుష్మ, డా.నాగార్జున, డా.జీవన్, డా.అనిల్ వైద్యపరీక్షలనుచేసి మందులను ఇచ్చారు. కార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, యంపిడిఓ విజయరంగారావు, వైస్ యంపిపి చప్పా సత్యచంద్రరాణి, సిహెచ్ఓ పద్మావతి, చీడిపల్లి ప్రసాద్, సోమరాజు రెడ్డి, రమాబాయి, లక్ష్మమ్మ, రామారావు, దేవి, రేవతి, సాగిన లక్ష్మయ్య, వైకాపా నేతలు అంకం రవికుమార్, కనిగిరి వీరబాబు, ఆశలు, ఏఎన్ఎంలు, వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగిలో లాక్‌పతీదీదీ శిక్షణ

రాజవొమ్మంగి, జనవరి 5, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్యలో అద్యక్షురాలు కొనకం వరలక్ష్మి అద్యక్షతన లాక్‌పతీదీదీ అనే కార్యక్రమంపై విఓఏలకు జరిగింది. మహిళ లక్షాదికారిగా ఏడాది పొడవునా జీవనోపాధి పొందటంపై నూతనంగా అమలు చేస్తున్న ఈకార్యక్రమంలో అర్హులైనవారిని గుర్తించాలని ఏపియం ఆదినారాయణ విఓఏలకు సూచించారు. కార్యక్రమంలో మండల మహిళా సమైఖ్య అద్యక్షురాలు కొనకం వరలక్ష్మి, సిసిలు సూర్యనారాయణ, గౌరమ్మ, పూర్ణిమ, నిర్మల, నానిబాబు, సిబ్బంది రాజశేఖర్, విఓఏలు అందరూ పాల్గొన్నారు.



# షర్మిల చేరికతో కాంగ్రెస్‌లో మొదలైన జోష్



## చింతూరులో మోటారు సైకిల్ ర్యాలీ

చింతూరు డిశంబర్ 05 ప్రభాతవార్త

రాహుల్ గాంధి ఆధ్వర్యంలో షర్మిలా కాంగ్రెస్ పార్టీలో చేరటంతో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్ మొదలైంది.ఈ సందర్భాన్ని పురస్కరించుకోని చింతూరులో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం చింతూరు సెం టర్‌లో మిఠాయిల పంచుకున్నారు .ఈ సందర్బంగా పిసిసి నాయకులు యండి హబీబ్ మాట్లాడుతూ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరటంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని,పిసిసి అధ్యక్షుడిగా గిడుగు రుద్రరాజు సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందని ఆయన అన్నారు.ఈ ర్యాలీలో మండల కాంగ్రెస్ నాయకులు అహ్మదాలి,సోడె శ్రీను, జవహర్,కృష్ణమూర్తి,నరేష్,రామారావు,రవి,లాజం,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మా సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మె

## 25వ రోజుకు చేరిన సమ్మె



చింతూరు డిశంబర్ 05 ప్రభాతవార్త

తమ సమస్యలు పరిష్కంరించటంతో పాటు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేవరకు తమ సమ్మె కొనసాగుతుందని,అంగన్‌వాడి వర్కర్స్ మురియు హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిర్మల అన్నారు.చింతూరు ఐటిడిఏ ముందు సమ్మె శిభిరాన్ని 25వ రోజు ఆమె ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ లక్షల మంది కార్మకులు గత 25 రోజులుగా సమ్మె చేస్తున్నా ఈ ప్రభుత్వానికి కనిపించటం లేదా అని ఆమె ప్రశ్నించారు.మా ప్రధాన సమస్యలు కనీస వేతనం అమలు చేటం,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించటం,మిని సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చటం,మిని వర్కర్‌ను మెయిన్ వర్కర్‌గా మార్చటం,2017 నుండి పెండింగ్‌లో ఉన్న టిఏడిఎలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో నాలుగు మండలాలకు చెందిన అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి జన్ మన్ ప్రోగ్రాంను విజయవంతం చేయండి

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికర వి. అభిషేక్

అరకులోయ, జనవరి 5, ప్రభాతవార్త:



అన్ని ప్రభుత్వ శాఖ ల సమన్వయంతో ప్రధానమంత్రి జన్ మన్ ప్రోగ్రాం ను విజయవంతం చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ సమావేశం మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 15 వ తేదీన కొత్తభల్లుగుడ బాలికల ఆశ్రమ పాఠశాల లలో పిఎం జన్ మన్ ప్రోగ్రాం అమలు పై లబ్ధిదారులతో వర్చువల్ విధానంలో ముచ్చటిస్తారని చెప్పారు. పివిటిజి గ్రామాల్లో విదు ృత్, తాగునీటి సౌకర్యాలు, అందరికీ ఆరోగ్య శ్రీ కార్డులు, అటవీ హక్కు పత్రాలు, ప్రధాన మంత్రి ఉజ్వల్ గ్యాస్ కనెక్షన్ పంపిణీ, సిగ్నల్ కనెక్టివిటీ, ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు జారీ, అర్హులైన అబ్ధిదారులు అందరికీ అందించాలని చెప్పారు. ఈ సమావేశంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు విస్ ప్రభాకర్, ఎం వెంకటేశ్వరావు, హౌసింగ్ పీడీ బి బాబు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఈఈ లీలా కృష్ణ, ఎంపిడిఓ వెంకటేష్, తహసీల్దారు వేణుగోపాల్, పలు శాఖ ల అధికారులు, అటవీ శాఖ అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి జన్ మన్‌తో పివిటిజి గ్రామాలు అభివృద్ధి

## కింద్ర గిరిజన వ్యవహారాల డిప్యూటి సెక్రటరీ మనోజ్ కుమార్ సింగ్

అరకులోయ, జనవరి 5, ప్రభాతవార్త:



ప్రధాన మంత్రి జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథ కంతో ఆదవాసీ (పివి టిజి) గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించి సంపూర్ణ అభి వృద్ధి కి కేం ద్ర ప్రభ ఎత్వం కృషి చేస్తుం దని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ డి ప్యూటి సెక్రటరీ మనోజ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తభల్లుగుడ గ్రామం లో జరిగిన జన్ మన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ పివిటిజి గ్రామాల గిరిజనులకు ఉచితంగా ఉజ్వల్ గ్యాస్ కనెక్షన్లు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, ప్రతి ఇంటికి విద్యుత్ సౌకర్యం, తాగునీటి సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అదికారి వి అభిషేక్ మాట్లాడుతూ ఆదివాసీ గ్రామాలను అన్ని విదాలుగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేసారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను ఆదివాసీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధాన మంత్రి జన్ మన్ పథకంలో ప్రతి పివిటిజి కుటుంబానికి పక్కా గృహాలు, ఆధార్ కార్డులు, సికిల్ సెల్ ఎనిమియా పరీక్షలు, ఉజ్వల్ ఉచిత గ్యాస్ కనెక్షను, ప్రతి ఇంటికి విద్యుత్ సదుపాయాలు, జీవనోపాదులు మెరుగు పరచడం జరుగుతుందని చెప్పారు. పాడేరు ఐటిడిఏ పరిదిలో 1597 పివిటిజి గ్రామాలలో సమగ్ర సర్వే చేసి నమోదు చేయడం జరుగుతుందన్నారు. పివిటిజి గ్రామాలలో గిరిజనుల అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై నమోదు చేయడం జరుగుతన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందరికి నాణ్యమైన విద్య, పౌష్టి కాహారం అందించడానికి ప్రతి ష్టాత్మకంగా పథకాలను అమలు చేస్తున్నాయని అన్నారు. గ్యాస్ కనెక్షన్ లేని పివిటిజి లకు ప్రధాన మంత్రి ఉజ్వల పథకంలో ఉచితంగా గ్యాస్ కనెక్షన్, ఉచిత వైద్యం పొందడానికి ఆయుష్మాన్ భారత్ కార్డులను అందిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత వైద్యం అందించడానికి ఆరోగ్య శ్రీ పథకంలో 25 లక్షల రూపాయిల వరకు వైద్య సేవలు అందిస్తుందన్నారు. జనవరి 15 వ తేదీన ప్రధాన మంత్రి జన్ మన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, అర్హత కలిగిన లబ్ధిదారులు పథకాలు పొందడానికి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. పక్కా గృహాలకు రెండు లక్షల 39 వేల నిధులను లబ్ధిదారులకు అందిస్తారని చెప్పారు. ఇళ్ళు లేని పివిటిజి లు ఇల్లు నిర్మంచుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేసారు. పథకాలు నమోదు కోసం అవసరమైన నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసారు. ముందుగా గిరిజన సాంప్రదాయ దింస్సా నృత్యంతో స్వాగత పలికారు. అంతకు ముందు పద్మాపురం గార్డెన్ ను సందర్శించారు. పద్మాపురం గార్డెన్ లో మొక్కను నాటారు. ట్రీ కాటేజీలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. అనంతరం కొత్తభల్లుగుడ ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి భోజన సదుపాయం, వసతి సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అదికారులు వివస్ ప్రభాకర్, ఎం వెంకటేశ్వరరావు, టిసిఆర్ అండ్ ఎం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి చినబాబు, గృహ నిర్మాణ శాఖ పిడి బి బాబు, పిఐయు ఈఈ కె లావణ్య కుమార్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఈఈ లీలా కృష్ణ, ఐసిడిఎస్ పిడి సూర్య లక్ష్మి, ఎంపిడిఓ సిహెచ్ వెంకటేష్, తహసీల్దార్ వేణుగోపాల్, ఎల్ డిఎం రవితేజ, సర్పంచ్ కొర్రా రాధిక, సిడిపిఓ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎఫ్.ఎస్ స్కూల్ గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్

## వైభవంగా ఆరోలియన్ ఓడేసే సాంస్కృతిక ఉత్సవం

విశాఖసిటీ జనవరి 5 ప్రభాతవార్త



నగరంలోని సీతమ్మధార ఎస్.ఎఫ్.ఎస్ స్కూల్ గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ అత్యంత ఘనంగా శనివారం సాయంత్రం స్కూలు మైదానంలో నిర్వహిస్తున్నట్లు స్కూల్ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ పి.మనోజ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం ఇక్కడ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఉత్సవాలు సందర్భంగా ఆరోలియన్ ఒడిసి పేరిట అత్యంత వైభవంగా సాంస్కృతిక ప్రదర్శనలను ఏర్పాటు చేసినట్లు మనోజ్ తెలిపారు. జాతీయ , అంతర్జాతీయ గుర్తింపు పొందిన స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ కు చెందిన కొరియోగ్రాఫర్ల బృందం సృజనాత్మక కళ ప్రదర్శనలను అన్ని వర్గాల వారు ఆకట్టుకునే రీతిలో తీర్చిదిద్దారన్నారు. దేశవ్యాప్తంగా అత్యంత ఉన్నత స్థానాలలో ఉన్న ఎస్ఎఫ్ఎస్ స్కూల్ పూర్వ విద్యార్థులు, ఎమ్మెస్ ఎఫ్ ఎస్ సారథులు, నగర ప్రముఖులు ఈ ఉత్సవాలకు హాజరవుతారన్నారు. స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు సహకారంతో ఈ గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ ఒక మధుర స్మృతి వలె నిలిచేలా అన్ని ఏర్పాట్లు చేసేమన్నారు. చారిత్రాత్మకమైన ఈ ఎస్ఎఫ్ఎస్ స్కూల్ లో విద్యాభ్యాసం చేస్తూ కలలు, క్రీడలు,విజ్ఞాన రంగాల్లో విశిష్ట గౌరవాన్ని పొందుతూ విశాఖ జిల్లాకు స్కూలుకు పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిన వారిని ఈ వేదిక ద్వారా ఎస్ఎఫ్ఎస్ కుటుంబం సభ్యులకు మరొక సారి పరిచయం చేస్తూ అభినందిస్తున్నామన్నారు.

# పిఆర్‌టియు మండలాధ్యక్షుడిగా తలుపులు!

## పధానకార్యదర్శిగా గోరాపంతులు-అభినందించిన మండలఉపాధ్యాయులు

కొయ్యూరు, జనవరి5, ప్రభాతవార్త



పిఆర్‌టియు మండలాధ్యక్షులుగా వెంపాటి తలుపులు (ఎంపిపిఎస్,బాలారం), ప్రధానకార్యదర్శిగా గోరా పంతులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నర్సీపట్నం పురపాలకసంఘం శివపురంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు యువిగిరి ఆదేశాలమేరకు శుక్రవారం కొయ్యూరుమండల పిఆర్‌టియు నూతన పాలకవర్గ ఎన్నిక జరిగింది. ఈ పాలకవర్గ ఎన్నిక ప్రక్రియకు కుంచెమురళి, కుడుముల మురళీకృష్ణ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. కాగా ఈ నూతన పాలకవర్గానికి అసోసియేట్ అధ్యక్షుడుగా నేతలనారాయణ, ఉపాధ్యక్షులుగా ఈదల సతీష్, మహిళా ఉపాధ్యక్షులుగా సంపాడ సుభద్రమ్మ, కార్యదర్శులుగా కిలోసతీష్, వెంపాటి వరహాలబాబు, మహిళాకార్యదర్శిగా కోనపు వాసంతి, జిల్లా కౌన్సిలర్లుగా అప్పన కన్నారావు, కంకిపాటి కృష్ణపడాల్(గాంధీ), నడిగెట్ల వెంకటరమణ, లకె సురేష్‌లు ఎన్నికయ్యారు. ఈ సంధర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన తలుపులు మాస్టారు మాట్లాడుతూ-పిఆర్‌టియు అభివృద్ధి చెందడానికి కృషిచేస్తానని, సభ్యులందరి సలహాలు, సూచనలు తీసుకుని కలిసి పనిచేస్తానని తెలిపారు. అధ్యక్షులుగా ఎన్నికున్న తోటి ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. కాగా అటుపై నూతన అధ్యక్షుడు తలుపులు మాస్టారును పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

# నేడు అవ్వా,తాతలకు పెంచిన పింఛన్ల పంపిణీ



## పాల్గొననున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

కొయ్యూరు, జనవరి5, ప్రభాతవార్త

ఈనెల6న మండలకేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో అవాతాతలకు రాష్ట్రప్రభుత్వం రూ.3వేల వరకు పెంచిన 'ఫించన్లపంపిణీ' పండగ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేయనున్న పాడేరుఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి చేతులమీదుగా అవ్వాతాతలకు, వితంతువులకు పెంచిన పింఛన్లను రూ.3వేల చొప్పున పంపిణీ చేయనున్నారు. ఎంతో అట్టహాసంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్‌ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, ఎంపిటిసిలు, సర్పంచులతోపాటు పలుకార్పోరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు అలాగే మండలస్థాయి అధికారులు, సచివాలయసిబ్బంది,వాలంటీర్లు పాల్గొననున్నారు. కాగా ప్రతీపంచాయితీ నుండి 20మంది లబ్ధిదారుల చొప్పున కార్యక్రమానికి హాజరవనున్నట్లు తెలుస్తోంది.

# గదబపాలెంలో పిఎం జన్‌మాన్‌పై అవగాహన

కొయ్యూరు, జనవరి5, ప్రభాతవార్త



మండలంలోని గదబపాలెంలో శుక్రవారం ప్రధానమంత్రి జన్‌మాన్ కార్యక్రమానికి సంభంధించి పివిటి గ్రామాల్లో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాల గూర్చి చర్చించారు. పివిటిజి గ్రామాల్లో పక్కాగృహాల నిర్మాణాలు, డ్రైనేజీల ఏర్పాటు, విద్యుత్,తాగునీరు తదితర మౌళికవసతుల కల్పనపై పివిటిజిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లాఎగ్జిక్యూటివ్ మెంబరు నీలాపుసూరిబాబు, నేగులలక్ష్మణరావు, వాలంటీర్లు, గృహసారథులు, వార్డుసభ్యులు, హెల్త్,సచివాలయ,హౌసింగుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శిబిరంలో నిద్రిస్తూ..ప్రభుత్వాన్ని మేల్కొలుపుతూ..!

## వినూత్నంగా నిరశన తెలిపిన అంగనవాడికార్యకర్తలు

కొయ్యూరు, జనవరి5, ప్రభాతవార్త



ఉద్యోగభద్రత కల్పించాలంటూ, నెలవారీవేతనం రూ.26వేల వరకు పెంచాలంటూ తదితర సమస్యలతో గతకొన్నిరోజులుగా సిఐటియు నేతృత్వంలో వివిధ రూపాల్లో నిరశనలు చేస్తున్న అంగనవాడికార్యకర్తలు, హెల్పర్లు, ప్రభుత్వం ఎంతకీ స్పందించకపోవడంతో శుక్రవారం వినూత్నంగా నిరశన తెలిపారు. దీక్షాశిబిరంలో నిద్రిస్తూ నిరశన తెలుపుతూ, నిద్రపోతున్న ప్రభుత్వాన్ని మేల్కొలిపే ప్రయత్నం చేసారు. గతకొన్ని రోజులుగా కుటుంబాలను వదిలి రోడ్డునపడి నిరశన తెలుపుతున్న తమను ప్రభుత్వం పట్టించుకోవాలని, లేదంటే ఆందోళనలు మరింత ఉధృతం చేయకతప్పదని సిఐటియునేతలు వై.అప్పలనాయుడు, ఎస్.సూరిబాబు, అంగనవాడి వర్కర్లు, హెల్పర్ల యూనియన్‌నేతలు జి.అచ్చియమ్మ, ముత్యాలమ్మ, జిపిరమ్యలత తదితరులు హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు అంగనవాడికార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా..జనసైన్యంగా..!

## మండల సమావేశంలో జనసైనికుల ప్రతిన

కొయ్యూరు, జనవరి5, ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపేలక్ష్యంగా జనాలకు అండగా ఉండే సైన్యంగా గ్రామాల్లో ముందుకు దూసుకువెళ్ళాలని మండలజనసైనికులు ప్రతిన బూనారు. శుక్రవారం పాడేరు నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి వంపూరు గంగులయ్య ఆదేశాలమేరకు పార్టీకార్యదర్శి ఉల్లి సీతారామ్ నేతృత్వంలో, మండలపార్టీ అధ్యక్షులు గూడెంలక్ష్మణ్, బూత్‌కన్వీనర్ సాగినబుజ్జిబాబు ఆధ్వర్యంలో మండల జనసైనికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రానున్న ఎన్నికల దృష్ట్యా చేపట్టాల్సిన పార్టీకార్యక్రమాలగూర్చి చర్చించారు. పార్టీమేనిఫెస్టోను గ్రామాల్లో ప్రజలకు వివరించాలని, ఒక్కో జనసైనికుడు గ్రామాల్లో ఒక్కో సైనికుడుగా వ్యవహరించాలని, పనివిభజన చేసుకుని 33పంచాయితీల్లో పార్టీని మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జుర్రాసూర్యప్రకాష్, కారంగినవీన్, పీటాసుధీర్, కొర్రారాజు, పొట్టికరాంప్రసాద్, గూడెపు శేషుబాబు, అనిశెట్టినాని, కాకరకుమార్, జుర్రాసురేష్, వికాస్,నాగేంద్ర, దిబ్బాసతీష్, తుర్రెసంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగపేట ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మృతి

## - మృతదేహంతో రోడ్డుపై బైఠాయించిన బంధువులు

కూనవరం, జనవరి 5, (ప్రభాతవార్త):



కూనవరం మండలం నర్సింగపేట బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మడకల సంధ్య (11) గురువారం రోజున మృతిచెందడం జరిగింది. దీంతో బంధువులు శుక్రవారం బాలిక మృతదేహంతో ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. బాధిత కుటుంబానికి సంఘీభావంగా వివిధ రాజకీయ పక్షాల నాయకులు, గిరిజన సంఘాలు మద్దతు ప్రకటించారు. సుమారు 4గంటల పాటు రాస్తారోకో నిర్వహించడంతో రాకపోకలు కాస్త స్తంభించాయి. ఇదిలా ఉండగా మృతురాలు బంధువులు కథనం ప్రకారం..బాలిక జ్వరంతో బాధపడుతున్నట్లు తెలిసి మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లి చికిత్స నిర్వహించి తమ స్వగ్రామమైన ఎర్రబోరు గ్రామానికి వెళ్ళడం జరిగిందన్నారు. అక్కడ మళ్ళీ అస్వస్థతకు గురికావడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిర్వహించి తీసుకు వస్తుండగా మృతి చెందిందని తెలిపారు. ముందు నుండి బాలికకు జ్వరం వచ్చినా తమకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని బంధువులు ఆరోపించారు. హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే తమ కుమార్తె మృతి చెందిందని తల్లి సావిత్రి తెలిపింది. బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్టల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎస్సై వెంకటేష్, సిబ్బందితో ధర్నా ప్రదేశానికి చేరుకున్నారు. ఈ సంఘటనతో ఎటిడబ్ల్యూఓ సావిత్రి, ఎంఈఓ బాలరాజులు బాధితులతో మాట్లాడటం జరిగింది. ఈ విషయాన్ని ఐటిడీఏ ప్రాజెక్టు అధికారికి ఫోన్‌లో వివరించడం జరిగింది. ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఫోన్‌లో వివరించారు. తక్షణ సహాయం కింద రూ.5వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ ధర్నాలో కుటుంబ సభ్యులతో మాజీ ఎంపిపి అధ్యక్షురాలు పొడియం అప్పారావు, కొమరం పెంటయ్య, టిడిపి, సిపిఎం నాయకులు, గిరిజన సంఘాల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్ ప్రారంభం

ఆరిలోవ, జనవరి 5, ప్రభాతవార్త

జీ తెలుగు ప్రతిష్టాత్మక కార్యక్రమం డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్తో ముందకు వచ్చేస్తోందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ సారి తెలుగు రాష్ట్రాల్లోని పిల్లలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన పిల్లలకు అవకాశం కల్పిస్తోందని, చిన్న పిల్లల్లో నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించిందన్నారు. ఇప్పటికే విజయవంతంగా 6 సీజన్ల ను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోందని 3 నుంచి 13సంవత్సరాలు వయస్సుగల పిల్లలకు ఇదే సురర్ణావ కాశంమన్నారు. పిల్లల్లోని ప్రతిభను గుర్తించి వారి భవిష్యత్తుకు బాటలు వేసేందుకు జీ తెలుగు మీకు అవకాశం అందిస్తోందని, పిల్లలకు డ్యాన్స్, పాటలు పాడటం, నటన, మ్యాజిక్ ట్రిక్, మార్షల్ ఆర్ట్‌తో పాటు మరేదైనా టాలెంట్ ఉన్నా ఇదే చక్కని అవకాశమన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలంటే. పిల్లల్లోని టాలెంట్ని ప్రతిభంబించేలా 2 నిమిషాల నిడివి గల వీడియోను డ్రామా జూని యర్స్ ఎస్-7ఆడిషన్స్.జీ.కమ్‌లో పోస్ట్ చేయాలని లేదా 9100054301 నెం.కు వాట్సాప్ చేయాలన్నారు. డ్రామా జూనియర్స్ సీజన్7 ఎట్‌దరేట్‌ఆఫ్ జిమెయిల్.కమ్‌లోకూడా పంపించవచ్చన్నారు.

# 7 నుంచి తోటగరువు ప్రీమియర్ లీగ్ (టిపిఎల్) ప్రారంభం



ఆరిలోవ, జనవరి 5, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఎస్ఎంకెసిసి ఆధ్వర్యంలో ఈ నెల 7 నుండి 17వ తేదీ వరకు తోటగరువు ప్రీమియర్ లీగ్ (టిపిఎల్) టోర్నమెంట్ జరగనున్నట్లు ప్రీమియర్ లీగ్ నిర్వాహకులు తెలిపారు. ఈ లీగ్‌లో 5 ఫ్రాంచైజీలు, 75 మంది ఆటగాళ్ళు, 12 మ్యాచ్‌లు, ఒక్కో జట్టు 5 రోజుల్లో 4 మ్యాచ్‌లు ఆడనున్నట్లు తెలిపారు. లీగ్ మ్యాచ్‌ల్లో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన జట్టు ఫైనల్‌కు అర్హత సాధిస్తుందని, రెండు మరియు 3వ స్థానంల్లో నిలిచిన జట్టు సెమీఫైనల్లో తలపడతాయని, గెలిచిన జట్టు ఫైనల్‌కు చేరుకుని టైటిల్ కోసం ఫైనల్ మ్యాచ్‌లో పోటీపడుతుందన్నారు. విజేత జట్టుకు బహుమతితో పాటు 25వేలు నగదు, అదేవిధంగా రన్నర్స్‌గా నిలిచిన జట్టుకు 15వేల నగదు, 3,4,5 స్థానాలకు ట్రోఫీలను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిఎల్ మెంబర్లు మొల్లి రాంబాబు, ఒమ్మి రమేష్, మొల్లి చిన్న, ఒమ్మి రమేష్(రైల్వే), మొల్లి హేమంత్, ఒమి ్మ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి

ఆరిలోవ, జనవరి 5, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బాబు షూరిటీ .. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం శుక్రవారం స్థానిక 11వ వార్డు బాలాజీనగర్, అన్నానగర్, ప్రియదర్శిని కాలనీ, స్వామి వివేకానందనగర్ ప్రాంతాల్లో వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరయ్యారు. అనంతరం ఆయన ఇంటింటికి వెళ్ళి ప్రజలు సమస్యలను తెలుసుకుని తెదేపా మ్యానిఫెస్టోను వివరించారు. రానున్నది చంద్రబాబు నాయకత్వమని పేదప్రజలకు సంక్షేమ పధకాలు మహాశక్తి, తల్లికి వందనం, దీపం పధకం, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం అందుబాటులోకి తీసుకువస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మూది అప్పారావు, లింగం సత్యనారాయణ, ఆదినారాయణ రాజుతో పాటు జనసేన నాయకులు సరిపిల్లి రాము, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సుయాత్ర గోడ పత్రిక ఆవిష్కరించిన నక్కా లక్ష్మణ్

## కార్మికులు భారీగా యాత్రలో పాల్గొనాలంటున్న నాయకులు

జ్ఞానాపురం , జనవరి 5, ప్రభాతవార్త

తెలుగునాడు ట్రేడ్‌యూనియన్ (టిఎన్‌టియుసి) ఆధ్వర్యంలో కార్మిక బస్సు యాత్ర గోడ క్యాలండర్‌ను టిఎన్‌టియుసి పార్లమెంట్ అధ్యక్షులు నక్కా లక్ష్మణరావు, కార్యదర్శి నాగార్జునలు ఆవిష్కరించారు. శుక్రవారం సాయంత్రం మల్కాపురంలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద కార్మికుల సమక్షంలో గోడ పత్రికను ప్రారంబించారు. అక్కడే ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 6వ తేదీనే శ్రీకాకుళం టెక్కలిలో టిడిపి అధ్యక్షులు అచ్చెంనాయుడు ఈ కార్మిక బస్సు యాత్ర ప్రారంభమవుతుందని నక్కా లక్ష్మణరావు తెలిపారు. అలాగే మూడు రోజుల అనంతరం విశాఖ పార్లమెంట్‌లోకి యాత్ర ప్రారంభమైనప్పుడు విశాఖలో ఉన్న ప్రతి కార్మికుడు బస్సు యాత్ర కార్యక్రమంలో పాల్గొని వైఎస్సార్ ప్రభుత్వం కార్మికులకు చేసిన ద్రోహాన్ని ఎండగట్టాలన్నారు. గోడ పత్రిక ఆవిష్కరణలో షిప్‌యార్డు కార్మిక నాయకులు రమణమూర్తి, మురళీ, దక్షిణ నియోజకవర్గ టిఎన్‌టియుసి అధ్యక్షులు నమ్మి రాజగోపాల్, టిఎన్‌టియుసి నాయకులు రాము, కుక్కల క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడొద్దు ...మేమున్నాం..

## బాధిత కుటుంబాలకు భువనేశ్వరి భరోసా -ఒక్కో కుటుంబానికి రూ.3లక్షల ఆర్థికసాయం- ముగిసిన ఉత్తరాంధ్ర నిజం గెలవాలి పర్యటన



విశాఖసిటీ/గాజువాక, జనవరి 5 ప్రభాతవార్త

కుటుంబ పెద్దలను కోల్పోయి శోకసంద్రంలో మునిగిన కుటుంబాలకు అధైర్యపడొద్దు మీకు మేయున్నామంటూ చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. నిజం గెలవాలి ఉత్తరాంధ్ర పర్యటన 3వ రోజు విశాఖపట్నం , గాజువాకలో నిర్వహి ంచారు. చంద్రబాబు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక ఆకస్మికమరణానికి గురైన కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు. నోవాటెల్ విడిది కేంద్రం నుండి ప్రారంభమైన భువనేశ్వరి మొదటగా విశాఖ సౌత్ నియోజకవర్గంలోని 47వ వార్డులో టీడీపీ కార్యరక్త జాగరపు చిన్న (47) కుటుంబాన్ని పరామర్శించారు. చిన్న గత ఏడాది అక్టోబర్3 గుండెపోటుతో మరణించారు. చిన్న భార్య గౌరి, కుమార్తెలు దేవి.నందని ,కుమారుడు కిరణ్‌లను భువనేశ్వరి పరామర్శించి ఓదార్చారు. కుటుంబపెద్ద లేరని అధైర్య పడోద్దు మీకు పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం చేశారు. అనంతరం 41వ వార్డు లోని మలిశెట్టి రమణ (55) కుటుంబాన్ని పరామర్శించారు. రమణ 2023 అక్టోబర్ 9 న గుండెపోటుతో మృతిచెందారు. మారి కుమారుడు రాజు, కోడలు సంతోషి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని వేళలా అండగా నిలువస్తుందని ధైర్యం చెప్పారు. రూ.3లక్షల చెక్కు అందించి ఆర్ధికసాయం అందించారు. అనంతరం విశాఖ కుటుంబాలకు పార్టీ అన్ని వేళలా అండగా నిలుస్తుందని ధైర్యం చెప్పారు. రూ.3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం అందించారు. అనంతరం విశాఖనార్త్ నియోజకవర్గంలోని 45వ వార్డులో పంచిరెడ్డి కనకారావు (52) కుటుంబాన్ని పరామర్శించారు. కనకారావు గత ఏడాది సెప్టెంబర్ 13న గుండెపోటుతో మరణించారు. వారి భార్య పార్వతి , కుమార్తె ఉదయశ్రీ, కుమారుడు శ్యామ్‌లను భువనేశ్వరి పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులని వారికి పార్టీ అండగా నిలబడుతుందని ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి రూ.3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం చేశారు. భోజన విరామం అనంతరం గాజువాక నియోజక వర్గంలోని బాధిత కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు. మొదటగా గాజువాక 65 వ వార్డులోని కోరుకోండ వెంకటరమణ (61) కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. వెంకరమణ భార్య మంగ, కుమారుడు శ్రీను, కుమార్తె లక్ష్మిలతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షల



చెక్కు అందించి ఆర్థికసాయం చేశారు. అనంతరం గాజువాక 65 వ వార్డులోని ఉప్పలపాటి సరోజని కుటుంబాన్ని పరామర్శించారు. సరోజిని భర్త వెంకట అప్పల నరసింహారాజు, కుమారుడు శ్రీనివాసరాజు, కోడలు సునీత , కుమార్తె లక్ష్మిలతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు రూ.3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం అందించారు. అనతరం 69 వ వార్డులో పమిడిముక్కల రాధాకృష్ణమూర్తి కుటుంబాన్ని పరామర్శించారు. రాధాకృష్ణమూర్తి కుమారులు వెంకట్రావు, ప్రభాకర్, కోడళ్ళు స్వరాజ్యలక్ష్మి, శశికళలతో మాట్లాడి వారిని ఓదార్చారు. పార్టీ అన్ని విధాల ఆండగా నిలబడుతుందని ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి రూ.3లక్షల ఆర్థికసాయం అందించారు. బాధిత కుటుంబాల పరామర్శ అనంతరం విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుని హైదరాబాద్ వెళ్లారు.

## అంధ విద్యార్థినిని సత్కరించిన ఉపాధ్యాయులు



నక్కపల్లి, జనవరి 5, ప్రభాతవార్త

చదువుకు పేదరికం, అంధత్వం అడ్డుకాదని లక్ష్యం ఉంటే చాలని నిరూపించిన సింహాచలం అనే అంధ విద్యార్థినిని గొడిచర్ల హైస్కూల్లో హెచ్.ఎం.రామ ప్రతాపరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గురువారం ఘనంగా సత్కరించారు. ప్రత్యేక అవసరాల ఉపాధ్యాయురాలు షేక్ యాస్మిన్ పర్యవేక్షణలో అంధ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు హెచ్.ఎం.రామ ప్రతాపరావు తెలిపారు. లూయీ బ్రెయిల్ జన్మదినోత్సవాన్ని గొడిచర్ల హైస్కూల్లో నిర్వహించారు. గత ఏడాది ఇదే పాఠశాలలో పదవతరగతి చదువుకుని 295/500 మార్కులతో ఉత్తీర్ణత సాధించి చదువుకి అంధత్వం అడ్డుకాదని ఆమె నిరూపించింది. స్థానిక మండల విద్యాశాఖాధికారి కె.నరేష్‌తో పాటు పలుమార్లు ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు. అంధ విద్యార్థిని సింహాచలం మాట్లాడుతూ తాను తుని వివేకాకళాశాలలో ఇంటర్ చదువుతున్నానని మంచి మార్కులను సాధించి సమాజంలో ఉన్నతంగా ఎదిగి నాలాంటి ఎంతోమందికి సహపడాలనేదే తన ఆశయమని అన్నారు.

## ఆంజనేయ వాహనంపై స్వామివారి తిరువీధి సేవ

నక్కపల్లి, జనవరి 5, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసి యున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఉదయం ఆంజనేయ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి తిరువీధి సేవ ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా ఉదయం కొండపైన గల మూల విరాట్ కు, కొండ దిగున గల ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామి వారికి మరియు ఉపాలయాలలోనూ ఆలయ అర్చక బృందం నిత్య కార్యక్రమములు యధావిధిగా నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను ఆంజనేయ వాహనం పైన గోదాదేవి అమ్మవారి ఉత్సవమూర్తులను పల్లకీలోనూ అధిష్టింప చేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి సన్నిధిలో తిరుప్పావై లోని ఏత్త కలంగల్ ఎదిరి పొంగి మీదలిప్ప 21వ పాశురంతో ప్రత్యేక నీరాజనాలు సమర్పించారు. అనంతరం తీర్థ గోష్టి ప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## చోడవరం బీసీ హాస్టల్ వార్డెన్ చెన్నయ్య సస్పెన్షన్ : జిల్లా బీసీ సంక్షేమ అధికారి కే.రాజేశ్వరి

నక్కపల్లి, జనవరి 5, ప్రభాతవార్త

చోడవరం ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలో క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడ్డారని ఆరోపించిన హాస్టల్ సంక్షేమాధికారి ఆర్.చిన్నయ్యను తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు సస్పెండ్ చేసినట్లు జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి కే.రాజేశ్వరి శుక్రవారం తెలిపారు. చోడవరం బీసీ హాస్టల్‌కు చెందిన బాలుర అలవాట్లపై దురలవాట్లపై వైరల్ అయిన వీడియో నేపథ్యంలో ఆమె విచారణ జరిపారు.

## అంగన్వాడీల ఆందోళనకు టిడిపి మద్దతు...



నక్కపల్లి, జనవరి 5, ప్రభాతవార్త

తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత 26 రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న ఆందోళనకు టిడిపి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ శుక్రవారం మండల కేంద్రం వద్ద జరిగిన ధర్నాలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ సంఘీభావంగా కూర్చుని మద్దతు తెలిపారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మీ పోరాటానికి మేము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయనతో పాటు పలువురు నాయకులు లోవరాజు, కోదండరావు, వీరబాబు, అప్పలరాజు, ఆదిరాజు తదితరులు పాల్గొన్నారు.

## కంబాల జోగులను సత్కరించిన వైకాపాశ్రేణులు...



నక్కపల్లి, జనవరి 5, ప్రభాతవార్త

ప్రస్తుత రాజాం శాసనసభ్యులుగా ఉన్న కంబాల జోగులను పాయకరావుపేట నియోజకవర్గానికి సమన్వయకర్తగా నియమించడంతో శుక్రవారం పాయకరావుపేట నియోజకవర్గంలో పర్యటించేందుకు వచ్చే కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి వచ్చారు. ఇక్కడికి వచ్చిన ఆయనకు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఆయనకు రామకృష్ణ సత్కరించి ఉపమాక వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేశారు. జోగుల వెంట వైకాపా జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజులో ఉన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఆయనను కలిసి సత్కరించారు. కలిసిన వారిలో ఎంపిపి ఏనుగుపల్లి రత్నం, జెడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగ ఈశ్వరరావు, పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు, పొడగట్ల పాపారావు, జిల్లా, మండల నాయకులు ఎల్లేటి సత్యనారాయణ, కల్పన, అల్లాడ కొండబాబు, దండు బలరాం రాజు, సురేష్ రాజు, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, కొప్పిశెట్టి హరిబాబు, ముద్ద శ్రీను, ఉప సర్పంచ్ వీసం రాజు, గొడుగుల బంగారురాజు, గంట తిరుపతిరావు, గొర్ల గోవిందు, తల్లా భార్గవ్, దేశెట్టి గంగా నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## పోరాట నిధి సేకరణ...

### అంగన్వాడి కార్యకర్తలు వినూత్న రీతిలో నిరసన...



నక్కపల్లి, జనవరి 5, ప్రభాతవార్త

అంగన్వాడి వర్కర్స్ పోరాట నిధిని సేకరిస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. సమస్యలుహూ పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడి వర్కర్స్ చేపట్టిన సమ్మెహూ శుక్రవారం నాటికి 25వ రోజుకు చేరింది. మండల పరిషత్ కార్యాలయ సమీపంలో ఏర్పాటుచేసినహూరిలే నిరాహారదీక్షకు తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, పలువురు పార్టీ శ్రేణులు అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం తెలిపారు. 25 రోజుల నుండి అంగన్వాడీలు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నప్పటికీ నేటి వరకు సమస్య పరిష్కారానికి ప్రభు త్వం మార్గం చూపకపోవడం దారుణమని వెంకటేష్ అన్నారు. అంగన్వాడి వర్కర్స్ స్థానిక ప్రభుత్వ కార్యా లయాల్లో అధికారులు, స్థానికులను కలిసి పోరాట నిధిని సేకరించారు. తమ సమస్య పరిష్కరించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని ముక్తకంఠం తో తేల్చి చెప్పారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలుహూదుర్గారాణి, ప్రాజెక్టు అధ్యక్షురాలు సుబ్బలక్ష్మి, యూని యన్‌హూ నాయకులు కవిత, లక్ష్మీ రాజ్యం, మంగ లక్ష్మీ, రమణమ్మ, జయ, ఆర్‌వికెహూ లక్ష్మీహూ పాల్గొన్నారు.

## హెటిరో కంటి వైద్యశాలను సందర్శించిన విద్యార్థులు....

### విద్యార్థి లోకానికి బండి పార్థసారథి రెడ్డి అనుభవాలు అవసరం...



నక్కపల్లి, జనవరి 5, ప్రభాతవార్త

నక్కపల్లి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు వారి ప్రాజెక్టులో భాగంగా హెటిరో కంటి వైద్యశాలను శుక్రవారం సందర్శించారు. సందర్శించిన 20 మంది విద్యా ర్థులతోపాటు ఉపాధ్యాయులు కూడా ఉన్నారు. వైస్ ప్రిన్సి పాల్ కె.శ్రీమన్నారాయణ సిహెచ్ అచ్యుతరావు (ఫిజిక్స్ లెక్చరర్) ఎం.గణేష్ (తెలుగు లెక్చరర్)ల ఆధ్వర్యంలో వీరు పరిశీలించారు. పరిశీలనకు వచ్చిన విద్యా ర్థులకు కంటి వైద్యశాల సిబ్బంది పి.రమాదేవి (టెక్నీషియన్), నరేష్ (ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్)లు కలిసి కంటి వైద్యశాల నిర్వహణ ఎటువంటి కంటి పరీక్షలు జరిపిస్తారు అనేది తెలియజేశారు. ఇప్పటివరకు ఈ ప్రాంతంలో ఈ వైద్యశాల ద్వారా 2016 సంవత్సరం నుంచి 2024 సంవత్సరం జనవరి 4వ తేదీ వరకు 48,328 మంది వైద్య పరీక్షలకు రాగా వారిలో 19291 మందికి కళ్లద్దాలు పంపిణీతో పాటు 2198 మందికి ఆపరేషన్ చేయడం జరిగిందని వివరించారు. ఇంత పెద్ద మొత్తంలో హెటిరో కంటి వైద్య పరీక్షలు నిర్వహించి సేవలందించడం అమోఘమని విద్యార్థులు కొనియాడారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని గ్రామాల్లో ప్రజలకు తెలియజేస్తామని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి అనుభవాలను తెలుసుకోవాలని ఉందని ఆయన స్ఫూర్తి విద్యార్థి లోకానికి ఎంతో అవసరమని విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు డాక్యుమెంటేషన్, హెటిరో ప్రతినిధి సిహెచ్.శ్రీనివాస రావు, బొడ్డు శ్రీనివాసరావులు ఉన్నారు.

## వత్తిడి లేకుండా చదవాలి

### టెన్త్ విద్యార్థులకు ప్రత్యేక సూచనలు -రిటైర్డ్ గురుకుల ఉపాధ్యాయుడు ఎంవీ రామకృష్ణ



నక్కపల్లి, జనవరి 5, ప్రభాతవార్త

టెన్త్ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు వత్తిడి లేకుండా చదవాలని, అందుకు అనువైన వాతావరణం ఇంటి వద్ద ఏర్పాటు చేసుకోవాలని, ముఖ్యంగా తరగతి గదిలోనే సందేహాలు వచ్చినప్పుడు ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలని గురుకుల విశ్రాంత ఉపాధ్యాయుడు ఎంవీ రామకృష్ణ చెప్పారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో అనేక గురుకులాల్లో విశేషమైన సేవలందించిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఎంవీ రామకృష్ణ, శుక్రవారం పీఆర్‌టీయు జిల్లా ప్రతినిధి డీవీఎస్ రావు వినతి మేరకు రాజయ్యపేట -హైస్కూల్‌ను సందర్శించారు. టెన్త్ విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు. పరీక్షలకు ఇంకా రెండు నెలలు సమయం వుందని, అందుచేత టెన్షన్ లేకుండా ప్రశాంతంగా, ఏకాగ్రతగా చదవాలని సూచించారు. కంఠస్థం చేయడం కంటే పాఠ్యాంశాల పట్ల అవగాహన పెంపొందించుకున్నప్పుడు ఎటువంటి ప్రశ్నలు వచ్చినా సులభంగా సమాధానాలు రాయగలరని చెప్పారు. ప్రధానంగా సమతుల్యమైన పోషక విలువలు గల ఆహారం తీసుకోవాలని, టీవీలు, మొబైల్ ఫోన్లకు పరీక్షలు ముగిసే వరకు ఫుల్ స్టాప్ పెట్టాలన్నారు. విద్యార్థులకు ఎంతో అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించడంతో పిల్లలంతా మరోసారి రావాలని కోరారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఎంవీ రామకృష్ణను హెచ్ఎం నారాయణరావు, ఉపాధ్యాయులు సన్యాసిరావు తదితరులు సత్కరించారు.

## పింఛన్లు పంపిణీ



నక్కపల్లి, జనవరి 5, ప్రభాతవార్త

పెంచిన పింఛన్లను శుక్రవారం మండలంలోని ఉపమాక సచివాలయం పరిధిలో అవ్వ తాతలకు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ సర్పంచ్ ప్రగడ వీరబాబు, ఎంపీటీసీ సభ్యులు కొలనాటి పార్వతి, బుజ్జిలతోపాటు వైకాపా నాయకులు జిల్లా విద్యార్థి విభాగపు కన్వీనర్ కొప్పిశెట్టి హరిబాబు, వైకాపా నాయకులు మన బాల తాతారావు, గొర్ల గోవిందు, కార్యదర్శి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## వివి ప్యాడ్స్‌పై ఓటర్లకు అవగాహన..



నక్కపల్లి, జనవరి 5, ప్రభాతవార్త

ఎన్నికల్లో ఓటర్లు అవగాహన కలిగి ఓట్లు వేసే విధంగా అవగాహన కల్పించేందుకు తహశీల్దార్ కార్యాలయం లోని పీఎస్‌లవారీగా శుక్రవారం బిఎల్ఓ లకు వివి ప్యాడ్స్ పైన అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అంబేద్కర్, ఉప తహశీల్దార్ ఎంవిఎస్ నీరజ, ఎన్నికల డిటి తాతాచార్యుల సారథ్యం ఒక వివి ప్యాడ్స్‌ను ఏర్పాటు చేయగా వచ్చిన ప్రజలకు ఏర్పాటు చేసిన సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. మరో పక్క సెక్యూరిటీతో కలిసి గ్రామాల్లో పిఎస్‌ల వారీగా ఓటర్లులకు వారి ఓటు హక్కు ఉపయోగించుకునేటప్పుడు వేసిన ఓటు సక్రమంగా ఉందా లేదా అనేది ఈవీఎం వివి ప్యాడ్స్ ద్వారా తెలుసుకునేటట్లు అది ఏవిధంగా సాధ్యమవుతుందనేది అవగాహన కల్పిస్తున్నారు 90 రోజులు పాటు గ్రామాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని, గతంలో ఓటు ఉపయోగించుకునేది సక్రమంగా లేదనేది అనుమానాలు ఉండేవని అటువంటి లేకుండా ఉపయోగించుకున్న ఓటు నేరుగా పోలింగ్ బూత్ వద్ద చూసుకునేటట్లు ఈ పాడ్స్‌ను ఏ విధంగా ఉపయోగించుకోవచ్చు అవగాహన కల్పిస్తున్నామని తహశీల్దార్ అంబేద్కర్ చెప్పారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన వివి ప్యాడ్స్‌పైన తహశీల్దార్ అంబేద్కర్ ఓటర్‌లకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గణాంక శాఖ అధికారిని రమణితోపాటు బంగారుపాప, జూనియర్ అసిస్టెంట్ ఎం.కన్నబాబు పంచాయితీ కార్యదర్శులు కిరణ్, అప్పలరాజు లు ఉన్నారు.

## ఎమ్మెల్యే గణేష్ అసత్య ప్రచారాలు మానుకోవాలి

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం, జనవరి 5, ప్రభాతవార్త

నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ అసత్య ప్రచారాలు మానుకోవాలని జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎన్టీఆర్ మినీ స్టేడియంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా తాను చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలని ఎమ్మెల్యే అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసలు ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. మెడికల్ కళాశాలకు కేంద్రం అనుమతి లేదని, అనుమతి ఉంటే చూపించాలని నిలదీశారు. రూ.470 కోట్లతో తాండవ ఏలేరు అనుసంధాన పనులకు సిఎం జగన్ శంకుస్థాపన చేశారని, ఆ పనులు ఇంత వరకు ప్రారంభం కాలేదన్నారు. ఏరియా ఆసుపత్రిలో వైద్యం అంతంత మాత్రంగా ఉన్నా కనీసం ఈ నాలుగున్నరేళ్ల కాలంలో పట్టించుకోలేదన్నారు. ఈ నాలుగున్నరేళ్లలో గుంతలు పడిన రోడ్లకు ఎక్కడైనా మరమ్మత్తులు చేపట్టారా అని ప్రశ్నించారు. కొబ్బరికాయలు కొట్టిన ఏ కార్యక్రమాన్ని పూర్తి చేశారో ప్పాలన్నారు. విమర్శలకు ప్రాధాన్యత ఇస్తున్నారు తప్పా అభివృద్ధిపై శ్రద్ధ లేదని ఆరోపించారు. మినీ ఐటిడిఏ తెస్తానని ఇచ్చిన హామీనెరవేరలేదన్నారు. అనాక్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించారన్నారు. నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేయాలని చెప్పడం సిగ్గు చేటన్నారు. ఈ నాలుగున్నరేళ్ల కాలంలో నర్సీపట్నం మున్సిపాలిటీని ఏ విధంగా అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. గత ప్రభుత్వంలో కట్టిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందించలేకపోయారన్నారు. టిడ్కో ఇళ్లలో సెప్టెంట్ ట్యాంక్‌లు, మౌళిక సదుపాయాలు కల్పించలేని స్థితిలో ఉన్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మానుకుంటే బాగుంటుం దన్నారు. నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకట రమణ, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, టౌన్ నాయకులు సూరవరపు శ్రీను, లంక పాత్రుడు, ప్రోగ్రాం కమిటీ మెంబర్ పినపోతుల నాగు, బంగారు నాయుడు, జిల్లా సంయుక్త కార్యదర్శి నమ్మి రమణరాజు, మంగరాజు, 13వ వార్డు ఇన్చార్జ్ గూడెపు రాజబాబు, నాతవరం మండల సీనియర్ నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు.

## అధికార వికేంద్రీకరణకు పంచాయితీరాజ్ వ్యవస్థ దోహదపడుతుంది



గాజువాక, జనవరి 5,ప్రభాతవార్త

అధికార వికేంద్రీకరణకు, ప్రజాస్వామ్యం విజయవంతం కావడానికి, స్థానిక సమస్యలు సత్వరం పరిష్కరించబడడానికి పంచాయతీరాజ్ వ్యవస్థ ఎంతో అవసరం అని రాజనీతి శాస్త్ర సీనియర్ అధ్యాపకురాలు ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ వ్యవస్థ -తీరు తెన్నులు అనే అంశంపై జరిగిన సదస్సులో ఆమె ముఖ్యవక్తగా మాట్లాడుతూ స్థానిక వనరులు సద్వినియోగం అవ్వడానికి, ప్రజలు రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనడానికి, ప్రజానాయకత్వానికి పంచాయతీరాజ్ వ్యవస్థ దోహదపడుతుందని అన్నారు. 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా పంచాయతీ వ్యవస్థ బలోపేతమైందని, ఈ సవరణలను గురించి అంతా తెలుసుకోవాలని అన్నారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు వై.అనసూ యాదేవి పంచాయితీ వ్యవస్థ నిర్మాణం, అధికారాలు, విధులు, పంచాయితీ వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలను గురించి ప్రసంగించారు. తృతీయ బి.ఏ. విద్యార్థినులు పంచాయితీ రాజ్‌కు సంబంధించిన అనేక అంశాలపై అధ్యయన పత్రాలను సమర్పించారు. సదస్సులో పాల్గొన్న అందరికీ సర్టిఫికెట్లను అందజేశారు. సదస్సు నిర్వాహకులను, విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ డా.సిస్టర్ ప్రేమకుమారి అభినందించారు.

## గిరిజన సంక్షేమ శాఖ డిడిగా అబ్సలోమ్



రంపచోడవరం, జనవరి 5, ప్రభాతవార్త

నూతన గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా కొండే పోగు అబ్సలోమ్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన అన్నమయ్య జిల్లాలో డిటిడబ్ల్యూగా పని చేస్తూ పదోన్నతిపై ఇటీవల రంపచోడవరం డిప్యూటీ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. కాగా ఇప్పటివరకు డిప్యూటీ డైరెక్టర్ బాధ్యతలు నిర్వహించిన జాన్ రాజ్ నుండి శుక్రవారం ఆయన రంపచోడవరంలో పదవి బాధ్యతలను చేపట్టారు.

## ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ తపన

### పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి



పాడేరు,జనవరి5,ప్రభాతవార్త

ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న తపనతోనే ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఇప్పటివరకు మొదటి దశ పూర్తి చేసుకొని నేటి నుంచి రెండో దశలోకి అడుగు పెట్టామని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. గ్రామ సచివాలయం పరిధిలోని శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా విచ్చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వమే ప్రజల దగ్గరకు వచ్చి వైద్య సేవలు అందించడం అనేది చారిత్రక అంశం అన్నారు. ఇదివరకు ఏ ప్రభుత్వాలు ఈ తరహా పద్ధతిలో వైద్య సేవలు అందించిన పరిస్థితులు లేవన్నారు. ఏ ఇంట్లో ఎవరికి బాగోలేదో ఎవరు ఏ వ్యాధితో బాధపడుతున్నారో అన్న విషయం ప్రభుత్వం తన వద్ద నివేదికలను నిక్షిప్తం చేసుకొని ఎప్పటికప్పుడు మందులు అందించేందుకు ఈ జగనన్న సురక్ష కార్యక్రమా న్ని నిర్వహిస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో నయం కానీ వ్యాధులకు వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీలో ఉచితంగా ప్రభుత్వ హాస్పిటల్లో వైద్యం అందించడం, ఆపరేషన్ చేయడం హాస్పటల్లో వైద్య సేవలు పొందుతున్న సమయంలో జీవనభృతి కింద డబ్బులు కూడా ప్రభుత్వం అందిస్తుందన్నారు. మేనరికపు వివాహాల వలన తలసేమియా, సికిల్ సెల్ అనేమియా వంటి రక్తహీనత సమస్యలను గిరిజనులు ఎక్కువ మంది ఎదుర్కొంటున్నారని ఆ సమస్యల పరిష్కారానికి కూడా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు వేదికలు అవుతాయన్నారు. ఎవరెవరు ఈ వ్యాధితో బాధపడుతున్నారన్న విషయాన్ని ఈ శిబిరంలో పరీక్షలు చేసి నిర్ధారిస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డిఎం అండ్ హెచ్ఓ జమాల్ భాషా, ఎంపీడీఓ సాయి నవీన్, సర్పంచ్ వంతల సీతమ్మ, మండలాధ్యక్షుడు సీదరి రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్న దొర, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు వణుగు బసవన్న దొర, సీనియర్ నాయకులు మినుముల కన్నాపాత్రుడు, కూడా సుశీల, మోద బాబురావు, ఎంపీడీవో, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వైద్యులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



పాయకరావుపేట నియోజకవర్గం వైకాపా సమయకర్తగా నియమితులైన రాజాం శాసనసభ్యులు కంబాల జోగులను రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, నానాజీలు నాయకత్వంలో ఘనంగా సత్కరించిన మాజీ సర్పంచ్ వైకాపా జిల్లా కార్యదర్శి తుమ్మ కల్పన ఎల్లేటి సత్యనారాయణలు ఉన్న దృశ్యం... (నక్కపల్లి,ప్రభాతవార్త)

## విరివిరిగా విరాళం ఇచ్చి పార్టీని బలోపేతం చేయండి



### సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ

పాడేరు, జనవరి5, ప్రభాతవార్త

పేద, బడుగు బలహీన వర్గాల సమస్యలపై అనునిత్యం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బలోపేతానికి విరివిరిగా విరాళాలు ఇచ్చి, పార్టీ బలోపేతానికి సహకరించండి. అంటూ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు టౌన్‌లో, డోర్ టు డోర్ షాపులలో విరాళాలు సేకరిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ తెలిపారు. వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ బలోపేతానికి సహకరించండి అంటూ ప్రజల దగ్గర విరాళాలు తీసుకొని, ఆ విరాళాలతోనే ప్రజా సమస్యలపై, ప్రజా ఉద్యమ నిర్మాణానికి నిర్మాణానికి, ఖర్చు పెడుతుంటామని అందుకే ప్రజలే విరాళాలు ఇచ్చి ప్రజా ఉద్యమానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా నాయకులు కూడ రాధాకృష్ణ. అమర్, సింహాచలం, ఎం.లక్ష్మణరావు, రాజశేఖర్, చంటిబాబు, ఎస్.లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## బాలభాను విద్యాలయాన్ని సందర్శించిన విదేశీయ ప్రతినిధులు



మాధవధార, జనవరి 5, ప్రభాతవార్త

ప్రతి సంవత్సరములాగే ఈ సంవత్సరం కూడా గురుపూజ మహోత్సవానికి విచ్చేసిన స్విట్జర్లాండ్, స్పెయిన్, అమెరికా విదేశీ ప్రతినిధులు బాలభాను విద్యాలయాన్ని సందర్శించారు. అన్ని తరగతులకు వెళ్లి పిల్లలతో భారతీయ విద్య గురించి తెలుసుకున్నారు. ఈ విద్య చాలా అద్భుతంగా ఉన్నదని చాలా సంతోషపడ్డారు. వారితో డైరెక్టర్ కెసిఎస్ గురు ప్రసాద్, లేట్జర్ ఫిలిప్స్ స్విజర్లాండ్, సబీన అన్లికర్ స్విజర్లాండ్, డా.మైక్వెల్ సమ్మ్రర స్పెయిన్, డా.జోసదాక్టర్ జోసా సరోసాల్, డోనాస్ స్పెయిన్, ఓసోరియా స్పెయిన్, మోర్తా గోర్ డాన్స్ స్పెయిన్, మార్క్ రే అమెరికా, ఈ కార్యక్రమానికి వీరితోపాటు జగద్గురు పీఠం డైరెక్టర్ పి.రవిశంకర్, పి.సందీప్, బాలభాను విద్యాలయం ప్రిన్సిపల్ ఎస్వి శుభశ్రీ, టి.మనోరమణి, సిహెచ్ రమణారావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన గ్రీన్‌డేల్ ఫెస్ట్ 2023-24



విశాఖపట్నం, జనవరి 5, ప్రభాతవార్త

పోతినమల్లయ్యపాలెం, గ్రీన్‌డేల్ స్కూల్ గ్రౌండ్స్ ప్రాంగణంలో గ్రీన్‌డేల్ ఫెస్ట్ -2023-24ను శుక్రవారం గ్రీన్ డేల్ స్కూల్ చైర్మన్ డా.ఎస్.పి రవీంద్ర, కరస్పాండెంట్ డా.విజయ రవీంద్ర పాల్గొని వివిధ క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ దివ్యదాస్ మాట్లాడుతూ నేటి నుండి ఏడో తేదీ వరకు అక్షరాస్యత, కళలు,అనేక క్రీడాపోటీలు, లైవ్ బ్యాండ్, ప్లే జోన్ వంటి పలు వినోదాలతో పాటుగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో తమ విద్యార్థులు అలరించనున్నారన్నారు. నగరంలోని ప్రముఖ స్కూల్స్‌కి చెందిన అనుభవజ్ఞులైన జడ్జీలు ప్రకటించిన క్రీడా విజేతలకు ఆదివారం నాటి ముగింపు మహోత్సవంలో బహుమతులను అందజేస్తామని ఆమె తెలిపారు. గ్రీన్ డేల్ స్కూల్ ప్రాంగణంలో 40 పైగా స్టాల్స్ ఏర్పాటు చేశామని, ఈ ఈవెంట్‌లో పాల్గొని లక్కీడ్రా గెలుచుకున్న విజేతలకు ప్రత్యేక బహుమతులను అందజేస్తామని గ్రీన్ డేల్ స్కూల్ ప్రిన్సిపాల్ దివ్యదాస్ తెలిపారు.

## కష్టపడి చదివితే ప్రభుత్వ ఉద్యోగం సాధించడం సులభం

### ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ -ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో గ్రూప్-2 స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ



అరకులోయ, జనవరి 5, ప్రభాతవార్త


కష్టపడి చదివితే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం సులభమని, తద్వారా ప్రజలకు సేవ చేసే చక్కటి అవకాశం లభిస్తుందని పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ అన్నారు. శుక్రవారం ఆదివాసి గిరిజన భవనంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ అధ్యక్షతన ఏపీపీఎస్సీ గ్రూప్ 2 స్టడీ మెటీరియల్ ఉచిత పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ ముఖ్యఅతిథిగా హాజరై సుమారు 350 మంది విద్యార్థులకు మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ మాట్లాడుతూ ఏపీపీఎస్సీ గ్రూప్ 2కు కష్టపడి చదివితే తప్పక ఫలితం వస్తాదని, ఆ నమ్మకం మీలో ఉండాలని అన్నారు. ఏపీపీఎస్సీ దరఖాస్తు చేసుకొని విజయం సాధించి ఉద్యోగాల్లో చేరితే మిగతా వాళ్లకు మీరు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. మెటీరియాలను ఉచితంగా ఇస్తున్నారని పక్కన పెట్టేయకుండా పట్టుదలతో చదివి ఉద్యోగాలు సాధించే దిశగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆదివాసి గిరిజన సంఘం జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు పీ అప్పలనరసయ్య, ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సురేంద్ర మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఆర్థిక స్తోమత లేనందువలనపై చదువులు చదవడానికి, వివిధ పోటీ పరీక్షలకు మెటీరియల్ కొనేందుకు ఆర్థిక స్తోమత లేక చాలా మంది ఇబ్బందులు పడుతుంటారన్నారు. అటువంటి వారికి ఈ మెటీరియల్ చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గిరిజన సంఘం గిరిజన హక్కులు, చట్టాలు కోసం పోరాటమే కాకుండా గిరిజన నిరుద్యోగులకు, గిరిజన యువతకు అనేక రూపాల్లో ప్రోత్సాహం అందిస్తుందని అన్నారు. మారుమూల గ్రామంలో ఉచితంగా మెడికల్ క్యాంపులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గిరిజన ప్రాంతంలో జీవో నెం.3 రద్దు చేయడంతో ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని, అందులో భాగంగా గిరిజన ప్రాంతంలో కేజీబీవీ, ఏకలవ్య, ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో మైదాన ప్రాంతం నుంచి వచ్చి ఉద్యోగాలు చేసుకుంటున్నటువంటి పరిస్థితి ఉందని అన్నారు. గిరిజన ప్రాంతంలో నిరుద్యోగులు వేళల్లో సంఖ్యలో ఉన్నారని కనీసం ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించలేని పరిస్థితి ల్లో రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రతి ఏడాది జాబ్ కేలండర్ విడుదల చేస్తామని చెప్పి గిరిజన యువతీ, యువకులను తీవ్రంగా మోసం చేశారని ఆయన అన్నారు. ఏపీపీఎస్సీ గ్రూప్-2కు ఒక పోస్టుకు 2 వేలు నుంచి 3 వేలు మంది వరకు దరఖాస్తు చేసుకుని పోటీపడి చదువుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.ధర్మాన పడాల్, ఆదివాసీ మాతృభాష విద్యా వాలంటరీ సంఘం జిల్లా అధ్యక్షుడు మర్రి చిట్టిబాబు, కుమారి, మండల అధ్యక్షుడు గత్తుం బుజ్జిబాబు, కె జగన్నధం, రమేష్ నాని బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ చరిత్ర సంఘం 46వ వార్షిక సమావేశం

పీఎం పాలెం, జనవరి 5, ప్రభాతవార్త

డా.లంకపల్లి బుల్లయ్య కళాశాల స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ చరిత్ర సంఘం 46వ వార్షిక సమావేశాన్ని నిర్వహించింది. చారిత్రాక కథనాల పరిశోధనకు ఈ ఈవెంట్ వేదికగా ఉపయోగపడుతోందని ఎల్బీ కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ డా.జి.మధుకుమార్ తెలిపారు. ప్రముఖ విద్యావేత్తలు, చరిత్రకారులు, పండితులు, పరిశోధకులను ఒకచోట చేర్చుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పోషకుల పదాలు, పరిశోధనా పత్రాల ప్రదర్శన వుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీహెచ్సీ జనరల్ సెక్రటరీ డా.ఎం.శ్రీనివాస్ రెడ్డి, అడ్వాయిజర్ ఆచార్య కె.లంకపల్లి బుల్లయ్య కళాశాల డా.తిమ్మారెడ్డి, సెక్రటరీ ఆచార్య ఎస్.మురళీ మోహన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు డాక్టర్ కె.మూర్తి, బి.ప్రసాదరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నరసింహమూర్తి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన వైవి సుబ్బారెడ్డి...



నక్కపల్లి, జనవరి 5, ప్రభాతవార్త

నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విశాఖపట్నం ఎంబి హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న నక్కపల్లి వైఎస్ఆర్సీపీ మండల అధ్యక్షులు శీరం నరసింహమూర్తి కుటుంబ సభ్యులను ఉత్తరాంధ్ర వైకాపా కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. నరసింహమూర్తి ఆరోగ్యం ఆరోగ్య పరిస్థితిపై జరుగుతున్న వైద్య పరీక్షలు విషయమై సంబంధిత వైద్యులను వైవి అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చిన నరసింహమూర్తి చికిత్స పొందుతున్న ఐసి యూనిట్లో ఆయన్ని చూసి దుఃఖానికి లోనయ్యారు. ఆయనతో పాటు ఎమ్మెల్యేలు బాబూరావు, కంబాల జోగులు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు, ఉత్తరాంధ్ర రైతు విభాగం ఇన్‌చార్జ్ పాయకరావుపేట మండల అధ్యక్షులు చిక్కాల రామారావు, జిల్లా జెసిఎస్ కన్వీనర్ సురాకాసుల గోవింద్, లోడగల చంద్రరావు, గొర్ల బాబూరావు, తాతబాబు, జన్నపరెడ్డి శేషారత్నం, నక్కపల్లి మండల సర్పంచ్లు, ఎంపీటీసీలు ముఖ్య నాయకులు ఉన్నారు.

## మాట నిలుపుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి...



నక్కపల్లి, జనవరి 5, ప్రభాతవార్త

మాట నిలుపుకున్న ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే ఒక వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని దేశంలో ఎవరెవరు విధంగా ఎంత పెద్ద మొత్తంలో పింఛన్ అందజేసే వ్యక్తిని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని దేవవరం గ్రామంలో సర్పంచ్ గొర్ల రాఘవ కుమారి గొర్ల నరసింహమూర్తి సారథ్యంలో పింఛన్ దారులకు ఎండిఓ శ్రీనివాసరావు, పర్యవేక్షణలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావుల ఆధ్వర్యంలో పెంచిన 3000 పింఛను అవ్వ తాతలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు ఐనంపూడి బంగార్రాజు, పొడగట్ల పాపారావు, దండు బలరాం రాజు, ఉప సర్పంచ్ చంటి రాజు, కార్యదర్శి సన్నీ శ్రీను, అంగరాజు రాము, సచివాల సిబ్బంది, సర్పంచులు సాదిరెడ్డి శ్రీను, కే.సురేష్ వర్మ, నేతలు, కొప్పిశెట్టి హరిబాబు, ఎంపీటీసీ గంట తిరుపతిరావు, ఏవో దెందుకూరి సీతారామరాజు తదితరులు ఉన్నారు.

06-1Pg7exHMNWJQE:Layout 1 1/1/02 7:38 AM Page 1



# ఎన్ని శక్తులు ఏకమైనా జగన్మోహన్ రెడ్డిని ఏమి చేయలేరు

## వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

**వెంకటగిరి, జనవరి 5, ప్రభాతవార్త** ఎన్ని దుష్టశక్తులు ఏకమైన సిఎం జగన్మోహన్ రెడ్డిని ఓడించలేదని తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. వెంకటగిరిలోని ఆయన నివాస గృహం వద్ద వైసిపి సామాజిక బస్సు యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. సిఎం జగన్మోహన్ రెడ్డి వల్లే సామాజిక సాధికారత జరిగిందని తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో 175 స్థానాలు వైసిపి విజయం సాధిస్తుందన్నారు. అన్ని వర్గాల వారికి సిఎం జగన్మోహన్ రెడ్డి మేలు చేసినట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి వల్లే ఎస్సి ఎస్టి బిసి మైనారిటీలు గౌరవంగా తిరగకలుగుతున్నారన్నారుని ఎమ్మెల్సీ పోతుల సునీత తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల వారిని పట్టించుకోలేదన్నారు. అందరూ ఏకమై వైసిపి ప్రభుత్వాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. తాను పది సంవత్సరాల పాటు తెలుగుదేశం పార్టీలో ఉన్నానని తనకు ఎలాంటి మేలు జరగలేదని ఎమ్మెల్యే సిపాయి సుబ్రమణ్యం తెలిపారు. సమన్యాయం చేసింది సిఎం జగన్మోహన్ రెడ్డి. అన్ని వర్గాల వారికి మేలు చేసింది సిఎం జగన్మోహన్ రెడ్డి, ఎంపి గురుమూర్తి చెప్పారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టిలను చంద్రబాబు నాయుడు ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటున్నట్లు ఆరోపించారు. ఎన్ని తోక పార్టీలు ఏకమైన సిఎం జగన్మోహన్ రెడ్డిని చేయలేదని తెలిపారు. బస్సు యాత్రకు ప్రజలు అడుగడుగునా నీరాజనం పలికారు. వేలాదిమంది ప్రజలు బస్సు యాత్ర ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాంగుల సంక్షేమ సంఘం కార్పొరేషన్ చైర్మన్ సురేంద్ర, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ దొంతు శారద తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సాధికారత బస్సుయాత్రలో సందడి చేసిన సినీ నటుడు ఆలీ పట్టణంలో నిర్వహించిన సామాజిక సాధికారత యాత్రలో సినీ నటులు వైసిపి నేత ఆలీ సందడి చేశారు. వెంకటగిరిలోనే నేదురుమల్లి బంగ్లా నుండి సామాజిక సాధికారత యాత్ర ప్రారంభమై ఆర్టీసి బస్టాండ్ రోడ్డు రాజు వీధి కాసిపేట కూడలి పాల కేంద్రం రాపూర్ రోడ్డు మీదుగా సాగింది. సినీ నటుడు ఆలీని చూసేందుకు ప్రజలు ఎగబడ్డారు.

చేనేతకు పెద్ద పీట సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంపి గురుమూర్తి

చేనేత పరిశ్రమ అభివృద్ధికి సిఎం జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేసినట్లు తిరుపతి ఎంపి మద్దెల గురుమూర్తి తెలిపారు. వెంకటగిరిలోని నేదురుమల్లి భవనంలో చేనేత కార్మికుల సదస్సులు నిర్వహించారు. చేనేత కార్మికుల కోసం 24 వేల రూపాయిల నేతన్న నేస్తం ఇస్తున్నట్లు చెప్పారు. సామాజిక సాధికారత బస్సుయాత్రకు ప్రజలు నిరాజనం పలికారు. పోలేరమ్మ గుడిలో రాంకుమార్ రెడ్డి ఎమ్మెల్సీలు సుబ్రమణ్యం మేరకు మురళి, సునీత ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తదితరులు పూజలు నిర్వహించారు. సామాజిక సాధికార తప్పస్యాత్రకు ప్రజలు నీరాజనం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ దంతు శారద, వైసిపి జిల్లా కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, వైస్ చైర్మన్ బాలయ్య, ఉమామహేశ్వరి, కౌన్సిలర్లు పాల్గొన్నారు. సామాజిక సాధికారత బస్సు యాత్రకు అంగన్‌వాడి సిబ్బంది నిరసన సెగ తరలింది. బంగారుపేట వద్ద సాధికారత బస్సు యాత్రను అంగన్‌వాడీ సిబ్బంది వెళ్లలేకుండా అడ్డుకున్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించే వరకు బస్సు యాత్రను సాగనివ్వమని అంగన్‌వాడి సిబ్బంది నిలబడి నిరసన తెలిపారు.

# ఆత్మకూరు మండలానికి నెలాఖరులోగా కృష్ణా, తుంగభద్ర జలాలు

## - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



**అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో** రాప్తాడు పరిధిలోని ఆత్మకూరు మండలానికి ఈ నెలాఖరులోగా కృష్ణ, తుంగభద్ర జలాలు తెస్తామని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ముట్టాల, ఆత్మకూరు, పి.యాలేరు, పంపనూరు, తలుపూరు, మదిగుబ్బ, సనప గ్రామాల్లో కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమాలు జరిగాయి. జల జీవన్ మిషన్ పథకంలోభాగంగా పంపునూరులో ఓ వర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాల పరిధిలోని గ్రామాలు, కాలనీలకు తాగునీరు ఇచ్చేందుకు 95 కోట్లతో చేపట్టే పైపులైను పనులు ప్రారంభమయ్యాయి. పిఎబిఆర్ నుంచి పైపులైన్ పనులు జరుగుతున్నాయి. సంక్రాంతిలోపు అన్ని పైపులు వచ్చేశాయి. నెలాఖరు పైపులైను పనులు పూర్తవుతాయి. నెలాఖరులోగా ఆత్మకూరు మండలానికి తుంగభద్ర, కృష్ణా జలాలు ఇస్తాం. మాతాత తోపుదుర్తి రామచంద్రారెడ్డి బాగా చూసుకున్న ఆత్మకూరు మండలంలో గౌరవం నిలబట్టేందుకు మేము తాపత్రయ పడుతున్నాం. వైఎస్.జగన్‌కు ఇంటి పెద్దగా బాధ్యత ఉంటే.. చంద్రబాబు, పరిటాల సునీత, తెలుగుదేశం పార్టీ నాయకులు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. నాలుగున్నరేళ్లు ఎక్కడికి పోయారో తెలీదు అని ఎమ్మెల్యే వెల్లడించారు. పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకొస్తే నియోజకవర్గం అంతా భూ గర్భజలాలు పెరుగాతాయనే ఉద్దేశ్యంతో ఉద్యమం ప్రారంభించింది నేనే. 2008లో 10వేల మందితో పేరూరులో బహిరంగ సభ ఏర్పాటు చేశాం. 2009లో దివంగత నేత వైఎస్ఆర్ రాప్తాడుకు వచ్చిన సందర్భంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. పేరూరు డ్యాంకు నీళ్లిస్తామని ప్రకటించారు. జీడిపల్లి నుంచి కంబదూరు మండలం ఐపార్శపల్లి, చె న్నంపల్లి మీదుగా పేరూరు డ్యాంకు నీళ్లు ఇచ్చేలా నివేదిక కూడా అధికారులు తయారు చేశారు. వైఎస్ అకాల మరణంతో అది మరుగున పడిపోయింది. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, పరిటాల సునీతకు ఎన్నిమార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదు. రొద్దం మ ండలం తురకలాపట్నం వరకు హంద్రీనీవా నీళ్లు పోతాయి. అక్కడ గేట్లు ఎత్తితే నేరుగా పెన్నానది మీదుగా పేరూరు డ్యాంకు నీళ్లు వస్తాయంటే కనీసం పట్టించుకోలేదు. జనాలు ఓట్లు వేసివేసి పరిటాల కుటుంబం 20 ఎకరాల నుంచి ఈ రోజు 2వేల ఎకరాలకు చేరుకుంది. రాప్తాడు నియోజకవర్గాన్ని పరిటాల కుటుంబం టిష్యూ పేపర్‌లా వాడుకుంది. ఇప్పటికే ధర్మవరం టికెట్ కావాలని ధర్నా చేస్తున్నారు. 2026 నియోజకవర్గాల పునర్విభజన జరిగితే మళ్లీ పెనుకొండకు వెళ్లిపోతారు. రెండుసార్లు నేను ఓడిపోయినా నియోజకవర్గం విడిచి పారిపోలేదు. కష్టంలోనూ సుఖంలోనూ మీతోటే మీకు తోడుగానే ఉన్నా. అప్పటి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశాం. తోపుదుర్తి వాసిని, ఈ మండలానికి ముద్దుబిడ్డను, చంద్రబాబు మాట్లాడినట్లు ఈ మండలానికి నేను తోపును కాదు సేవకుడిని ఆయన వివరించారు. నేను పరిటాల కుటుంబానికి ఐదు పబ్బులతోపాటు ఉమ్మడి జిల్లాతోపాటు బెంగుళూరులోనూ వందలాది ఎకరాల భూములు ఉన్నాయి. ఆత్మకూరు మండలానికి పరిటాల సునిత ఎ న్ని ఇ ళ్లు తెచ్చిందో.. తోపుపదుర్తిప్రకాష్‌రెడ్డి ఎన్ని ఇళ్లు తె చ్చాడో చర్చించేందుకు రావాలని సవాల్ విసురుతున్నా. ఆమె పదేళ్లపాటు మంత్రి ఎమ్మెల్యేగా పని చేసినా కనీసం 200 ఇళ్లు కూడా తీసుకురాలేదు. తెచ్చిన వాటికి బిల్లులు రాలేదు. నేను ఎమ్మెల్యే అయితన తర్వాత 2400 ఇళ్లు మ ంజూరు చేయించాం. మరో 1500 ఇళ్లు కొత్తగా మ ంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అడిగిన ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇస్తాం. మైకులు పట్టుకుంటే చాలు పరిటాల రవి అట్ల చేసినాడు ఇట్ల చేసినాడు అని మాట్లాడతారు. ఆయన చేసిందేమీ లేదు. రక్తం పారించాడు. వాల్ల హయాంలో దుర్మార్గాలు, దోపిడీలు, హత్యలు, దౌర్జన్యాలు జరిగాయి. మన హయాంలో ఎక్కడైనా రక్తం చుక్క పడిందా..? 40 సంవత్సరాలు ఎండిపోయిన పేరూరు డ్యాంకు ముఖ్యమంత్రి సహకారంతో నీళ్లు తీసుకొచ్చాం. పిఏబిఆర్ కుడికాలువ, హంద్రీనీవా ద్వారా అన్ని చెరువులకు నీళ్లిచ్చాం. రైతులకు 6 కోట్లు ఖర్చు చేసి ఉచితంగా బోర్లు వేశాం. పాడి రైతుల కోసం అమ్మ డెయిరీని ఏర్పాటు చేశాం. కోవిడ్ సమయంలో ప్రజలకు అండగా నిలబడ్డాం. మీ బిడ్డగా బాధ్తయ నిర్వహించాం. రూరల్ మండలంలోని వివిధ గ్రామాలకు అతిత్వరలోనే పిఏబిఆర్ నీటిని ఇవ్వబోతున్నాం. ముఖ్యమంత్రి ఆశీస్సులతో రాప్తాడు నియోజకవర్గానికి 17 వేల ఇళ్లను తీసుకొచ్చా ం. మరో 10వేల ఇళ్లు మంజూరు కాబోతున్నాయి అని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి చెప్పారు.

# ఎమ్మెల్యేకాపు రాజీనామాతో కాక రేపుతున్న రాయదుర్గం రాజకీయం

## - మెట్టు వైపు మొగ్గు చూపిన అధిష్టాన వర్గం

**అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర ప్రభుత్వం విప్, రాయదుర్గం వైసీపీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తనకు రాయదుర్గం వైసీపీ అభ్యర్థిగా అవకాశం కల్పించలేదని అధిష్టానంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వైసీపీ పార్టీకి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నట్లు శు క్రవారం విజయవాడలో ప్రకటించడంతో రాయదుర్గం రాజకీయం వేడెక్కింది. రాబోయే ఎన్నికల్లో తాను రాయదుర్గం నుంచి, నా భార్యకాపు భారతి కళ్యాణదుర్గం నుంచి ఇండిపెండెంట్‌గా బరిలో దిగుతామని కాపు పార్టీ అధిష్టాన వర్గానికి అల్టిమేటం ఇచ్చే విధంగా ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇదే జరిగితే రాయదుర్గంలో పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందని, పార్టీ అధిష్టానవర్గం దిద్దుబాటు చర్యలు చేపట్టాలని వైసీపీ వర్గీయులు చెబుతున్నారు. ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిపై అవినీతి ఆరోపణలు ఎక్కువ రావటం, తదితర కారణాల వల్ల మళ్లీ కాపుకే టికెట్ ఇస్తే ఎన్నికల్లో ఓటమి ఖాయమని వైసీపీ అధిష్టాన వర్గానికి నివేదికలు అందాయి. వివిధ సర్వేల్లో కూడా అక్కడ కాపు వ్యతిరేకంగా రావడం, ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి పట్ల సానుకూలంగా వచ్చినట్లు తెలిసింది. ఈ పరిస్థితుల్లో టిడిపి అభ్యర్థిగా బరిలో దిగుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులును గట్టిగా ఎదుర్కొనేందుకు దీటైన అభ్యర్థిని బరిలో దింపాలని వైసీపీ ఉంది. అందులో ఏపిఐఐసి చైర్మన్ గోవింద్‌రెడ్డిని బరిలో దింపాలని సూత్రప్రాయంగా నిర్ణయానికి వచ్చింది. అయితే అధికారికంగా ప్రకటించడంలో ఆచిచూసి అడుగు వేస్తోంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తాడేపల్లి కెళ్లి పార్టీ అధిష్టాన వర్గాన్ని కలిసినా టికెట్ ఇవ్వలేమన్న విషయాన్ని స్పష్టం చేశారు. చివరకు కళ్యాణదుర్గం టికెట్ అయినా ఇవ్వాలని ఎమ్మెల్యే కాపు అడిగినా అక్కడ వారికి ఇవ్వాలని నర్ణయించామని అక్కడ ఇవ్వలేము, పార్టీ కోసం పనిచేస్తే భవిష్యత్తులో ప్రాధాన్యత ఉంటుందని పార్టీ ముఖ్యులు సూచించినట్లు సమాచారం. అయితే ఈ నిర్ణయం తట్టుకోలేక ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నట్లు కాపు ప్రకటించడాన్ని రాయదుర్గం వైసిపిలో గందరగోళము నెలకొంది. వైసీపీ రాష్ట్ర నేతలు చొరవ తీసుకొని కాపుతో చర్చ జరపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కావుప రామచంద్రారెడ్డి మొదట్లో ఎన్నో బల్ ఐడియా అను ఫైనాన్స్ సంస్థలో పని చేశారు. ఓబులాపురం మైనింగ్ అధినేత గాలి జనార్ధన్‌రెడ్డి చెందిన మైనింగ్‌లో మేనేజర్‌గా పని చేశారు. అప్పట్లో గాలి జనార్ధన్‌రెడ్డికి అత్యంత ఆప్తులుగా ఉన్నారు. ఆ కారణం వల్లే దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో కీలకంగా ఉన్నప్పుడు డిసిసి అధ్యక్షులుగా ఉన్న పాటిల్ వేణుగోపాల్‌రెడ్డి కాదని కాపు రామచంద్రారెడ్డికి 2009 ఎన్నికల్లో రాయదుర్గం కాంగ్రెస్ టికెట్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో కాపు గెలిచాడు. పాటిల్ వేణుగోపాల్‌రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి తగిన గుర్తింపు ఇచ్చాడు. ఆ క్రమంలో ఆ తర్వాత వైఎస్ఆర్ చనిపోవడం, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టడం జరిగిపోయాయి. ఆ సమయంలో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటనే నడిచిన ఎమ్మెల్యేలలో కాపు రామచంద్రారెడ్డి ఒకరు, ఆ తర్వాత 2011లో జరిగిన ఉప ఎన్నికల్లో రాయదుర్గం నుంచి వైసిపి తరపున కాపు గెలుపొందారు. 2014 ఎన్నికల్లో కాపు రాయదుర్గం నుంచి వైఎస్ఆర్‌సిపి తరపున పోటీ చేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీ చేసి టిడిపి అభ్యర్థి కాలువ శ్రీనివాసులపై గెలుపొందారు. వైసీపీలో ఎందరో బిసి మంత్రులు, ఇతర కార్పోరేషన్ చైర్మన్లు ఉన్నప్పటికీ మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుపై తగిన రీతిలో విమర్శలు గుప్పించేవారు కాదని, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చేవాడని అభిప్రాయం ఉంది. వచ్చే ఎన్నికలు టిడిపి, వైసీపీ మధ్య నువ్వానేనా అన్న రీతిలో టగ్ ఆఫ్ ఫైట్ ఉన్నందున అభ్యర్థులు ఎంపికలు ఆచిచూసి వైసీపీ అడుగులు వేస్తోంది. అవినీతి ఆరోపణలు ఉన్నాయని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, వైసీపీ పక్కన పెట్టాలని చూసింది. వైసీపీ ఒకటి అనుకుంటే మరొకటి జరిగిపోయింది. ఈ విషయంలో వైసీపీ అధిష్టానం దిద్దుబాటు చర్యలు ఏం తీసుకుంటుందో లేదో చూడాల్సిందే..



# ఉద్యోగాలకు 8వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి

## -ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా కంచర్ల సుధాకర్

**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:**జూనియర్ అసిస్టెంట్, వార్డెలన్, ఫార్మసిస్టె గ్రేడ్-2, డ్రైవర్ ఖాళీల భర్తీకి ప్రకటన విడుదల చేయడం జరిగిందని. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 8వ తేదీలోగా దరఖాసునత చేసుకోవాలని ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా కంచర్ల సుధాకర్ గురువారం ఓ ప్రకటనలో కోరారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో రెండు జూనియర్ అసిస్టెంట్, రెండు వార్డెన్ (మహిళ), ఒక ఫార్మసిస్టె గ్రేడ్-2(ఈడబ్ల్యూఎస్), రెండు డ్రైవర్ (ఎల్ఎంవీ-మహిళ), ఖాళీలను కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానంలో భరీనత చేయనున్నట్లు తెలిపారు. పూరినత వివరాలకు అభ్యర్థులు వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని ప్రిన్సిపల్ సుధాకర్ తెలిపారు.



# తిరువూరు బహిరంగ సభ నుండి టిడిపి విజయ శంఖారావం

## - టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, జనవరి 5, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరులో ఈనెల 7వ తేదీన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభ నుండి పార్టీ విజయ శంఖారావం వినిపిస్తుందని, రాబోవు రోజులన్నీ రాష్ట్ర ప్రజలకు శుభ సూచికలు అవుతాయని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపే పట్టణంలోని తన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజగోపాల్ మాట్లాడుతూ తిరువూరు బహిరంగ సభను విజయవంతం చేసేందుకు గ్రామగ్రామాల నుండి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, కట్టా వెంకటనరసింహారావు, వడ్లమూడి రాంబాబు, మైనేని రాధాకృష్ణ, గట్టిడి దుర్గా ప్రసాదు, తోట నాగేశ్వరరావు, గింజుపల్లి రమేష్, కసుకుర్తి శ్రీనివాసరావు, అట్లూరి వెంకటేశ్వరరావు, కళ్యాణం సోదరులు, డెవిడ్, భద్రరావు, గద్దె రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు నియోజకవర్గ టిడిపి పరిశీలకునిగా జగ్గయ్యపేట రమేష్

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వై అచ్చంనాయుడు నూజివీడు నియోజకవర్గ టిడిపి పరిశీలకునిగా జగ్గయ్యపేటకు చెందిన మాజీయార్డు చైర్మన్ గింజుపల్లి రమేష్‌ను నియమిస్తూ ఉత్వర్వులు విడుదలచేశారు. ఉమ్మడి కృష్ణాజిల్లా పార్టీ ఉపాధ్యక్షునిగా రెండు పర్యాయాలు బాధ్యతలు నిర్వర్తించిన రమేష్ తన నియామకంపట్ల పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, యువనేత నారా లోకేష్, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, పార్టీ సెంట్రల్ కార్యదర్శి, మాజీ ఎంఎల్‌సి తొండెపు దశరథ జనార్ధన్, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# అ,ఆలతో సంస్కారం అలవడుతుంది

## - అంతర్జాతీయ తెలుగు మహాసభలలో విశ్వనాథ గోపాలకృష్ణ

**రాజమహేంద్రవరం బ్యూరో, జనవరి 5, (ప్రభాతవార్త):** చదువు కన్నా సంస్కారం ముఖ్యమైనవని, తెలుగు భాష నేర్చుకుంటే సంస్కారం అలవడుతుందని మహా మహోపాధ్యాయ విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి అన్నారు. అ అంటే అమ్మ, ఆ అంటే ఆవు అని నేర్చు కుంటామని ఆయన చెబుతూ అమ్మ ప్రేమకు సంకేతమైతే, ఆవు త్యాగానికి సూచికని అందుకే తెలుగు నేర్చుకుంటే సంస్కారం అలవడుతుందని విశ్లేషించారు. గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభమైన త్రిదిన అంతర్జాతీయ తెలుగు మహా సభలలో ఆయన ఆశీస్సులు పలుకుతూ మాతృభాష పట్ల అభిమానం ఉండాలన్నారు. మాతృభాష కళ్ళు అయితే, పరభాష కళ్ళద్దలాంటివని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చెబుతుంటారని ఆయన ప్రస్తావిస్తూ, కళ్ళు లేకపోతే కళ్ళద్దా లతో, పనే ముంటుందని అందుకే కళ్ళు వంటి మాతృ భాష నేర్చుకోవాలన్నారు. ముఖ్యంగా యువతలో భాషమీద అభిమానం కలగాలన్నారు. తెలుగులోనే మాట్లాడటం, ఉత్తర ప్రత్యుత్తరాలు జరపకపోవడం అన్నీ తెలుగులోనే జరిగితే తెలుగు భాషకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. ఇంతమంది విద్యార్థులు, యువత ఉన్న గైట్ కళాశాల ప్రాంగణంలో తెలుగు మహాసభలు జరపడం నిజంగా అభినందనీయమన్నారు. ఇక్కడి విద్యార్థులు ఎంతో అదృష్టవంతులని విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి అన్నారు.



శుక్రవారం న్యాయవాదులతో సమావేశంలో పవన్‌కళ్యాణ్

# జగన్ దోచుకున్న ఆస్తులను చట్టబద్ధం చేసుకునేందుకే చట్టం

## - ఎపి భూ యాజమాన్య హక్కుల చట్టం..ఓ క్రూరమైన చట్టం

## - న్యాయవాదులతో సమావేశమైన పవన్‌కళ్యాణ్

**అమరావతి, జనవరి 5, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ తన పాలనలో విశాఖపట్నంతోపాటు రాష్ట్రంలో లెక్క వేసి మరీ దోచుకున్న ప్రజా ఆస్తులను ఎలాంటి అడ్డుఅదుపులేకుండా చట్టబద్ధంగా హస్తగతం చేసుకునేందుకు ఎపి భూ యాజమాన్య హక్కుల చట్టం (ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్) తీసుకొచ్చినట్టు కన్పిస్తోందని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ అన్నారు.. ఈ చట్టం ఒక క్రూరమైన చట్టం (డ్రాకొనియాన్‌లా) అని అన్నారు. భారత రాజ్యాంఆగనికి లోబడి పనిచేయాల్సిన రాష్ట్రప్రభుత్వం కనీస ధర్మాన్ని పక్కనపెట్టి పరిపాలన సాగిస్తోందని అన్నారు. సామాన్యుల ఆస్తులకు రక్షణ ఇవ్వని భూయాజమాన్య హక్కుల చట్టంలోని లోగుట్టుని అందరికీ అర్థమయ్యేలా చెప్పి చైతన్యం చేస్తామన్నారు.. వైకాపా ప్రభుత్వం తీసుకొచ్చిన ఎపి భూ యాజమాన్య హక్కుల చట్టాన్ని రద్దు చేయాలన కోరుతూ కొంతకాలంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపడుతున్న న్యాయవాదులతో శుక్రవారం జనసేన కార్యాలయంలో పవన్ భేటీ అయ్యారు. భూ యాజమాన్య హక్కుల చట్టం వల్ల ప్రజలకు ఎంత కీడు జరగుతుందో చట్టంలోని సెక్షన్లవారీగా న్యాయవాదులు వివరించారు. సమావేశంలో పార్టీ పీఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. విపరీతమైన ప్రచార కాంక్షతోనే వైకాపా ప్రభుత్వం ఈ రాద్ధాంతం చేస్తోందన్నారు. మన తల్లిదండ్రులు మనకు వారసత్వంగా ఇచ్చిన ఆస్తికి సంబంధించిన పట్టా పుస్తకాల్లో సిఎం ఫొటోఎందుకు? అని అన్నారు. మనం కష్టపడి సంపాదించుకున్న భూముల్లో సర్వే చేసి రాళ్లు పాతుతున్నారని , వాటిపై బొమ్మ ఏంటి? మా సొంత ఆస్తులపై నీఫొటోను ముద్రించాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు.. అంటే ప్రజల ఆస్తులన్నీ పాలకుడి గుప్పిట్లో ఉన్నట్టు అన్నారు. అతను ఇచ్చేవాడు, మిగిలినవాళ్లంతా చేయి చాచేవాళ్లు అనే ఉద్దేశ్యంతో ఉన్నట్టు ఉన్నారన్నారు. ప్రజల భవిష్యత్తుకే ప్రమాకరంగా మారే ఈచట్టం గురించి సగటు మనిషికి కూడ సులభంగా అర్ధమయ్యేలా చెప్పే బాధ్యత తీసుకుంటానని అన్నారు. కేవలం ఇది న్యాయవాదుల సమస్యే కాదని, ప్రజలందరి సమస్య అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ లీగల్ సెల్ చైర్మన్ ఈవన సాంబశివప్రతాప్, విజయవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సోము కృష్ణమూర్తి, గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పులివెళ్ల వెంకట కోటసురేష్, పాల్గొన్నారు.

# జన్‌మన్‌తో గిరిజనుల జీవితాలకు భరోసా కల్పిద్దాం

## క్షేత్రస్థాయి అధికారులకు కలెక్టర్ ఢిల్లీరావు ఆదేశాలు



**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:**కొండ సవరలు, కొండ రెడ్డి, కుటియా ఖోండ్ తదితర 11 ఎస్‌టీ ఉప వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి జన్‌జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన(పీఎం జన్‌మన్) పథకాన్ని జిల్లాలో పూర్తిస్థాయిలో అమలుచేసేందుకు సమన్వయ శాకల అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఆదేశించారు. ఎ ఎ ం జన్‌మన్ పథకం ద్వారా బలహీల గిరిజన వర్గాల ప్రజలకు లబ్ధిచేకూర్చి వారిని అభివృద్ధి దిశగా నడిపించే క్రమంలో అధికారులకు మార్గనిర్దేశనం చేసేందుకు కలెక్టర్ డిల్లీరావు. గిరిజన సంక్షేమ అధికారి జె సునీతతో కలిసి మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారులతో శుక్రవారం వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ కొండ సవరలు, కొండ రెడ్డి, కుటియా ఖోండ్, డోంగ్రియా ఖోండ్, చెంచు, బోడో గదబ, గుటబ్ గదబ, పరేంజి పోర్జా, ఖోండ్ పోర్జా, బోండో పోర్జా, కోలమ్ గిరిజన వర్గాల (పీవీటీజీ) ప్రజలు, వారి స్థితిగతులకు సంబంధించి ఎంపీడీవోలు సమగ్ర సమాచారంతో నివేదికలు అందించాలన్నారు. నిర్దేశ ప్రొఫార్మాలో వివరాలు పొందుపరచాలన్నారు. 11 గిరిజన వర్గాల ప్రజలకు సొంతిల్లు, స్వచ్ఛమైన తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం, పోషణ, టెలికం అనుసంధానం తదితర ముఖ్యమైన సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. అదే విధంగా ఆయా వర్గాల ఆవాసాలను రహదారులతో అనుసంధానించేందుకు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ గిరిజన ఉప వర్గాల ప్రజలకు సుస్థిర జీవనోపాధి అవకాశాలు కల్పించాల్సి ఉందన్నారు. గిరిజనుల సంక్షేమం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున అమలుచేస్తున్న కార్యక్రమాల ఫలాలు వారికి అందేలా చూడానలి, పథకాలను సద్వినియోగం చేసుకొని ఎదిగేందుకు దారిచూపాలన్నారు. ఇందుకు గిరిజన, గృహ నిర్మాణ, గ్రామీణాభివృద్ధి, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ డిల్లీరావు ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారుల పాల్గొన్నారు.



# జగ్గయ్యపేటకు స్విమ్మర్స్ ఐకాన్

## : ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జనవరి 5, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట స్విమ్మర్లు ఎక్కడికి వెళ్ళినా తమ సత్తాచాటుతూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో పతకాల పంట పండిస్తున్నారని, జగ్గయ్యపేట ఐకాన్‌గా కీర్తి-ప్రతిష్టలు సాధిస్తున్నారని ప్రభుత్వవిప్, టిటిడి పాలకమండలి సభ్యులు, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. జగ్గయ్య పేట పట్టణంలోని విశాఖ ఉక్కు కళా వేదికపై గురువారం రాత్రి పొద్దుపోయే వరకు జరిగిన విజేతల అభినందన సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. కర్నూల్‌లో జరిగిన ఏపి స్టేట్ 6వ మాస్టర్స్ స్విమ్మిం గ్ చాంపియన్ షిప్ పోటీల్లో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట క్రీడాకారులు నాలుగు కేటగిరుల్లో 93 పతకాలు కొల్లగొట్టి జగ్గయ్యపేట ఖ్యాతిని ఇనుమడింపజేశారని అభినందించారు. ఈస్పూర్తి మరింతగా విస్తరించాలని ఆకాంక్షించారు. పది రోజుల్లో జగ్గయ్యపేటలోని స్విమ్మింగ్ పూల్‌ను అన్ని సదుపాయాలతో పట్టణవాసులకు అందిస్తామని ప్రకటించారు.

కృష్ణాస్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, విజిలెన్స్ డిఎస్‌పి మోటపోతుల కిషోర్‌బాబు మాట్లాడుతూ గత దశాబ్దకాలంలో వేలాది మంది జగ్గయ్యపేట ప్రాంతంలో స్విమ్మర్లుగా వృద్ధి చెందటం సం తోషం కలిగిస్తుందన్నారు. ఆత్మస్థైర్యం, అవ యవ దానం, పర్యావరణ పరిరక్షణ నినాదాలతో స్విమ్మర్లు నేడు దేశ, విదేశాల్లోసైతం పోటీల్లో పాల్గొంటూ పతకాలు సాధించటం, ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవశం చేసుకోవటం గర్వకారణమన్నారు.

# రాష్ట్రంలో తొలి అంబేద్కర్ సంచార అన్నదాన కేంద్రం



**నందిగామ జనవరి 05 ప్రభాత వార్త :** ఏపీలోనే తొలిసారిగా సామాజిక వర్గాలకు అతి ప్రతి ఆదివారం శ్రామిక జనం కోసం దళిత చైతన్య వేదిక స్వచ్ఛంధ సంస్థపేద ప్రజలకు ఉచితంగా పట్టెడన్నం పెట్టాలనే తలంపుతో అంబేద్కర్ సంచార వాహనం ఏర్పాటు చేసింది.ఈ వాహనంలోనే రూపొందించిన ఆహారాన్ని అన్నివర్గాల వారికి ఉచితంగా అందిస్తారు.ఈ సంచార వాహనాన్ని ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్ లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం దళిత చైతన్య వేధిక ఆధ్వర్యంలో నందిగామ గాంధీ సెంటర్ నందు ఏర్పాటు చేసిన ఉచిత బోజన పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ అరుణ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతరం ఇద్దరు సామాజిక వేత్తలు కన్నెకంటి సజ్జనరావులు,పెసరమిల్లి శేఖరరావు నిర్వహించడం స్పూర్తిదాయకం అన్నారు.దళిత చైతన్య వేదిక నాయకులు అభినందనియమైనదన్నారు.కార్యక్రమం రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా అంబెద్కర్ ఉచిత బోజన క్యాంటిన్ పేరుతో అందరికి ఆహారం పంపిణీ నిర్వహించటం ఆదర్శనీయమైన దన్నారు. ఈ ఉచిత బోజనం ఏర్పాటు చేసిన దళిత చైతన్య వేధిక ప్రతినిధులైన పెసరమల్లి శేఖర్, కన్నెగంటి సజ్జనరావులను, ఎమ్మెల్సీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మేధావుల ఫోరం అభ్యక్షుడు డాక్టర్ విజయకుమార్ ఘంటా దేశంలో కిలోకి బియ్యం,రూ.100కే నిత్యావసర వస్తువులు అందిస్తున్నామన్నారు.

# ఉద్యోగులే ఆమె బిడ్డలు..



కొన్ని లక్షల కోట్లకు అధిపతి ఆమె. అయినా సాధారణ చీరకట్టులో సాదాసీదాగాఉండడానికే ఇష్టపడతారు. తన సంస్థలో పనిచేసే ఉద్యోగుల్ని, కార్మికుల్ని.. కన్నబిడ్డలుగా చూసుకుంటారు. అలా తనదైన మంచితనంతో, నిరాడంబరతతో భారతీయుల మనసులు గెలుచుకున్న ఆమె. ఆర్జనలోనూ ఈ ఏడాది అందరికంటే ముందున్నారు. ఈ ఏడాది అత్యధిక సంపద ఆర్జించిన భారత వ్యాపారవేత్తల జాబితాలో సావిత్రి జిందాల్ అగ్రస్థానంలో నిలిచినట్లు 'బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్' వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఈ శ్రీమంతురాలి గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..

మనదేశంలో అత్యంత సంపన్నమైన మహిళగా సావిత్రీ జిందాల్‌కు పేరుంది. ప్రస్తుతం జిందాల్ గ్రూప్ గౌరవ ఛైర్‌పర్సన్‌గా కొనసాగుతోన్న ఆమె. తన భర్త ఓం ప్రకాశ్ జిందాల్ 2005లో ఓ హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన తర్వాత ఈ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఈ గ్రూప్‌లో జెఎస్‌డబ్ల్యూ స్టీల్, జెస్‌డబ్ల్యూ స్టీల్ అండ్ పవర్, జెఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, జిందాల్ స్టెయిన్‌లెస్, జిందాల్ సా, జెఎస్‌డబ్ల్యూ హోల్డింగ్స్.. మొదలైన కంపెనీలు ఉన్నాయి. ఆమె సారథ్యంలో తక్కువ సమయంలోనే సంస్థ ఆదాయం వృద్ధి చెందిందంటే.. ఇందుకు ఆమె తీసుకున్న చర్యలు తన వ్యాపారదక్షతే ప్రధాన కారణం అని చెప్పచ్చు.

**ఉద్యోగులకు అమ్మై.....** తమ సంస్థలో పనిచేసే కార్మికులు, ఉద్యోగులందరినీ తన కుటుంబ సభ్యుల్లానే చూసుకోవాలనేది ఓం ప్రకాశ్ జిందాల్ పట్టుకున్న ఆశయం. ఆయన మరణం తర్వాత కంపెనీ బాధ్యతల్ని భుజాలకెత్తుకున్న సావిత్రి. తన భర్త అడుగుజాడల్లోనే నడుస్తూ ఆయన మాటల్ని నిజం చేస్తున్నారు. కంపెనీలో పనిచేసే ఉద్యోగుందరినీ తమ కుటుంబ సభ్యుల్లా భావిస్తూ అందరికీ తాను అమ్మయ్యారు. ఇలా ఓవైపు కంపెనీ కార్యకలాపాల్లో భాగం పంచుకుంటూనే.. మరోవైపు హరియాణా రాష్ట్ర మంత్రిగానూ సేవలందించారు. ప్రస్తుతం హరియాణాలోని 'మహారాజా అగ్రసేన్ మెడికల్ కాలేజీ' అధ్యక్షురాలిగానూ కొనసాగుతున్నారు. తొమ్మిదిమంది పిల్లలకు తల్లైన సావిత్రి ఇండియాస్ రిచెస్ట్ మదర్'గానూ పేరు గాంచారు.

**శ్రీమంతురాలు.. సేవామూర్తి !......** ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలన్న సిద్ధాంతాన్ని నమ్ముతారు సావిత్రి. ఇందుకు ఆమె కట్టూబొట్టు, నడవడికే ప్రత్యక్ష నిదర్శనం! తన సంపన్న మహిళల్లో ఒకరిగా నిలుస్తుంటారు. ఫోర్బ్స్, ఫార్చ్యూన్.. వంటి పత్రికలు విడుదల చేసే శ్రీమంతుల జాబితాల్లో.. మహిళల్లో సావిత్రిదే అగ్రస్థానం. ఈ ఏడాది ఆమె సంపద



9.6 బిలియన్ డాలర్లు పెరిగినట్లు, తద్వారా ఈ క్రమంలో ఈ ఏడాది అత్యధిక సంపద ఆర్జించిన భారత వ్యాపారవేత్తల జాబితాలో ఆమె అగ్ర స్థానంలో నిలిచినట్లు పలు ఆంగ్ల పత్రికలు పేర్కొన్నాయి. ప్రస్తుతం ఆమె సంపద విలువ 25.3 బిలియన్‌డాలర్లు. ఆర్జనలోనే కాదు.. సమాజ సేవలోనూ సావిత్రి ముందుంటారు. జిందాల్ ఫౌండేషన్' వేదికగా చిన్నారులకు విద్య, పేద వారికి వైద్య సదుపాయాలు అందించడంతోపాటు, సమాజాభివృద్ధికి సంబంధించిన వివిధ

# 21వ పాశురం

ఏత్తకలంగళ్ ఎదిర్ పొంగి మీదళిప్ప
మాత్తాదే పాల్ శోరియుం వళ్లల్ పెరుం బశుక్కళ్
ఆత్తప్పడైత్తాన్ మగనే అఱివురాయ్
ఊత్తముడై యాయ్ పెరియాయ్, ఉలగినిల్
తోత్తమాయ్ నిన్ఱ శుడరే తుయిలెళాయ్
మాత్తారునక్కు వలితులైన్దున్ వాశఱ్కణ్
ఆత్తాతు వన్దున్న డిపణియు మాపోప్పోలే
పోత్తియాం వన్దోం పుగళ్న్దేలో రెమ్బావాయ్॥

ఇరవై ఒకటవ పాట

పిండకుండగనె పెనుకుండలందు
కుంభవృష్టిగ పాలు కురిసి కురిసి
అవని అంతయు తడసి ఆకశంబున కెగసి
పాల సముద్రము ముంచి పలుదెసల పరుగుతీసి



## తిరుప్పావై

అద్భుతంబుగ తోచు పాడి పశువులున్న
ఆనందగోపుని గారాలపుత్రలెమ్మ
ఆశ్రితుల రక్షకై అవతరించినవాడ
దేదీప్యమానమై వెలుగువాడ
నాల్గువేదాలు చదివి నిన్నరయలేరు
వేదవేదాంగులైన నిన్ ఎరుగలేరు
తామసాదులు వచ్చి నీ పాదములజొచ్చి
శరణు శరణంచు వేడిరి బిక్కచచ్చి
మేల్కొనుము మేల్కొనుము మేల్కొనగరాదా!
నీకు మంగళం మంగళం పాడవచ్చితిమి
ఇహాపరంబెరుగమని వేడవచ్చితిమి.

**భావం:** నందగోపాలుని వద్ద మంచి స్వభావము గల పెద్ద ఆవులు ఎన్నో కలవు. అవి పుష్కలంగా పాలిస్తాయి. అటువంటి నందగోపాలుని కుమారుడా మేలుకో! "అప్రమేయా, తేజస్వరూపా, నీ శత్రువులు బలముడిగి నీ వాకిట నీ పాదములను స్తుతిస్తున్నారు. మేము కూడా నీకు మంగళం పాడుటకు వచ్చియున్నాము. మేలుకో!" అని వెలుపలి గోపికలు కృష్ణుణ్ణి కోరుతున్నారు.

**ఫలం:** వేదార్థ జ్ఞానం. ❐

# ఆకట్టుకునే టాసిల్స్







మెడచుట్టూ ఎంబ్రాయిడరీ.. దాంతో జత కట్టే వరుసల టాసిల్స్ చూడముచ్చటగా ఉన్నాయి కదూ! రంగురంగుల టాసిల్స్‌కి చిప్స్, బీడ్స్, నాణాలను జోడించిన ఈ వస్త్రశ్రేణి యువతనెక్కువగా ఆకట్టుకుంటోంది. పొడవు స్కర్టు, గాగ్రా, వదులైన ప్యాంటు, డ్రేప్డ్ స్కర్టు.. ఇలా ఆధునిక, సంప్రదాయ వస్త్రధారణలు రెండింటితో ఇవి జాత కడుతున్నాయి. పార్టీలు, షాపింగ్.. సందర్భమేదైనా అందరిలో ప్రత్యేకంగానూ నిలుపుతాయి. మీకూ నచ్చాయేమో చూడండి.





# చెలి చిట్కా



ఒక టొమాటోని మెత్తగా గుజ్జు చేసుకొని ఓట్స్, పెరుగు ఒక చెంచా చొప్పున కలుపుకోవాలి. ముఖం మిఒత్తానికి సమానంగా రాసుకోవాలి. 20 నిమిషాల తర్వాత చన్నీళ్లతో కడిగితే సరి. ఇలా చేస్తే చర్మానికి తేమ అంది ముఖం తాజాగా ఉంటుంది. ❐

# వాడిన పూలతో సువాసన !

పెరట్లో పూలు పూస్తే చాలు.. దేవుడికో, జడలోనో అలంకరించేస్తాం. తర్వాత వాటిని వ్యర్థంగా భావించి తీసి బయట పారేస్తాం. కానీ, వీటితో బోలెడు ప్రయోజనాలున్నాయని మీకు తెలుసా !

❖ సీజన్‌లో బంతిపూలు ఎక్కువే పూస్తుంటాయి. పండగల్లో అలంకరణలోనూ ఎక్కువగానే వాడతాం. అవి కాస్తా ఎండిపోయాక తీసి పారేయకండి. వీటితో ఇంట్లోకి దోమలు, కీటకాలు రాకుండా చేయొచ్చు. ఇందుకోసం మిక్సీ జార్‌లోకి గుప్పెడు బంతి పూల రేకల్ని తీసుకుని, అందులో కాస్త బేకింగ్ సోడా, మూడు వెల్లుల్లి రెబ్బలు, కొన్ని నీళ్ల కూడా చేర్చి మెత్తగా రుబ్బు కోవాలి. దీన్ని వడ కట్టి ఓ స్ప్రే సీసాలోకి నింపి ఉదయం, సాయంత్రం కిటికీలూ, మూలల్లో చల్లితే సరి. లోపలకేవీ రావు.


❖. అందమైన గులాబీలు వాడిపోయాక పరేయొద్దు. వీటిని రేకలుగా విడదీసి, కాస్త మైనం కలిపి మిక్సీలో వేసి మెత్తగా చేయండి. దీనికి రెండు చుక్కల రోజ్ ఆయిల్‌ని చల్లి ఈ మిశ్రమాన్ని గాజు సీసాలో పోసి మధ్యలో దారం ఉంచాలి. ఆపై దాన్ని రోజంతా ఫ్రిజ్‌లో ఉంచితే సరి. దీన్ని వెలిగిస్తే ఇల్లంతా వెలుగులు నిండడమే కాదు. సువాసనా వెదజల్లుతుంది.

❖. అలానే మల్లె, సంపంగి వంటి సువాసన ఇచ్చే పూలలో కొద్దిగా రోజ్ వాటర్ కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. ఆ మిశ్రమాన్ని వడకట్టి అందులో కొన్ని చుక్కల లావెండర్ ఆయిల్ వేసి గదిలో స్ప్రే చేసుకుంటే తాజా అనుభూతి కలుగుతుంది. ❐



## ఆరోగ్య భాగ్యం

# సెరిబ్రల్‌పాల్సీ లక్షణాలు





డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

పిల్లల మెదడులోని సెరిబ్రల్ మోటార్ కార్టెక్స్‌లోని జీవకణాలు దెబ్బతినడం వల్ల లేదా పక్షవాతం రావడం వల్ల ఏర్పడే న్యూరాలాజికల్, మస్కులార్ ప్రాబ్లమ్‌నే సెరిబ్రల్ పాల్సీ అంటారు. దీంతో బాధపడేవారి సంఖ్య మనదేశంలో 25-30 లక్షల దాకా ఉంది. ప్రతి వెయ్యి మందిలో ముగ్గురు సెరిబ్రల్ పాల్సీతో బాధపడుతున్నారు. దీన్ని 5వ శతాబ్దంలో పిల్లల్లో గుర్తించడమైనది. 19వ శతాబ్దంలో విలియం జాన్ లిటిల్ దీనికి 'లిటిల్స్ డిసీజ్' అని పేరు పెడితే విలియం ఆస్లర్ 'సెరిబ్రల్ పాల్సీ' అని పేరు పెట్టడమైనది. ఇది పుట్టుకతో లేదా నెల లోపలే గుర్తిస్తే దీన్ని కంజెనిటల్ సెరిబ్రల్ పాల్సీ అంటారు. ఇది జెనటిక్ కారణాల వల్ల 85% మందిలో వస్తుంది. ఇది చిన్న పిల్లలప్పుడు అంటే 2-3 సంవత్సరాలలో వస్తే దీన్ని 'అక్వైర్డ్ సెరిబ్రల్ పాల్సీ' అంటారు. ఇది పిల్లల్లో ఇన్ఫెక్షన్స్, గాయాలు, వ్యాధుల వల్ల 15% మందిలో వస్తుంది.

**కారణాలు:** వంశపారం పర్యంగా, జెనిటిక్ కారణాల వల్ల , మేనరికాలు దగ్గరి బంధుత్వాల్లో జరిగే వివాహాల వల్ల, పుట్టుకతోనే మెదడులో అనారోగ్యం వల్ల కూడా సెరిబ్రల్ పాల్సీ వస్తుంది. గర్భనిరోధక మాత్రలు, సాధనాలు వాడే వారిలో ఒక్కొక్కసారి వాడేటప్పుడు వారికి తెలియకుండానే గర్భం నిలబడినపుడు, గర్భస్త శిశువులోని జీవకణాలు దెబ్బ తింటాయి. నెలలు నిండి ఆల స్యంగా డెలివరీ అయినప్పుడు, కాన్పు కష్టమైనప్పుడు, సిజేరియన్, ఫోర్ సెప్స్ డెలివరీలో బిడ్డకు తగిలే గాయాల వల్ల రావచ్చు. డెలివరీ సమయంలో తల్లికి థైరాయిడ్, రక్తపుపోటు ఎక్కువగా ఉన్న, ప్రీఎంక్లాప్సియా, టాక్సీమియా వంటి స్థితిలోను, ఫిట్స్ వచ్చినపుడు, రక్తస్రావం ఉన్నప్పుడు బిడ్డకు సెరిబ్రల్‌పాల్సీ రావచ్చు. ప్రెగ్నెన్సీగా ఉన్న మొదటి మూడు నాల్గు నెలల్లో చికెన్‌పాక్స్, జర్మన్ మీజిల్స్, హెర్పిస్, సిఫిలిస్, సైటోమెగలో వైరస్, జికా వైరస్, టాక్సోప్లాస్మోసిస్ వచ్చిన బిడ్డకు చెవుడు, మూగ, పిచ్చి గుండెజబ్బులు, కాటరాక్ట్, సెరిబ్రల్ పాల్సీ వస్తాయి. కాన్పు సమయంలో పిండం మీద వత్తిడి కలిగినా, బిడ్డకు సరైన ఆక్సిజన్ కొరవడినా, ప్రమాదాలు, మెంటల్‌షాక్. తలరే దుబ్బ తగిలినప్పుడు, తల్లీ రక్తంలో ఆర్‌హెచ్ ఫ్యాక్టర్ ఉన్నా, ఆల్కహాల్, గంజాయి పొగత్రాగడం వంటి మత్తు పదార్థాల వాడకం అలవాట్లున్నా బిడ్డకు హాని కల్గుతుంది. గర్భవతుల్లో వాంతులు నివారించడానికి వాడే థాలిడోమైడ్ మందులు వల్ల, ఆస్మా, కేన్సర్, లెప్రసీ వంటి దీర్ఘకాలిక వ్యాధు లకు వాడే మందుల వల్ల, ఇష్టానుసారం వాడే ఆంటి బయా టిక్స్, విటమిన్ల లోపం వల్ల కూడా ఇది వచ్చే అవకాశ ముంది. నెలలు నిండకుండా పుట్టేటప్పుడుగాని, గర్భంలోనే బిడ్డకు పచ్చ కామెర్లు, మెనింజైటిస్, వైరల్ ఎన్‌సెఫలైటిస్, బ్లూ బేబీ వంటి వ్యాధుల వల్ల మెదడు దెబ్బతిన్నా ఈ ప్రమాదం వచ్చే అవకాశం ఉంది. బిడ్డ పుట్టిన తర్వాత పోషకాహారలోపం క్రింద పడినా, తల, వెన్నెముకకు దెబ్బ తగిలినా, టీకాలు ఇప్పించకపోయినా, నిరాదరణ వంటివి మానసిక, శారీరక అంగవైకల్యానికి దారి తీస్తుంది.

**రకాలు :** ఇది బ్రెయిన్ సెల్స్ దెబ్బ తిన్న పరిమాణాన్ని బట్టి, జీన్స్ బట్టి, దీనికి గురైన అవయవాల్ని, రోగి స్థితిని బట్టి 5 రకాలుగా ఉంటుంది.

**స్పాస్టిక్ రకం :** ఇది 80% మందిలో ఉంటుంది. కాళ్ళు చేతుల్లోని సెంబ్రల్ సెల్స్ బిగుసుకొని పోవడం వల్ల బిగువైన కండరాలు కలిగి కదలడం కష్టంగా ఉంటుంది.

**అథిలాయిడ్ రకం :** ఈ స్థితిలో రోగి కండరాలు మరీ వదులుగా ఉండడం వల్ల వాటిలో పటుత్వం లేకుండా ఉంటుంది. ఏ వస్తువునూ సరిగా పట్టుకొనలేక జారవిడవడంర నడుస్తూ క్రిందపడడం ఉంటుంది. చచ్చుగా ఉంటారు. 3. అటాక్సిన్ రకం : తమ కదలికల మీద తమకు అదుపు లేకుండా ఉండడం, బ్యాలెన్స్ లేకపోవడం, నడుస్తూ పడిపోతుంటారు.

**ట్రెమర్స్ రకం :** ఈ స్థితిలో రోగి శరీరం అదురుతున్నట్లు ఫిట్స్ లాంటి జర్క్స్ ఉంటాయి.

**మిక్స్‌డ్ రకం :** కొందరిలో 2-3 రకాలు కల్గి ఉంటాయి. ఇది బిడ్డ మెదడుపైన, శరీరంపై తీవ్ర ప్రభావాన్ని

# ముత్యాల ముగ్గు

16 చుక్కలు
4 వరుసలు
4 వరకు





చుండరి తన్మయి
ఎస్.ఆర్.నగర్ , హైద్రాబాద్

21 చుక్క
9 వరుసలు
9 వచ్చే వరకు



.టి.యమ్. దమయంతి
సనత్‌నగర్

# గాయాల మంటకు ఇంటి చికిత్స..



తాలింపు చెదిరి మీద పడటం.. ఏ కుక్కర్ చిమ్మి గాయాలవ్వడం మనకు అనుభవమే. వాటిని నిర్లక్ష్యం చేయకుండా వంటింట్లో దొరికే వాటితో నయం చేసుకోవచ్చు.

❖ కాలిన గాయాలని అలాగే వదిలేస్తే అవి బొబ్బలెక్కి మచ్చలు పడుతుంటాయి. బదులుగా కలబంద గుజ్జుని రాసి చూడండి. ఉపశమనం ఉంటుంది. దీనిలోని గ్లూకోమానన్ అనే పదార్థాం కొలాజెన్‌ని ఉత్పత్తి చేసిచర్మాని పూర్వపు స్థితిని తీసుకొస్తుంది.

❖ కాలిన గాయాలకు తేనె కూడా బాగానే పనిచేస్తుంది. దీనిలోని యాంటీఇన్‌ఫ్లమేటరీ,యాంటీ ఫంగల్,యాంటీ బాక్టీరియల్ లక్షణాలు గాయాన్ని వేగంగా తగ్గిస్తాయి.

❖. బ్లాక్ టీ కాలిన గాయాలకు చక్కని ఉపశమనం కలిగిస్తుంది. కాలిన చోట శుభ్రంగా కడిగి.. చల్లని నీటిలో ముంచి తీసిన టీ బ్యాగ్ ఉంచాలి. ఉపశమనం ఉంటుంది. తేలికపాటి గాయాలకు ఆలు మంచి మందు, బంగాళదుంప రసాన్ని మంటపుడుతున్న ప్రాంతంలో రాస్తే వేగంగా ఉపశమనం పొందొచ్చు.

❖ ఉలిపాయ రసంలోని సల్ఫర్‌కి నొప్పి, బొబ్బలు ఏర్పడకుండా చేసే శక్తి ఉంది. కాలిన చోట ఉల్లిపాయ పేస్ట్‌ని పల్చగా రాసి చూడండి. ❐

**ముగ్గులకు ఆహ్వానం....** మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్: cheli@vaartha.com

## జిందాల్ రైతులకు అండగా ఉంటాం : ఎమ్మెల్సీ రఘురాజు

శృంగవరపుకోట, జనవరి 5 ప్రభాతవార్త



జిందాల్ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. శుక్రవారం మండలంలోని బొడ్డవర సాయిగణేష్ కల్యాణ మండపంలో జిందాల్ భూ నిర్వాసిత రైతులు పలు సమస్యలును తీసుకెళ్ళారు. బొడ్డవరలో ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేస్తున్నట్లు జిందాల్ యాజమాన్యం ప్రకటించిందని అయితే అల్యూమినియం పరిశ్రమను ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పుడు ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తామనం సరికాదని, ఒకవేళ పార్కును ఏర్పాటు చేస్తే అందులో ఎమ్మెల్సీ బాగస్వాములు చేయాలని అలాగే పేర్లు పరిష్కారించాలని 58 సంవత్సరాలకే రిటైర్మెంట్‌ను వ్యతిరేకిస్తున్నామని ఇలా పలు సమస్యలను భూ నిర్వాసిత రైతులు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ జిందాల్ భూ నిర్వాసిత రైతులకు తగు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని అలాగే సమస్యలను మంత్రి బొత్స సిందాల్ యాజమాన్యం దృష్టికి తీసుకెళతామని పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఏ ఎంపిపి సోమేశ్వరరావు, మాజీ ఎంపిపి ఒంటి అప్పారావు, సర్పంచ్ యాళ్ళ రమణ, వైసిపి నాయకులు బోజంకి గోవింద, బి.మురళిరాజు, వెంకటరావు, వైస్ సర్పంచ్ అప్పారావు, కేత వీరన్న, సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష 2వ విడత కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి

రామభద్రపురం, జనవరి 5 ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రతి కుటుంబం ప్రతి పౌరుడి ఆరోగ్య బాధ్యతలు జగనన్న ప్రభుత్వం భుజాన వేసుకుందామని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. శుక్రవారం రామభద్రపురం సచివాలయం 1 పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష 2వ విడత కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం అక్కడి వైద్య సిబ్బంది ప్రజలకు అందించే సేవలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలందరికీ ఆరోగ్యం హక్కుగా అందాలన్న లక్ష్యంతో గ్రామాల్లోనే ప్రత్యేక వైద్య శిబిరాలు వైసిపి ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, జడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, బ్రహ్మణ కార్పొరేషన డైరెక్టర్ రాయలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల వాహనం తనిఖీ : జాయింట్ కలెక్టర్

పాచిపెంట, జనవరి 5 ప్రభాతవార్త



నిత్యావసర సరుకులు రవాణా వాహనాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు శుక్రవారం తనిఖీ చేశారు. మండల కేంద్రమైన పాచిపెంటకు వస్తున్న సందర్భంగా ఆయన ప్రజలకు పంపిణీ చేస్తున్న నిత్యావసర సరుకుల వహనాన్ని తనిఖీ చేసి నిత్యావసర సరులు తీసుకున్న లబ్దిదారులతో మాట్లాడారు. నిత్యావసర సరుల నిర్వాహకులు ఉమాని రేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పాచిపెంట స్థానికులు కాకుండా ఇతర గ్రామాల నుంచి వచ్చిన వారు ఎవరైనా రేషన్ తీసుకుంటున్నారా అని నిర్వామకుల్ని అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రంలో 1850 రేషన్ కార్డులు ఉన్నాయని వేరే మండలాల నుంచి సుమారుగా ఒక యాభై మంది వరకు రేషన్ తీసుకుంటున్నారని ఆయనకి నిర్వాహకులు ఉమా వివరించారు. ఈయన వెంట మండల తహాశీల్దార్ ఎం.రాజశేఖర్, ఎంపిడిఒ లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

## అవ్వాతాతలకు జగనన్న సంక్రాంతి కానుక : ఎమ్మెల్యే

శృంగవరపుకోట, జనవరి 5 ప్రభాతవార్త




అవ్వాతాతలు వికలాంగులు, వితంతువులు ఇతర లబ్దిదారులకు జగనన్న సంక్రాంతి కానుక ఇచ్చారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు తెలిపారు. శుక్రవారం ఎస్.కోట ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించిన పెంచిన నూతన పింఛన్ కానుక మూడు వేలు పంపిణీ చేసి కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు కేవలం రెండు వేలకు పింఛన్ పెంచిందని అదే జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను శతశాతం నిలబెట్టుకున్నారన్నారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను సీఎం జగన్ మన రాష్ట్రంలో అమలు చేశారని ఇది ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, రాష్ట్ర డైరెక్ట వాకాడ రాంబాబు, మండల వైసిపి అధ్యక్షుడు మోపాడ కుమార్, పిడిఒ శేషుబాబు, సర్పంచ్ కె.వెంకటరావు, ఎంపిటిసి దుర్గా ప్రసాద్, వైసిపి నాయకులు బుగత వెకంటేశ్వరరావు ఆవాల కృష్ణ తదతరులు పాల్గొన్నారు.

## తమరాడ పాఠశాలను సందర్శించిన ఎంఈఒ

బలిజిపేట, జనవరి 5 ప్రభాతవార్త



మండలంలోని తమరాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఇఒ 1 సామల సింహాచలం శుక్రవారం సందర్శించారు. టీచర్ల డైరీలను, లెసన్ ప్లాన్స్‌ను తనిఖీ చేశారు. వర్క్‌బుక్స్ పరిశీలించి, విద్యార్థులకు చేత రాత దస్తూరిగా ఉండేందుకు మెళకువులు బోదించారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించి, విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వినూత్న నిరసన

సాలూరు, జనవరి 5 ప్రభాతవార్త



సాలూరు పట్టణ మున్సిపల్ కార్మికులు 11వ రోజు సమ్మెలో భాగంగా పొర్లు దండాలు పెడుతూ ప్రభుత్వానికి మేలుకొలుపు వచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ వినూత్నంగా నిరసన తెలిపారు. శుక్రవారం ఉదయం మున్సిపల్ కార్యాలయం ఆవరనలో ఏర్పాటు చేసిన సమ్మె శిబిరం వద్దకు ఏపి వ్యవసాయ కార్మిక సంఘం సహకార్యదర్శి మర్రి శ్రీనివాసరావు వచ్చి మద్దతు ప్రకటించి కార్మికులు చేస్తునన న్యాయమైన పోరాటాలకు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఎన్.వై.నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉన్నందున రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక సంఘాల కార్యాలయాల ముట్టడి జయప్రదానికి అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రాముడు, శంకర, కార్మికులు పాల్గొన్నారు.

## మోసపూరిత రాజకీయాలకు గడువు 3నెలలే

### మాజీ మంత్రి ఆర్‌వి సుజయ్‌కృష్ణ రంగారావు

బొబ్బిలి, జనవరి5, ప్రభాతవార్త



ఎన్నికల సందర్భంగా హామీలు గుర్తించిన జగన్‌మోహనరెడ్డి మాట మార్చి మడమ తిప్పారని మాజీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంత్రి ఆర్‌వి సుజయ్ కృష్ణ రంగారావు అన్నారు. మోసపూరిత మైన రాజకీయాలు లకు 3నెలలే గడువు ఉందని చరమగీతం పాడే సమయం ఆసన్నమైయిందని అన్నారు. సొంత కుటుంబ సభ్యులు తలోదారి పడుతున్నారని ఆయన ప్రభుత్వ ఉద్యోగులను సొంతకుంటుసభ్యులుగా చూడగలిగే మన్సతత్వం ఆయనది కాదని అన్నారు. ఉద్యో గులు సంక్షేమం ఆయనకు పట్టదని అన్నారు. తమ ఉద్యోగ బధ్రతకోసం వారు ఉద్యమ బాట పడితే వారిపై చర్యలుతీసుకొంటామని హుకుం జారీచేసి భయందోళనకు గురుచేస్తున్నారని అన్నారు. మరో మూడు నెలలో రాష్ట్రానికి పట్టిన పీడా ప్రజలే వదించు కొంటారిని అన్నారు.రాష్ట్రంలో ఇసుక దోపిడీ పనులు దోపిడీ భూకబ్జాలుధారుణంగా విజృంభించాయని అన్నారు.ధరలు పెరగడంతో రాష్ట్రం లో అన్నికుటుంభాలు సంతోషం కోల్పాయారని అన్నారు. వైఎస్ఆర్‌పార్టీఅవినీతికి అడ్డుకట్టవేస్తే ప్రభుత్వ ఉద్యోగులు సమస్యలు ఇట్టేతీర్చవచ్చు అన్నారు.పాలన చేతకాని జగన్ రాష్ట్రాన్ని అప్పులలో ముంచేస్తున్నారని అన్నారు. ఒక్కచేన్సు ఇచ్చి మోసపోయాం ఇంకా అదే తప్పు మరల చేయకూడదని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబునాయుడే సమర్ధుడు అన్నారు. ఉద్యోగ, కార్మిక కర్షకులకు పూర్వ వైభవం వచ్చేయందకు చంద్రబాబు నాయుడు నాయకత్వం బలపరచాలని అన్నారు. ప్రజలు తమ ఓటుతో జగన్ సర్కారుకు బుద్దుచెప్పాలని అన్నారు.అంగన్‌వాడీ కార్యకర్తలు పూర్తి స్థాయిల మద్దత్ తెలుపుతున్నట్లు అయన ప్రకటించారు. వారికి అన్నివిధాలుగా ఆదుకొంటామని అన్నారు. సీనియర్ నాయకులు రౌతురామమూర్తినాయుడు, పట్టణపార్టీ అద్యక్షులు రాంబర్కిశరత్ పార్టీనాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్ష ప్రజలకు వరం

గరివిడి, జనవరి 5 ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిరుపేద ప్రజలకు వరంలా నిలుస్తుందని మండల వైకాపా అధ్యక్షుడు కొణిశి కృష్ణం నాయుడు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారం గరివిడి పట్టణంలో గల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షుడు కొణిశి కృష్ణంనాయుడు పాల్గొన్నారు. సురక్ష కిట్లను ఆయన పంపిణీ చేశారు. రోగులకు సురక్ష వరంలా నిలుస్తుందన్నారు. ప్రతీ ఒక్కరూ సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పి.ప్రమీల, వైకాపా నాయకులు పి.కుమార్, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకును పరిశీలించిన ఐటిడిఎ పిఓ

కురుపాం, జనవరి 5 ప్రభాతవార్త



కురుపాంలో ఐటిడిఎ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ బంక్‌ను ఐటిడిఎ పిఒ విష్ణుచరణ్ శుక్రవారం పరిశీలించారు. సందర్భంగా పిఒ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పనులు పూర్తయిన వెంటనే పెట్రోల్ బంక్‌ను ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ జిసిసి మేనేజర్ మహేంద్ర కుమార్ పాల్గొన్నారు.

## జగన్ పాలనకు వీడ్కోలు పలుకుతున్నారు : మాజీ ఎమ్మెల్యే కోళ్ళ

శృంగవరపుకోట, జనవరి 5 ప్రభాతవార్త



జగన్‌పాలన చూసి వైసిపి నేతలే ఆయనకు వీడ్కోలు పలుకుతున్నారని ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. శుక్రవారం ఎస్.కోట్‌లో కోళ్ళ విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తున్న వేళ వైసిపి పార్టీలో జగన్ మార్పులు చేస్తున్నారని కానీ ముందు పార్టీ అధినేతనే మార్చాలని అప్పుడే పార్టీకి కొంతవరకు అయినా విలువ ఉంటుందని ఆమె తెలిపారు. వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అయిదేళ్ళగా అవినీతి, అరాచకాలు, దోపిడీలు, దౌర్జన్యాలే తప్పా అభివృద్ధి, సంక్షేమాని ఏన గాలికొదిలేశారని ఆరోపించారు. ఈ రోజు రాష్ట్రంలో ఎక్కడ చూసిన సీఎం జగన్‌పై వ్యతిరేకత ఉందని అందువల్ల ఆ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్యేలు రాజీనామాలు చేస్తున్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసిపి పార్టీకి బుద్ధి చెబుదామని ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, మండల టీడీపీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు, ఐటిడిఎ రాష్ట్ర కార్యదర ఇశ సి.హెచ్.కిరణ్, ఐటీడీపీ ఇన్‌చార్జి ఎ.చెల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించే వరకు పోరాడతాం

కురుపాం, జనవరి 5 ప్రభాతవార్త



తమ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం చేస్తామని అంగన్వాడీ నాయకులు అన్నారు. శుక్రవారం పాలకలపై తమ సమస్యలు రాస్తూ చదివి వినిపించి తమ నిరసన తెలిపారు. గత 24 రోజులుగా సమ్మె చేస్తున్నామని అయిన ప్పటికీ తమ సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం బెదిరింపులకు దిగడం విచారించి తగ్గ విషమయన్నారు. న్యాయమైన సమ్యలతో నిరసన తెలియజేస్తున్నప్పటికీ అధికారులు పరిష్కార మార్గం చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు చాలీచాలని జీతాలతో జీవిస్తున్నామని అప్పట్లో పాదయాత్రకు వచ్చిన సీఎం జగన్‌కి రాష్ట్ర మొత్తం సమస్యలు వివరించామని అయితే అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సమస్యలు పరిష్కరిస్తానని అప్పట్లో హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు సరళికుమారి, సరోజన, తదితర అంగన్వాడీలు ఆయాలు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమం

కొత్తవలస, జనవరి 5 ప్రభాతవార్త



మండలంలో సంతపాలెం, గనిశెట్టిపాలెం సచివాలయం పరిధిలో సర్పంచ్ చాముండేశ్వరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడుంబి శ్రీనివాసరావు కొత్త పింఛన్‌లు పంపిణీ చేశారు. శుక్రవారం మండలం సంతపాలెం గనిశెట్టిపాలెం సచివాలయ పరిధిలో వైఎస్సార్ పించన్ కానుక మూడు వేలు రూపాయలు పింఛన్లు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చాముండేశ్వరి, మండల పార్టీ అద్యక్షుడు నాయుడు, ఎంపిపి గోపమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కంటు భుక్తవలస గ్రామంలో శ్రీరాముని అక్షింతలు పంపిణీ

మెంటాడ, జనవరి 5 ప్రభాతవార్త



మండలంలోని కంటుభుక్తవలస గ్రామంలో శ్రీరాముని అక్షింతలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల కార్యవర్గం అప్పికొండ సన్యాసిరావు, పాసల నాగేశ్వరరావు, రెడ్డి సన్యాసిరావు, వంద మంది భక్తులు పాల్గొన్నారు. అయోధ్య నుంచి తీసుకొచ్చిన అక్షింతలను గ్రామంలోని అన్ని ఇళ్లకు పంపిణీ చేశారు .అయోధ్యలో నూతనంగా నిర్మించిన శ్రీరామ మందిరంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఈ నెల 22న జరగుందని, శుక్రవారం గ్రామంలోని రామ మందిరంలో ప్రత్యేక పూజలు పరపాలని విశ్వహిందూపరిషత్ మండల సభ్యులు కోరారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్నది జగన్మోహన్‌రెడ్డి మాత్రమే : డిప్యూటీ సీఎం

మక్కువ, జనవరి 5 ప్రభాతవార్త



మక్కువ మండలంలోని వైఎస్సార్ పెన్షన్ కానుక పంపణీ కార్యక్రమంలో గరిజినశాఖ మంత్రి పీడిక రాజన్నదొర పాల్గొన్నారు. ఇచ్చిన హామలన్నీ అమలు చేశామని చెప్పిన మాట ప్రకారం అవ్వా తాతలకు 2750 నుంచి పెంచి మూడు వేల రూపాయలు పెన్షన్ అందిస్తున్నామని మంత్రి అన్నారు. ప్రతి ఇంటిలో పెద్దకొడుకుగా సీఎం జగన్ అవ్వా తాతలో మొదలుకొని అక్కా చెల్లెమ్మలు బడికి పోయే చిన్నారులకు అంరదికీ వివిధ పథకాల ద్వారా మంచి చేస్తున్నారనరి ప్రస్తావించారు. తెలుగుదేశంపార్టీ వాళ్లు మేము అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలన్నీ ఇస్తామన్నారు తప్ప ఏ ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించడంలో తెలుగుదేశంపార్టీ విఫలమైందని జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం హామీలు నెరవేర్చడంతో ప్రతీపక్షాలన్నీ బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తెలుగుదేశంపార్టీ చెప్పే మాటలను ఎవరు నమ్మవద్దని ఈ సంక్షేమ పథకాలన్నీ మళ్ళీ కొనసాగాలంటే జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఎన్నుకునే బాద్యత అందరిపైనా ఉందన్నారు. మక్కువ, సాలూరు రోడ్డుకు 56 కోట్లు పైగా నిధులు మంజూరు చేయించామని కాంట్రాక్టర్ పని చేయడంలో అలస్యం జరిగిందని ఆ పని కూడా త్వరితగతిన పూర్తి చేయమని ఆదేశించామన్నారు. టీడీపీ సభ్యురాలు ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఎటువంటి రోడ్డు ఎఆమెకు గుర్తుకు రాలేదని ఇప్పుడు రోడ్లపైన విమర్శ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పారీ అధ్యక్షురాలు మావుడి రంగనాయుడు, ఎంపిపి మరిపారమ్మ, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ దండి శ్రీనివాసరావు, తహాశీల్దార్ సూర్యనారాయణ, ఎంపిడిఒ సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగన్‌ను గెలిపించుకోవాలి

లక్కవరపుకోట, జనవరి 5 ప్రభాతవార్త



ఏపీ సీఎం వైఎస్సార్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అవ్వాతాతలకు మూడు వేలు పెన్షన్ పెంచి ఇస్తున్నారని ఎంపిపి గేదెల శ్రీనివారావు అన్నారు. శుక్రవారం మండలంలోని లక్కవరపు కోట గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏదైతే ముఖ్యమంత్రి సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జెడికె రాజు సచివాలయ సిబ్బంది ప్రసాద్, సత్యవేణి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## వృద్దులకు దుస్తులు, పండ్లు పంపిణీ : అదితిగజపతిరాజు

విజయనగరం అర్బన్, జనవరి 5 ప్రభాతవార్త



సమాజసేవకు ప్రతీ ఒక్కరూ అంకితం కావాలని విజయనగరం నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి పూసపాటి అదితిగజపతిరాజు అన్నారు. శుక్రవారం పట్టణంలో 15వ వార్డు పెద్దపల్లివీధికి చెందిన సమ్మాన సురేష్, అశ్విని దంపతులు అదితి గజపతిరాజు చేతులు మీదుగా ప్రేమ సమాజంలో ఉంటున్న 40 మంది వృద్దులకు దుస్తులు, పండ్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రేమసమాజంలో ఎంత మంది ఉంటున్నది తెలుసుకున్నారు. వారి యోగక్షేమాలను మేనేజ్‌మెంటును అడిగి, వీరికి సకాలంలో భోజన వసతులు అందుతున్నాయా అని అడిగారు. వయోవృద్దులు కాబట్టి వేలకు భోజన వసతులతో పాటు మందులు కూడా అందజేయాలని యాజమాన్యానికి ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## స్టాండింగ్ కమిటీ సమావేశం

విజయనగరం అర్బన్, జనవరి 4 ప్రభాతవార్త



నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 28 అంశాలు పొందుపరచగా ఒక్క అంశానికి తప్ప 27 అంశాలు ఆమోదం తెలిపారు. టెండర్ల ప్రక్రియ ఖరారైన వెంటనే పనులు పూర్తి చేసే విధంగా విజయలక్ష్మి తెలిపారు. ఫ్లోర్ లీడర్ రాజేష్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో అధికారులు పూర్తి పర్యవేక్షణ ఉండాలని చెప్పారు. ఎలాంటి అవినీతికి పాల్పడకుండా పనులను పూర్తి చేసి ప్రజల మన్ననలను పొందే విధంగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్.శ్రీరాములునాయుడు, సహయ కమిషనర్ ప్రసాదరావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు పట్నాన పైడిరాజు, పిన్నింటి కళావతి బోనెల ధనలక్ష్మి, తదతరులు పాల్గొన్నారు.

## వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన వబ్బిన

శృంగవరపుకోట, జనవరి 5 ప్రభాతవార్త



విశాఖ అర్బన్ జనసేన పార్టీ అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్‌ను ఎస్.కోట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ శుక్రవారం విశాఖలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో జనసేన-టీడీపీ పార్టీలు అదికారంలోకి వచ్చేందుకు గట్టిగా కృషి చేయాలని వంశీకృష్ణ సూచించారని వబ్బిన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ చేయాలి

విజయనగరం అర్బన్, జనవరి 5 ప్రభాతవార్త



ఉమ్మడి విజయనగరం జిల్లాలో గురుకులంలో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం విజయనగరం పట్టణంలో రాష్ట్ర ఎస్.టి కమిషనర్ డాక్టర్ డి.వి.జి శంకరరావుకు ఎపిటిడబ్ల్యుఆర్ మినీ గురుకులాల్లో పని చేస్తున్నా కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. మినీ గురుకులాలు ప్రారంభించిన నాటి నుంచి పని చేస్తున్న తమకు జీతాలు పెరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమంతా తక్కువ జీతాలతో జీవనం కొనసాగించడం చాలా ఇబ్బందికరంగా ఉందని అన్నారు. మినీ గురుకులంలో పని చేస్తున్న వారందరికీ టైమ్‌స్కేల్ విధానం వర్తింప జేసేలా చూడాలని ఎస్.టి కమిషన్ చైర్మన్‌ని అభ్యర్థించారు. అనంతరం ఎస్.టి కమిషన్ మాట్లాడుతూ మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి మీకు న్యాయం చేసేందుకు తమవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంట్రాక్ట్ ఔట్స్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## షర్మిళ పాదయాత్రతోనే జగన్‌మోహనరెడ్డి గెలిచారు

బొబ్బిలి, జనవరి 5 ప్రభాతవార్త



వైఎస్‌షర్మిల విస్తృతమైన ప్రచారంతోనే జగన్‌మోహనరెడ్డి సిఎం అయ్యారని లేని పక్షంలో జైలు గోడల్లో ఉండవలసి వచ్చేదని మాజీ మంత్రి ఆర్‌వి సుజయ్‌కృష్ణరాంగారావు అన్నారు. శుక్రవారం కోటలో విలేకర్ల కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ జగన్‌మోణరెడ్డి స్థాపించింది కాని వైఎస్ఆర్ షర్మిల పాదయాత్ర చేసి పార్టీకి బలమైన శక్తినిచ్చింది అన్నారు. ఆమే ఆనాడు పార్టీ జంధా మోసి పార్టీకి మంచి బలాన్నిచ్చి పార్టీవిజయానికి దోహదపడ్డాదని అన్నారు.షర్మిలకాంగ్రెస్ పార్టీలో చేరడమనేది ఆమె వ్యక్తిగత విషయం అన్నారు. పార్టీలో చేరిందని ఆమె వ్యక్తిగత విషయ మన్నారు. జగన్‌మోనరెడ్డి చేసి అవినీతి అక్రమాలు చెప్పాలంతే అనేకం ఉన్నాయని వారి చిన్నా హత్య, తదితర ఆంశాలు షర్మిలే చెప్పవలసి ఉందని అన్నారు.పార్టీఅధ్యక్షుడుగా నడిపే పరిస్థితిలో లేదన్నారు. ఆమెకు ప్రజలు గుర్తింపు పొందింది. ప్రజలు కాంగ్రెస్ షర్మిలను గుర్తిస్తారా లేక వైఎస్ఆర్‌న్ గుర్తిస్తిరా అని ప్రశ్నించారు.

## ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలుగా ఎంవిజిఆర్ జెఎన్‌టియు : కలెక్టర్ నాగలక్ష్మి


విజయనగరం అర్బన్, జనవరి 5 ప్రభాతవార్త



అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి వచ్చే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు సంబందించి ఇవిఎంలను భద్రపరచ డానికి శుక్రవారం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఎం.వి.జి.ఆర్, జెఎన్‌టియు కళాశాలలను పరిశీలించారు. ఎంవిజిఆర్‌లో ఐదు నియోజక వర్గాలకు జెఎన్‌టియులో రెండు నియోజక వర్గాలకు కౌంటింగ్ వీలుగా ఉండాలని కలెక్టర్ కోరారు. రెండు చోట్ల కూడా రూమ్‌లను తనిఖీ చేశారు. అసెంబ్లీకి ఒక స్ట్రాంగ్, పార్లమెంటుకు ఒక స్ట్రాంగ్ రూమ్ విశాలంగా ఉండే విధంగా చూడాలన్నారు. టాయిలెట్స్, నీరు సరఫరా ఉండాలని అన్నారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా వీలున్నంత మేరకు వేరేగా ఉండాలే చూడాలన్నారు. ఇంకోసారి పరిశీలిచిన తరువాత నిర్ణయం చేస్తామని అవసరానికి తగ్గట్టుగా ఏర్పాటు చేయాలి ఒదిగా యజామాన్యాలకు ఆదేశించారు. జెఎన్‌టియులో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వెంకటసుబ్బయ్య కలెక్టర్ చూపించారు. ఆమె వెంట ఆర్డీఓ సూర్యకళ, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : డీసీసీబీ చైర్మన్ వేచలపు

వేపాడ, జనవరి 5 ప్రభాతవార్త



పేదల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం నిరంరం కృషి చేస్తుందని దీనిలో భాగంగానే అవ్వా తాతలకు పించన్లను పంచి సీఎం జగన్మోహన్‌రెడ్డి అండగా నిలిచారని డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం వేపాడ మంలం సింగరాయి సచివాలయం పరిధిలో నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని అవ్వా, తాతలకు పెంచిన పింఛన్లు సొమ్మును అందజేశారు. ఎంపిపి దొగ్గ సత్యవంతుడు, మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగన్నాథం, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఉగ్గిని శ్రీనివారావు, చినగుడిపాల సర్పంచ్ బోజంకి రామునాయుడు, అరిగిపాలెం ఎంపిటిసి డి.వి రమణ, పాల్గొన్నారు.

# 'నా సామిరంగ' నుంచి 'దేవుడే తన చేతిలో'..

కింగ్ నాగార్జున మోస్ట్ అవైటెడ్ అట్రాక్షన్ నా సామిరంగ.. కోసం ఆస్కార్ అవార్డు విన్నింగ్ కంపోజర్ ఎంఎం కీరవాణి సంగీతం అందించారు.. మొదటి పాట మెలోడీడియస్ చార్ట్‌బస్టర్ అయితే, టైటిల్ నంబర్ ఉన్న రెండో సాంగ్ మ్యాసీగా అలరించింది.. శుక్రవారం మూడవ సింగిల్ 'దేవుడే తన చేతిలో'.. పాటను విడుదల చేశారు. నాగార్జునన, అల్లరి నరేష్ మధ్య ఉన్న స్నేహం గురించి హృదయాన్ని హత్తుకునే పాట ఇది. విజువల్స్ చిన్నప్పటి నుంచి వారి బంధాన్ని



చూపుతున్నారు.. వారి ప్రయాణం మనసుని కదిలించేలా ఉంది.. వారి బంధం చాలా బలంగా ఉంది.. ఎంఎం కీరవాణి రాసిన సాహిత్యం స్నేహం గురించి గొప్పగా చెబుతుంది.. శాండిల్య పిసాపాటి అద్భుతంగా ఆలపించారు. నాగార్జున, అల్లరి నరేష్ కెమిస్ట్రీ బాగుంది.. నాగార్జున సరసన ఆశికా రంగనాద్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రాజ్‌తరుణ్, మిర్నా మీనన్ , రుక్సార్ థిల్లాన్ నటిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్‌పై శ్రీనివాసా చిట్టూరి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.. పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. సంక్రాంతి కానుకగా జనవరి 14న గ్రాండ్‌గా విడుదల కానుంది..

**వెంకటేష్‌గారి 75వ చిత్రం సైంధవ్ నిర్మించే అవకాశం రావటం నా అదృష్టమని ప్రముఖ నిర్మాత వెంకట్ బోయనపల్లి అన్నారు.. విక్టరీ వెంకటేష్, 75వ చిత్రం సైంధవ్. శైలేస్ కొలను దర్శకత్వం వహించారు.. ఈచిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు మంచి స్పందన అందుకున్నాయి.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఈచిత్రం జనవరి 13న విడుదల కానుంది. ఈనేపథ్యలో నిర్మాత వెంకట్ బోయనపల్లి మీడియాతో మాట్లాడారు.**

## ఇదంతా డెస్టీనీ అని వెంకటేష్ అన్నారు...



**సైంధవ్ ప్రాజెక్టు ఎలా మొదలైంది?**
వెంకటేష్‌గారు నాకు ఇష్టమైన హీరో. నానిగారితో శ్యామ్ సింగరాయ్ సినిమా చేస్తునన సమయంలో శైలేష్ కొలను హిట్ ట్రైలర్ చూశారు.. అది నాకు నాని గారికి చాలా నచ్చింది. అప్పటికే నాకు శైలేష్‌తో పరిచయం ఉంది... వెంకటేష్ గారితో కలసి సినిమా చేస్తే బావుంటుందని అనుకున్నాం... శైలేష్ వెంకటేష్‌గారికి కలిశారు. వాళ్లిద్దరి వేవ్ లెంగ్త్ చక్కగా కలిసింది.. కథ వెంకటేష్‌గారికి నచ్చింది.. 24 గంటల్లో ప్రాజెక్టు ఓకే అవ్వటం నాకు సర్‌ప్రైజ్‌గా అన్పించింది...

**వెంకటేష్ 75వ చిత్రమని మీకు ముందే తెలుసా?**
వెంకటేష్ గారితో కలిసి పనిచేయాలని నా కోరిక.. దర్శకుడు శైలేష్ ఒక్కడే వెళ్లి ప్రాజెక్టు ఓకే చేయించుకుని వచ్చాడు.. ఈ విషయంలో క్రెడిట్ అతనికే దక్కుతుంది.. ఇది వెంకటేష్‌గారి 75వ చిత్రమని తెలుసు.. అయితే ఆయన ఒప్పకుంటారా? లేదా? అనేది తెలీదు.. మా ప్రయత్నం మేం చేశాం... ఇదే విషయం వెంకటేష్‌గారికి చెప్పాను.. ఇదంతా డెస్టినీ అని వెంకటేష్‌గారు అన్నారు.

**సంక్రాంతికి ఫ్యామిలీ కథలు రావటం వేరు.. ఇలాంటి యాక్షన్ కథలు రావటం అరుదు కదా?**
సైంధవ్ చూస్తున్నపుడు అందులోని అద్భుతమైన ఎమోషన్ కన్నీళ్లు తెప్పిస్తుంది.. సినిమా చూసి బయటకు వస్తున్నపుడు ప్రేక్షకుడి కళ్లల్లో గొప్ప భావోద్వేగంతో కూడిన కంటతడి కన్పిస్తుంది... సైంధవ్ న్యూఏజ్ యాక్షన్‌తోపాటు మంచి ఫ్యామిలీ సినిమా.

**వెంకటేష్ ప్రమోషన్స్‌లో కాలేజీ ఈవెంట్స్‌కి హాజరవ్వటం ఎలా అన్పించింది?**
వెంకటేష్‌గారు చాలా సరదాగా ఉంటారు. సినిమా కంటెంట్ పట్ల చాలా ఆనందంగా ఉన్నారు.. ఆయన సహజంగానే చాలా యాక్టివ్‌గా ఉంటారు. ప్రమోషనల్ ఈవెంట్స్‌ను చాలా ఎంజాయ్ చేస్తూ చేశారు.

**మీ చిత్రాల్లో మ్యూజిక్‌ను కొంచెం డిఫరెంట్‌గా ప్రయత్నిస్తున్నారు కదా.?**
ఏదైనా సబ్జెక్ట్‌ను బట్టి ఉంటుంది.. శ్యామ్ సింగరాయ్‌కి సాఫ్ట్ మ్యూజిక్ కావాలి... మిక్కీజే మేయర్ చక్కని మ్యూజిక్ ఇచ్చారు.. సైంధవ్ యాక్షన్, ఎమోషన్ లార్జర్‌గా ఉంటాయి.. సంతోష్ నారాయణ్ చాలా అద్భుతంగా చేశాడు.

**వెంకీ 75 వేడుక ఆలోచన ఎవరిది?**
ఇది రానా గారి ఆలోచన.. సినిమా మొదలుపెట్టినపుడు స్పెషల్ చేయాలని అనుకున్నాం.. రానాగారు వేడుక ఆలోచన చెప్పారు.. ఆ క్రెడిట్ రానా గారికి దక్కుతుంది..

**వెంకటేష్, నానితో కలిసి మల్టీస్టార్ చేయాలనే ఆలోచనలో ఉన్నారని విన్నాం?**
అవునండి.. వెంకటేష్‌గారు, నానిగారు నాకు ఇష్టమైన హీరోలు.. ఇద్దరితో విడివిడిగా సినిమాలు చేశాను. వారిద్దరితో మల్టీస్టారర్ మూవీ చేయాలనేది నా డ్రీమ్.. నేను చేయాలని ప్రయత్నిస్తా.. ఎవరు చేసినా ఎంజాయ్ చేస్తారు.

# రవితేజచే 'లవ్ మౌళి' ఆడియో



సూపర్ టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ కొంత విరామం తర్వాత లవ్ మౌళిగా సరికొత్తగాప్రేక్షకులను పలకరించబోతున్నారు. విభిన్నమైన వైవిధ్యమైన ఈ చిత్రానికి అవనీంరద దర్శకుడు.. వైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్లతో కలిసి సి స్పేస్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన నవదీప్ లుక్‌తోపాటు ద యాంథమ్ ఆఫ్ లవ్ మౌళి ..సాంగ్ మంచి స్పందన రాబట్టుకుంది.. ఈ ప్రమోషనల్ కంటెంట్‌లో నవదీప్ డిఫరెంట్‌గా కన్పించటంతోపాటు ఈసినిమా నవదీప్2.0గా అభిమానులు వర్ణిస్తున్నారు.. తాజాగా ఈచిత్రం ఆడియో జూక్ బాక్స్‌ను మాస్ మహారాజా రవితేజ విడుదల చేసి యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ తెలిపారు.. హైదరాబాద్‌లో జరిగిన ఈ ఈవెంట్‌లో పాటలను వినూత్నంగా విడుదల చేశారు.. ఈసినిమాలోని పాటలను ఎవరైతే పాడారో, వారితోనే ఆ పాటను ఈ ఈవెంట్‌లో పాడించారు. వారిచేతులమీదుగానే విడుదల చేయించారు.. అనంతరం పాటలన్నీ కలిసి ఉన్న జూక్‌బాక్స్‌ను రవితేజ సోషల్‌మీడియా ద్వారా విడుదల చేశారు. నవదీప్ మాట్లాడుతూ, రవితేజగారి చేతులమీదుగా పాటలు విడుదల కావటం ఆనందంగా ఉందన్నారు.. నా ఆలోచన విధానానికి నేనుచేయాలనుకుంటున్న సినిమాలకు లవ్ మౌళి దగ్గరగా అన్పించిందన్నారు.. కార్యక్రమంలో నటీనటులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.



న్యూ ఫొటో షూట్
నభా నటేష్

# విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్టు 'కన్నప్ప'తో అవ్రామ్ మంచు ఎంట్రీ

డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్టుగా రాబోతున్న కన్నప్ప చిత్రం మీదున్న అంచనాలు గురించి అందరికీ తెలిసిందే.. న్యూజిలాండ్‌లో లాంగ్ షెడ్యూల్‌ను పూర్తిచేసుకుని ఇటీవల ఇండియాకు వచ్చింది టీం.. తాజాగా ఈచిత్రం నుంచి మరో అప్‌డేట్‌ను ఇచ్చారు.. ఇపుడు మంచు ఫ్యామిలీ నుంచి మూడోతరం కూడ కన్నప్పలో నటిస్తున్నారు. మోహన్‌బాబు వారసుడిగా విష్ణు మంచు రాగా, విష్ణు మంచు వారసత్వంగా అవ్రామ్ మంచు కన్నప్పతో ఎంట్రీ ఇవ్వబోతున్నాడు.



విష్ణు మంచు తన ఐదేళ్ల కుమారుడు అవ్రామ్ సినిమా రంగ ప్రవేశాన్ని అద్భుతమైన దృశ్యకావ్యమైన కన్నప్పతో మొదలుపెట్టారు. న్యూజిలాండ్‌లో సుందరమైన ప్రకృతి దృశ్యాల నడుమ 90 రోజులు నిర్విరామంగా షూటింగ్ చేసిన సంగతి తెలిసిందే. అవ్రామ్ పాత్రకు కన్నప్పలో ఎంతో ప్రాధాన్యత ఉందని తెలుస్తోంది.. తన కొడుకు ఇలా సినీ ఎంట్రా ఇస్తుండటంపై విష్ణు మంచు స్పందించారు.. ఈ కన్నప్ప సినిమాకు నా జీవితంలో ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. నా కొడుకు అవ్రామ్ కీలక పాత్రలో నటించటం చాలా గర్వకారణం. ఇది కేవలం ఒక చిత్రం మాత్రమే కాదు.. ఇది మా కుటుంబం యొక్క మూడు తరాల కలయికతో వస్తున్న అరుదైన చిత్రం అంటూ పేర్కొన్నారు.

# ఈతరాన్ని మెప్పించే 'శ్రీరంగనీతులు'

యువతరం భావోద్వేగాలతో సినిమాలోని పాత్రలతో తమను తాము ఐడెంట్‌ఫై చేసుకునే కథలతో, సహజగా సాగే మాటలు, మనసుకు హత్తుకునే సన్నివేశాలతో వచ్చే సినిమాలు చాలా అరుదుగా ఉంటాయి.. సరిగ్గా అలాంటి సినిమానే శ్రీరంగ నీతులు.. ఈచిత్రం టీజర్ చూసిన ప్రతి ఒక్కరికి తప్పకుండా ఇదే ఫీల్ కలుగుతుంది.. ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి ఆహ్లాదకరమై పాత్ర చెప్పే మాటలతో ప్రారంభమైన టీజర్ ఎంతో నాచరుల్‌గా అన్పించే సంభాషణలతో సన్నివేశాలతో ఆద్యంతం ఆకట్టుకునే విధంగా కొనసాగుతుంది.. విభిన్నమైన పాత్రలతో వైవిధ్యమైన సినిమాలతో సినిమాలు చేస్తూ తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సుహాస్, కార్తీక్ రత్నం, రుహాని శర్మ, విరాజ్ అశ్విన్, ముఖ్య తారలుగా రూపొందుతున్న ఈచిత్రానికి ప్రవీణ్‌కుమార్ దర్శకుడు.. రాధాని ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకటేశ్వరరావు బల్మూరి ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు. చిత్రీకరణ పూర్తిచేసు కుంది.. తాజాగా ఈచిత్రానికి సంబందించిన టీజర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా దర్శకుడు చిత్ర విశేషాలను తెలిపారు.. ఈతరం యువత వారి ఆలోచనలను, వారి ఎమోషన్స్ ఏవిధంగా ఉంటున్నాయి. అనేది ఈచిత్రంలో ఉండే పాత్రల ద్వారా చూస్తామన్నారు.. ఆసక్తికర కథ, కథనాలు ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తాయన్నారు.



# మురళీమోహన్‌చే 'రేవు' టీజర్

ఆధిపత్యం కోసం ఆశ పుట్టిన ప్రతిచోటా చిన్నదో పెద్దదో ఒక యుద్ధమైతే జరగాల్సిందే.. అలాంటి యుద్ధాలు నిత్యకృత్యంగా జరిగే జాలర్ల జీవిత నేపథ్యంలో రూపొందిన యాక్షన్ కల్ట్ ఫిలిం రేవు.. సముద్రంలోని మత్స్య సందప మీద అధిపత్యం కోసం జరిగే పోరాటాన్ని చాలా వాస్తవికంగా తెరకెక్కించిన యువ దర్శకుడు హరినాధ్ పులిచర్లను మనస్ఫూర్తిగా అభినందించారు ప్రముఖ నిర్మాత , సీనియర్ నటుడు మురళీమోహన్.. ఎఆర్‌ఫిలిం టీం , విజయ టాకీస్ సంయుక్త నిర్మాణంలో రూపొందిన రేవు చిత్రం పోస్టర్, టీజర్‌ను మురళీమోహన్ చేతులమీదుగా ఆవిష్కరించారు.. ఈసందర్భంగా యూనిట్‌ను అభినందించారు.. చేపల వేటయే జీవనోపాధి అయిన జాలర్ల జీవిత నేపథ్యంలో రూపొందిన చిత్రమన్నారు.. ఈచిత్రా న్ని చాలా రియలిస్టిక్‌గా తీశారన్నారు.. కొత్తవాళ్లందరూ చక్కగా నటించిన చిత్రమిదని అన్నారు.. చిన్న సినిమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.. యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు హరినాథ్ తదితరులు మాట్లాడారు. ఈచిత్రాన్ని ఫిబ్రవరి మొదటివారంలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈచిత్రంలో హీరోగా వంశీరాం, హీరోయిన్‌గా స్వాతి భీమ్‌రెడ్డి నటించారు.



# గోపీచంద్ 'భీమా' టీజర్

స్టార్ హీరో గోపీచంద్, యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా... మేకర్స్ టీజర్ విడుదల చేసి ప్రమోషన్స్‌ని కిక్‌స్టార్ట్‌చేశారు.. ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ హర్ష తెలుగు డెబ్యు చేస్తున్న ఈచిత్రాన్ని శ్రీసత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మాత కెకె రాధామోహన్ నిర్మిస్తున్నారు. యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత... అనే భగవద్గీత శ్లోకాల పవర్‌ఫుల్ వాయిస్ ఓవర్‌తో టీజర్ ప్రారంభం అవుతుంది... ఈ రాక్షసుల్ని వేటాడే బ్రహ్మ రాక్షసుడు వచ్చాడ్రా.. అని బ్యాక్‌గ్రౌండ్లఓ వాయిస్ విన్పిస్తుంది.. ఆ తర్వాత ఎద్దుపై కూర్చొని మ్యాసివ్, వైల్డ్ అవతార్‌లో



గోపీచంద్ పరిచయం అయ్యారు.. టీజర్ ఓపెనింగ్ ఆధ్మాత్మిక కంటెంట్‌తో మునులు, దుష్ట శక్తులు కన్పి స్తాయి. గోపీచంద్ పోలీసు అవతార్‌లో మాచోగా కన్పించారు.. ఖాకీలో పవర్ ప్యాక్డ్ లుక్‌లో గోపీచంద్‌ను చూడటం అభిమానులకు, మాస్‌కు పండగ.. టీజర్‌లో విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి.. హర్ష తన అద్భుతమైన టేకింగ్‌తో ఆకట్టుకున్నాడు.. ప్రియభవానీ శంకర్, మాళవిక శర్మ ఈసినిమాలో హీరోయిన్లుగా నటించారు..

# సత్యభామ: భారీ షెడ్యూల్ కంప్లీట్



స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్‌రోల్‌లో నటిస్తు_న్న చిత్రం సత్యభామ.. ఈచిత్రంలో కాజల్ పవర్ ఫుల్ పోలీసు ఆఫీసర్ పాత్రలో నటిస్తోంది.. సత్యభామ చిత్రానిన అవురమ్ ఆర్ట్స్ పతాకం పై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కపల్లి నిర్మిస్తున్నారు.. మేజర్ చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ, స్క్రీన్‌ప్లే అందించారు. సుమన్ చిక్కాల దర్శకత్వం వహిస్తున్నారు.. గత నవంబర్, డిసెంబర్‌లో శరవేగంగా షూటింగ్ జరుపు కుందీ సినిమా.. సత్యభామ సినిమాకు సంబంధించిన భారీ షెడ్యూల్‌ను కంప్లీట్ చేశారు. 35రోజులపాటు సాగిన ఈ షెడ్యూల్‌తో సినిమా చిత్రీక రణ 90 శాతం పూర్తయ్యింది. ఈ షెడ్యూల్‌లో హ్యూజ్ యాక్షన్ సీన్స్ చేసింది కాజల్... ఫైట్‌మాస్టర్ సుబ్బు ఆధ్వర్యంలో ఈ యాక్షన్ సీక్వెన్స్ లను తెరకెక్కించారు.. కాజల్ గతంలో ఎపుడూ కన్పించని యాక్షన్ మోడ్‌లో సత్యభామలో కన్పించబోతోంది.. కాజల్ ఎక్కువగా కాంప్రమైజ్ కాకుండా ఎంతో శ్రమించి ఈ యాక్షన్ సీక్వెన్సులను కంప్లీట్ చేశారు.. సినిమాలో ఈ పోరాట ఘట్టాలు ప్రత్యేక ఆకర్షణ అవుతాయని టీమ్ నమ్ముతోంది.. సత్యభామ బ్యాలెన్స్ షూటింగ్ కంప్లీట్ చేసి త్వరలోనే రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేయబోతున్నారు.

# శివ కందుకూరి 'భూతద్ధం భాస్కర్ నారాయణ'



శివ కందుకూరి హీరోగా భూతద్ధం భాస్కర్ నారాయణ సినిమా రూపొందింది.. స్నేహాల , శశిధర్, కార్తీక్ నిర్మించిన ఈసినిమాకు పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందిన ఈసినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు చాలా మంచి స్పందన వచ్చింది.. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో టీజర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచింది.. న్యూఏజ్ స్టార్ కంపోజర్ శ్రీచరణ్ పాకాల సంగీతం అందిం చారు. ఈచిత్రం నుంచి టైటిల్ సాంగ్‌ను విడుదల చేశారు.. శ్రీచరణ్ పాకాల స్వరపరిచి స్వయంగా పాడిన ఈ పాట చాలా క్యాచీగా ఉంది.. పురుషోత్తం రాజ్, సురేష్ బనిశెట్టి రాసిన లిరిక్స్ హీరో క్యారెక్టరైజేషన్‌ను ఆకట్టు కునేలా ప్రజెంట్ చేశాయి.. పాటలో విజువల్స్ చాలా ఎట్రాక్టివ్‌గా ఉన్నాయి.. ఫిబ్రవరిలో ఈచిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# ఫిబ్రవరిలో 'గేమ్ ఆన్'

గీతానంద్, నేహా సోలంకి జంటగా నటించిన చిత్రం గేమ్ ఆన్.. కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై దయానంద్ దర్శకత్వంలో రవి కస్తూరి నిర్మించారు..




ఈచిత్రం ఫిబ్రవరి 2న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈసందర్భంగా నిర్మాత రవి కస్తూరి మాట్లా డారు.. గేమ్ ఆన్ చిత్రం సెన్సార్ కార్యక్రమా లు పూర్తిచేసుకుందని తెలిపారు.. విడుదల చేసిన రెండు పాటలకు మంచి స్పందన వచ్చిందన్నారు.. త్వరలో మిగతా పాటలు, ట్రైలర్ రిలీజ్ చేసి సినిమాను ఫిబ్రవరి 2న విడుదల చేయనున్నట్టు తెలిపారు.. గీతానంద్ ఈచిత్రంతో హీరోగా నెక్స్ట్ లెవల్‌కు వెళ్తాడన్న నమ్మకం ఉందన్నా రు. అలాగే నేహా సోలంకి తన అందంతో పాటు అభినయంతో ఆకట్టుకుంటుందన్నారు. దర్శకుడు దయానంద్ కథ చెప్పిన దానికన్నా కూడ ఈచిత్రా న్ని అద్భుతంగా తెరకెక్కించారని అన్నారు.. సినిమా అవుట్‌పుట్ బాగా వచ్చిందన్నారు. న్యూఏజ్ కథతో ఈచిత్రం రాబోతోందని తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ, ఈచిత్రంలో పాత్రలన్నీ గ్రేషేడ్‌లో ఉంటాయన్నారు.. ప్రతి పాత్రకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. తన జీవితాన్ని చాలించుకునే ఓ వ్యక్తి రియల్ టైమ్ సైకలాజికల్ గేమ్‌లోకి ఎలా ప్రవేశించాడు.. గేమ్‌లోని టాస్క్‌ను ఎలా స్వీకరిం చాడు... అసలు ఆ గేమ్ ఎంచుకోవటానికి కారణం ఏంటి? ఈ గేమ్ ఎవరు ఆడిస్తున్నారు.. అనే అంశాలతో గేమ్ ఆన్ సినిమా తెరకెక్కిందని తెలిపారు.. యాక్షన్, రొమాన్స్, ఎమోషన్స్ ఆకట్టుకుంటాయన్నారు.

# నారా భువనేశ్వరి చేసిన పరామర్శలు అన్నీ బూటకమే!

## వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్



ఆముదాలవలస, జనవరి 4 ప్రభాతవార్త

ఆమదాలవలసల నియోజకవర్గ పరిధిలోని బూర్జ మండలం తోటవాడ, ఆముదాలవలస మండలం పాతనిమ్మ తొర్లాడ, దన్నానపేట గ్రామాల్లో చంద్రబాబును అరెస్ట్ చేయడంతో గుండె ఆగి చనిపోయారని చేసిన పరామర్శలు అన్నీ బూటకమని ఇక్కడ కూన రవికుమార్, అక్కడ చంద్రబాబు చేస్తున్న శవ రాజకీయంలో భాగమేనని వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలస జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ ఈ జిల్లాలో అందరూ చంద్రబాబు అరెస్టను సమర్ధించి ఆనందించినవారే తప్ప బాధ పడినవారు ఒక్కరూ లేరని ఎందుకంటే శ్రీకాకుళం జిల్లాకు చంద్రబాబు ద్రోహం చేశాడే తప్ప చేసిన మేలు ఇసుమంతైనా లేదని అలాంటిది చంద్రబాబు అరెస్టయినందుకు ఈ జిల్లాలో గుండె ఆగి చనిపోయేంత అవసరమేముంటుందన రవికుమార్ ప్రశ్నించారు. నిన్న భువనేశ్వరిని కూన రవికుమార్ దగ్గరుండి తీసుకెళ్లి పరామర్శ చేయించిన ముగ్గురు దీర్ఘకాలిక రోగాలతో వేర్వేరు కారణాలతో కాలం చేసిన వారని కావాలంటే ఆయా గ్రామాల్లోకి వెళ్లి గ్రామస్తులను విచారణ చేస్తే నిజం తెలుస్తుందని రవికుమార్ అన్నారు. ఇలాంటి శవ రాజకీయాలు చేయడం చంద్రబాబుకు అలాగే ఇక్కడ కూన రవికుమార్‌కు పరిపాటేనని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, చంద్రబాబు జిల్లాకు చేసిన అభివృద్ధి శూన్యమని, అభివృద్ధి చెప్పుకుని ఓటు అడగలేని పరిస్థితిలో తెలుగుదేశం పార్టీ నాయకులున్నారని అందుకే ఇటువంటి శవ రాజకీయాలు చేస్తున్నారని, ఎన్ని చేసినా కూన రవికుమార్ అవినీతిని ఆమదాలవలస నియోజకవర్గ ప్రజలు మర్చిపోరని, రానున్న ఎన్నికల్లో ప్రజలు ఛీత్కారం తప్పదని రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దానేటి రామ్మోహనరావు, సంపతిరావు ప్రతాప్‌కుమార్, అన్నెపు కృష్ణ, చింతాడ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్యలు పరిష్కారానికే రీసర్వే

ఆముదాలవలస, జనవరి 5 ప్రభాతవార్త



గ్రామాల్లో ఉన్న భూసమస్యలు పరిష్కరించి రైతులకు న్యాయం చేయడానికి భూములు రీసర్వే నిర్వహించడం జరుగుతుందని కట్యాచార్యులపేట సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అన్నారు. మండలంలోని కట్యాచార్యులపేట, వెదళ్లవలస గ్రామ రెవెన్యూ పరిధిలో శుక్రవారం సచివాలయ సబ్బందతో సమావేశం నిర్వహించారు. రైతులు తమ యొక్క భూములను రీసర్వే చేసే అధికారులతో తమ భూములను నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. ప్రభుత్వ భూములు, చెరువుల ఆక్రమణలు, రైతులు జిరాయితీ భూములన్నింటిని సర్వే చేయించుకోవడం మంచిదని అన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, జిపడిప గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వార్డు మెంబర్లు, ఉపాధిహామీ కూలీలు, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# ఒకేషనల్ విద్యార్థులకు ఓజేటి అత్యంత కీలకం

## జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి కోట ప్రకాశరావు



ఆమదాలవలస, జనవరి 5 ప్రభాతవార్త

వృత్తివిద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు క్షేత్రస్థాయిలో శిక్షణ (ఆన్ ద జాబ్ ట్రైనింగ్) ఎంతో ఉపయోగపడుతుందని శ్రీకాకుళం ఇంటర్మీడియెట్ విద్య జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి కోట ప్రకాశరావు అన్నారు. వృత్తి విద్య కోర్సుల అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ప్రతి ఏటా ఆన్ ద జాబ్ ట్రైనింగ్ నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నరసన్నపేట అకౌంటింగ్ అండ్ టాక్సేషన్ విద్యార్థులు శ్రీకాకుళంలో నిర్వహిస్తున్న ఒక రోజు ఓజేటీ కార్యక్రమాన్ని డీవీఈఓ పరిశీలించారు. ఆడిటర్ ఎన్.వి.నరసంహ ఆచార్యులు (రాజు) కార్యాలయంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రకాశరావు మాట్లాడారు. ఆడిటింగ్ ఆవశ్యకత ఓచర్ల పరిశీలన ఆడిటింగ్ వృత్తి మెలకువలు, అకౌంటింగ్ పుస్తకాల నిర్వహణ తదితర అంశాలపై ఆడిటర్ నరసింహాచార్యులు విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ వావిలపల్లి నారాయణస్వామి సూచనల మేరకు శ్రీకాకుళంలో విద్యార్థులకు ఓజేటి నిర్వహించామని అధ్యాపకులు దుగ్గివలస రాంప్రసాద్, కొర్రాయి రవి తెలిపారు.

# దిగువస్థాయి కార్యాచరణ ప్రణాళికపై శిక్షణా కార్యక్రమం

కొత్తూరు, జనవరి 5 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా అడిషనల్ డిపిఎం ధనుంజయరావు, ఆచార్యరంగ యూనివర్శిటీ బోర్డు మెంబర్ దేవుళ్ల ఆధ్వర్యంలో శుక్రవారం బాటమ్ లెవల్ యాక్షన్‌ప్లాన్ పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు అమలై ఏడు సంవత్సరాలు అయ్యిందని, అయితే అందరూ రైతులు కూడా ప్రకృతి వ్యవసాయం ఎందుకు చేయలేకపోతున్నారు. చేయలేకపోవడానికి గల కారణాలు ఏమిటనే అంశాల గూర్చి చర్చించడమైనది. అలాగే చిరుధాన్యాల పంటలపై దృష్టి ఎక్కువ పెట్టాలని అందులో అంతర పంటలు కనీసం 10 రకాలు తగ్గకుండా వేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో చిరుధాన్యాల పంటలపై ఆసక్తి చూపుతున్నారని సూర్యనారాయణ చెప్పడం జరిగింది. గులిరాగిలో అంతర పంటలు చాలా బాగుందని, అలాగే ఎటిఎం మోడల్ కూడా బాగానే ఉందని సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి దేవుళ్ళ, అడిషనల్ డిపిఎం ధనుంజయరావు, ఎన్ఎఫ్ఎఎస్ గోవిందరెడ్డి, శివాజీ, ముసలయ్య, సూర్యనారాయణ, చిన్నమ్ముడు, హేమంత్, గులిరాగి ఈసిఆర్‌పి, వెలుగు అసోసియేషన్ ప్రతినిధి శ్రీనివాస్, రైతులు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హాజరు కావడం జరిగింది.

# అంగన్వాడీల సమ్మెపై అధికార యంత్రాంగం తప్పుడు ప్రచారం మానుకోవాలి



కొత్తూరు, జనవరి 5 ప్రభాతవార్త

అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేయకుండా అంగన్వాడీలు సమ్మెపై అధికార యంత్రాంగం తప్పుడు ప్రచారం మానుకోవాలని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు యూనియన్ కొత్తూరు ప్రాజెక్టు కమిటీ నాయకులు కె.లక్ష్మి, ఎస్.ధనలక్ష్మి, కె.వి.రె వామలత, జలజాక్షి, బోడమ్మ, సుదీష్ణలు శుక్రవారం అన్నారు. 25వ రోజు సమ్మె కొత్తూరు మండల కేంద్రంలో జరుగుతున్న సమ్మెను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్వాడీ వర్కర్లు కనీస వేతనాలు పెంచాలని లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల, ప్రమీల, ఉత్తర, భార్గవి, లక్ష్మి, అరుణ, మధురవేణి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వెళ్లి పింఛను అందజేసిన సర్పంచ్

కోటబొమ్మాళి, జనవరి 5 ప్రభాతవార్త



అనారోగ్యంతో బాధపడుతున్న కోటబొమ్మాళికి చెందిన ఇరువురికి మేజర్ పంచాయతీ సర్పంచ్ కాళ్ల సంజీవరావు శ్రీకాకుళం వెళ్లి శుక్రవారం 3వేల రూపాయలు అందజేశారు. ఈ మేరకు జామి సుబుద్ది, సకలాభక్తుల కృష్ణారావుకు పింఛన్లు అందజేసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పంచాయతీ పరిధిలోని పలువురికి పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పలువురు వైసీపీ కార్యకర్తలు కూడా ఉన్నారు.

# హోంజరాం గ్రామంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం



సంతకవిటి, జనవరి 5 ప్రభాతవార్త

మండలంలో హోంజరాం గ్రామంలో శుక్రవారం ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా వైస్ చైర్మన్ జగన్మోహనరావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. కంటి పరీక్షలు, బీపీ, షుగర్, జ్వరాలకు సంబంధించిన వైద్యులు రావడం జరిగింది. వారికి పరీక్ష చేసి మందులు ఇచ్చారు. మొత్తం 408 మంది ఓపీలు చూడడం జరిగింది. చుట్టుప్రక్కల గ్రామస్తులు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమం వల్ల దూర ప్రాంతాల్లో ఉండే వాళ్లకి బాగా ఉపయోగపడుతుందని గ్రామస్తులు చెప్పడం జరిగింది.

# విశాఖ ఏ కాలనీలో శ్రీరాముని అక్షింతలు వితరణ

శ్రీకాకుళం, జనవరి 5 ప్రభాతవార్త



అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రతిష్ట సందర్భంగా అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను శ్రీకాకుళంలోని విశాఖ ఏ కాలనీ భక్తులకు వితరణ చేశారు. ప్రతి ఇంటికి అక్షింతలు పంపిణీ చేస్తామని శ్రీలక్ష్మి గణపతి ఆలయ అర్చకులు బాల మురళీశర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి గణపతి ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష పేద ప్రజలకు ఆరోగ్య రక్ష

## ఎంపీపీ మేరుగు రాజేశ్వరి



సంతబొమ్మాళి, జనవరి 5 ప్రభాతవార్త

పేద ప్రజల ఆరోగ్యం కోసం పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ఒక వరం వంటిదని ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అన్నారు. మండలంలోని ఉమిలాడ సచివాలయం పరిధిలో సర్పంచ్ కెల్లి లక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల పెన్నిధి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని వారికి కావల్సిన అన్ని అవసరాలు స్వయంగా తీర్చుతున్నారన్నారు. గ్రామీణస్థాయిలో విలేజ్ క్లీనిక్ సెంటర్స్‌ని ఏర్పాటు చేసి ఫ్యామిలీ డాక్టర్ సదుపాయాన్ని తీసుకొచ్చి ప్రతి గడపగడపకు వైద్యాన్ని అందించిన ఘనత జగనన్నదని కొనియాడారు. బోరుభద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి పావని ఆధ్వర్యంలో డాక్టర్ దేవి వనిత, డాక్టర్ సూర్యకుమారి, డాక్టర్ రచనలు 220 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపీడీఓ, ఉమాసుందరికి వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్), ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు, ఎస్.బి.కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి ఉప్పాడ లోకనాథం, ఎంపీడీఓ జి.ఉమాసుందరి, పైల కృష్ణారావు, వైద్యాధికారులు, సచివాలయం సిబ్బంది, పిహెచ్‌సి వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

# బెంచీలు వితరణ

సంతబొమ్మాళి, జనవరి 5 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీ రెడ్డిక మరువాడ గ్రామానికి సామాజికవేత్త సూరాడ దాసురాజు 25వేల రూపాయలు సొంత సొమ్ముతో ఏడు బెంచీలను వితరణగా అందజేశారు. ఈ మేరకు శుక్రవారం సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి, వైస్ సర్పంచ్ సుగ్గు సీతయ్యరెడ్డి, వార్డు మెంబర్ వసంతకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో బెంచీలను అందజేశారు. ఈ సందర్భంగా దాసురాజు మాట్లాడుతూ గ్రామస్తులు కూర్చుని సేద తీరేందుకు వెసులుబాటుగా గ్రామంలో పలు చోట్ల అలాగే ఆలయం ఆవరణలో వీటిని అమర్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు దాసురాజుకు అభినందనలు తెలియజేశారు.

# రహదారి సౌకర్యం లేక గిరిజనులకు తప్పని రేషన్ సరుకుల తిప్పలు



కొత్తూరు, జనవరి 5 ప్రభాతవార్త

కొత్తూరు మండలం గొట్టిపల్లి పంచాయతీ పరిధిలో గల కొండపై నున్న ఆదివాసీ గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించి ఆదివాసులకు నెలవారిచ్చే రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకుడు ఎన్.అప్పన్న మాట్లాడుతూ గత నాలున్నరేళ్లు నుంచి ప్రాంత రోడ్డు సమస్య అస్పష్టంగానే ఉన్నది. మధ్యమధ్యలో సిసి రహదారులు వేయడం కారణంగా వేసిన ఆ కాస్తా రోడ్డు కూడా పూర్తిగా పాడైపోయిన పరిస్థితి ఉందని దాని కారణంగా ప్రయాణీకులకు రోజు ప్రమాదాలుగా మారుతున్నాయి. అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు కూడా ప్రధానమైన ఈ రోడ్లే ప్రయాణానికి ఇబ్బందికంగా, ఆటంకంగాను ఉంటున్నాయన్నారు. గిరిజనుల ప్రాణాలు పోయినప్పటికీ పట్టించుకున్న పరిస్థితి లేదు. కావున తక్షణమే ఈ గిరి గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించి రేషన్ సరుకులు గిరిజనులకు సక్రమంగా అందే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ, గిరిజనులు సవర శ్రీను, సవర బుడ్డడు, సవర రాజమ్మి, సవర చిన్నరాజమ్మి, సవర జోయంతి, సవర రాజమ్మ, సవర పార్వతి, సవర ముఖలింగం, ఆదివాసీ పాల్గొన్నారు.

# డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్ ప్రారంభం

టెక్కలి, జనవరి 5 ప్రభాతవార్త

జీ తెలుగు ప్రతిష్టాత్మక కార్యక్రమం డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్‌తో ముందుకు వస్తుందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈసారి తెలుగు రాష్ట్రాల్లోని పిల్లలతోపాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన పిల్లలకు అవకాశం కల్పిస్తుందని చిన్న పిల్లల్లో నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించిందన్నారు. ఇప్పటికే విజయవంతంగా 6 సీజన్‌లను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్‌తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతుంది. జీ తెలుగు పాపులర్ షో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్‌తో మునుపెన్నడూ లేని విధంగా బిగ్ స్టేజ్‌పై మెరిసే ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు వితరణ

రేగిడి, జనవరి 5 ప్రభాతవార్త



అయోధ్యలోని శ్రీరామ మందిరం ప్రతిష్ట సందర్భంగా అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను బూరాడ గ్రామంలో కొర్లవలస శ్రీఎండల మల్లికార్జునస్వామి దేవాలయ వ్యవస్థాపకులు శివస్వామి ఆధ్వర్యంలో భక్తులకు వితరణ చేశారు. రేగిడి మండలంలో ప్రతి గ్రామంలో ఈ అక్షింతలు పంపిణీ చేస్తామని శివస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండల మల్లికార్జునస్వామి దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు శివస్వామితో పాటు సమరసత సేవ ఫౌండేషన్ మండల కన్వీనర్ రాజన్న, జాడ సంతోష్‌శర్మ, శీర కాశిబాబు, శీర సాయి, సిరిపురంపు సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే రోజుల్లో ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మొద్దు!



రేగిడి, జనవరి 5 ప్రభాతవార్త

మండలం అంబకండి గ్రామంలో వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు విజయనగరం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్ పాలవలస విక్రాంత్, రాజాం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వైఎస్సార్ పెన్షన్ కానుక లబ్ధిదారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానిక పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా అవ్వ తాతలకు, వితంతువులకు, వికలాంగులకు 3వేల రూపాయలు అత్యధిక పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఈ ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని అన్నారు. పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సిఎం జగన్ చేయేత అందిస్తున్నారని రాబోయే రోజుల్లో ప్రతిపక్ష నాయకులు మోసపు మాయమాటలతో ప్రజల్లో మళ్లీ మోసం చేసేందుకు వస్తారని ప్రజలందరూ జాగ్రత్త వహించి వారిని తరిమి కొట్టాలని పిలుపునచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిరిపురం జగన్మోహనరావు, జిల్లా వ్యవసాయ మండలి అధ్యక్షులు గేదెల వెంకటేశ్వరరావు, డిఆర్‌డిఎ పీడీ కళ్యాణ్ చక్రవర్తి, జెడ్పీటీసీ వైస్ ఎంపీపీలు, స్థానిక సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల పరిధిలోని గల వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, సోషల్ మీడియా కన్వీనర్లు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిపై కేసు నమోదు

రేగిడి, జనవరి 5 ప్రభాతవార్త



మండలం పుర్లి గ్రామ శివారులో గ్రామ ఓ వ్యక్తి వద్ద అక్రమంగా తరలిస్తున్న 25 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని స్థానిక ఎస్సై ఈ.శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకర్లకు వివరాలు తెలుపుతూ పుర్లి గ్రామ సమీపంలో వాహన తనిఖీలు చేపట్టడం జరిగిందని ఆ సమయంలో ఓ వ్యక్తి అక్రమంగా 25 మద్యం బాటిళ్లు తరలిస్తూ ఉండగా పట్టుబడ్డాడని అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని రాజాం కోర్టుకు రిమాండ్ నిమిత్తం తరలించడం జరిగిందని తెలిపారు. ఎస్సై శ్రీనివాస్‌తో పాటు కానిస్టేబుల్ శివ, సుధీర్‌లు ఉన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# మాట తప్పని వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

కోటబొమ్మాళి, జనవరి 5 ప్రభాతవార్త



ఇచ్చిన మాటను తప్పని వ్యకి ్త ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని మండలం శ్రీజగన్నాధపురం పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి మరియు వైసిపి మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు అన్నారు. శుక్రవారం సచివాలయం పరిధిలో వైఎస్సార్ పింఛను కానుక కార్యక్రమంలో భాగంగా పలువురుకున నూతన పింఛన్లు 3వేల రూపాయలకు పెరిగిన పింఛనను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో భాగంగా ఆనాడు జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట తూచా తప్పకుండా నెరవేర్చారన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి చింగూరు కళ్యాణి వాసు, సచివాలయ సిబ్బంది, పింఛనుదారులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# ప్రజల ఆరోగ్యానికి శ్రీరామరక్ష జగనన్న ఆరోగ్య సురక్ష

కోటబొమ్మాళి, జనవరి 5 ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని టెక్కలి నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి అన్నారు. మండలం కస్తూరిపాడు సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అయిదు అంచెలలో జరిగే ఈ కుటుంబ వైద్య కార్యక్రమం ద్వారా దీర్ఘకాలిక రోగాలు, గర్భిణీలు, బాలింతలు, నవజాతి శిశువులు, పిల్లలు, యువత ఇలా ప్రతి ఒక్కరి ఆరోగ్య సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేలా జగనన్న ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. మొత్తం 234 మందికి వైద్యులు వివిధ పరీక్షలు జరిపి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి బి.రామారావు, దుప్పలపాడు సర్పంచ్ ప్రతినిధి గురువెల్లి కేశవరావు, స్థానిక సర్పంచ్ గురువెల్లి గోవింద, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, మండల యూత్ అధ్యక్షులు తర్ర కామినాయుడు, ఎంపీటీసీ ప్రతినిధి సింగూరు కళ్యాణి వాసు, పంచాయతీ కార్యదర్శి ఎన్ఎన్.చైతన్య, వైద్య ఆరోగ్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు.

# సంతపాటను దక్కించుకున్న రొంగలి

కోటబొమ్మాళి, జనవరి 5 ప్రభాతవార్త



జిల్లాలోనే అతిపెద్ద మండలంలోని నారాయణవలస గురువారపు సంత వేలంపాటను దేవరాపల్లికి చెందిన రొంగలి సింహాచలం 68లక్షల 50వేల రూపాయలకు దక్కించుకున్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన బహిరంగ వేలంపాటలో తన సమీప పాటదారు తర్ర రమణ 68లక్షల 40వేల రూపాయల వరకు పాట పాడారు. ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్ ఆధ్వర్యంలో ఈ వేలంపాట నిర్వహించారు. అనంతరం పాటదారుకు నియమ నిబంధనలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఎస్.రాజేశ్వరి, జూనియర్ అసిస్టెంట్ షన్ముఖరావు, సచివాలయ కార్యదర్శి తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# అభివృద్ధి పథంలో నడిపించేందుకు సూచనలు

కోటబొమ్మాళి, జనవరి 5 ప్రభాతవార్త



మండలంలోని చిన్నహరిశ్చంద్రపురం ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈఓ 1 సంపతిరావు అప్పలరాజు, ఎంఈఓ 2 ఎల్.వి.ప్రతాప్‌లు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇంకా పాఠశాలను మరింత అభివృద్ధిపథంలో నడిపించేందుకు ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు చేశారు. అంతకు ముందు విద్యార్థుల సామర్థ్యాలు, మధ్యాహ్న భోజన పథకానికి, మరుగుదొడ్లు, పాఠశాల ఆవరణ పరిశుభ్రత, రికార్డులు, ఉపాధ్యాయుల దినచర్య పుస్తకాలను, లెసన్‌ప్లాన్‌లను, టిఎల్‌ఎంలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# 7న అలుదులో వివిధ పోటీలు

సారవకోట, జనవరి 5 ప్రభాతవార్త

స్వామి వివేకానంద జయంతి మరియు జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా శ్రీవిజయాంబక యువజన సంఘం అలుదు వారి ఆధ్వర్యంలో రుద్రపంక్తి విజయకుమార్ జ్ఞాపకర్థాం ఈ నెల 7వ తేదీన అలుదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వివిధ పోటీలు నిర్వహించడం జరుగుతుందని శ్రీవిజయాంబిక యువజన సంఘం అధ్యక్షుడు చల్ల ఆనందరావు ఒక ప్రకటనలో తెలిపారు. 7వ తేదీన 8, 9, 10 తరగతి విద్యార్థిని విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించబడుతుందని ఈ టెస్ట్‌లో సైన్స్, గణితం, సోషల్, జనరల్ నాలెడ్జి సబ్జెక్టులపై వంద మార్కులకు టెస్ట్ ఉంటుందని అన్నారు. ఉదయం 10.30కు వ్యాసరచన పోటీలు జూనియర్ విభాగంనకు విద్యార్థులపై మొబైల్ ఫోన్ ప్రభావం, సీనియర్ విభాగంనకు సమాజాభివృద్ధిలో యువజన సంఘాల పాత్ర ఉంటుందని అన్నారు. పై పోటీల్లో పాల్గొనదల్చిన వారు ఈ నెల 6వ తేదీ సాయంత్రం ఐదు గంటల్లోపు వారి వారి పేర్లను నమోదు చేసుకోవల్సిందిగా ఆయన కోరారు. పై పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల ప్రధానం ఈ నెల 12వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రముఖుల చేతుల మీదుగా జరుగుతుందని ఆయన తెలిపారు.

# జనసంక్షేమమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం : రెడ్డి శాంతి

హిరమండలం, జనవరి 5 ప్రభాతవార్త



జన సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 2750 నుంచి 3వేల రూపాయలకు పెంచిన పింఛన్లు ఎమ్మెల్యే రెడ్డి శాంతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క అవ్వతాతకు పింఛను ధైర్యాన్ని ఇస్తుందని, ఒక్క రూపాయి లంచం లేకుండా అర్హతే ప్రామాణికంగా ఏ ఒక్క అధికారి వద్ద గాని, ఏ ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు వద్ద గాని మాకు పింఛను ఇప్పించండి మహాప్రభో అని చేయి చాపకుండా సీఎం జగనన్న పింఛను ప్రతి ఏడాది 250 రూపాయలు పెంచుతూ నేరుగా అర్హులైన మీకు అందిస్తున్నారని పింఛనుదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ ఎ.వి.సురేష్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు మీసాల రామకృష్ణ, సర్పంచ్ డి.సుందరమ్మ, ఈఓ నర్సింగరావు, ఈఓపిఆర్‌డి పి.నాగమణి, ఎఎంసి చైర్మన్ ప్రతినిధి సారిపల్లి హరి, ఎంఈఓ టి.షన్ముఖరావు, కెజిబివి ఎస్.ఓ కృష్ణవేణి, సర్పంచ్‌లు వి.చిరంజీవి, చిన్నయ , తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపురం సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం

సారవకోట, జనవరి 5 ప్రభాతవార్త

రామకృష్ణాపురం సచివాలయం పరిధిలో రామకృష్ణాపురం, మదనాపురం గ్రామాల్లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ మాజీ ఉప ముఖ్యమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాసు, పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

6-1Pg10:Layout 1 1/1/02 5:54 AM Page 1





## సఫారీ సిరీస్‌లో బుమ్రా అరుదైన ఘనత

**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో అద్భుత బౌలింగ్‌లోరాణించిన బుమ్రా అరుదైన ఘనత సాధించాడు. రోజున్నరలోనే రెండో టెస్టు ముగియడంపై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటరన్సన్ ఆసకినతకరంగా మాట్లాడాడు. రంజీల్లోకి అడుగుపెట్టిన అతిపిన్న వయసైఉ్కడిగా బీహార్‌కుర్రాడు రికార్డు సాధించాడు. ఒకే మైదానంలో అత్యధిక వికెట్లు తీసిన రెండో పర్యాటక బౌలర్‌గా బుమ్రానిలిచాడు. ఈక్రమంలో ప్రముఖ స్పిన్నర్ షేన్ వార్న్‌ను అధిగమించాడు. అందరికంటే ఎకునకవగా ఇంగ్లండ్ మాజీ బౌలర్ కొలిన్ 25 వికెట్లు తీయగా బుమ్రా 18 వికెట్లతో రెండోస్థానంలో ఉన్నాడు. షేన్‌వార్న్ 17 వికెట్లు తీసాడు. దక్షిణాఫ్రికాలో అత్యధిక సార్లు ఐదు వికెట్లకంటే ఎక్కువ తీసిన భారత బౌలర్ల జాబితాలో జవగళ్ శ్రీనాథ్ సరసన నిలిచాడు. దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా (సేన) దేశాల్లో ఐదు వికెట్ల ప్రదర్శనలను బుమ్రా ఆరుసార్లుచేసాడు. ఈ జాబితాలో కపిల్‌దేవ్ ఏడు వికెట్లతో ముందున్నాడు.

# టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌లో భారత్ టాప్

## ఐసిసి టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మాత్రం సెకండ్



**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌డ్రాచేసుకున్న భారత్‌ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పట్టికలో అగ్రస్థానానికి చేరింది. కానీ ఐసిసి టెస్టు ర్యాంకింగ్స్‌లో మాత్రం రెండోస్థానానికే పరిమితం అయింది. ఈ సిరీస్‌కుముందువరకూ ఆసీస్‌తో కలిసి భారత్ సంయుక్తంగడా 118 పాయింట్లతో ఉంది. తొలి టెస్టులో ఓడిపోవడం రెండోమ్యాచ్‌లో టీమిండియా గెలవడంతో సిరీస్ 1-1తో సమం అయింది. మరోవైపు ఆస్ట్రేలియా మాత్రం పాకిస్థాన్‌పై మూడు టెస్టుల సిరీస్‌లో ఇప్పటికే 2-0 ఆధిక్యంలో కొనసాగుతోంది.

ఆ సిరీస్‌ను దకినకంచుకోవడంతో ఐసిసి ర్యాంకింగ్స్‌లోను ఆసీస్ 118 పాయింట్లతో అగ్రస్థానానికి చేరింది. టీమిండియా 117 పాయింట్లతోరెండో ప్లేస్‌లోనే ఉంది. అంతకుముందు విడుదలయిన ప్లేయర్ల ర్యాంకుల్లో విరాట్‌కోహ్లీ తొమినమదో ర్యాంక్‌లో ఉన్నాడు. రెండేళ్ల తర్వాత టాప్ పదిలోకి వచ్చాడు. జనవరి 25నుంచి ఇంగ్లండ్‌లో ఐదు టెస్టుల సిరీస్‌ప్రారంభం కానుంది. ఆ సిరీస్‌ను టీమిండియా సొంతంచేసుకుంటే మళ్లీ అగ్రస్థానంలోకి దూసుకురావడం కష్టమేమీ కాదు. గత ఏడాది వన్డే క్రికెటర్ల నామినేషన్‌పరంగా ముగ్గురుభారత ఆటగాళ్లు ఉన్నారు. వరల్డ్‌కప్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచిన విరాట్‌కోహ్లీ, అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ మహనమద్ షమీతోపాటు వన్డేల్లో డబుల్‌సెంచరీచేసిన శుభ్‌మన్‌గిల్ ఉన్నాడు. వీరితోపాటు న్యూజిలాండ్‌క్రికెటర్ డారిల్‌మిచెల్ నామినేషన్‌లో చోటుసంపాదించాడు. మహిళల విభాగంలో ఆసీస్‌కు చెందిన ఇద్దరు ఇంగ్లండ్ న్యూజిలాండ్ జట్లనుంచి చెరొకరు నామినేషన్ సాధించారు.




## అఫ్ఘాన్ సిరీస్‌తో మళ్లీ కోహ్లీ, రోహిత్ జోడీ!

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో సిరీస్ తర్వాత కోహ్లీ, విరాట్‌లకు మరో కొత్తబాధ్యతలు వస్తున్నాయి. భారత్ ఆఫ్ఘనిస్తాన్‌లమధ్య మూడు టి20ల సిరీస్ జరుగనున్నది. జనవరి 11న మొహాలి వేదికగా తొలిమ్యాచ్, 14న ఇండోర్‌లో రెండో టి20 మ్యాచ్‌జరుగుతుంది. చివరిమ్యాచ్ బెంగళూరు వేదికగా జరుగుతుంది. ఆఫ్ఘన్ సిరీస్‌కు బుమ్రా,సిరాజ్‌కు విశ్రాంతినివ్వాలని సెలక్టర్లు భావిస్తున్నారు. ఈనెల 25నుంచి ఇంగ్లండ్‌తోఐదు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుండటంతో ఈ స్టార్‌ప్లేసర్లపై పనిభారం తగ్గిస్తున్నారు. జట్టుకు గాయంతో దూరం అయిన పాండ్య, సూర్యకుమార్‌యాదవ్‌లకు కూడా విశ్రాంతినిస్తున్నారు.

అందుకే ఈసిరీస్‌కు మరోసారి యువప్లేయర్లకు ఛాన్స్ వస్తుంది. అయితే ఆఫ్ఘన్ సిరీస్‌లో విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మలు ఆడతారని అంచనా. ఇదనదరూ భారత్ తరపున పొట్టిఫార్మాట్‌కు దూరం అయి 14 నెలలు దాటింది. చివరిగా 2022లో జరిగిన టి20 ప్రపంచకప్‌లో సెమీఫైనల్స్ ఆడారు. ఆ తర్వాత టి20 ఫార్మాట్‌కుదూరం అయ్యారు. అందువల్లనే మరికొన్ని నెలల్లో టి20 ప్రపంచకప్ జరగనున్నందున స్టార్‌క్రికెటర్ల జోడీని మళ్లీ జట్టులోకి తీసుకువస్తోంది. అందుకే ఆఫ్ఘన్‌స ఇరీస్‌కు ముందు ఎంపికచేస్తోంది.

## ఆర్కా కంపెనీ భాగస్వాములపై

# ధోనీ చీటింగ్ కేసు



**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ మరోసారి వార్తల్లోకి వచ్చారు. క్రికెట్ అకాడమీ విషయంలో ధోనీ భాగస్వామిగా ఉన్న ఒక కంపెనీ ఆయన్ను 15కోట్లమేర మోసగించిం ది. దీనితో ఆ భాగస్వామ్యంనుంచి వైదొలిగిన ఆయన వారిపై క్రిమినల్‌కేసు పెట్టారు. ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అకాడమీలు ఏర్పాటుచేసేందుకు ఆర్కా స్పోర్ట్స్ అండ్‌మేనేజ్‌మెంట్ లిమిటెడ్‌సంస్థ 2017లో ధోనీతో ఒప్పందంచేసుకుంది. దీనిప్రకారం ఆర్కాస్పోర్ట్స్ ఫ్రాంచైజీ ఫీజులు, లాభాల్లో వాటానుక్రికెటర్‌కు చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఒప్పందం షరతులను పాటించడంలో కంపెనీ విఫలం అయింది. దీనిపై ఆర్కా స్పోర్ట్స్‌కు చెందిన మిహిర్ దివాకర్ సౌమ్య విశ్వాస్‌తో చర్చించినా ఫలితం లేకపోవడంతో ఆ ఒప్పందంనుంచి ధోనీ వైదొలిగారు. 2021 ఆగస్టు 15న ఆర్కాస్పోర్ట్స్‌కు ఇచ్చిన అథారిటీ లెటర్‌ను ఆయన రద్దుచేసుకున్నారు. తర్వాత పలు సార్లు లీగల్‌:నోటీసులు పంపించారు. అయినప్పటికీ అటువైపునుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ధోనీ తాజాగా కోర్టును ఆశ్రయించారు. మిహిర్, దివాకర్, సౌమ్య విశ్వాస్‌పై రాంచీ కోర్టులోక్రిమిల్‌కేసులు దాఖలుచేసినట్లు ఆయన తరపున ఆ్యయవాది వెల్లడించారు ఒప్పందాన్ని ఉల్లంఘించి ఆర్కాస్పోర్ట్స్ చేసిన మోసం కారణంగా ధోనీకి 15 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు తెలిపారు. దీనితో వారిద్దరిపై క్రిమినల్‌కేసు నమోదయింది. ధోనీ క్రికెట్ అకాడమీ పేరుతో ఆర్కాస్పోర్ట్స్ దేశంలోప లు చోట్ల అకాడమీలు ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇకదుబాయ్‌లో నూతన సంవత్సర వేడుకలు చేసుకున్న ధోనీ ఇటీవలే స్వదేశానికి తిరిగొచ్చారు. ఈ ఏడాదిజరగబోయే ఐపిఎల్‌కోసం సిద్ధం అవుతున్నారు.

## కొత్త ఐపిఎల్‌కు శక్తివంతమైన

# ముంబయి ఇండియన్స్ టీమ్



**ముంబయి:** వేలం తర్వాత ఐపిఎల్ 2024 కోసం ముంబయి ఇండియన్స్ స్మార్ట్‌గా తయారయింది. అందుబాటులోని బడ్జెట్‌ప్రకారం కావాల్సిన వారిని మాత్రమే కొనుగోలుచేసింది. ఈమినీ వేలంలో ముంబయి ఇండియన్స్ 17.75 కోట్ల పర్స్‌మనీతో బరిలోకి దిగింది. తక్కువ సొమ్ములే ఉన్నా ఎనిమిది మంది కత్తిలాంటి ఆటగాళ్లను కొనుగోలుచేసింది. వీరిలో నలుగురుఓవర్సీస్ ఆటగాళ్లు ఉండగా మరో నలుగురు స్వదేశీ ప్లేయర్లు ఉన్నారు. జోఫ్రా ఆర్చర్‌కు బదులుగా దక్షిణాఫ్రికానుంచి గెరాల్డ్ కోయిట్జీని కొనుగోలుచేస్తే మరో ఓవర్సీస్ పేసర్‌స్లాట్‌ను భర్తీ చేసేందుకు జూనియర్ మలింగగా గుర్తింపుపొందిన శ్రీలంక బైలర్ నువాన్‌తుషార్‌ను సాధించింది. స్పిన్ ఆల్‌రౌండర్‌గా ఆఫ్ఘన్ స్పిన్నర్ మహనమద్‌నబీనీ తీసుకుంది. మొత్తం ఆటగాళ్లు ఇపుడు జట్టుపరంగా 25 మందివరకూ ఉన్నారు. ఇంకా జట్టుపర్స్‌లో 1.05 కోట్లు ఉన్నాయి. వేలానికి ముందే గుజరాత్ టైటాన్స్‌కెప్టెన్ హార్థిక్ పాండ్యాను ట్రేడింగ్‌లో సాధించింది. వెస్టిండీస్ స్టార్ ఆల్‌రౌండర్ రొమారియో షెపర్డ్‌ను ఎల్‌ఎస్జీనుంచి ట్రేడింగ్‌చేసింది. 50 లక్షలకనీసధరకే కొనుగోలుచేసింది. ఇక ముంబయి ఇండియన్స్ పూర్తిజట్టులో కోయిట్జీ, దిల్షాన్ మధుషంక, శ్రేయస్ గోపాల్, నువాన్ తుషార్, నమాన్‌ధిర్,అన్షుల్ కంబోజ్, మహ్మద్ నబీ, శివాలిక్‌శర్మ, రోహిత్‌శర్మ డెవాల్డ్ బ్రెవిస్ సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, తిలక్‌వర్మ, టీమ్‌డేవిడ్ విష్ణువినోద్, అర్జున్ టెండూల్కర్ శామ్స్‌ములాని నేహాల్ వధేరా, జస్‌ప్రీత్‌బుమ్రా, కుమార్ కారినతకేయ, పియూష్ చావ్లా, ఆకాశ్‌మధ్వాల్, జాసన్ బ్రెహండార్ఫ్, రొమారియో షెపర్డ్ హార్థిక్ పాండ్యాలు ఉన్నారు.

# ప్రగతిపథంలోకి భారత్: ఐక్యరాజ్యసమితి నివేదిక

**న్యూఢిల్లీ, జనవరి 5:** ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ కొనసాగుతోందని ఐక్యరాజ్యసమితి నివేదిక తెలిపింది. 2024లో భారత వృద్ధిరేటును 6.2 శాతంగా అంచనా వేసింది. ఈ మేరకు 'ప్రపంచ ఆర్థిక పరిస్థితి, అవకాశాలు 2024' పేరిట ఐక్యరాజ్య సమితిలోని 'ఆర్థిక, సామాజిక వ్యవహారాల విభాగం' శుక్రవారం నివేదిక విడుదల చేసింది. భారత వృద్ధిరేటు 2024లో 6.2 శాతానికి చేరుకుంటుందని అంచనా వేసినా, 2023 అంచనా అయిన 6.3శాతంతో పోలిస్తే ఇది తక్కువ. ఈ యేడాది వృద్ధికి బలమైన దేశీయ గిరాకీ, తయారీ, సేవల రంగాల నుంచి మద్దతు లభిస్తుంది. చైనాలో ప్రభుత్వ మౌలిక సదుపాయాల పెట్టుబడులు ప్రైవేట్ పెట్టుబడుల కొరతను పాక్షికంగా భర్తీ చేస్తున్నాయి. అయినప్పటికీ, స్థిరాస్తి రంగంలోని సవాళ్ల వల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థలో ఎదురుగాలులు వీస్తున్నాయి. అందుకు భిన్నంగా భారత్‌లో ప్రభుత్వ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, బహుళజాతి కంపెనీల పెట్టుబడుల్లో గణనీయ వృద్ధి నమోదైంది.




ఆర్థిక కార్యకలాపాల తీరును తెలియచేసే మ్యానుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్‌ఇండెక్స్ (పిఎంఐ)' 2023 మూడో త్రైమాసికంలో ఒక్క భారత్ మినహా ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలన్నింటిలో క్షీణించింది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల కంటే అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే పెట్టుబడులు బలంగా ఉన్నాయి. దక్షిణాసియాలో ముఖ్యంగా భారత్‌లో 2023లో పెట్టుబడుల సెంటిమెంట్ బలంగా ఉంది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు తమ సరఫరా గొలుసులను వైవిధ్యీకరిస్తున్నాయి. దీంతో అనేక దేశాలు భారత్‌ను ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా చూస్తున్నాయి. ఇది భారత్‌కు కలిసొస్తుంది. 2023లోనూ ప్రకృతి విపత్తులు దక్షిణాసియా ప్రాంతాన్ని ప్రభావితం చేశాయి. జులై, ఆగస్టులో భారత్, నేపాల్, బంగ్లాదేశ్‌లోని చాలా ప్రాంతాలు అనావృష్టిని ఎదుర్కొన్నాయి. పాకిస్థాన్‌లో మాత్రం సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. భారత్‌లో ఆగస్టు నెలలో గత నాలుగు దశాబ్దాల్లోనే అత్యంత తక్కువ వర్షపాతం నమోదైంది. దీంతో ప్రధాన పంటల ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం పడింది. ఆర్థిక వ్యవస్థలో కొనసాగుతున్న అనిశ్చితి నేపథ్యంలో ప్రపంచ జిడిపి వృద్ధి 2023లో 2.7 శాతం నుంచి 2024లో 2.4శాతానికి తగ్గుతుందని అంచనా.

## బ్రూక్‌ఫీల్డ్ చేతికి అమెరికన్ టవర్స్ భారత్ బిజినెస్


**న్యూఢిల్లీ, జనవరి 5:** భారత టెలికం రంగంలో మరో భారీ ఒప్పందం ఖరారైంది. 'అమెరికన్ టవర్ కార్పొరేషన్ (ఎటిసి)' భారత వ్యాపారాన్ని కెనడాకు చెందిన బ్రూక్‌ఫీల్డ్ సొంతం చేసుకోనుంది. ఈ కొనుగోలు ఒప్పందం విలువ రెండు బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.16,500 కోట్లు పేర్కొంటూ శుక్రవారం ఓ సంయుక్త ప్రకటన విడుదలైంది. దీనికి నియంత్రణా పరమైన అనుమతులు రావాల్సి ఉంది. ఎటిసి ఇండియా పోర్ట్‌ఫోలియోలో దేశవ్యాప్తంగా 78వేల సైట్లు ఉన్నాయి. భారత టెలికం రంగంలో బ్రూక్‌ఫీల్డ్‌కు ఇది మూడో కొనుగోలు. 2022లో ఈ కంపెనీ దేశంలో 5వేల ఇండోర్ బిజినెస్ సొల్యూషన్ సైట్లు, స్మాల్ సెల్ సైట్లను సొంతం చేసుకుంది. తద్వారా టెలికం ఆపరేటర్లు 5జి నెట్‌వర్క్‌ను మారుమూల ప్రాంతాలకూ విస్తరించేందుకు తోడ్పాటునందించింది. 2020లో రిలయన్స్ ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్స్ అండ్ హోల్డింగ్స్ లిమిటెడ్ నుంచి 1,75,000 టవర్లను కొనుగోలు చేసింది.




'భారత దేశంలో మా టెలికం టవర్ పోర్ట్‌ఫోలియోను విస్తరించాలనుకుంటున్నాం. తద్వారా మా కస్టమర్లు, భాగస్వాముల కోసం విస్తృత శ్రేణి పరిష్కారాలను అందిస్తాం. ఎటిసి ఇండియా వంటి వ్యూహాత్మక కొనుగోళ్ల ద్వారా డిజిటల్ కనెక్టివిటీని విస్తృతం చేస్తాం. టెలికం మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడానికి కట్టుబడి ఉన్నాం' అని బ్రూక్‌ఫీల్డ్ ఇండియా ఎంటి అర్పిత్ అగర్వాల్ అన్నారు. భారత్‌లో ఈ కంపెనీ నిర్వహణలో 25 బిలియన్ డాలర్లు విలువ చేసే ఆస్తులున్నాయి. మౌలిక, స్థిరాస్తి, పునరుత్పాదక ఇంధనం, ప్రైవేట్ ఈక్విటీ రంగాల్లో ఇవి విస్తరించాయి.

## కెసి ఎనర్జీ లిస్టింగ్ జోష్

**ముంబై, జనవరి 5:** కెసి ఎనర్జీ షేర్లు 367 శాతం లాభంతో రూ.252 వద్ద మార్కెట్లో లిస్టయ్యాయి. ఐపిఒలో ఇన్వెస్టర్లు కేసీ ఎనర్జీ షేర్లను గరిష్ట ఇష్యూ ధర రూ.54కి పొందారు. దీంతో షేర్లు పొందిన ఇన్వెస్టర్లు తొలిరోజే ఒక్కో షేరుపై రూజ.198 చొప్పున భారీ లాభాన్ని ఆర్జించారు. అయితే లిస్టింగ్ అయిన వెంటనే అనేక మంది లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో షేర్లు 5శాతం లోయర్ సర్క్యూట్‌కు చేరి రూ.239.45 వద్దకు చేరుకున్నాయి. వాస్తవానికి కంపెనీ ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో జాబితా చేయబడిం ది.




ఈ క్రమంలో లాట్ పరిమాణాన్ని 2000 షేర్లుగా నిర్ణయించింది. ఈ ఐపిఒలో షేర్లను కొనుగోలు చేసేందుకు రిటైల్ ఇన్వె స్టర్లు ఒక్కోలాట్‌కోసం కనీస పెట్టుబడిగా రూ.1,08,000పెట్టుబడిగా పెట్టారు. అయితే ఒకలాట్ షేర్లు పొందిన వ్యక్తి తొలిరోజు రూ.3,96,000 భారీ లాభాన్ని అందుకున్నారు. కేసీ ఎనర్జీ ఐపిఒ మొత్తంగా 1,052.45 సార్లు సబ్ స్క్రైబ్ చేయబడింది. కంపెనీ ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల వర్గం 1,311.10రెట్, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకోటా 1,668.97 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారుల కోటా 127.71 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కె ట్ల నుంచి రూ.156.93 కోట్లను సమీకరించింది. ఈ ఐపిఒ కోసం ప్రైస్ బ్యాండ్ పరిశీలిస్తే రూ.51-54గా కంపెనీ నిర్ణయించింది.

## ప్రపంచ దేశాలపై డాలర్ పెత్తనం..అగ్రరాజ్యానికి భారీ షాక్!

**వాషింగ్టన్, జనవరి 5:** అగ్రరాజ్యం అమెరికాకు భారీ షాక్. ఈ యేడాది ప్రపంచంలో పలు దేశాలు వ్యాపార నిమిత్తం వినియోగించే డాలర్‌ను ఇకపై తాము వినియోగించబోమని, సొంత కరెన్సీతో సంబంధిత లావాదేవీలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని 20 దేశాలు తీర్మానించుకున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ వాణిజ్యం అంటే మనకు టక్కున గుర్తుకొచ్చేది అమెరికన్ డాలర్. ప్రపంచంలోనే 95శాతం దేశాలు అమెరికన్ డాలర్ ఆధారంగా వ్యాపారాన్ని కొనసాగిస్తూ వస్తున్నాయి. అయితే ఇకపై ట్రెండ్ మారనుంది. ఇప్పటికే బ్రిక్స్ దేశాలు అమెరికా డాలర్ వినియోగాన్ని తగ్గించేశాయి. సొంత కరెన్సీని ఆయా వాణిజ్య లావాదేవీలకు ఉపయోగిస్తున్నాయి. అయితే తాజాగా మరిన్ని బ్రిక్స్‌లో కూటమైన దేశాలు, ఆసియన్ దేశాలు డాలర్ పెత్తనాన్ని అంగీకరించడం లేదు. సొంతంగా తమ స్థానిక కరెన్సీని మాత్రమే ఉపయోగించుకునేందుకు సిద్ధమయ్యాయి. అటు బ్రిక్స్ కూటమితో పాటు ఆసియన్ దేశాలు కూడా డాలర్ ఆధిపత్యానికి చెక్ పెట్టనున్నాయి. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు లాంటి అంతర్జాతీయ సంస్థల్లో అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాతినిధ్యం పెంచేందుకు, గళాన్ని వినిపించేందుకు 2006లో బ్రెజిల్, రష్యా, భారత్, చైనాలకు 'బ్రిక్' కూటమి ఏర్పాటైంది. 2010లో దక్షిణాఫ్రికా చేరాక అది బ్రిక్స్‌గా అవతరించింది. తాజాగా మరో 5 దేశాలకు బ్రిక్స్ కూటమిలో



సభ్యత్వం ఇస్తూ ప్రభుత్వం అధ్యక్షత వహిస్తున్న రష్యానయ ఒక ప్రకటన విడుదల చేసింది. కొత్తగా ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వచ్చి చేరాయి. ప్రస్తుతం బ్రిక్స్ 10 దేశాల కూటమి అమెరికన్ డాలర్ వినియోగాన్ని విరమించుకోనున్నాయి. అదే సమయంలో 10 ఆసియన్ దేశాలు బ్రూనై, కంబోడియా, ఇండోనేషియా, లావోస్, మలేసియా, మయన్మార్, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయిలాండ్, వియత్నాంలు వ్యాపార లావాదేవీలకు యుఎస్ డాలర్ సొంత కరెన్సీని వినియోగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఫలితంగా ఈ యేడాది అదనంగా మరో 16 దేశాలు ఈ డి-డాలరైజేషన్ మిషన్‌లో చేరతాయని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. ఇది బలీయమైన ప్రపంచ ఆర్థిక కూటమిగా బ్రిక్స్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆర్థిక నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## వాణిజ్యం

# ఆసియా బిలియనీర్ మళ్లీ అదానీయే

**న్యూఢిల్లీ, జనవరి 5:** అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ తిరిగి ఆసియా కుబేరుడిగా అవతరించారు. అమెరికా షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణలపై సెబి విచారణను మినహాయించి ప్రత్యేకమైన దర్యాప్తులేమీ అవసరం లేదంటూ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఆయన సంపద గణనీయంగా పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం గౌతమ్ అదానీ సంపద ఒక్కరోజే 7.7 బిలియన్ డాలర్లు పెరిగి 97.6 బిలియన్ డాలర్లకు చేరింది. దీంతో ఆయన రిలయర్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీని దాటేసి ప్రపంచ సంపన్నుల జాబితాలో 12వ స్థానానికి చేరారు. 97 బిలియన్ డాలర్లతో అంబానీ 13వ స్థానంలో కొనసాగుతున్నారు.



అదానీ గ్రూప్ నమోదిత సంస్థల స్టాక్ విలువ పెంచేందుకు అవకతవకలు జరిగాయని, అకౌంట్ మోసాలకూ పాల్పడినట్లు హిండెన్‌బర్గ్ గతేడాది ఆరంభంలో ఆరోపించిన విషయం విదితమే. దీంతో గ్రూప్ కంపెనీల షేర్లు భారీ పతనమయ్యాయి. ఒ దశలో అదానీ కంపెనీల మార్కెట్ విలువ 150 బిలియన్ డాలర్ల మేర తగ్గిపోయింది. ఈ సంక్షోభం నుంచి బయటపడేందుకు అదానీ గ్రూప్ అనేక చర్యలు చేపట్టింది. రుణ వాయిదాలను గడువు కంటే ముందుగానే చెల్లించింది. ఇన్వెస్టర్లలో విశ్వాసం నింపేందుకు కొత్త పెట్టుబడిదారులతో భాగస్వామ్యం కుదుర్చుకొంది. బ్యాంకుల నుంచి కొత్తగా రుణాలు సమీకరించుకుంది. దీంతో కంపెనీ షేర్లు తిరిగి గాడినపడ్డాయి. హిండెన్‌బర్గ్ నివేదికపై సెబి దర్యాప్తు చేసి, అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలకు ఆధారాలు లేవని పేర్కొంది. సెబి దర్యాప్తుపై అనుమానాలు వ్యక్తం చేస్తూ పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సెబి దర్యాప్తుపై తమకు విశ్వాసం ఉందని తెలిపింది. విచారణను ప్రత్యేక దర్యాప్తు బృందం లేదా దర్యాప్తు సంస్థకు బదలీ చేయడానికి నిరాకరించింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 5:** దేశీయ స్టాక్ మార్కెట్ల సూచీలు లాభాల్లో ముగిసాయి. వరుసగా రెండో రోజూల లాభపడ్డాయి. రిలయన్స్, ఐటి స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సెన్సెక్స్ 72వేల మార్కును అందుకుంది. నిఫ్టీ కూడా 21,700 మార్కుపైన ముగిసింది. చివరికి సెన్సెక్స్ 178.58 పాయింట్లు పెరిగి 72,026.15 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 52.20 పాయింట్లు పెరిగి 21,710.80 పాయింట్ల వద్ద నిలిచింది. ఎల్‌అండ్‌టి, టిసిఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.16గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్‌క్రూడాయిల్ ధర 78.35 డాలర్లుగా ఉంది. అంతర్జాతీయంగా ఔన్సు బంగారం ధర 2045 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.